# Akkinēni kuṭumbarāvu racanalu-pariśīlana

**A Thesis submitted to the University of Hyderabad in partial Fulfilment of the requirement for the award of**

**Doctor of Philosophy**

**In**

**Telugu**


**Researcher**

**GUGULOTH VASUDEV**

**(Reg No: 18HTPH05)**

**Supervisor**

**PROF. M. GONA NAIK**

**Department of Telugu**
**School of Humanities**
**University of Hyderabad**
**Hyderabad-500046**
**Telangana, India**


**April – 2024**

# అక్కినేని కుటుంబరావు రచనలు–పరిశీలన

పిహెచ్.డి పట్టా కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన

పరిశోధన గ్రంథం


పరిశోధకుడు

గుగులోత్ వాసుదేవ్

18HTPH05

పర్యవేక్షకులు

ఆచార్య ఎం. గోనా నాయక్

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు –500046


ఏప్రిల్–2024

# DECLARATION

I, **GUGULOTH VASUDEV** hereby declare that this dissertation entitled "**AKKINENI KUTUMBARAO RACHANALU–PARISEELANA"** submitted by me under the guidance and supervision of Prof. M. Gona naik is my bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma. I hereby agree that this dissertation can be deposited in Shodh ganga/INFLIBNET.

Signature of the student

Name: **GUGULOTH VASUDEV**

Registration No: **18HTPH05.**

Place

Date:

# CERTIFICATE

This is to certify the thesis entitled **"Akkinēni kuṭumbarāvu racanalu-pariśīlana"** submitted by **Mr. GUGULOTH VASUDEV** bearing **Regd. No. 18HTPH05** in partial fulfillment of the requirements for the award of Doctor of Philosophy in the school of Humanities, Department of Telugu is a bonafide work carried out by his under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this university or any other university or Institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:** Parts of this thesis have been: (NOT EXACT PARTS) Issues discussed in the following papers have been presented elaborately in the chapter 2, 3 and 4 of the thesis)

1. "**Navatarāniki toli aḍugulu Navala**" (ISSN 2320-2882), Pg. No.252-254, Vol.12 issue. 3march 2024 International Journal of Creative Research Thoughts

2. **"Athōjagat sāhōdāri Navala viśēṣaṇa"** (ISSN:2349-5138), Pg. No. 507-510, Vol.11-issue.1, March 2024 "International Journal of Research and Analytical Reviews

Further, the student has passed the following courses towards fulfillment of course work requirement for Ph.D. Telugu (recommended by doctoral committee) courses passed during Ph.D. programme.

| S.N | Course code | Name | Credits | Pass/Fail |
|---|---|---|---|---|
| 1 | HT700 | Research Methodology | 4 | Pass |
| 2 | HT701 | History of Telugu Research | 4 | Pass |
| 3 | HT702 | Studies in Literature and Language | 4 | Pass |
| 4 | HT703 | Specialized Area and Broad Field | 4 | Pass |

Prof. M. GONA NAIK

Research Supervisor

Prof. Darla Venkateswara Rao

Head, Department of Telugu

prof. V. Krishna

Dean, School of Humanities

# కృతజ్ఞతలు

జన్మనిచ్చి విద్యాబుద్దులు నేర్పించిన తల్లిదండ్రులు గుగులోత్ సుమిత్ర, గోవింద్ నాయక్ గార్లకు పాదాభివందనం...

నా పరిశోధనకు పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అమూల్యమైన సలహాలను, సూచనలను ఇస్తూ నా పరిశోధన పూర్తికావటానికి సహకరించిన సహృదయశీలి గురువులు ఆచార్య ఎం. గోనా నాయక్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

రిసర్చ్ అడ్వైసరి కమిటీలో సభ్యులుగా వుంటూ నా పరిశోధనకు తగిన సూచనలు, సలహాలను ఇస్తూ నా పరిశోధన సకాలంలో పూర్తి కావటానికి సహకరించిన గురువులు ఆచార్య పిల్లలమర్రి రాములుగారికి, డా. భుజంగరెడ్డి గారికి కృతజ్ఞతలు

ఎం.ఏ లో నాకు పాఠాలు బోధించి పరిశోధన రంగం వైపు ఆసక్తిని కలిగించిన ఆచార్యులు దార్ల వేంకటేశ్వరరావు గారికి, ఆచార్య పిల్లలమర్రి రాములుగారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి, ఆచార్య అరుణకుమారి గారికి, ఆచార్య శరత్ జ్యోత్స్న గారికి, ఆచార్య విజయలక్ష్మి గారికి, డా, విజయకుమారి గారికి, డా. భుజంగరెడ్డి గారికి,  ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారికి, ఆచార్య రామకృష్ణ శాస్త్రి గారికి ధన్యవాదాలు...

డిగ్రీలో నాకు పాఠాలు బోధించి, ఉన్నత విద్యకు ప్రోత్సహించి నాకు హైదరాబాద్ విశ్వ విద్యాలయాన్ని పరిచయం చేసిన డా. జరుపుల రమేష్ గారికి, డా. వెంకట్ లాల్ గారికి, సాంబశివరావు గారికి, నాగూర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఎప్పుడు ఇంటికి వెళ్ళిన ఆప్యాయంగా పలకరిస్తూ నా పరిశోధనను గురించి తెలుసుకుంటూ అమూల్యమైన సలహాలను అందించే గురుదంపతులు డా. రఘుగారికి, డా. నీరజగారికి మనఃపూర్వక కృతజ్ఞతలు.

తన రచనలపై పరిశోధన చేస్తున్న అనగానే ఎంతో సంతోషపడి నా పరిశోధనకు కావలసిన పుస్తకాలను, అమూల్యమైన సమాచారాన్ని అందించిన అక్కినేని కుటుంబరావుగారికి, ఓల్గా (లలితకుమారి) గారికి ధన్యవాదాలు.

నన్నెప్పుడు ప్రోత్సహిస్తూ నా ఉన్నతిని కాంక్షించే గురువులు డా. భూక్యా తిరుపతిగారికి కృతజ్ఞతలు.

చదువులో నన్నెప్పుడు ప్రోత్సహించి నా ఉన్నతిని కాంక్షించే అన్నయ్య నాందేవ్ నాయక్, వదినమ్మ అశ్విని గార్లకు ధన్యవాదాలు. ఎప్పుడు చిరునవ్వులు చిందిస్తూ వుండే వారి కుమారుడు కౌశిక్ నాయక్ కు ఆశీస్సులు.

నన్నెప్పుడు ఆప్యాయంగా చూసుకునే అక్క స్వప్న, బావ రమేష్ గారికి ధన్యవాదాలు వారి చిట్టి తల్లులు శ్రావ్య, భవ్యలకు శుభాశీస్సులు.

నాకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎన్నో విషయాలలో సహకారాన్ని అందించిన అన్న మల్లెగోడ గంగాప్రసాద్ గారికి, మిత్రులు కాశీరామ్, ఎం. మల్లికార్జున్, బి.నరేష్, జి. నరసింహరావు, సందా రాము, ఏ. వినోద్ కుమార్, బి. అశోక్ కుమార్, అరుణ్ కుమార్, తమ్ముడు సురేష్, చిట్టి బాబు, భట్టు విజయ్, మదన్ మోహన్ రెడ్డి, మహేష్, నాగరాజు లకు ధన్యవాదాలు.

నాకు పరిశోధనకు అవకాశాన్ని కల్పించిన హైదరాబాద్ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ వారికి, నా పరిశోధనకు కావలసిన సమాచారాన్ని అందించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయ సిబ్బంది, ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రంథాలయ సిబ్బంది వారికి కృతజ్ఞతలు.

ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నా అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు.

పరిశోధకుడు.

# ప్రవేశిక

## 1. పరిశోధనాంశ పరిచయం. (Introduction)

కొల్లేటి ప్రాంతంలో పుట్టి ఉన్నత చదువులు చదవలేకపోయినా నేర్చుకోవలసిన విద్యను, చేయవలసిన పనులను త్రికరణశుద్ధిగా చేసి పొందవలసిన గౌరవ మర్యాదలను పొందిన బహుముఖ ప్రజ్ఞశాలి అక్కినేని కుటుంబరావుగారు. ఈయనకు బాల్యం నుండి సాహిత్యంపై మక్కువ ఎక్కువ. సాహిత్య పుస్తకాలను ఎక్కువగా చదువుతూ వుండేవారు. చలంతో చాలా సన్నిహితమైన సంబంధాలు వుండేవి. వీరిపై చలం ప్రభావం ఉంది. స్త్రీల కోణం నుండి ఆలోచించే భావజాలాన్ని చలం, కొడవటిగంటి కుటుంబరావుల నుండి గ్రహించారు.

అక్కినేని కుటుంబరావు పది నవలలు, ఒక కథల సంపుటిని రచించారు. వీరికి సాహిత్యరంగంలోనూ, సినీరంగంలోనూ ప్రవేశం వుండటం వలన సినీ రంగంలో వచ్చినంత గుర్తింపు సాహిత్య రంగంలో రాలేదు. అందువలన వీరి రచనలపై పరిశోధన జరగలేదని గ్రహించి వీరి జీవితాన్ని, అన్ని రచనలను సాహిత్యలోకానికి తెలియజేయవలసిన అవసరం వుందని భావించి మా పర్యవేక్షకుల సూచనల మేరకు " **అక్కినేని కుటుంబరావు రచనలు – పరిశీలన** " అనే అంశాన్ని నా పరిశోధనాంశంగా తీసుకోవటం జరిగింది.

## 2. పరిశోధన ఆవశ్యకత (Necessity of the Research)

అక్కినేని కుటుంబరావు రచనలకు ఒక ప్రత్యేకత వుంది.

- స్త్రీవాదం మొదలవ్వక ముందే స్త్రీవాద దృష్టితో వేణుగానం, అమ్మ నవలలను రచించారు.
- కార్పొరేట్ విద్య వెర్రితలలు వెయ్యక ముందే చేదుపాట నవలను రచించారు.

- చుండూరు సంఘటన జరగకముందు, దళితఉద్యమం ప్రారంభం కాక ముందే దళితవాద స్పృహతో సౌరాజ్యం నవలను రచించారు.

ఇటువంటి మంచి రచనలను సాహిత్యలోకానికి పరిచయం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుందని భావించి, వీరి రచనలపై ఇంతవరకు ఎటువంటి పరిశోధనలు జరగలేదని గ్రహించి ఈ అవగాహనతోనే పరిశోధన ఆవశ్యకతను రూపొందించుకున్నాను.

## 3. పరిశోధన గ్రంథరచనా పద్ధతి (Method of Research)

ఈ పరిశోధన కవి జీవితాన్ని, రచనలను వివరిస్తూ విశ్లేషణాత్మక పద్ధతిలో కొనసాగింది. వీరు సాహిత్యంలో చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని ఈ సిద్ధాంత గ్రంథాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించటం జరిగింది.

మొదటి అధ్యాయం : **రచయిత జీవితం, రచనల పరిచయం.**

రెండవ అధ్యాయం : **అక్కినేని కుటుంబరావు రచనలలో– ఇతివృత్తం.**

మూడవ అధ్యాయం: **అక్కినేని కుటుంబరావు రచనలు– సామాజిక పరిశీలన.**

నాల్గవ అధ్యాయం : **అక్కినేని కుటుంబరావు రచనలు – పాత్ర చిత్రణ.**

ఐదవ అధ్యాయం : **అక్కినేని కుటుంబరావు రచనలు – భాషాంశాలు.**

మొదటి అధ్యాయం **రచయిత జీవితం రచనల పరిచయం**లో అక్కినేని కుటుంబరావుగారి జీవితంలోని కొన్ని దశలు స్థూలంగా పరిచయం చేయబడ్డాయి. అక్కినేని కుటుంబరావుగారి సాహిత్య ప్రస్థానం, సినీ ప్రస్థానాన్ని గురించి జీవిత విశేషాలను గురించి ఈ అధ్యాయంలో సంక్షిప్తంగా వివరించాను.

రెండవ అధ్యాయం "**అక్కినేని కుటుంబరావు రచనలు – ఇతివృత్తం**"లో వీరి రచనలలోని ఇతివృత్తాలను విశ్లేషణాత్మకంగా వివరించటం జరిగింది. వీరి నవలలలోనూ, కథలలోనూ గల ప్రత్యేకమైన వివరణాత్మక శైలిని ఈ అధ్యాయంలో చూడవచ్చు. ఇందులో నవల, నవల లక్షణాలు,

నవలలోని ప్రధానమైన అంగాలు, కథ, కథ నిర్వచనాలు, కథ లక్షణాలు అలాగే నవలలు, కథలలోని ఇతివృత్తాలను గురించి కూలంకషంగా చర్చించటం జరిగింది.

మూడవ అధ్యాయం "**అక్కినేని కుటుంబరావు రచనలు – సామాజిక పరిశీలన**" అక్కినేని కుటుంబరావుగారు తన రచనలలో మధ్యతరగతి జీవితాలను వారి సామాజిక స్థితిగతులను వివరించారు. ఈ అధ్యాయంలో స్త్రీవాదం, దళితవాదం, పర్యావరణ పరిస్థితులు, విద్యావ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, ప్రపంచీకరణ, కార్మిక జీవితాలు వంటి అనేక సామాజిక అంశాలను కూలంకషంగా వివరించాను.

నాల్గవ అధ్యాయం "**అక్కినేని కుటుంబరావు రచనలు — పాత్రచిత్రణ**" నవల, కథల వంటి రచనలలో రచయిత భావప్రకటనకు ప్రధాన ఆధారం పాత్రలే. కథ గమనానికి, భావ వ్యక్తీకరణకు పాత్రలే ప్రధాన సాధకాలు కాబట్టి ఈ అధ్యాయంలో అక్కినేని కుటుంబరావుగారి రచనలలోని పాత్రలను ప్రధాన పాత్రలు, ప్రతినాయక పాత్రలు, అదర్శపాత్రలు, సందేశాత్మక పాత్రలు, సహాయక పాత్రలు అని ఐదు రకాలుగా విభజించి ఆయా పాత్రలలోని ప్రత్యేకతలను గురించి వివరించటం జరిగింది.

ఐదవ అధ్యాయం "**అక్కినేని కుటుంబరావు రచనలలో భాషాంశాలు**". ఈ అధ్యాయంలో అక్కినేని కుటుంబరావు తన రచనలలో ఉపయోగించిన హాస్యం, వ్యంగ్యం, జాతీయాలు, సామెతలు, మాండలికాలు, అన్యదేశ్యాలను ఉపయోగించిన తీరు, ఆయన భాషాశైలి పేర్కొనబడ్డాయి.

## 4. అను బంధాలు

ఈ పరిశోధన గ్రంథం చివరలో నాలుగు అనుబంధాలను జతపర్చటం జరిగింది.

**మొదటి అనుబంధం**లో రచయితతో ముఖాముఖిని పొందుపరిచాను.

**రెండవ అనుబంధంలో** పరిశోధన కాలంలో ప్రచురించిన పరిశోధన వ్యాసాలను ఇవ్వటం జరిగింది.

**మూడవ అనుబంధంలో** రచయిత రచనలు, సినిమాలపై వివిధ పత్రికలలో వచ్చిన వ్యాసాలు, సమీక్షలను పొందుపరిచాను.

**నాల్గవ అనుబంధంలో** రచయితతో ముఖాముఖి సందర్భంగా తీసుకున్న ఛాయాచిత్రాలను పొందుపరిచాను.

## 5. పరిశోధన లక్ష్యం – ప్రయోజనాలు (Research objects/Results)

1. అక్కినేని కుటుంబరావు జీవితాన్ని,రచనలను పరిచయం చేయటమే ఈ పరిశోధన ప్రధానలక్ష్యం.
2. అల్పసంతోషిగానే అక్కినేని కుటుంబరావుగారు తన జీవితాన్ని కొనసాగించారు. ఆయన జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని సంయమనంతో స్వీకరించారు. దీని వలన స్ఫూర్తి కలుగుతుంది.
3. అక్కినేని కుటుంబరావు సాహిత్య రచనలు సాహితీలోకానికి ఒకటి, రెండు మాత్రమే తెలుసు కాని అన్నీ రచనలు తెలియవు అందువలన ఈ సిద్ధాంతగ్రంథం వలన వీరి అన్నీ రచనలను గురించి సాహితీసమాజానికి తెలుస్తుంది.
4. అక్కినేని కుటుంబరావు రచనా విధానం ప్రత్యేకమైనది. ఈ రచనలు వాటిని తీర్చిదిద్దిన క్రమం ఆలోచనాత్మకంగా, విజ్ఞానదాయకంగా, కళాత్మకంగా, ఉదాత్తంగా రూపొందినట్లు తెలుసుకుంటాం.
5. కుటుంబరావు రచనలన్ని సామెతలతో, జాతీయాలతో చాలా సరళమైన శైలిలో వుంటాయి. కావునా శ్రోతల హృదయాలలో ప్రవేశించి వారి స్థాయికి తగ్గట్టుగా తనదైన ధోరణితో మాట్లాడగలిగే నేర్పూ, ఓర్పు అక్కినేని కుటుంబరావుగారికి సహజంగా అబ్బిందని స్పష్టమవుతుంది.
6. ఈ కాలప్రవాహంలో అత్యంత వేగంగా మారుతున్న నాగరిక జీవితంలో సామాజికంగా, ఆలోచనాత్మకంగా జాతీయాలు, సామెతలతో సరళమైన శైలిలో హాస్యంగాను, కొంత వ్యంగ్యంగాను రూపొందిన ఇటువంటి రచనలు సాహితీ పాఠకులను సాహిత్యానికి మరింత చేరువ చేస్తాయని భావిస్తున్నాను.
7. అక్కినేని కుటుంబరావు రచనలు చదవటం వలన అభ్యుదయభావాలు అలవడతాయి. బాధ్యత గల పౌరునిగా మన బాధ్యతలను గుర్తుచేస్తాయి, సునిశీత పరిశీలన దృక్పథం లాంటి

లక్షణాలు అలవడుతాయి.

8. చేదుపాట, తొలి అడుగులు వంటి నవలల వలన పిల్లలను చదువుల పేరుతో ఒత్తిడి చేసే తల్లిదండ్రుల, సమాజపు ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని ఆశిస్తున్నాను.

9. కొల్లేటిజాడలు, కార్మికగీతం, తొలిఅడుగులు, అథోజగత్ సహోదరి, మోహనరాగం, చేదుపాట, పనివాడితనం వంటి వీరి రచనలు సామాజిక స్పృహతోపాటు సామాజిక చైతన్యాన్ని కలిగించి సమాజంలో మనల్ని ఒక బాధ్యత కలిగిన పౌరునిగా నిలుపుతాయి.

10. జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని సాహిత్యరంగంలోనూ, సినీరంగంలోనూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించిన అక్కినేని కుటుంబరావు జీవితం, వారి అనుభవాలు నేటి విద్యార్థి లోకానికి ఎంతో ఉపయోగకరమని, ఆదర్శనీయమని విశ్వసిస్తున్నాను.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| కృతజ్ఞతలు | | vi |
| ప్రవేశిక | | viii |


## ప్రవేశిక


| | | |
|---|---|---|
| 1. పరిశోధనాంశ పరిచయం | (Introduction) | viii |
| 2. పరిశోధన ఆవశ్యకత | ( Necessity of the Research) | viii |
| 3. పరిశోధన గ్రంథ రచనా పద్ధతి | ( Method of Research) | ix |
| 4. అనుబంధాలు | (Annexures) | x |
| 5. పరిశోధన లక్ష్యం– ప్రయోజనాలు | (Research objects / Results ) | xi |


మొదటి అధ్యాయం


**అక్కినేని కుటుంబరావు జీవితం– రచనల పరిచయం 1–9**

| | |
|---|---|
| 1.0 కుటుంబ నేపథ్యం | 1 |
| 1.1 విద్యాభ్యాసం | 1 |
| 1.2 కార్మికుడిగా అక్కినేని కుటుంబరావు | 2 |
| 1.3 సాహిత్య ప్రస్థానం | 2 |
| 1.4 అక్కినేని కుటుంబరావు రచనలు | 3 |

1.5 సినీ ప్రస్థానం 4

1.6 రచనలు అంకితాలు 6

1.7 పురస్కారాలు 7

1.8 నాటక కర్తగా అక్కినేని కుటుంబరావు 8

1.9 ముగింపు. 9

రెండవ అధ్యాయం

**అక్కినేని కుటుంబరావు రచనలు – ఇతివృత్తం 10–85**

2.0 నవల 10

2.1 నవల నిర్వచనాలు 11

2.2 నవల లక్షణాలు 11

2.3 నవలలోని ప్రధానమైన అంగాలు 12

2.4 సొరాజ్జెం 14

2.5 వేణుగానం 18

2.6 అథోజగత్ సహోదరి 23

2.7 మోహన రాగం 28

2.8 కార్మిక గీతం 35

2.9 చేదుపాట 39

2.10 భద్రం కొడుకో 43

2.11 అమ్మ 46

2.12 కొల్లేటి జాడలు 50

2.13 తొలి అడుగులు 53

**2.14 పనివాడితనం (కథలసంపుటి) 57 – 85**

2.14.1 కథ 57

2.14.2 కథ నిర్వచనాలు 57

2.14.3 కథానిక లక్షణాలు 58

2.14.4 రాధారాణీ చచ్చిపోయింది 60

2.14.5 నక్సలైట్లొస్తున్నారు జాగ్రత! 62

2.14.6 విలువలు – 1 64

2.14.7 వాయిదా 66

2.14.8 కీర్తిశేషుడు 67

2.14.9 మనిషోచ్చాడు 69

2.14.10 తప్పు 71

2.14.11 ఈరడింట్లో పెళ్ళి 72

2.14.12 బస్సెళ్ళిపోయింది 74

2.14.13 నేరం 76

2.14.14 విలువలు – 2 78

2.14.15 పిచ్చీ పిచ్చీ పిల్లంగోర్ 79

2.14.16 మనుషులు 80

2.14.17 దొరకదండి బాబు! 81

2.14.18 బండి 82

2.14.19 లాడికోడు గట్టుకాడ 84

2.14.20 పనివాడితనం. 85

మూడవ అధ్యాయం

**అక్కినేని కుటుంబరావు రచనలు – సామాజిక పరిశీలన 87– 106**

3.0 స్త్రీవాద దృక్పథం 88

3.1 దళితవాద దృక్పథం 92

3.2 పర్యావరణ స్పృహ 95

3.3 రాజకీయ దృక్పథం 96

3.4 విద్యా వ్యవస్థ 98

3.5 కార్మిక వ్యవస్థ సమస్యలు 101

3.6 పెట్టుబడిదారి వ్యవస్థ 102

3.7 ప్రపంచీకరణ 103

నాల్గవ అధ్యాయం

## అక్కినేని కుటుంబరావు రచనలు – పాత్ర చిత్రణ 107–143


4.0 అక్కినేని కుటుంబరావు రచనలలో పాత్రలు 110

**4.1 ప్రధాన పాత్రలు 110 – 125**

4.1.1 సౌరాజ్జెం ( సౌరాజ్జెం) 110

4.1.2 వేణు (వేణుగానం) 111

4.1.3 దుర్గా (అథోజగత్ సహోదరి) 111

4.1.4 మోహన్ (మోహనరాగం) 112

4.1.5 సుజాత (మోహనరాగం) 112

4.1.6 అరుణ్ (చేదుపాట) 113

4.1.7 శ్రీను (భద్రం కొడుకో) 113

4.1.8 శారద (అమ్మ) 114

4.1.9 శ్రీనివాసరావు (కొల్లేటి జాడలు) 115

4.1.10 శ్రీను (తొలి అడుగులు) 115

4.1.11 రాధ (రాధరాణీ చచ్చిపోయింది) 116

4.1.12 సింహాద్రి (నక్సలైట్లొస్తున్నారు జాగ్రత) 117

4.1.13 చంద్రయ్య (వాయిదా) 117

4.1.14 మైసయ్య (కీర్తిశేషుడు) 118

4.1.15 సుబ్రమణ్యేశ్వరరావు (కీర్తిశేషుడు) 118

4.1.16 లక్ష్మి (మనిషోచ్చాడు) 119

4.1.17 సీతాపతి ( తప్పు ) 119

4.1.18 బండీరడు (ఈరడింట్లో పెళ్ళి) 120

4.1.19 బుజ్జిగాడు (బసేళ్ళిపోయింది ) 120

4.1.20 కేశవరావు ( విలువలు– 1) 121

4.1.21 రమణ (మనుషులు) 121

4.1.22 సుబ్బారావు (దొరకదండీ బాబు) 122

4.1.23 రాము (బండీ ) 122

4.1.24 రాంబాబు (లాడికోడు గట్టుకాడ) 123

4.1.25 వెంకటాచారి (పనివాడితనం) 123

4.1.26 తిరుమలాచారి (పనివాడితనం) 124

4.1.27 రామప్రసాద్ (పనివాడితనం) 125

**4.2. ప్రతినాయక పాత్రలు 125 – 127**

4.2.1 బ్రహ్మం (సొరాజ్జెం) 125

4.2.2 లాడ్జి ప్రొప్రయిటర్ (అథోజగత్ సహోదరి) 126

4.2.3 శివకృష్ణ (కార్మికగీతం) 126

4.2.4 రాజన్న (భద్రం కొడుకో) 127

4.2.5 జగన్నాథం (ఈరడింట్లో పెళ్ళి) 127

**4.3. ఆదర్శ పాత్రలు 128 – 132**

4.3.1 తిరుపతి (సౌరాజ్జెం) 128

4.3.2 సత్యం (భద్రంకొడుకో) 129

4.3.3 చంద్రం (మోహన రాగం) 130

4.3.4 వీర రాఘవయ్య (మోహన రాగం) 130

4.3.5 కేశవరావు (చేదుపాట) 131

4.3.6 పిచ్చయ్య (కొల్లేటి జాడలు) 132

4.3.7 అబ్దుల్లా (కార్మికగీతం) 132

**4.4. సందేశాత్మక పాత్రలు 133 – 136**

4.4.1 వేణు /సీమటపాకాయ్ (అథోజగత్ సహోదరి) 133

4.4.2 గగన్ (అమ్మ) 134

4.4.3 రమణమ్మ (మోహన రాగం) 134

4.4.4 వెంకటప్పయ్య (వేణుగానం) 135

4.4.5 యాదగిరి (కార్మికగీతం) 135

4.4.6 రంగయ్య (తొలి అడుగులు) 136

**4.5. సహాయక పాత్రలు** **137 – 142**

4.5.1 నర్సమ్మ (అథోజగత్ సహోదరి) 137

4.5.2 సబితా (మోహనరాగం) 137

4.5.3 రామ్మూర్తి (చేదుపాట) 138

4.5.4 చంద్రశేఖర్ (అమ్మ) 139

4.5.5 వేంకటేశ్వర రావు (కార్మికగీతం) 140

4.5.6 మోహనరావు (కార్మికగీతం) 140

4.5.7 సుందరరావు (వేణుగానం ) 141

4.5.8 సత్యం (అథోజగత్ సహోదరి) 142

ఐదవ అధ్యాయం

**అక్కినేని కుటుంబరావు రచనలు – భాషాంశాలు** **144–200**

**5.0 భాష** 144

**5.1 భాషా లక్షణాలు** 145

5.1.1 నిర్మాణ ద్వైవిధ్యం 145

5.1.2 ఉత్పాదనశక్తి 146

5.1.3 శబ్దార్థ సంబంధ కృత్రిమత 146

5.1.4 వక్తృ శ్రోతృ విపరిణామం 146

5.1.5 ప్రత్యేకత 146

5.1.6 ప్రేరణ దూరత. 147

5.1.7 సాంస్కృతిక ప్రసరణ. 147

**5.2. అన్యదేశ్యాలు** 147

5.2.1 ఆంగ్లపదాలు 147

5.2.2 హిందీ, ఉర్దు, పారశీ పదాలు 170

**5.3. ధ్వన్యనుకరణ పదాలు** 179

**5.4. మాండలికాలు** 180

5.4.1 తెలుగు భాష మాండలిక విభజన 181

5.4.2 మధ్య మాండలికం 181

5.4.3 ఉత్తర మాండలికం 186

**5.5. జాతీయాలు** 189

**5.6. సామెతలు.** 193

5.6.1 సొరాజ్జెం 194

5.6.2 వేణుగానం 194

5.6.3 అమ్మ 195

5.6.4 అథోజగత్ సహోదరి 195

5.6.5 మోహనరాగం 195

5.6.6 కార్మికగీతం 196

5.6.7 కొల్లేటి జాడలు 197

5.6.7 తొలి అడుగులు. 198

**ఉప సంహారం 201**

**ఉపయుక్త గ్రంథ సూచి 203**

**అనుబంధం 1 211**

రచయితతో ముఖాముఖి

**అనుబంధం 2 215**

పరిశోధన వ్యాసాలు

**అనుబంధం 3 222**

అక్కినేని కుటుంబరావు రచనలు, సినిమాల పై వివిధ పత్రికలలో వచ్చిన సమీక్షలు.

**అనుబంధం 4 236**

రచయితతో ముఖాముఖి సందర్భంగా తీసుకున్న ఛాయాచిత్రాలు.

మొదటి అధ్యాయం

# రచయిత జీవితం – రచనల పరిచయం

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అక్కినేని కుటుంబరావు రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా, నటుడిగా ప్రసిద్ధులు. ఈయన కృష్ణజిల్లాలోని గుడివాడ దగ్గర గల చౌటపల్లిలో మే 5.1946న శ్రీ రంగానాయకులు, కోటమ్మ దంపతులకు జన్మించారు.

## 1.0 కుటుంబ నేపథ్యం.

అక్కినేని కుటుంబరావు గారిది వ్యవసాయ కుటుంబం. కుటుంబరావుగారి తల్లిదండ్రులు చిన్నప్పుడే చౌటపల్లి నుండి పులపర్రు అనే కొల్లేటిలంక గ్రామానికి వ్యవసాయ నిమిత్తం వచ్చి స్థిరపడ్డారు అందువలన వీరి బాల్యం చౌటపల్లిలోనూ, పులపర్రు లోనూ గడిచింది.

## 1.1 విద్యాభ్యాసం

కుటుంబరావుకు ఎనిమిదేళ్ళు వచ్చే వరకు ఏమి విద్యను అభ్యసించలేదు. పులపర్రులో ఏకోపాధ్యాయ పాఠశాల వుండేది కాని దానికి పంతులు వచ్చే రోజులు చాలా తక్కువ. కుటుంబరావు గారి ఇంట్లో అమ్మ కొంతవరకు చదువు కోవటం వలన వీరికి రామాయణం, మహాభారతంలోని కథలను చెబుతుండే వారు. కుటుంబరావుగారు చౌటపల్లిలోని గ్రంధాలయానికి వెళ్ళి అక్కడ వున్న చందమామ, బాలమిత్ర వంటి పుస్తకాలను చదువుతుండేవారు. చౌటపల్లిలో ఎనిమిది సంవత్సరాల వయసులో అక్క దగ్గరికి వచ్చి ఆ ఊరిలో 5వ తరగతి వరకు చదువుకున్నారు. తరువాత అక్కడికి మూడు కిలో మీటర్ల దూరంలో వున్న పెద్ద పాలపర్రులో వున్న హైస్కూల్లో ఎస్.ఎస్.ఎల్.సి (Secondary School Leaving Certificate ) వరకు చదువుకున్నాడు. పై చదువులు చదివే స్థోమత లేనందు వలన వారి చదువు అర్ధాంతరంగా ముగిసిపోయింది.

## 1.2 కార్మికుడిగా అక్కినేని కుటుంబరావు

అక్కినేని కుటుంబరావు పెద్దగా చదువుకోకపోవటం వలన హైదరాబాద్ కు వచ్చి సనత్ నగర్ లోని ఆక్సికో కంపెనీలో కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించారు. తరువాత కొంత కాలానికి షార్ట్ హ్యాండ్ టైపింగ్ నేర్చుకొని అదే కంపెనీలో టైపిస్ట్ గా, సేల్స్ ఇంచార్జీగా రకరకాల పోస్ట్ లలో 24 సంవత్సరాలు పని చేశారు. ఆయన పనిచేస్తున్న కాలంలో తన అనుభవాలు, చూసిన సంఘటనలు, కార్మికుల స్థితిగతుల ఆధారంగా 'కార్మిక గీతం' అనే నవల రచించారు. అలాగే ఆ కాలంలో తనకు తారాసపడిన బాల కార్మికుల వ్యధాభరితమైన జీవితాలను గురించి 'భద్రంకొడుకో' అనే నవలను రచించారు. తరువాత కాలంలో ఈ నవల సినిమాగా రూపుదిద్దుకుంది.

## 1.3 సాహిత్య ప్రస్థానం

అక్కినేని కుటుంబరావు గారికి మొదటి నుండి సాహిత్యం పై మక్కువ ఎక్కువ. సాహిత్య పుస్తకాలను ఎక్కువగా చదువుతూ వుండే వారు. చలం, కొడవటిగంటి కుటుంబరావు, త్రిపురనేని గోపిచంద్, బుచ్చిబాబు వంటి వారి రచనలను ఎక్కువగా చదువుతుండే వారు చలంతో చాలా సన్నిహితమైన సంబంధాలు వుండేవి. ఇతని రచనల పై చలం ప్రభావం వుంది. స్త్రీల కోణం నుండి ఆలోచించే భావజాలాన్ని చలం, కొడవటిగంటి కుటుంబరావుల నుండి గ్రహించారు. అలాగే రష్యన్ సాహిత్యం లో గోర్కీ, చేకొవ్ వంటి వారి రచనలను ఎక్కువగా చదువుతుండేవారు. గోర్కీ అంటే అభిమానం ఎక్కువ. అనువాద పుస్తకాలను ఎక్కువగా చదువుతుండే వారు.

అక్కినేని కుటుంబరావు గారు తను పనిచేసే కంపెనీలో కూడా స్టాఫ్ అందరితో కలిసి వారికి చిన్న లైబ్రరిని ఏర్పాటు చేసుకున్నారు. అందులో సాహిత్య పుస్తకాలను ఎక్కువగా వుంచే వారు. ఈ ఎక్కువ చదివే అలవాటు వలన తను చూసిన సంఘటనలు, నిజ జీవితంలో జరిగిన సంఘటనలు, అనుభవాల ద్వారా రచనలు ప్రారంభించారు. సమాజంలో తనకు తారాసపడిన విభిన్న వ్యక్తుల వ్యక్తిత్వాలను, జీవితాలను పరిశీలించటం వలన రచనల పై ఆసక్తి ఏర్పడింది. అప్పటి నుండి

వ్రాయటం ప్రారంభించారు. ఈయన రచించిన మొదటి నవల 'సొరాజ్జెం'. మొదటి కథ 'చావు' తరువాత దానికి 'రాధా రాణి చచ్చిపోయింది' అని పేరు పెట్టారు. స్త్రీలు వివాహం తరువాత జీవితం పై ఆసక్తిని ఎలా కోల్పోతున్నారు అనేది ఈ కథ సారాంశం.

## 1.4 అక్కినేని కుటుంబరావు రచనలు

అక్కినేని కుటుంబరావు గారు ఇప్పటి వరకు పది నవలలు, ఒక కథల సంపుటిని రచించారు. ఈయన రచనలన్ని విభిన్నకోణాలలో సాగినవే సమాజంలోని విభిన్నకోణాలైన విద్యా వ్యవస్థ, కార్మిక వ్యవస్థ, పర్యావరణం, స్త్రీవాద దృక్కోణం, బాలకార్మిక వ్యవస్థ, సమకాలీన సమాజంలో జరిగిన, జరుగుతున్న అనేక సంఘటనలను, తన జీవితంలోని సంఘటనలను, జీవితాన్ని తన రచనలలో అక్షరీకరించారు.

**ఈయన రచనలు.**

1. సొరాజ్జెం – 1981
2. వేణుగానం – 1982
3. అధోజగత్ సహోదరి – 1982
4. మోహన రాగం – 1987
5. కార్మిక గీతం – 1987
6. చేదుపాట – 1990
7. భద్రం కొడుకో – 1991. (సినిమా నవల)
8. అమ్మ – 1991 (సినిమా నవల)
9. కొల్లేటి జాడలు – 2014
10. తొలి అడుగులు – 2015

కుటుంబరావు రచనలు వివిధ దినపత్రికలలో, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. అవి

★ సౌరాజ్యం నవలను 1973 లో రాశారు. కాని 1981లో స్వాతి మాసపత్రికలో నవలల పోటీలకు పంపారు. 1981 స్వాతిమాస పత్రికలో ప్రచురింపబడి ప్రథమ బహుమతి పొందింది.

★ వేణుగానం నవల 1982 లో ప్రచురింపబడింది.

★ మోహనరాగం నవలకు 1987లో చతుర నవలల పోటీలలో ప్రత్యేక బహుమతి లభించిది.

★ అథోజగత్ సహోదరి నవల జ్యోతి పత్రికలో 1985 లో ప్రచురింపబడింది.

★ కొల్లేటి జాడలు, తొలి అడుగులు నవలల్లో కొంత భాగాన్ని చతుర పత్రికలో ప్రచురించారు.

★ పనివాడితనం కథల సంపుటి లోని కథలు ఆంధ్రజ్యోతి, సచిత్ర వారపత్రిక, స్వాతి మాసపత్రిక, ప్రజా సాహితి, జ్యోతి మాసపత్రిక, విపుల, ఇండియాటుడె వంటి పత్రికలలో ప్రచురింపబడ్డాయి.

★ అమ్మ నవలను ఉషాకిరణ్ మూవీస్ పతాకం పై రామోజీరావు గారు 1991లో సినిమాగా తీశారు.

## 1.5 సినీ ప్రస్థానం.

అక్కినేని కుటుంబరావు నవలలు, కథలే కాకుండా అనేక సిరియల్స్ లకు స్క్రిప్ట్ లను కూడా రచించారు. సినిమాలకు సిరియల్స్ లకు దర్శకుడిగా చేశారు, చేస్తున్నారు. చిన్నప్పటి నుండి నటనలో ప్రావీణ్యం వుండటం వలన వివిధ నాటకాలలో సిరియల్స్ లో నటించారు. 1987లో మొదటిసారి స్క్రిప్ట్ రాసే అవకాశం రావటం వలన 'వెర్రివాడ కుర్రవాడ' అనే స్క్రిప్ట్ ను రాశారు. ఈ స్క్రిప్ట్ ను రాయటమే కాకుండా అందులో నటించే అవకాశం వచ్చింది. ఇందులో యువత తమ శక్తి సామర్థ్యాలను గుర్తించక పతనమైపోతున్న విధానాన్ని వివరించారు. అలాగే స్త్రీ పురుషుల మధ్య వివక్ష చూపరాదని ఇద్దరు సమానమే అని చెబుతూ 'ఇద్దరు ఒక్కటే' అనే అనే టెలిఫిల్మ్ లో నటించారు. 'ఇదిజీవితం' అనే తెలిఫిల్మ్ కు స్క్రిప్ట్ ను రాశారు. దీనిని ప్రఖ్యాత దర్శకుడు క్రాంతికుమార్ దర్శకత్వం వహించారు. కుటుంబరావు కార్మికవాడలో పనిచేస్తున్న సమయంలో కార్మికుల సాధక బాధకాలను కార్మికగీతం నవలగా రాశారు. ఈ కార్మికగీతం నవల రచనాకాలంలో వీరికి అనేకమంది బాలకార్మికులు తారస పడుతుండేవారు. వారి జీవితాలను గురించి కూడా నవల రాయాలని భావించి బాలకార్మికగీతంగా నామకరణం చేయాలని భావించారు. తరువాత కాలంలో ఈ బాలకార్మికగీతం

నవలను స్క్రిప్ట్ రూపంలో రాయటం వలన ఇదే తరువాత 'భద్రంకొడుకో' పేరుతో సినిమాగా రూపుదిద్దుకుంది.

కుటుంబరావుకు సాహిత్యమన్నా సినిమాఅన్నా ఎంతో అభిమానం. అనేక సినీ వేడుకలకు హాజరవుతుండేవారు. అక్కినేని కుటుంబరావు, ఓల్గా (లలితకుమారి) కలిసి అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు వెళ్ళి మంచి సినిమాలు చూసే అవకాశం రావటం వలన, అనేక అద్భుతమైన సినిమాలు చూడటం వలన ఆ ఉత్తేజంతో సినిమాలు తీయాలనే కలలు పెరిగాయి. 1990 న కలకత్తాలో జరిగిన అంతర్జ్యాతీయ చలనచిత్రోత్సవంలో సత్యజిత్రేని చూడటం ఆయన మాటలు వినటం వారికి అది ఒక గొప్ప అనుభవం 'మనం ఒక పని ఎంత గట్టిగా ఎంత అంకితభావంతో చేయాలనుకుంటున్నామనేదే ముఖ్యం కాని డబ్బు ఎప్పుడు సమస్య కాదు' అని వారు అన్న మాటలు సినిమా తీయటానికి డబ్బు తప్ప మరో సమస్య లేదని భావించిన వీరికి ఎంతో ప్రేరణను కలిగించాయి. కలకత్తా నుంచి తిరుగు ప్రయాణంలో 1990 ఈ సంవత్సరం ముగిసేలోగా సినిమా తీయాలి ఈ సంవత్సరాన్ని సినిమా తీయకుండా పోనియ్యకూడదు అని భావించిన వీరు ఎన్నో ఆర్థికబాధలను అనుభవించి మిత్రుల సహాయంతో అనుకున్నట్లుగానే 1990 డిసెంబర్ 31 నాటికి సినిమాను పూర్తి చేశారు. ఈ విధంగా అక్కినేని కుటుంబరావుగారి సినీప్రస్థానం భద్రంకొడుకో సినిమాతో మొదలైంది. తరువాత

1. గాంధీ (ఇది ఇంగ్లీష్ నుండి తెలుగులోకి అనువదించిన డబ్బింగ్ సినిమా)
2. తోడు
3. పాతనగరంలో పసివాడు
4. గులాబీలు
5. అమూల్యం.

వంటి సినిమాలను తీశారు. ప్రస్తుతం వీరు టేలిఫిల్మ్ లు చేయటం, సిరియల్స్ లకు స్క్రిప్ట్ లు రాయటం వాటికి దర్శకత్వం వహించటం చేశారు, చేస్తున్నారు. ఈయన దర్శకత్వం వహించిన కొన్ని సిరియల్స్

- వెలుగు నీడలు
- సీతారామపురం అగ్రహారం
- బాంధవ్యాలు
- హోం హ్యాపి హోం
- మానవి
- రాణిగారి కథలు

వంటి సిరియల్స్ లకు దర్శకత్వం వహించారు.

★ అస్మిత వారి కోసం 20 వరకు టెలీఫిల్మ్ లను చేశారు.

★ పర్యావరణం పై 14 డాక్యుమెంట్రిలను రూపొందించారు.

★ డి.డి. భారతి కోసం హిందిలో 'జంగు జతీన్' అనే సీరియల్ ను చేశారు.

★ డి.డి. నేషనల్ కోసం హిందిలో 'మానవి' అనే సీరియల్ చేశారు.

★ హైదరాబాద్ దూరదర్శన్ కోసం 'రసఝురి'ని, మరికొన్ని సిరియల్స్ చేశారు.

★ కాళీపట్నం రామారావు గారి పై డాక్యుమెంటరీని రూపొందించారు.

చౌటపల్లిలో జన్మించి సాహితీరంగం నుండి సినిమారంగం వైపు వచ్చిన ఘంటసాల, అట్లూరి పిచ్చేశ్వరరావు, త్రిపురనేని గోపిచంద్ గారి జీవితాల లాగా అక్కినేని కుటుంబరావు గారి జీవితం కూడా సాహిత్యం నుండి సినిమా రంగం వైపు చాలా యాదృచ్ఛికంగానే మరలింది.

## 1.6 రచనలు అంకితాలు

తెలుగు సాహిత్యంలో రచనలను అంకితం ఇచ్చే సాంప్రదాయానికి ఆద్యుడు నన్నేచోడుడు. నన్నేచోడుడు తన రచనను తన గురువైనా జంగమ మల్లికార్జునికి అంకితమిచ్చినట్లుగానే

అక్కినేని కుటుంబరావు కూడా తన రచనలను జీవితంలో తన ఎదుగుదలకు చేయూతనదించిన వారికి, వారి సాహితిమిత్రులకు, తల్లిదండ్రులకు తన రచనలను అంకితమిచ్చాడు.

| రచనలు | | అంకితాలు |
|---|---|---|
| 1. సొరాజ్యం | – | చలం కు. |
| 2. వేణుగానం | – | లలిత కుమారి (ఓల్గా) కు. |
| 3. కార్మికగీతం | – | కార్మికసోదరులకు. |
| 4. చేదుపాట | – | ఎంసెట్ రాసే విద్యార్థి లోకానికి. |
| 5. భద్రంకొడుకో | – | సత్యజిత్ రే కు. |
| 6. అమ్మ | – | ఘట్టమనేని లక్ష్మి ప్రసాదరావు, సురపనేని ప్రభాకరరావులకు |
| 7. అధోజగత్ సహోదరి | – | డా. కట్ట ముత్యంరెడ్డి కి. |
| 8. కొల్లేటి జాడలు | – | కోటమ్మ, రంగనాయకులకు. |
| 9. తొలి అడుగులు | – | వసంత కన్నాభిరామ్ కు. |
| 10. మోహన రాగం | – | ఘట్టమనేని బాబురావు, సంధ్య లకు |

11. **పనివాడితనం** (కథల సంపుటి) – అట్లూరి మధుసూదనరావు, సూర్య ప్రకాశమ్మకు.

## 1.7 పురస్కారాలు :

అక్కినేని కుటుంబరావు గారు ఇటు సాహిత్యరంగం, అటు సినీరంగంలోనూ అనేక పురస్కారాలను పొందారు.

1. 'సొరాజ్యం' నవలకు 1981 లో స్వాతిమంత్లి వారు 'అనిల్ అవార్డ్' ను అందించారు.

2. ‘చేదుపాట’ నవలకు 1990 లో ‘అనిల్ అవార్డ్’ వచ్చింది.

3. ‘మోహనరాగం’ నవలకు 1987 లో చతుర నవలల పోటీలలో ప్రత్యేక బహుమతి లభించింది.

4. ‘కొల్లేటి జాడలు’ నవలకు 2018లో తెలుగు విశ్వవిద్యాలయం వారు ‘ఉత్తమ నవల’ అవార్డ్, తరువాత కీర్తి పురస్కారంతో సత్కరించారు.

5. ‘భద్రం కొడుకో’ సినిమాకు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా, ఉత్తమ బాల నటుడిగా రెండు జాతీయ పురస్కారాలు, రాష్ట్రప్రభుత్వం నుండి 3 నంది అవార్డ్ లు వచ్చాయి.

6. పాతనగరంలో పసివాడు సినిమాకు అంతర్జాతీయ అవార్డు లభిచింది.( కైరో ఇంటర్నేషనల్ ఫీలింఫెస్టివల్ లో సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ వచ్చింది.) రాష్ట ప్రభుత్వం నుండి నంది అవార్డులు వచ్చాయి.

7. ఈయన సినిమాలన్నింటికి 19 నంది బహుమతులు వచ్చాయి.

8. ఉత్తమ బాలల సినిమా దర్శకుడిగా రెండుసార్లు తాతినేని ప్రకాశరావు గోల్డ్ మేడల్స్ వచ్చాయి.

## 1.8 నాటక కర్తగా అక్కినేని కుటుంబరావు :

అక్కినేని కుటుంబరావుకు చిన్నప్పటి నుండి నాటకాలు వేసే అలవాటు ఉంది. చదువుకునే రోజులలో పాఠశాలలో తెలుగు మాష్టారు సోమయాజులు గారి ప్రోత్సాహంతో నాటకాలు వేసేవారు. ఎనిమిదోతరగతి చదివే రోజులలో కుటుంబరావు తన మిత్రులైనా భద్రయ్య, ఎన్.వి.ఆర్, జి.వి.కే. లతో కలిసి ‘ఇంటర్వ్యూ’ అనే నాటిక వేశారు. ఇందులో ‘కాంత కనకాలకు దాసులుకాని వారెవరయ్యా’ అంటూ సంభాషణల్లో చతురతని నటనలో తన వయసుకు మించిన పరిణతిని కనపరిచిన ‘ఇంటర్వ్యూ’ నాటికలోని గుమస్తా పాత్రధారి కుటుంబరావుకి ఉత్తమ నటుడి బహుమతి వచ్చింది. కుటుంబరావు గారు తొమ్మిదవ తరగతి చదివేటప్పుడు ‘ఈ ఇల్లు అమ్మబడును’నాటకం లో పిచ్చివాడి పాత్ర వేశారు. కుటుంబరావు సహజ నటనకు ఉత్తమనటుడి బహుమతి వచ్చింది.

తొమ్మిదో తరగతి చదివే రోజుల్లోనే నాటక పోటీలలో 'వీలునామా' నాటికను వేశారు కుటుంబ రావు పాత్ర పేరు బాలత్రిపుర సుందరి గయ్యాళి స్త్రీ. ఈ నాటికలో కూడా ఉత్తమ స్త్రీ పాత్రధారి బహుమతి కుటుంబరావునే వరించింది. పాఠశాలలో జరిగిన అనేక నాటకాలలో ఉత్తమ నటుడిగా అనేక బహుమతులను అందుకున్నారు.

కుటుంబరావు నవోదయ సాహితి, సాంస్కృతిక సంస్థలో సభ్యుడిగా ఉండేవారు. దీనిలో భాగంగా అనేక నాటకాలను వేశారు. ఈయన కార్మికుడిగా పనిచేస్తున్న కాలంలో ఇండస్ట్రియల్ రిలేషన్ బిల్ (ఐ.ఆర్.బి) ను ప్రభుత్వం తీసుకువచ్చింది ఈ బిల్లుకు వ్యతిరేకంగా 'దునియా కే మజ్దూర్ ఏక్ హో' అనే నాటకాన్ని వేశారు. అప్పటికి నవోదయ సాహితి, సాంస్కృతిక సంస్థ జన సాహితి, సాంస్కృతిక సమాఖ్యలో భాగంగా కలిసిపోయింది. ఈ సంస్థ వారు నిర్వహించిన ఈ నాటకంలో కుటుంబరావు కార్మికసంఘ నాయకుని పాత్రను పోషించారు. అలాగే 'భూమికోసం' అనే నాటకం 'గోవుల గొట్టు' అనే గిరిజన నాటకాలను కూడా వేశారు. ఈ కాలంలో ప్రజా సమస్యలపై స్పందించి సందర్భాన్ని బట్టి నాటకాలు వేసే వారు. ప్రజాసమస్యలకు అనుకూలంగా స్పందించి ప్రభుత్వాన్ని విమర్శించటమే ఈ నాటకాల ప్రధానోద్దేశ్యం. తరువాత కాలంలో అనేక నాటకాలకు డైరెక్టర్ గా పనిచేశారు. దాదాపు పది సంవత్సరాల పాటు వివిధ ప్రదేశాలలో అనేక నాటకాలతో పాటు 'జన వాహిని కదిలింది' అనే నృత్య నాటకాన్ని కూచిపూడి పద్ధతిలో వేసేవారు. దినిలో సూత్రదారుడిగా ఈయన స్టేజి మీద నిలబడి ఎన్నో పాటలు పాడేవారు.

## 1.9 ముగింపు :

అక్కినేని కుటుంబరావు కష్టాలలో పుట్టి కష్టాలలో పెరిగారు. చిన్నవయస్సు నుండే కష్టపడే మనస్తత్వం, ముక్కుసూటిగా వ్యవహరించటం తోచిన వారికి సహాయం చేయటం కృషి, పట్టుదల ఆయనలోని వ్య క్తిత్వానికి ప్రతీకలుగా కనిపిస్తాయి. మానవత్వానికి, మంచితనానికి ఆయనేప్పుడు విలువనిస్తారు.

రెండవ అధ్యాయం

# అక్కినేని కుటుంబరావు రచనలలో – ఇతివృత్తం

## 2.0 నవల

ప్రపంచ సాహిత్యంలోనే బహుళ ప్రాచుర్యం పొందిన సాహిత్య ప్రక్రియ నవల. పాశ్చాత్య సాహిత్యంలో నవలా ప్రక్రియ ప్రాచుర్యం పొందిన తర్వాతనే భారతీయ భాషలలోకి ప్రవేశించింది. మొదట్లో తెలుగు నవల పాశ్చాత్య ప్రభావం వలన వచ్చినా తరువాత దేశీయతను సంతరించుకుంది. ఒక జాతి సంస్కృతిని తెలుసుకోవటానికి నవల అత్యుత్తమ సాధనం. భారతీయ భాషలలో నవలా రచన క్రీ.శ. 19 వ శతాబ్దం ద్వితీయార్ధంలో ప్రారంభమైంది. క్రీ.శ.1865లో బంకించంద్ర రచించిన బెంగాలీ నవల 'దుర్గేశనందిని' భారతీయ భాషలలో వచ్చిన మొదటి నవల. తెలుగులో తొలి నవల ఏది అనే అంశం పై వాదోపవాదాలు ఉన్నాయి. క్రీ.శ.1867లో కొక్కొండ వెంకటరత్నం పంతులు రచించిన 'మహాశ్వేత' అనే నవలని మొదటి తెలుగు నవలగా భావించారు. అయితే ఇది సంస్కృతంలోని బాణుని కాదంబరికి అనువాదం కాబట్టి మొదటి నవలగా సాహిత్యకారులు అంగీకరించలేదు. తరువాత కాలంలో క్రీ.శ. 1872లో నరహరి గోపాలకృష్ణమ్మశెట్టి రచించిన 'శ్రీ రంగారాజచరిత్ర' ను తొలి నవల గా భావించారు. కానీ ఇది స్వతంత్ర రచనా కాకపోవటం, దీనిలో ఆధునిక నవలా లక్షణాలు లేకపోవటం వలన మొదటి నవల కాలేకపోయింది. తరువాత క్రీ.శ. 1878లో కందుకూరి వీరేశలింగం రచించిన 'రాజశేఖరచరిత్ర'ను మొదటి నవలగా సాహిత్యకారులు అంగీకరిస్తున్నారు. ఈ రచనకు వివేకచంద్రిక అనే పేరు కూడా వుంది. కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి గారు కందుకూరి వీరేశలింగం రచించిన రాజశేఖరచరిత్ర రచనను విమర్శిస్తూ రాసిన వివేకచంద్రిక విమర్శనంలో కందుకూరి వారి రచనకు నవల అనే పేరు పెట్టారు.

## 2.1 నవల నిర్వచనాలు

నవలకు ఈ నాటికి సరైన నిర్వచనం లేదు కాని విమర్శకులు వారి వారి వ్యక్తిగత అభిప్రాయాలను బట్టి నిర్వచనాలను ఇచ్చారు అవి :

- "వ్యక్తుల జీవితాన్ని ప్రధానంగా తీసుకొని సామాజిక జీవితాన్ని స్ఫురింపజేసే సాహిత్య ప్రక్రియ నవల" (సుదర్శనం,ఆర్.ఎస్-1973. పుట: 41)
- "సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా వ్యక్తుల జీవిత గమనాన్ని చిత్రిస్తూ జనుల ఆచార వ్యవహారాలను వ్యక్తీకరించే గద్య ప్రబంధం నవల" (నాగభూషణ శర్మ,మొదలి.1971. పుట:14)
- The Novel is the one bright book of life. (Antony beal.1919 : 09)
- నవల ఇలా ఇలాగే వుండాలి – ఇలా వుండకూడదు అని చెప్పే నిర్దేశిక సూత్రాలు అదృష్టవశాతు నవలకు లేవు. కాబట్టి నవలను వర్ణనాత్మక సూత్రాలతో మాత్రమే విశ్లేషించవలిసి వుంటుంది. (వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. 1994. పుట:9)
- Novel is pocket theatre – Marian Crawford.
- "Along printed story about imaginary characters and events" (Cambridge online Dictionary)
- "మనోరంజకమునతి విచిత్రమునైనా జీవితచిత్రణము నవల యనుట పండితార్ధము" (వెంకట కుటుంబరావు,బొడ్డుపాటి. 1971. పుట:10)
- "Being a novelist, I consider myself superior to the saint, the philosopher and the poet who are all great masters of different bits of man alive but never get the whole hog. The novel is one bright book of life" (Lawrence, D.H. 1973: 105)

## 2.2 నవలా – లక్షణాలు.

- " నవల గద్య కావ్యం

- యుగ చిత్రణే దీనికి ప్రప్రథమ ధ్యేయం. అంటే సమకాలీన సమాజ మానవ జీవితాల చిత్రణయే దీని లక్ష్యం.
- సహజమైన, స్వాభావికమైన శైలి దీనికి ప్రాణం.
- సర్వ మానవ జీవితానికి వ్యాపకమైన, విస్తృతమైన రూపం నవలలో వుంటుంది.
- ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సర్వ విషయాల మీద రచయిత వాఖ్యానానికి ఇందులో ఆస్కారం వుంటుంది.
- కాల్పనిక సాహిత్యానికి సరళమైన, స్వాభావికమైన రూపం నవల
- వ్యక్తుల కార్యాలు, చరిత్ర సంఘటనలకు బలం.
- మనోరంజకతతో పాటు విజ్ఞాన సముపార్జనం కూడా ఇందులో వుంటుంది.
- యదార్థ జీవితంలో జరిగిన సత్యాలన్నీ నవలలో ప్రతిబింబిస్తాయి.
- వేదన, భావుకత ఈ రెండు నవలకు ప్రేరణ శక్తులు.
- ఒక వ్యక్తి జీవితాన్ని గురించి కాని, జీవితంలో ఒక ముఖ్య భాగాన్ని గురించి కాని నవల చిత్రిస్తుంది.
- వివరణాత్మకము, వాఖ్యనాత్మకము, నాటకీయము అయిన శైలీలో ఏ ఒక్క దానికి గాని, అన్నింటిని గాని నవలలో ప్రతిబింబింపజేయవచ్చు.
- నిద్రావస్థలో వున్న సర్వ విషయాలను, ఉద్వేగాలను వెలికి తెచ్చి వర్ణించటానికి తగిన సాధనం నవలే" (నాగభూషణశర్మ,మొదలి. 1971. పుట:5,6)

## 2.3 నవలలోని ప్రధానమైన అంగాలు.

నవల, కథలలో ఈ ప్రధాన అంగాలు వుంటాయి. వీటి వలన రచనలోని సర్వవిషయాలను కూలంకషంగా అర్థం చేసుకోవచ్చు.

- " వస్తువు (Theme)
- ఇతివృత్తం (Plot)
- నేపథ్యం (Background)

- పాత్రలు (Characters)
- సన్నివేశాలు (Scene)
- దృక్కోణం (Point of view)
- శైలి (Style)
- రచయిత దృక్పథం (Perspective)

"నవలకు కథ వస్తువు జీవితం నుంచి లభిస్తుంది. తన జీవితంలో తటస్థించే అనేక రకాలైన అనుభవాల నుంచి తనను బాగా కదిలించిన అంశాన్ని నవలా రచయిత వస్తువుగా స్వీకరిస్తాడు. ఆ వస్తువును ఆవిష్కరించటానికి ఏర్పరచుకున్న కథ పరిణామక్రమమే ఇతివృత్తం. ఇతివృత్తంలో సంభావ్యత, సహజత్వం సాధించటానికి నేపథ్య చిత్రణ అవసరం. కథలోని అనేక పాత్రలలో ఎవరి దృష్టి నుంచి కథ ఆవిష్కృతమవుతుంది అన్న విషయాన్ని సంకేతించేది దృక్కోణం. కథలో అన్నిటికంటే ఆకర్షణీయమైనవి, కథను సజీవం చేసేవి పాత్రలు. రచయితకు తాను ఎనుకున్న సమస్య పట్ల ఎటువంటి దృష్టి ఉన్నదో తెలిపేది అతను నవల ద్వారా, నవలలోని అన్ని అంగాల ద్వారా వ్యక్తంచేసేది దృక్పథం. ఈ దృక్పథాన్ని గ్రహించటానికి తోడ్పడేది శైలి. శైలి అంటే కేవలం భాష, రచనా నైపుణ్యం, అలంకార సామగ్రి కాదు. రచయిత 'కంఠస్వరం' (Tone) శైలి ద్వారా వ్యక్తవుతుంది. అంటే ప్రతిపాదిత విషయాన్ని రచయిత హేళన చేస్తున్నాడా, దయతో చెబుతున్నాడా, తాత్వికంగా వాఖ్యానిస్తున్నాడా, హాస్యం చేస్తున్నాడా ఇత్యాది విషయాలను రచయిత శైలి నిరూపిస్తుంది".

(సివిల్ సర్వీసెస్ మేయిన్స్– పుట: 348).

ఈ అధ్యాయంలో అక్కినేని కుటుంబరావు రచనలలోని ఇతివృత్తాలను వివరిస్తాను.

## 2.4 సొరాజ్జెం.

అక్కినేని కుటుంబరావు సొరాజ్జెం అనే ఈ నవలను కృష్ణజిల్లాలోని చౌటపల్లి గ్రామంలో, మరికొన్ని ఇతర గ్రామాలలో జరిగిన యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందించారు. ఈ నవల చౌటపల్లిలో గల మాలపల్లిలోని దళిత వర్గానికి చెందిన ఎంకడి కుటుంబం చుట్టూ తిరుగుతుంది. ఎంకడి భార్య పద్దాలు, కొడుకు తిరుపతి. ఎంకడికి, పద్దాలుకి స్వాతంత్రం రోజు పుట్టి ఆ వూరి పెద్ద బ్రహ్మం గారి చేత స్వరాజ్యం అని నామకరణం చేయించుకొని అందరి చేత సొరాజ్జెంగా పిలువపడ్డ ఎంకడి కూతురు సొరాజ్జెం ఈ నవలకు నాయిక.

సొరాజ్జెం నవల కాలం 1947 ఆగష్టుతో ప్రారంభమవుతుంది. వందేమాతరం పాటలతో, మూడు రంగుల జెండాలతో వూరంతా కోలాహలంగా వుంటుంది. ఆ వూరి పెద్ద బ్రహ్మం స్వాతంత్రం గురించి ఉపన్యాసం ఇస్తాడు. సభ ముగిసిన తరువాత ఏర్రెంక్కడు తన భార్య పద్దాలుతో స్వతంత్రం ,స్వతంత్రం అంటాడెంటి బ్రహ్మం గారు మొన్నా మధ్య ఒక రోజు మోటూరు కాడ రైలు పట్టాలు పీకెశాం. అప్పుడు కూడా ఇలాగే వందేమాతరం అని కేకలేశాం తెల్లోడి రాజ్యం పోవాలన్నాం అయితే అంత మాత్రానికే తెల్లోడి రాజ్యం పోయిందా? వాడు పెద్ద తెలివైనవాడు అంటారు కదా అంత తెలివైన బుర్ర పరారైందా తెల్లోడు మొత్తానికి ఏర్రోడి లాగున్నాడే అంటాడు. మరి బ్రహ్మం గారు మనమందరం అన్నదమ్ములం అన్నారు కదా నిజంగానే అందరూ అలా అయిపోతారంటావా అంటుంది పద్దాలు. అప్పుడు ఏర్రెంక్కడు ఓసి పిచ్చిదాన మన మందరం ఓక్కటే అనగానే కమ్మ దొరలు మాల లవుతార మాల వేదవలు కమ్మ దొరలవుతారా అంటాడు ఎంకడు. సరేలే సంబరం మనకేమన్నా పొలం ఇస్తారేమో అనుకున్న ఇంక అంటుంది పద్దాలు. ఒక రోజు ఎంకడు కట్టెల కోసం మూల్లంక వెళ్ళి వూరు చేరే సమయానికి చీకటి కమ్ముకొస్తుంది అమరయ్య ఎదురై

"ఎక్కడిది రా కంపా ..అంటాడు

మూల్లంకలోదండే

ఊ ....తాటి కాయలేవ్వరి చెట్టుయ్ రా ?

తమరివి గాదుండే

ఎవరయ్ రా లంజా కొడకా నాయైతే ఎముకల్లో సున్నం లేకుండా కుమల పొడవనూ" **(సొరాజ్జెం. పుట:50)** అంటూ తన కుల అహంకారాన్ని ప్రదర్శిస్తాడు. ఒక్క రోజు తెల్లగా మాలపల్లికి వెన్నెలోచింది అది కూడా ఆకాశం మీదుగా వచ్చింది కాబట్టి గాని లేకపోతే దొరలు మాలపల్లికి వెన్నెల్ని రానిచ్చే వారు కాదేమో.

ఓ రోజు సొరాజ్జెం అయ్యా చనిపోయిన వారెక్కరుంటారే అని ఎంకడిని అడుగుతుంది. ఎంకడు స్వర్గానికో నరకానికో పోతారంటాడు. కాల్చేతారన్నావుగా ఎట్టా పోతారు? అంటుంది కాల్చేసిన పోతారు అంటే ఈ శరీరంతో కాదు లోన జ్యోతి వుంటుంది అది పోతది అంటాడు ఎంకడు. పద్దాలు అందుకొని అయితే సోమయ్యా గారు ఎక్కడికెళ్తాడెంటి అంటుంది ఎక్కిరింతగా. స్వర్గానికే అంటాడు ఎంకడు. ఆ ఎల్లకేం ఈ పాటికి నరకంలో కుమలబోడుతుంటారు అంది పద్దాలు కసిగా. కాదు స్వర్గానికే పోతాడామారాజు ఎన్ని పూజలు చేయించాడు. అవన్ని వృధాగా పోతాయా నీకేం తెలుస్తుంది నీ మొక్కం అంటాడు. ఆ నీకే తెలుస్తుందిలే ముగ్గురుపెళ్ళాలని మందుపెట్టి చంపాడంటారు తెలుసా అంటుంది పద్దాలు. ఆయన పెళ్ళాలను ఆయనెమన్నా చేసుకుంటాడు దానికి, దీనికి ఎం సంబంధం లేదు అంటాడు ఎంకడు. ఎందుకనంటా? అంటుంది పద్దాలు వెటకారంగా. బ్రహ్మనుడి పుట్టుక మరి అంటాడు ఎంకడు. దేవుడు అందరికీ సమానమే అంటారుగా మరి అంటుంది పద్దాలు. ఎంకడు అందరికీ సమానమెంటి ఎంతైనా బ్రాహ్మణుల దారి వేరు అంటాడు ఎంకడు.

ఈ నవలలో మరోక యదార్ధసంఘటన జోజిగాడి హత్య. జోజీ నల్లచంటబ్బాయి అనే భూస్వామి దగ్గర పాల్లేరుగా పని చేస్తుంటాడు. దొంగతనం కేసులో దొరలు జోజీని సజీవదహనం చేసి పొల్లం గట్టున కొట్లాటలో జోజీని చంపారని మాలపల్లెలోని నలగురు యువకులను జైల్లో వేయిస్తారు. ఎంకడి కొడుకు తిరుపతి ఇప్పుడిప్పుడే లోకాన్ని తేరిపార చూస్తున్నాడు. తన తండ్రి పాలేరే, తన తాతలు పాలేర్లే, తను పాలేరే రేపు పెళ్ళిచేసుకుంటే తన పిల్లలు పాలేర్లే అంటూ

ఆలోచిస్తుంటాడు. తిరుపతి ఒక సారి ఆటలాడుకుంటూ బంతి కోసం  బడి కిటికీ దగ్గరికి వెళ్తే  మాల ముండా కొడుకుల్లారా పొండవతలికి అని తిట్టారని తిరుపతి మళ్ళీ ఆ ఛాయలకి పోలేదు.

మాల సహదేవుణ్ణి వాళ్ళదొర ఎర్రసత్యం కొట్టడాన్ని మాలపల్లి యువకులు సహించలేకపోతారు. ఎందుకు కొట్టాడు క్షమాపణ చెప్పాలని అడగటానికి వెళ్లినందుకు  ఏంర్రా లంజ కొడుకుల్లారా ? నా ఇంటి మీద కింతమంది వచ్చి పడ్డారు ఎందుకురా నేనేమైన మీ పెళ్ళాల పక్కన పడుకున్నాన ....అంటూ అహంకారంతో వూగిపోతాడు. ఒరేయ్ తిరుపతిగా నువు వెర్రెంక్కడి కొడుకువి కదరా నీకు వెర్రిఎక్కింది రా వెర్రి లంజోడక నీకు వెర్రి ఎక్కింది చాలక మాల లంజా కొడుకులందరిని వెర్రి ఎక్కించి అర్ధరాత్రి నా మీదకు యుద్దానికి వచ్చావా రా ..అంటాడు. అతని సహజమైన కులమదం, అధికార మదం, ధనమదం అన్ని  అతన్ని అలా పలికించాయి. పెద్దోల బెదిరింపులు, చిన్నవారి ఎదిరింపులు ఎక్కడి కక్కడ సాగాయి. సహదేవుని  విషయం జరిగినప్పటి నుండి మాలపల్లే అన్నా మాల లన్నా దొరలకి వొళ్ళు మండి పోతుంది. తిరుపతి పని బడితే వూరికి సగం పీడ వీరగడవుతుంది అని ఆ వూరిని వుద్దరించే ఆసాములు  గట్టిగా విశ్వసించారు. అనుకున్నట్టు గానే తిరుపతిని పాలేరు పనిలో నుంచి తిసివేశాడు వాళ్ళ దొర. తిరుపతి పని లేక రోజు కూలీ పనులకు వెళ్ళే వాడు. నిత్యవసర ధరలు పెరగటం వలన కూలీరేట్లు పెంచాలని కూలీలు భావించారు. అనుకున్నట్టుగానే ఆ ఊరి కూలీలు ఆ ఊరి దొరలను కూలీ పెంచమని అడుగుతారు కూలీ పెంచకపోగా దొరలు పక్కవూరి నుంచి కూలీలను పిలుచుకోస్తారు. తిరుపతి పక్కవూరి కూలీలకు విషయం చెప్పి కూలీ పెంచాలని చెప్పి వారి మద్దతు కూడగడతాడు. దొరలకు తిరుపతి ఒక పెద్ద సమస్యగా తయారైతాడు. ఎలాగైనా తిరుపతిని చంపాలని భావించి పొరుగురిలో కూలీల మద్దతు కోసం వెళ్ళి వస్తున్న తిరుపతి, వేంకటేశులను చంపటానికి  పక్కురి నుండి గుండాలను తీసుకు వస్తారు దొరలు. పక్కురి కూలీల మద్దతు కూడ కట్టుకొని వస్తున్న  తిరుపతి, వెంకటేశులు ఆ రోజు రాత్రి వర్షంలో చంపేయబడతారు.

సొరాజ్జెం తండ్రి మరణాన్ని మర్చిపోక ముందే తన అన్న మరణంతో శారీరకంగాను, మానసికంగాను కుంగిపోతుంది. తల్లి మంచానపడటంతో చేసేది లేక బతుకు భారాన్ని మోస్తుంది.

కూలీలకు వెళ్తూ, పిడకలు ఏరుతు జీవనాన్ని కొనసాగించే సమయంలో అనేక సంఘటనలను చూస్తుంది. దొరలు వాళ్ళ డబ్బు, పలుకుబడి, కులం వలన దళిత మహిళలను శారీరకంగా లోబరుచుకునే వారు. దళిత మహిళల పేదరికం, తక్కువకులం కారణంగా అనేక అవమానాలను ఎదుర్కొన్నారు. సొరాజ్జెం పొలం గడ్డి వాముల్లలోనూ, కళ్ళాలలోనూ అనేక దమయంతులను, అహల్యలను చూస్తుంది. తరువాత జీవిత పరిస్థితులు అనుకూలించక బతుకుతెరువు కోసం వేరే వూరి బాట పడుతుంది. దీనితో ఈ నవల ముగుస్తుంది.

## 2.5 వేణుగానం.

ఈ నవల వేణు అనే విద్యావంతురాలైన యువతి భావజాలం చుట్టూ తిరుగుతుంది. ఆమెకు తన జీవితమంతా కలిసి బ్రతకవలసిన వ్యక్తి గురించి కొన్ని స్పష్టమైన భావాలుంటాయి. ఎప్పుడైనా ఏ పుస్తకమో చదువుతూ చదువుతూ ఒక్కసారి ఆలోచనల్లోకి వెళ్లిపోతుంది. తను చదివే పుస్తకాల్లో మంచి వ్యక్తిత్వంతో, సహృదయంతో, స్త్రీల పట్ల సానుభూతితో సమాన గౌరవ అభిమానాలు వ్యక్తంచేస్తు ఒకరిద్దరు మంచి వ్యక్తులు కనబడుతుంటారు. కాని నిజ జీవితంలో నిజంగా వుంటారా అనుకుంటూ వుంటుంది. వేణు మిత్రుడు శేఖరం తన మిత్రుని సహోదరుడైన వెంకట అప్పయ్యను వేణుకి పరిచయం చేస్తాడు. వేణు చాలా సరదా మనిషి. చాలా చాతుర్యంగా మాట్లాడుతుంది. ఈ వెంకట అప్పయ్య అనే పేరువెంట మనం గనుక బయలుదేరి వెనక్కి వెళ్ళితే ఆ మొదటాయన ఏ రాతి గదో పట్టుకొని ఎ కీకారణ్యం లోనో వేటాడుతూ వుండి వుంటాడు అని అంటూ నవ్వుతుంది.

వేణు, శేఖరం, వెంకట అప్పయ్య ముగ్గురు కలిసి కౌశిష్ సినిమాకి వెళ్తారు. అక్కడ ధీనంగా వున్న ముసలామే మొఖం వాచీ ధీనాతి ధీనంగా చెయ్యి చాపింది ఇంత వయస్సులో ఓ మనిషి మరొక మనిషి దగ్గర చెయ్యిచాపి అడగవలసి రావటం చూసి వేణు హృదయం బాధతో ముడుచుకు పోతుంది. శేఖరం ఆమెను కసురుకుంటాడు. సినిమాకి వెళ్ళిన వేణుకి కొన్ని అనుభవాలు ఎదురవుతాయి. ముసలి ఖడ్గమృగాల లాంటి మనుషులు వెక్కిలివేషాలు వేసుకొని ముక్కుపచ్చలారని ఆడపిల్లల్తో చేసే శృంగారం చూసి ఈలవేసి, ప్రతి పదంలోనూ, ప్రతి అక్షరంలోనూ బూతుధ్వనించెట్టు రాసిన, పాడినపాటలను, వేసే గంతులను చూడటానికి ఒక ప్లాన్ ప్రకారం అలవాటు చేయబడ్డ ప్రేక్షకులను చూసి అసహించుకుంటుంది. ఆ రోజు జరిగిన ప్రతి సంఘటనలలోను శేఖరం విలువలు వేణుకి స్పష్టంగా తెలుస్తున్నాయి. చాలామందికి చాలావిషయాలు తెలియవు అందుకే కొన్ని సందర్భాలలో సరిగ్గా ప్రవర్తించటంలో ఫేయిలవుతుంటారు. ఆ ప్రవర్తనల వెనుక వున్న పొరపాటులను చెబితే సరిదిద్దు కుంటారు అనుకుంటుంది. “చదువు కున్న స్త్రీల పట్ల మీ అభిప్రాయం ఏంటని శేఖరంను అడుగుతుంది వేణు. చదువుకున్న స్త్రీలకు గర్వం వుంటుంది అంటాడు శేఖరం. గర్వం అనేది

ఆజ్ఞానంగా వుండే ప్రతి మనిషికి వుంటుంది. దాదాపు ప్రతి వాళ్ళు ఏదో ఒక ఆజ్ఞానం లోనే వుంటారు. గర్వం అందరికీ ఏదో ఒక లేవల్లో వుంటుంది మిడి మిడి జ్ఞానంతో వుండే వాళ్ళు ఆడవాళ్ళైన, మగవాళ్ళైన తామేదో గొప్ప చదువులు చదివామని మిగిలిన వాళ్లందరికన్న తామేదోగొప్ప వాళ్ళమని వాళ్ళు భావిస్తుంటారు" **(వేణుగానం పుట:43)** అంటుంది వేణు. అసలు ఈ చదువుకున్న వాళ్ళు ప్రతిదానికి స్త్రీలు, పురుషులు సమానత్వం, హక్కులు అనడం నాకంత బాగుండదు అంటాడు శేఖరం. స్వేచ్ఛా, స్వాతంత్రాల గురించి తెలిసిన స్త్రీలు తమని నీచ పరిచే సంగతులేమిటో తెలుసుకున్న స్త్రీలు తమని కించ పరిచే ప్రతి పనిని విమర్శించాల్సిందే అంటుంది వేణు. ఆర్థికంగా స్త్రీలు పురుషుని మీద ఆధారపడడం వలనే వాళ్ళ జీవితాలు ఇలా వుంటున్నాయని అనుకుంటుంది వేణు.

మనిషిని మనిషిగా అతని ప్రవర్తనని, అతని సంస్కారాన్ని, అతని విలువల్ని బట్టి చూడాలి కాని అతని కున్న డబ్బుని బట్టో అతనికి కున్న డిగ్రీని బట్టో కాదు అని వేణు అనే ఈ మాటలు వింటున్న వెంకటప్పయ్య వేణు గారు ఎంత అధ్భుతంగా ఆర్గ్యూ చేస్తారు! ఎంతచక్కగా ఆలోచిస్తారు! ఎంత బలమైన వ్యక్తిత్వం ఆమెది ! ఎంత మంచి అభిరుచులు వున్నాయి ఆమెకు అనుకుంటాడు.

సుందర్రావు ఎవరన్నా ఏదన్నా ఒక పని చేశారంటే దాని వలన తప్పనిసరిగా లాభం వుంటేనే చెయ్యాలి అని అతని అభిప్రాయం అతని ఆలోచనలన్ని లెక్కలతో కుడి వుంటాయి. అందుకే ఆయన సైన్స్ లెక్చరర్ అయినా పరిచయస్తులందరు లెక్కల మాస్టారు అనే అంటారు. సుందరరావు యేటువంటి మాటలు మాట్లాడటానికైనా వెనుకాడడు మనం అతన్ని ఎన్ని మాటలు అన్న సరదాగా తీసుకుంటాడు లేదా మన తెలివి తక్కువ తనానికో, మన తెలియని తనానికో జాలితో కూడిన నవ్వు నవ్వుతాడు మనుషులు ఎందుకింతలా డబ్బుకి బానిసలవుతారు అభిమానాలుండవు, అప్యాయతలు వుండవు తల్లి తండ్రులకు ఇచ్చే నాలుగు రూపాయలతో ఏమేమి కొనొచ్చో ఆలోచిస్తారేమిటి మనుషుల స్వభావాలు అలా ఎడిచాయి అనుకుంటుంది వేణు విరక్తిగా. కష్టాల్లో పుట్టి కష్టాలలో పెరిగిన మనుషులు రెండు రకాలుగా తయారవుతారు. ఒక రకం ఆ కష్టాలకు కారణం అయిన డబ్బును కేర్లెస్ గా చూస్తే ఆ డబ్బు ఎంతై నా సరే, ఎలాగైనా సరే ముడి వేసే రకం రెండో వారు. ఈ

లెక్కల మాస్టర్ రెండో రకం మొదటగా ఈ లెక్కల మాస్టర్ తోనే వేణుకు పెళ్ళి సంబంధం వస్తుంది. కాని తరువాత కొన్ని కారణాల వలన అది కుదరక వేణు మిత్రురాలిని చేసుకుంటాడు.

వెంకట అప్పయ్య చాలా సున్నితమైన మనస్తత్వం కలవాడు. అతనికి పుస్తకాలు చదవటమంటే పిచ్చి. వేణు, వెంకటప్పయ్యల మధ్య పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు వెంకటప్పయ్య అమ్మ చూసిన సంబంధాన్ని చేసుకుంటాను అమ్మను కష్టపెట్టడమంటే మనుసుకి చాలాకష్టంగా వుంటుంది అంటుంటే వేణు మనసు అతని పై వాత్సల్యంతో నిండిపోతుంది. కొడుకు తనకు ఇష్టమైన పిల్లని పెళ్లి చేసుకొని సుఖంగా వుండాలని కోరుకునే తల్లులు కూడా కరువయ్యారుగా లోకంలో ....తల్లులకి కొడుకుల సుఖం కన్నా కోడలు తెచ్చే సంపద మిదే కన్ను. కొడుకు ఎలాంటి స్వభావం కలవాడు? అతనికి ఎలాంటి స్వభావం కల అమ్మాయి అయితే ఇద్దరు సుఖంగా వుంటారు. అని ఆలోచించే తల్లులు చాలా అరుదుగా వున్నారు. అసలు ఈ సుఖం అనే పదానికి పర్యాయపదం డబ్బుగా వుంది ప్రస్తుతం. పెళ్లి అనేది అమ్మాయి డబ్బుకి, అబ్బాయి ఆశకి టాలి అయితే చాలు ఎంత కాలం ఇద్దరి స్వభావాలు ఆశలు, ఆశయాలు చూడక డబ్బు, కులము, ఆస్తి, తాత ముత్తాతల వంశ గౌరవాలు, ఉద్యోగావకాశాలు, బంధుత్వాలు చూసి పెళ్లిలు జరుగుతాయో అంత కాలం ఎంత మంచి మనుషులైన సరే ఈ పెళ్లి రొంపిలో పడితే అంతే. లైఫ్ పార్ట్నర్ కి సంబందించిన విషయంలో రాజీపడకూడదని కచ్చితంగా అనుకుంటుంది వేణు. ఒక్కోసారి తనకే అనుమానం వస్తుంది. జీవితంలో ఎప్పుడైనా తనకు నచ్చిన వ్యక్తి కనిపిస్తాడా? అని ఇన్ని మంచి పుస్తకాలను ఎంత మందో చదువుతారు ఇంత మంచి ప్రకృతిని ఎంత మందో చూస్తారు, ఇష్టపడతారు లోకం నిండా ఎన్నో మంచి సంగతులుంటే

“ తనలా ఆలోచించే వాళ్ళు

తనలా కలలుగనే వారు

తనలా కోరుకునే వాళ్ళు. ఎందుకుండరు? అనుకుంటుంది.” (**వేణుగానం పుట:89**)

పెళ్లి విషయంలో శేఖరంతో వచ్చిన విభేదాల వలన వేణు, శేఖరం స్నేహితులుగా విడిపోతారు. అప్పుడు వేణు అనుకుంటుంది. మనుషులు అంతే! బాగా వున్నన్ని రోజులు నెలలు,

సంవత్సరాలు  ఒక్కోసారి జీవితాంతము అలా వుంటారు ఎప్పుడన్నా ఒక దుర్లక్షణం మొదలైందా ఇక అంతం చూస్తారు. మనుషుల స్వభావాలలో అట్టడుగున ఆటవికం, మృగత్వం, రాక్షసత్వం అలానే వున్నాయేమో! అందుకే నెమ్మది నెమ్మదిగా మొదలై ఒక్కసారిగా తమ నీచత్వాన్ని, హీనత్వాన్ని చూపిస్తారు అనుకుంటుంది.

“ మంచి మనుషుల్ని మంచిగా చూసుకోవటానికి

సున్నితమైన వాళ్ళని సున్నితంగా స్వీకరించటానికి

అద్భుతమైన  వ్యక్తులని అందంగా జీవితంలో నిల్పుకోవటానికి

అవన్ని అతనికి ఉండాలి.

ఒక్కోసారి ఇవేమి లేకుండానే అటువంటి మనుషులు మన జీవితాలలోకి వచ్చేస్తారు వాళ్ళని వీళ్ళు నిలుపుకోలేరు. విళ్ళ విలువ తెలిశాక వాళ్ళు వుండలేరు వున్నారు అంటే వాళ్ళ సున్నితాలు, మంచితనాలు అద్భుతమైన వ్యక్తిత్వాలు ....అన్ని  చనిపోయాయనమాట!” (**వేణుగానం పుట:104**)

వేణు వెంకటప్పయ్యతో కలిసి వాళ్ళు పని చేసే ఫ్యాక్టరీలను చూడటానికి వెళ్తుంది. వెంకటప్పయ్య వేణుతో కార్మికుల శ్రమను గురించి, వాళ్ళు సృష్టించే వస్తుసముదాయాలను గురించి వేణుకు వివరిస్తుంటాడు. నిజంగా కార్మికులు  ఎంత గొప్పవాళ్లు ఎంతెంత అద్భుతమైన వస్తుసముదాయా లను సృష్టిస్తున్నారు. కార్మికులు, కష్టజీవులు, మేధావులు తలుచుకుంటే కాని పనివుందా? వెన్నెలలో చల్లగామెరిసే తాజ్ మహల్ నుంచి ఇనుపముక్కలతో రకరకాల వస్తువులని ..గుండు సూదులనుంచి  బ్రహ్మాండమైన మిషన్లదాకా  కార్మికులు ఎంతెంత అద్భుతమైన వస్తువులను తయారు చేస్తున్నారు. అక్కడ తయారు చేస్తున్న మిషన్ లను చూస్తున్నకొద్ది  కార్మికులు లెకపోతే దేశం,దేశ ప్రగతి లేదనే సంగతి బాగా స్పష్టమైపోయింది వేణుకి. దేశం అంటే కార్మికులు, కర్షకులే అని భావిస్తుంది వేణు.

మీ జీవిత ధేయం ఏమిటి? అని అడుగు తుంది వేణు వెంకటప్పయ్యని  ఎప్పటికైనా నా లాంటి మనిషిని ప్రేమించటం, ప్రేమించబడటం. మానవుడు ఆశాజీవి  మనకు కావలసిన స్నేహం, ప్రేమ

దొరుకుతాయనే మనం బతుకుతాం అలానే ప్రతి వాళ్ళు వాళ్ళకి కావాల్సినవి ఎప్పటికైనా వారికి దొరుకుతాయనే నమ్మకంతో ఎన్నెన్ని కష్టాలు కూడా పడటానికి సిద్ధపడతారు అంటాడు వెంకట అప్పయ్య. అప్పుడు వేణు మనసులో అనుకుంటుంది మనిషి ఎంత అద్భుతం మనసు ఎంత సున్నితం భావాలెంత వున్నతం అనుకోని తన్మయత్వంతో వెంకటప్పయ్య వంక చూస్తుంది వేణు. ఇద్దరు కౌగిలిలో బంధిలవుతారు దీనితో ఈ నవల ముగుస్తుంది.

## 2.6 అథోజగత్ సహోదరి.

ఈ నవల ప్రధానంగా దుర్గా అనే పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఈ నవలలో 1960 నుండి 1980 వరకు గల కాలంలో వ్యభిచారంలోకి బలవంతంగా నెట్టబడ్డ స్త్రీల పరిస్థితిని, వారి చుట్టూ హింసావలయంగా ఉన్న పోలీసు, న్యాయ వ్యవస్థలను గురించి ఈ నవలలో రచయిత చాలా చక్కగా వివరించారు. 1960 వ దశాబ్దం నుంచి పేదరికం కారణంగా అన్ని కులాలకు చెందిన స్త్రీలు వ్యభిచార వృత్తిలోకి లాగబడ్డారు స్త్రీల శరీరాలతో లాభసాటి వ్యాపారం చేయవచ్చు అనే దుర్మార్గమయిన ఆలోచన అనేక మందిని ఆ వ్యాపారంలోకి దించింది. అమ్మాయిలను ఎత్తుకు పోవటం, అమ్మేయటం, బలవంతంగా ఆ వృతిలోకి దింపటం. వీరి శ్రమ మీద పట్టుకోసం వారి పై తీవ్ర నిర్భందాన్ని ప్రయోగించటం ఈ స్త్రీలకు ఇతర ప్రపంచంలో బొత్తిగా విలువ లేకుండా పోవటం దాని వలన ప్రపంచంతో వీరి సంబంధాలు బలహీన పడడం వీరి పై భౌతికదాడులు, హింస ప్రయోగించటం వీరి ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా పని చేయించటం 60వ దశాబ్దం తరువాత విపరీతంగా పెరిగాయి.

దుర్గా తన తండ్రి చావు బతుకులలో వుంటే దాన్ని ఆసరగా తీసుకొని దుర్గాను డాక్టర్ లొంగ తీసుకుంటాడు. గొప్ప గొప్ప చదువులు చదివి పెద్ద పెద్ద జీతాలు తీసుకుంటూ ఇంట్లో మహాలక్ష్మి లాంటి భార్యలను వుంచుకొని కారులల్లో తిరిగే మారాజులకు కూడా ఇలాంటి చిన్న బుద్దులు ఎందుకుంటాయో కనీసపు దయా దాక్షిణ్యాలు ఎందుకు వుండవో అనుకుంటుంది దుర్గ. అక్కడ ఉన్న నర్స్ తను ఆ వృత్తిలోకి రావటానికి ఎన్నెన్ని పాట్లుపడాల్సి వచ్చిందో దుర్గకి చెబుతుంది. ఈలోకం అంతా అలాగే వుంది. నువ్వెంత పనిచేయి ఎంత కష్టపడు లాభం లేదు. నికో మగాడి అండ లేకపోయిందంటే నీ బతుకు కుక్కలు చింపిన విస్తరే అనుకో డబ్బు లేక అండగా మగాడి తోడు లేక ఈలోకంలో ఆడపిల్ల బతకటం కష్టమే దుర్గ. ఈలోకంలో ఆడపిల్ల ఒంటరిది దిక్కులేనిది కనిపిస్తే మామూలుగా చూసే మగాళ్లు లేరని ఒక్కడేమిటి మగపుట్టుక పుట్టిన ప్రతి వాడు ఆడమనిషిని అదే మొదటిసారి చూస్తున్నట్టుగా వయసులో పెద్ద వాళ్ళైనా, చిన్న వాళ్ళయిన ఆడపిల్ల కనపడగానే

గుణంలో మాత్రం కుక్కల్లాఅయిపోతారు అంటుంది. తండ్రి మరణం తరువాత దుర్గా అనేక ఇబ్బం దులను ఎదుర్కోవలసి వస్తుంది. తరువాత తనకు తెలియకుండానే వ్యభిచారగృహానికి అమ్మివెయ్య బడుతుంది.

రేణు (సీమ టపాకాయ్) లాంటి అందమైన ఆడపిల్లల్లు కూడా తెలిసి తెలియని వయసులో జీవితాలను ప్రేమ పేరుతో తమకే తెలియని సంసార లంపటత్వంలో మంట కలుపుకోవటం కనిపిస్తుంది. రేణు తను చదివిన ఒక నవలలో హీరోయిన్ అందంవల్ల, నాజూకైనా మనస్తత్వం వలన, అమాయకత్వం తొణికసలాడే ముఖం వలన పల్లెటూరి నుంచి మద్రాస్ కు వచ్చి ఆంధ్రుల అభిమాన తారగా వెలుగొంది తాను ప్రేమించిన పల్లె కారుణ్ణి పెళ్ళాడి ఎలా స్వర్గ సుఖాలు పొందిందో వుందే కాని ఈ సినిమా లోకపు ఊబి గురించి యిసుమంతైనా లేదు. రేణు కూడా సినిమారంగంలోకి రావాలనే ఆసక్తితో తన ప్రియుడు రామ్మోహన్ తో కలిసి మద్రాస్ కు వస్తుంది. కాని ఆడదానికి ఏ వేషం కావాలన్న ముందు తన వేషం విప్పి అందరికీ కనపడాలి అని గ్రహించిన రామ్మోహన్, రేణు ఇద్దరు ఈ సినిమా లోకపూ కలల నుండి ఒక్కసారి వాస్తవంలోకి వస్తారు. ఈ సినిమా లోకపు ఎండమావులను నమ్ముకుంటే మన దాహం తీరదు పరుగు తప్ప ఫలితం వుండదు. అని భావించి అక్కడ వుండి మరుసటి రోజు అక్కడ నుండి వచ్చేయాలని భావించి ఒక లాడ్జ్ లో బస చేస్తారు. రేణు మీద కన్నేసిన లాడ్జ్ ప్రొపరైటర్ రామ్మోహన్ ను హత్య చేయించి రేణును బలాత్కరించి వ్యభిచార వృత్తిలోకి దింపుతాడు. ఈ విధంగా రేణు తన ప్రమేయం లేకుండానే వ్యభిచారవృత్తిలోకి నెట్టివేయబడుతుంది. తనకు తప్పక ఇలా అయింది అనుకుంది దుర్గా కాని రేణు చదువుకున్న పిల్ల కాస్తో కూస్తో ఆస్తి పాస్తులు, తల్లితండ్రులు వున్న పిల్ల మనుషుల అమానుసత్వం వల్ల ఇలా అయేపోయిందంటే ఇంకా ఎంతెంత మంది ఆడపిల్లలు ఎన్నెన్ని రకాలుగా ఈ మురికి కూపంలోకి బలవంతంగా, నిర్ధయగా తొయ్యబడుతున్నారో. ఎంత మంది స్త్రీలు ఇలా ఈ వ్యభిచార కుపాలలో కుళ్లిపోతున్నారో తలుచుకునే కొద్ది స్త్రీల మిద విపరీతమైన జాలి, ప్రేమ పురుషుల మిద తీవ్రమైన కోపం, జుగుప్స అసహ్యం పెరిగిపోతుంది దుర్గకి. ఒక స్త్రీకి మానభంగం అయ్యింది అంటే అది స్త్రీకి కాదు మొత్తం మానవజాతికి మానభంగం అయినట్లే. అసలీ మనుషులు కొందరు చెడిపోయి

మానసిక వికృత ఆకారాలుగా మారి కనపడిన ఒంటరి, ధీనమైన స్త్రీని బలాత్కరిస్తే చేడెది స్త్రీ ఎలా అవుతుంది? తనకి ఇష్టం లేకుండా జరిగిన దానికి తనకేం బాధ్యతుంటుంది? అనుకుంటుంది దుర్గా.

దుర్గ మొదట్లో

" తనకు పని కల్పించిన వాళ్ళందరూ తన మంచికోరిన వాళ్ళేనని

పోలీసులంతా న్యాయం కోసం పోరాడుతారని ...

కోర్టులల్లో అన్యాయాలను శిక్షిస్తారని ...

మగాళ్ళల్లో కూడా మంచి వాళ్ళు వుంటారని ...

పెద్ద మనుషుల్లా కనపడే వాళ్ళంతా బుద్ధిమంతులని...

మంచి బట్టలు వేసుకున్న వాళ్ళంతా మంచి మనసులతో వుంటారని ... భావించేది" **(అథోజగత్ సహోదరి. పుట:55)** దుర్గా తరవాత తరువాతకి సమాజపు పోకడలను, జీవితపు అటుపోటులను చవిచూస్తుంది. దుర్గకి ఇప్పుడు శీలం, ప్రాతివత్యం, పవిత్రత అని ఎవరన్నా అనుకుంటుంటే అవి మరోలోకపు మాటల్లా ఎక్కడో విన్న పరాయిపదాల్లా అనిపిస్తాయి. దుర్గా, సీమటపాకాయ్ (రేణు)లు అనేక చేతులు, ప్రాంతాలు మారుతూ తిరుపతిలో కలుసుకుంటారు. దేవుడు వున్నాడని నమ్మి తిరుపతికి వచ్చి ఇటువంటి పాపకార్యాలు ఎందుకు చేస్తున్నారు ఈ భక్తులంతా? అది కూడా దేవుడు ఎదురుగానే లాడ్జింగ్ కిటికీ తెరిస్తే ఎదురుగా ఏడుకొండలును అంది దుర్గ రేణు తో.

ఈ ముక్క ఒకరాత్రి ఒకతనిని అడుగుతుంది దుర్గ. అతను దుర్గతో ఓసి పిచ్చిదానా! ఎక్కడో వెర్రి దాని లాగున్నావే? ఈ పనులు నీకు పాపం కాని నాకేం పాపం? ఇంకా చెప్పాలంటే నాకు పుణ్యం కూడా! ఎందుకంటావా? నీకు నాలుగు పైసలిస్తున్న అసలు ఇటువంటి పనులు మగవాళ్ళు ఎన్ని చేసిన వాళ్ళకి పోయేదిలేదు. ఆడదాని మాటంటావా? వారికి మానం ప్రాణంతో సమానం ఆడదై పుట్టాకా బతికితే పతివ్రతలాగ బ్రతకాలి లేదా ఆమెకు నరకమే. మగాడికి ఇటువంటివి పాపం కిందకిరాదు అని మనుధర్మశాస్త్రాన్ని మూడు ముక్కలలో తేల్చిచెప్పేస్తాడు. మర్నాడు విశ్రమించబోతు చనిపోయిన తరువాతకూడ మనకు నరకమే అంటు వాళ్ళు వెళ్ళబోయే నరకం గురించి రేణుకు

చెబుతుంది దుర్గ. దానికి సీమాటపాకాయ్ స్పందిస్తూ "పాపములేదు పుణ్యములేదు దేవుడు లేడు దయ్యములేదు దేముడుంటే మనమంతా ఆయన పిల్లలమైతే మన కసలు పాపమే లేదు. ఆయన రాసి పంపినట్టే మనం బతుకుతున్నాం గదా. మన నుదుట రాసిపంపాడన్న మాట 'మీరీట్లా బతకండి' అని అట్లాగే బతుకుతున్నాం అందుకే ఆయన సంబరపడాలి బుద్ధిమంతుల్లాగా నేను రాసినట్టే బతికొచ్చారు అని. దేవుడు లేడనుకో మరి ఉన్నదేమిటి? పాపములేదు పుణ్యములేదు, స్వర్గములేదు నరకములేదు వున్నది ఒక్కటే కడుపు దానిలో ఆకలి! అంతే!" **(అథోజగత్ సహోదరి. పుట: 13)** అంటుంది.

దుర్గకి ఒకసారి తను చూసిన పెళ్లి ఊరేగింపు గుర్తొచ్చింది. అది పెద్ద ధనవంతులింట్లో పెళ్లి. వారికి ఎంత మంది బంధువులు,స్నేహితులు కొన్ని వెలమందే వుంటారు. వారిని ఎంత అభిమానంగా, స్నేహంగా, ఆప్యాయంగా పలకరించుకున్నారు? నిజంగా వాళ్ళంతా ఎంత అదృష్టవంతులు వాళ్ళకు తన వారంతా వున్నారు కాని తనకు ఎవరులేరని బాధపడుతుంది. కాని పిచ్చి దుర్గకి తెలియదు ఆ గౌరవాలు, అభిమానాలు, ప్రేమలు, స్నేహాలు, వినయాలు అన్ని కేవలం 'నటన' అని. ధనమహాలక్ష్మి ఆడించే నాటకమని ఆమెకి నిజంగానే తెలియదు. తను చూసి ఎంత సంతోషంగా వున్నారో! ఎంత సుఖంగా వున్నారో! అనుకునే ఏ ఒక వ్యక్తి స్త్రీ కాని పురుషుడు కాని నిజంగా సంతోషంగా లేరని సుఖంగా లేరని ఈ సంఘంలో అలా ఉండటం సాధ్యం కాదని "ఈ దేశంలోని ప్రతి వ్యక్తి తనకే తెలియని ఆశాంతితో దేని కోసమో తపనతో నిండా మునిగి వున్నారని లేదా సంపద కోసం పరుగులో ఆలిసిపోయి పైకి నవ్వుతూ వుంటారని. మానవసంబంధాలు ఈనాడు నిజమైన స్నేహం, ప్రేమ సంతోషాలతో నిండిలేవని అన్ని సంబంధాలు అన్ని ప్రవర్తనలూ చివరికి తల్లితండ్రులు, భార్యాభర్తలు, తోడపుట్టినవాళ్లు అందరువిలువనిచ్చేది ఆ వ్యక్తికి కాదని ఆ వ్యక్తి సంపాదించే కాగితాలకే" **(అథోజగత్ సహోదరి పుట:59)** అని. దుర్గ అనుకుంటుంది ఒంటరిని ఒంటరిని అని కానీ దుర్గే కాదు ఈ దేశంలో ప్రతివాళ్ళు తనకి తను ఒంటరే. ఏదో ఒక దశకొచ్చేసరికి ప్రతివాళ్లు ఒంటరిగానే మిగిలిపోతారు.

తిరుపతి కాని, తెనాలి కాని రూపాలు మారిన అదే మనుషులు అవే బతుకులు దుర్గకి బతుకు మీద ఆసహ్యం వెస్తుంది. ఈ బ్రతుకు వ్యర్థం అనుకోని చనిపోవాలని రైల్ ఎక్కుతుంది తన చుట్టూ

రైలల్లో ఏ ఆధారం లేనట్టువంటి కుంటివాళ్లు, గుడ్డివాళ్లు అడుక్కుంటూ బ్రతుకుమీద యుద్ధం చేస్తున్న రకరకాల మనుషులు కనపడతారు   అ దృశ్యాలు చూసి. ఆమె ఆలోచనలు తారుమారవుతాయి. రైల్లో, బయట  జనమంతా కలిసి దుర్గకి జీవనసారాన్ని, జీవితరహస్యాన్ని బోధించినట్లనిపించింది. ఎందుకీబ్రతుకు? లోంచి ఎందుకి బలవంతపు చావు? అనే ప్రశ్న వచ్చి బ్రతుకు సమరం సాగించటానికి నిశ్చయించుకుంటుంది. తరువాత మురళీతో పరిచయం దుర్గకు  జీవితం పై ఆశను రేకెతిస్తాయి మళ్ళీ అంతలోనే అదంతా ఒక పెద్ద కల ...అందమైన కల లాగా..మెలకువరాగానే మాయమవుతుంది అనుకుంటుంది. అవన్ని! కలయితే మాత్రమేం? ఎంత చక్కని కలలు బతుకుల్లో ఎన్నడూ అనుభవించని ఆనందాన్ని కల్గించే కలలు ...ఎంత మందికోస్తాయి! అనుకుంటుంది. తరువాత మురళీ వారి ఇంట్లో ఒప్పుకోకపోవటం అతనికి వేరే పెళ్లి నిశ్చయించటం వలన దుర్గ బ్రతుకుదెరువు కోసం హైదరాబాదుకు వెళ్తుంది. అక్కడ కూడా జీవనపోరాటంలో అనేక అవస్థలను అనుభవిస్తుంది. చివరికి సుఖవ్యాధులతో  మరణిస్తుంది.

## 2.7 మోహన రాగం

ఈ నవల మోహన్ అనే యువకుడి భావజాలం చుట్టూ తిరుగుతుంది. ఈ నవలలో మోహన్ తన మిత్రుడు చంద్రంకు లేఖలు వ్రాస్తుంటాడు. మొదటి లేఖ "మై డియర్ చంద్రశేఖరం ఐదు కోట్ల రూపాయల గ్రాంటుతో 'మాతాశిశు సంక్షేమ విద్యా' అనే పేరుతో ఇంటింటా దీపాలు వెలిగించాలనే సంకల్పంతో నడుస్తుంది ఈ కౌన్సిల్ దీనిలో నెలకి 200 రూపాయల జీతం మీద ఒక సంవత్సరం పాటు నిరుద్యోగ రాకాసి నుంచి తప్పించుకోవటానికి వచ్చి చేరాను నేను. నేను, ఇక్కడి టీచర్లు, మా అసిస్టెంట్ డైరెక్టర్, డైరెక్టర్, నా కొలిగ్స్ మరో ముగ్గురు అమ్మాయిలు మేమంతా కలిసి శిశువులున్న మాతలకు 'కమలాకు తొలిచూలు' లాంటి పాఠాలు నేర్పుతాం దానివల్ల మాకేం లాభం అంటున్నారు వాళ్ళు. మీరు చేవ్రాల్లు చెయ్యొచ్చు, కథలు చదువుకోవచ్చు మీ అమ్మకి నాయినకి ఉత్తరాలు రాసుకోవచ్చు అంటాం మేము. మా పిల్లగానికి జరమొచ్చింది చూస్తావా? అని అడుగుతారు వాళ్ళు వాళ్ళకి చదువు నేర్పించటంకోసం కొన్ని ఆకర్షణలు కావాలి అందుకోసం మేము కొన్ని మందులు పంపిణీచేస్తాం, కొన్ని మెడికల్ టెస్టులు కూడా చేస్తాం. చూశావా చంద్రం మా ప్రజాసేవ ఈ మారుమూల పల్లెలను చూస్తుంటే గుండే బరువెక్కిపోతుంది. ఈ లెక్కన మనం ఎంత సుఖంగా, విలాసవంతంగా బతుకుతున్నామా అనిపించి గిల్టీగా ఫీలయ్యాను. వీళ్ళ బ్రతుకుల్లో మార్పుకోసం నిజంగా ఆలోచించని వాళ్ళు ఎంత నేరస్తులో, ఎంత స్వార్ధ పరులోకదా అనిపించింది"

**(మోహనరాగం పుట:2)** అనేది మొదటి లేఖ.

మోహన్ సహఉద్యోగులయినా ఛాయ, సుజాతల గురించి సుందరరావు పరమేశంతో ఈ వయసులో ఆడపిల్లలు ఇంతింత దూరాలు ఒంటరిగా అని చూశారా లోకం ఎంత పాడైన్దో అంటాడు. మోహన్ మనస్సు అసహ్యంతో నిండిపోతుంది. మనుషులు ఎంత వున్నతుల్లో అంతకంటే అధములు కూడా ఎంత జ్ఞానులో అంత కంటే ఆజ్ఞానులు. ఆడపిల్ల అంత దూరం వచ్చి వుద్యోగం చేస్తుందంటే ఆ పిల్లకి ఎంత ఆత్మాభిమానం, ఎంత వ్యక్తిత్వం, ఎంత అవసరం, ఎంత ధైర్యం వున్నాయో ఓ వైపున తెలుస్తునే వున్నా తెలుసుకోరేం? అనుకుంటాడు.

ఈ కౌన్సిల్ వారు కొన్ని ఊర్లల్లో క్యాంపులు ఏర్పాటు చేస్తుంటారు. డిపార్ట్మెంట్ పని మీద అన్నాసాగర్ వెళ్తున్న మోహన్ కి నగర కాలుష్య వాతావరణం నుంచి పల్లెసీమల స్వచ్ఛతలోకి రాగానే ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్తూన్నట్టు అనిపిస్తుంది. సినిమా కృత్రిమ అందాలనుండి నిజమైన పకృతి సౌందర్యాలలోకి వెళ్తున్నట్లనిపిస్తుంది. పల్లెటూరిలో పుట్టి పెరిగి కన్నతల్లిని వున్న ఊరిని వదిలి పటణాలలో స్థిరపడే ఈరమ్మ పిల్లల లాంటి ఎంతో మంది తల్లుల పిల్లలు వారిని చూడటానికి కూడా రాకపోవటం విచారకరమైన విషయం. దుర్భరమైన ఈరమ్మల లాంటి తల్లుల జీవితాలు నేడు అనేకం. ఆ ముసలి ఈరమ్మ ముఖం మీద ఏ విషాదానికి, వినోదానికి స్థానం లేదు. మొఖమంత ముడతలమయం ఒక్కోముడతా వెలవిషాదాలకు ప్రతిబింబం ఈలాంటి వీరమ్మలు ఈ పవిత్ర భారతదేశంలో ఎంతో మంది కనిపిస్తారు. ఆలాగే టీచర్ సబితా లాంటి నిస్సాహాయత, ఒకరక మైన తెలివితకువతనం, అమాయకత్వం, యవ్వనం వలన కొందరాడపిల్లలు ఏ తప్పు చేయకుండానే చాలా శిక్షలు అనుభవించాల్సి వస్తుంది.

రమణమ్మ, చౌదరిలు ప్రేమ వివాహంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటారు. ఎంతో ప్రేమతో జీవితం గడుపుతుండగా చౌదరి వాహన ప్రమాదంలో మరణిస్తాడు. రమణమ్మ ఒంటరిదైపోతుంది. బ్రతుకుతెరువు కోసం హోటల్ నడుపుకుంటుంది. మోహన్ కు రమణమ్మతో పరిచయం వలన తన జీవితంలోని విషయాలను చెబుతుంది. మీరిన్ని కష్టాలు పడి ఎవరి విషయాలో చెబుతున్నట్టు ఎలా వుండగలుగుతున్నారు అన్నాడు మోహన్. "జీవితంలో ఏది శాశ్వతం? కష్టాలా ...కన్నీళ్ళా..నవ్వులా ...ఆనందాలా... ధనమా ఎదికాదు జీవితం ఆశాశ్వతం! చంచలం ..ఏ రోజు ఈరోజు లాంటిది కాదు. దీనికోసం దిగులు పడటం అనవసరం నా దిగులు, బాధ, జ్ఞాపకాలు అన్నీ చౌదరియే మిగిలిన దేనికి నన్ను బాదించ గల శక్తి లేదు" **(మోహనరాగం పుట:30)** అని ఆగిపోతుంది రమణమ్మ. కష్టాలు తేలిసి నిలదొక్కుకొని నిలబడ్డ వాళ్ళు ఎవరైనా కష్టపడుతుంటే ఆదుకోవాలని చూస్తారేమో అనుకుంటాడు మోహన్.

కౌన్సిల్ లో చేరిన మొదటి రోజుల్లో ఛాయా మోహన్ గురించి సుజాత దగ్గర ఎక్కువగా మాట్లాడేది తర్వాత అతని కులం తెలిశాకేనేమో అతని గురించి మాట్లాడటం మానేసింది.

అసలీకులాలపిచ్చి ఏమిటి నీకు? అని అంటుంది సుజాత ఛాయను. ఆదర్శాలు చెప్పకూ వినటానికి, ఎవరికైనా చెప్పటానికి బాగానే వుంటాయి కాని ఆచరణలోకి పనికిరావు అంటుంది ఛాయా. మోహన్, సుజాత ప్రేమించుకుంటారు. సుజాత మా వుర్లో ఆడపిల్లలు కాస్త వయసొచ్చాక బయట తిరగటం చదువులకని వూర్లుదాటి వెళ్ళటం అవేమీ అంతగాలేవు కానీ నేను గుడివాడలో, ఏలూరులో, వైజాగ్ లో చదువుకున్నాను. మా నాన్నగారు నాకోసం షర్ట్, పాయింట్, పంజాబీ వంటి బట్టలను కూడా తెచ్చేవారు ఎవరన్నా ఏమన్నా అంటే కాలం మారుతుందయ్య కాలాన్ని బట్టి పిల్లలు. ఈరోజుల్లో పిల్లల్ని బట్టి పెద్దవాళ్ళు కూడా మారాలి అనే వాడు అంటుంది మోహన్ తో. మోహన్ తన మిత్రుడు చంద్రం ప్రస్తావన తీసుకువచ్చి మా చంద్రం ఏమన్నాడంటే స్త్రీలు స్వేచ్ఛగా వున్నాం అనుకోవటం ఒక పెద్ద భ్రమా అంటాడు. ఇంతకు ముందు మా మిత్రుడు ఒక్కడు ఇలాగే ప్రేమలో పడ్డాడు. ఆ అమ్మాయి కూడా నీలాగే మా నాన్న నవలలు చదువుతాడు ఈ ప్రేమ అనేది మా నాన్నకి పడని విషయాలు కావు అని చెప్పింది. చంద్రం ఏమన్నాడంటే మీ నాన్న కానివండి ఎవరి నాన్నగానివండి ముఖ్యంగా ఆడపిల్లకి ఎంత స్వేచ్ఛ ఇవ్వాల్లో వాళ్ళకు ఒక లెక్క వుంటుంది దాని ప్రకారం ఇస్తారు. జూ లో చూస్తాం కదా సింహాలు, పులులు సఫారి పార్క్ లో తిరుగుతూ మనం స్వేచ్ఛగా వున్నాం అనుకోవచ్చు వాటి స్వేచ్ఛ ఎంతో మనకు తెలుసు వాటి లిమిట్స్ దాటడం వరకు వస్తే గాని తెలియదు తాము బందిలమని ఆడపిల్లల్లు అంతే అంటాడు. ఒకే కులం అయివుండి కాస్త డబ్బులు, అంతస్తులు అన్ని కుడి ఎడంగా వుంటే పర్వాలేదు గాని లేకపోతే ఏ ప్రేమ జీవులైన సరే ముందు పెళ్లి చేసుకోని తరువాత తల్లితండ్రులకు చెప్పాలనేది మా చంద్రం స్లోగాన్ అంటాడు మోహన్.

మోహన్ తన మిత్రుడు చంద్రంకు లేఖ రాస్తూ చంద్రం...నీ స్నేహం వల్ల నిజంగా నాలో మార్పులు కలిగాయి చదువుకునే రోజులు తరుచుగా గుర్తుకొస్తున్నాయి. ప్రతి విషయానికి రియాక్ట్ అవటం కొత్త సంగతులకోసం కొత్త విషయాల కోసం పరుగులు తీయటం మరి ముఖ్యంగా ఆ చివరి రోజుల మన సానిహిత్యం. ఆ అపరిచిత వీధులలో, మసక చీకటిలో మనసు నిండా కలవరంతో నడుస్తున్న నా మీద నాకే జాలి, దయా అప్పుడు నా భుజం మీద నీ చేతిని వూహిస్తాను. అప్పుడిలా వుంటానా వుండనిస్తావా నువ్వు ? నీలాంటి మిత్రుడు ప్రతివాడికి ఒకడుండాలి! ఇన్నాళ్లు మనం

చూసింది మనకు తెలిసింది లోకం కాదు అసలు జీవితాలు ఇక్కడ వున్నాయి అని ఎన్నిసార్లో అనిపిస్తుంది. రోజు ఒక కొత్త అనుభవం కాని ఏదన్నా చూస్తే చూసింది కళ్ళద్వారా మెదడు కెక్కి హృదయానికి పాకే సమయం కూడా లేకుంటే ఆ అనుభవానికి అర్థం ఏముంది చెప్పు. జీవితాలకు దగ్గరగా వెళ్ళి చూస్తున్న కాదనను కాని ఈ జీవితాలు నావికావూ అందువల్ల విటి గురించి ఆలోచించటానికి కూడా సమయం వుండదు. నేను ఈ కౌన్సిల్ లో చేరిన కొత్తలో కొంత సమయం వుండేది. ఈ జీవితాలను గురించి స్పందించే అవకాశం వుండేది. కాని ఇప్పుడు మనుషుల్ని మనుషులుగా కాక మా ప్రయోగాత్మక పథకంలోని నిర్జీవ ప్రయోగ వస్తువులుగా చూడాల్సి వస్తుంది. చంద్రం కొన్ని సత్యాలు మనకు తెలియకపోవటం ఎంత మంచిది. కొన్ని జీవిత సత్యాలు అవి కఠినమైనవే కాని చేదువే కాని తెలుసుకున్నవాళ్ళు అందుకే అంతా సినిక్స్ గా మారిపోతారు. యువకుల లాగా పెద్దవాళ్ళు ఎందుకుండరో తెలుస్తుంది. ఉద్యోగచట్రంలో కాకుండా మనం ఈ పల్లెల్లో తిరిగితే మిగతా ప్రపంచంలో మనకు తెలిసింది ఎంత తక్కువనో తెలుస్తుంది. నువ్వున్నా అంతే. వెంటనే ఉద్యోగాన్ని వదిలి గ్రామాల్లోకి నడిచిపోదాం, గ్రామాల్లో కలిసిపోదం అనేవాడివి నీ నుండి దూరంగా వచ్చిన తరువాత కాని నువ్వేమిటో తెలియలేదు! ఈ జీవితానికి నీ స్నేహమే లేకపోతే ఈ మాత్రమన్నా ఎదగటానికి నీ ఉత్తేజమే లేకపోతే ఇంకెంత నిర్జీవంగా వుండే వాడినో ఇక్కడ ఏ ఊరెళ్తే ఆ ఊరిలో లెక్కకు మించి పోషకాహారలోపం వల్ల రకరకాల జబ్బులతో నిండి వున్న మనుషులు కనిపిస్తారు. ఎన్ని వందల మంది స్త్రీలు గర్భవతులుగా, బాలింతలుగా తీసుకోవలసిన ఆహారం తీసుకోక రోగాలతో చనిపోతున్నారో. స్త్రీలు, పిల్లలు, వృద్దులు మరణిస్తున్నారు. వాళ్ళందరికీ కావలసింది పోషకాహారలోపం అది దొరకటం ఈదేశంలో అంత సులభం కాదు. మనదేశంలో ప్రతిసమస్య పరిస్కారము మరో సమస్యతో ముడిపడి వుంటుంది అంటూ ఈ లేఖను ముగిస్తాడు.

బుచ్చయ్య తన కాలం నాటి రజాకార్ల దుశ్చర్యాలను వివరిస్తూ గోలీ లియుండ్రి అంటాడు. గోలీలిస్తూ ఇప్పుడేమంటావ్? అంటుంది హేమ ఈ చదువులు బంద్ చేసి ఊర్లో అందరికీ నాలుగ్గింజలు పంచిపెట్టమంటా పెడతారా? అంటాడు బుచ్చయ్య. ఎవరు మాట్లాడలా మాట్లాడలేదనేకంటే మాట్లాడలేకపోయారు అనటం సరిగ్గా వుంటుంది. వూర్ల మందంత ఆకలితో జస్తారు అప్పుడు భీ ఆ శవాలకి మీరు చదువే చెబుతాం అంటారు లే అని వెళ్ళిపోతాడు. బుచ్చయ్య

చివరగా అతను వెళ్తూ చూసిన ఆ చూపూ నాగరిక మానవులందర్నీ తిరస్కారంగా చూసినట్టుంది. మనం నాగరికులం, చదువు కున్న వాళ్ళం అన్నీ తెలుసు అని వీర్రవీగేవాళ్ళం మన సంస్కారం ఏమిటి? మనం జీవితం కోసం ఆడుతున్న నాటకం కాదు ఈ సంక్షేమపథకాలు అని మాట్లాడలేక ఆగిపోయింది సుజాత. మనతోటి మానవులు కూడా కాస్త సుఖంగా గడపటానికి మనమేమీ చేయ్యలేమా? ఈ ప్రశ్నలు గతంలో మోహన్ కు అనుభవంలో వున్నవే ఏం చేస్తాం? ఏం చేయగలం? వ్యక్తులుగా ఏ ఒక్కరిద్దరో చెయ్యగల పనే నా ఇది ? అన్ని ప్రశ్నలే.

సుజాత, మోహన్ ల ప్రేమ విషయం సుజాత వాళ్ళ ఇంట్లో తెలియటం కులం కారణంగా వారి ఇంట్లో ఒప్పుకోక పోవటం ఆమెను బందించటం తరువాత సుజాత తప్పించుకొని వచ్చి మోహన్ ను కలవటం అప్పటికి ఆఫీసులో సుజాత, మోహన్ ల విషయం అందరికీ తెలియటం వలన మేనేజర్ పంకజవల్లి తనకు తెలిసిన స్వాతంత్రం కోసం జైలుకు వెళ్ళి వచ్చిన వీరరాఘవయ్య ను పెళ్లి పెద్దగా చేసి వీరి వివాహం చేయటానికి అంగీకరిస్తుంది. ఈ రోజుల్లో కూడా కులాంతర వివాహాలు ఇన్ని సమస్యలకు లోనవటం అంటే నిజంగా ఇది మన దౌర్భాగ్యం అంటుంది సుజాత. వీరరాఘవయ్య కల్పించుకొని అమ్మాయి ఈరోజులు అని మీరంటున్నారంటే ఇంత అభ్యుదయమో, సంస్కారమో సాధించిన రోజులు అని అర్ధం. ఈ రోజులకన్నా మా రోజులలోనే ప్రజలు సంస్కారవంతంగా, స్వేచ్ఛగా, న్యాయంగా, చైతన్యవంతంగా, స్వతంత్రంగా ప్రవర్తించారు. ఏదన్నా మూఢవిశ్వాసమో కుసంస్కారమో వుందంటే అది  మంచిది కాదని తెలియకపోవటం వలనే అలా వున్నారు. ఇవాళ్ళ  ఏం జరుగుతుంది ప్రతి సమస్యకి పరిష్కారం తెలుసు, ప్రతి జబ్బుకి మందు వుంది. ప్రతి  ప్రశ్నకు జవాబు వుంది కానీ ఏది ఒక్కడు న్యాయంగా ఆలోచిస్తున్నాడా? ఒక్కడు పరోపకార దృష్టితో వుంటున్నాడా?  ఒక్కడు కూడా  సనాతనమైన పని చేయకుండా మానుతున్నాడా? ఎదుటి వాడిని చావని నీకు రెండు రూపాయలు జేబులో పడితే చాలు ఇవే  కదా మీరు పొగుడుకునే మీ రోజులు. మా రోజుల్లో కూడా కులాంతర వివాహాలు జరిగాయి. ఆనాడు దేశంలో ఇంత  ఆకలుందా ఆకలితో జనం చచ్చేవారా అన్నం లేక జనం చస్తుంటే మీరు మాకేమని వూరుకున్నట్టు మేము వూరుకునే వాళ్ళమా? ఇప్పుడు మీ చదువుకున్న సంస్కారుల్లా కాక అప్పుడు చదువంతగా లేకపోయినా సాటిమనిషి అనే భావనా ఒక్కటుండేది గదా? నాదగ్గర ఇంత వుంటే పక్కవాడికి

పెట్టకుండా  దాచుకు తిన్నాలనే  రోజులు కావు. కాని ఇప్పుడు వూరికి పదిమంది నాయకులు, నాయకుడికి రెండు పార్టీలు ఎన్ని పార్టీలున్నా ఎన్ని ప్రతిపక్షాలున్న అన్ని తమ తమ పార్టీ ప్రయోజనం చూసుకునేవే దోపిడి దారులకు దోచిపెట్టేవే కాదంటారా!

ఒక పక్క భూములు ఎండీ బీటలు వారుతుంటే మరోపక్క వరదలు వచ్చి పంటలను తీసుకుపోయి  సముద్రపాలు చేస్తాయి. వరద బాదితుల సహాయం కోసం కోట్లు ఖర్చు పెడతారుగాని వరదల్ని నిర్మూలించటానికి పైసా ఖర్చుపెట్టం ఎందుకంటే వరదల్ని నిరోదిస్తే కరువు కూడా పోతుంది. ప్రభుత్వాలకు  ఈ వరదలు కావాలి,  ఈ కరువు కావాలి దానికి దీనికి కూడా సహాయాలు చేస్తున్నాం అని కోట్లకు కోట్లు అందినవాడు అందినంత తినేయ్యోచ్చు. ఏమిటి ఈ రోజుల గొప్పతనం? ఆనాడు మా రోజుల్లో లేనివి మీ రోజుల్లో ఏమున్నాయి. వున్నాయి లే రోజు మానభంగాలు, దోపిడీలు, అక్రమాలు, అన్యాయాలు,  కుళ్ళుకుతంత్రాలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు… మనుషులు మనుషుల్లా మెలుగుతున్నారా? ఆనాడు దేశంలో ఇంత వుత్పత్తి వుందా? ఇంత సంపదుందా? లేదు ఏమి లేదు కానీ ఆకలి లేదు ఇవాళ్ళ అన్ని పెరిగాయి. ఆకలి పెరిగింది ఆకలి చావులు పెరిగాయి. ఏ ఆస్తులు లేకపోయినా కన్న తల్లిదండ్రులకు ఇంత అన్నం పెట్టడానికి ఇదేమన్న మా రోజులా మీ రోజులు కాని అని బోళ్ళున నవ్వుతాడు రాఘవయ్య.

మోహన్ చంద్రానికి రాసే చివరి లేఖలో నేను రోజు నీకు ఒక లేఖ రాయగలిగితే ఎంత బాగుండనిపిస్తుంది. కాని  చాలా అలసిపోతున్నాను మా కౌన్సిల్ వాళ్ళు మరో పది ఊళ్ళల్లో ప్రోగ్రాం అమలు చేస్తున్నారు గ్రామాల్లో మా అనుభవాలు మళ్ళీ మొదలవుతున్నాయన్న మాట. ఇవాళ్ళ నేను, సుజాత, ఛాయా కలిసి ఒక వూరికి మోటివేషన్ కి వెళ్ళాం ..చాలామంది ఇళ్ళల్లో లేరు. ఎక్కడ చూసిన పేదరికాన్ని బావురు మంటూ చాటుతున్న వసారాలు. ఒక ముసలామే లేవబోయి లేవ లేక చేతులు జోడించి నీ కాలు మొక్కుత పసిపొరలు అలల్లాడుతున్నారు అయ్యా నాయనే జర ఇన్ని జొన్నలిచ్చిపోండి శానదినాలాయే కూడు లేక అంటూ చేతులు జోడించింది. ఎక్కడికి వెళ్ళిన ఆకలి తో హాహాకారాలు చేయని మనిషి లేడు.

“  అయ్యో

ఏమిటిది చంద్రం

బతుకెంత దుర్భరంగా వుంది? ఈ దేశం లో. అవును నువు ఎన్నో సార్లు చెప్పావ్ విన్నాను.

ఏ మనిషి కూడా మనిషి లా లేదు

వాళ్ళకిక్కడా తిండే లేదు. తిండి లేని వాళ్ళకేం వుంటుంది!

వాళ్ళకి భవిష్యత్తు లేదు.

వాళ్ళకి ప్రపంచంలో ఏమి లేదు.

గ్రామస్తులకు దేని మీద నమ్మకం లేదు. తర తరాల నుండి తమను కాలుస్తున్న ఆకలి మీద తప్ప మరిదేని మీద వారికి  నమ్మకం లేదు" **(మోహనరాగం. పుట:114)** ప్రతిదానిమీద అవిశ్వాసాన్ని పెంచుకున్నారు వాళ్ళు కాని వాళ్ళ ఓపిక మొక్కవోనిది ఇంకా ఎన్ని యుగాలైనా తరగనిది వాళ్ళ ఓపిక. తర తరాల వాళ్ళ ఓర్పుల వల్లనే వాళ్ళకి ఆకలి. ఆహారం వుత్పత్తి చేయటం వరకే వీళ్ళ పని దాన్ని దాచుకోవటం వేరే వాళ్ళ పని ఆహారం మీద అది పండే భూమి మీద వీళ్ళు హక్కు సంపాదించే వరకూ ఈ ఆకలి ఈ ఓర్పు వాళ్ళను తినక తప్పదు. మనమా? ఈ ప్రాధమికవసరాలు తీర్చకుండా ఎన్ని సంక్షేమ పథకాలు తీసుకొని వాళ్ళ దగ్గరకి వెళ్ళిన ఇలాగే వృధా వాళ్ళ అన్ని రోగాలకు మూలం ఆకలే. గ్రామాల్లో వుండే వాళ్ళ అన్ని  రోగాలకు కారణం మాల్ న్యూట్రిషన్

చంద్రం ....

అందరికీ అన్ని తెలుసు తెలిసే తలవంచుకు నడిచిపోతున్నాం మనం ఏం చెయ్యలేమా? చెయ్యవద్దా? అంటూ ఈ నవల ముగుస్తుంది.

## 2.8 కార్మిక గీతం.

ఈ నవల కార్మికుల జీవితానికి అద్దం పడుతుంది. జీవితాంశాలను సూక్తుల్లోకి మార్చి తాత్కాలిక, తార్కికానందాన్ని కలిగించే మేధావుల కన్నా జీవితాన్ని స్పష్టంగా విశ్లేషించి వీముక్తి మార్గం చూపించే ప్రజా కళాకారుల వల్ల నిజమైన మేలు జరుగుతుంది అనటానికి ఈ నవల మంచి ఉదాహరణ.

ఈ నవల ప్రారంభంలో చంద్రయ్య అనే కార్మికుడు ఎత్తునుంచి పల్లంలోకి సైకిల్ పై రయ్యున వస్తుంటాడు. ఆ బాటలో ప్రయాణం అచ్చంగా కార్మికుల జీవిత ప్రయాణం లాగానే వుంటుంది. బాట నిండా ముళ్ళు, రాళ్ళు ఎత్తులు పల్లాలు రక రకాల మలుపూలు పైన ఆకాశం కింద రకరకాల మొక్కల పచ్చదనాల్లోంచి వస్తున్న కార్మికుడు కనబడతాడు. కాని దగ్గరకి వెళ్ళి చూస్తే కాని తెలియదు అతని మార్గంలో అతను ఎదుర్కోవలసిన సమస్యలు, కష్టాలు. అబ్దుల్లా కార్మికులం సమస్యలతో వున్నామని అవి తీర్చుకోవాలంటే అందరం కల్సి ఒక మాట మీద నీలబడాలని చెబుతాడు. ఆ మాటలే మేనేజ్మెంట్ కి షాకిచ్చాయి. మేనేజ్మెంట్ అబ్దుల్లాను కరెంట్ షాక్ తో చంపింది. “అబ్దుల్లా ప్రతి కార్మికుణ్ణి కలిశాడు ప్రతి కార్మికుడితో వారి కష్ట సుఖాలను గురించి మాట్లాడాడు. అందరం ఒకేరకపు బాధను అనుభవిస్తున్నాం చేసిన పనికి ప్రతిఫలం సరిగ్గా దొరకనంత కాలం ఈ బాధలు తప్పవన్నాడు.

ప్రతిఫలం దొరకాలంటే

అందరం కలవాలన్నాడు

కలిసి నిలవాలన్నాడు

నిలిచి కొట్లాడాలన్నాడు

కొట్లాడి సాధించాలన్నాడు

సాధించి బతకాలన్నాడు

అందరి బతుకుల కొరకు అవసరమైతే కొందరు చావాలన్నాడు” **(కార్మికగీతం. పుట :24)** చెప్పిందే చేశాడు. కాని మేనేజ్మెంట్ ను కాపాడటానికి పోలీసులు, చట్టాలు, కోర్టులు వున్నాయి. వాటన్నిటిని కాపాడటానికి ప్రభుత్వాలున్నాయి. పెట్టుబడిదారీవర్గాలు కార్మికుల శ్రమను రూపాయలుగా మార్చి ఆ రూపాయలతో వారినే అణచటానికి దాదాలనుంచి ప్రభుత్వాల దాకా పోషిస్తున్నారు. ఈ నవలలో మరొక హృదయ విచారకరమైన సంఘటన కేబుల్ నాణ్యతను పరీక్షించటానికి కేబుల్ ని చిన్నపిల్లల చేతుల మీద నుండి పంపడం ఎందుకంటే చిన్న పిల్లల చేతులు దొరికినంత చవకగా వేరే పరికరాలు దొరకక పోవటం. కార్మీకుల సమస్యలపై సమ్మెలు జరుగుతుంటాయి. సమ్మె చేసేది చేయించేది అన్ని నేనే నీవు నిమిత మాతృడవే అన్నట్లు స్ట్రయిక్ చేయటానికి ముందురోజే కంపెనీలో రా మెటిరియల్ అయిపోతుంది. రా మెటిరియల్ వచ్చాక సమ్మె ఆగిపోతుంది అని అంటాడు వేంకటేశ్వర రావు. ఆ సమ్మె విఫలమవుతుంది దానికి కారణాలేమైనా గాని అది కార్మికులకు పోరాడటం నేర్పుతుంది. ఓటములలోంచి వచ్చే గెలుపులు, కష్టాలలోంచి వచ్చే సుఖాలు మాత్రమే విలువ గలవి మనకు అన్ని రకాల అనుభవాలు అవ్వాలసిందే అనుకుంటారు కార్మికులు. కార్మీకులలో నిజాయితి గల నాయకుల లోపం వలన కూడా కార్మికుల సమస్యలు పరిష్కారం కావు అందుకు వుదాహరణగా కార్మిక సంఘ నాయకులు శివకృష్ణా, అమిరుద్దీన్ లను చూడవచ్చు. మేనేజ్మెంట్ ఈ కార్మికనాయకులను ప్రలోభాలకు గురిచేసి వారిని తమ వైపు తిప్పుకుంటుంది.

యాదగిరి మిషన్ మీద ఎక్కితే యాదగిరి చేతులలోంచి ఆజ్ఞలను తీసుకొని విధేయులైన సేవకుల్లా మిషన్లు పనిచేస్తాయి. అతనికి టర్నింగ్, వెల్డింగ్, కటింగ్, డ్రిల్లింగ్ ఒక్కటేమిటి అన్ని పనులు కొట్టినపిండి. హెచ్.ఎస్.ఆర్ కంపెనీలో యాదగిరి చేరిన మూడు నాలుగు నెలలకే అతని పనివాడితనాన్ని గురించి మిగిలిన కార్మికులు కథలు కథలుగా చెప్పుకునే వారు. యాదగిరి ఒక పని రాక్షసుడిలా తయారవుతాడు ఆరే! ఏంభాయ్ ! నువు జాబ్ చేస్తున్నావా? ఏదన్నా యజ్ఞం చేస్తున్నావా? అంటే యజ్ఞం గిజ్ఞం మనకేర్కలే పనే మనకన్ని అని నవ్వుతాడు. ఆ నవ్వులో మాత్రం

ఆత్మవిశ్వాసం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. నలభై రోజులల్లో యాదగిరి కొత్త కంప్రెస్సర్ తయారు చేస్తాడు. ఏమి చదువు కోలేని యాదగిరి ఏమి చదువురాని జాఫర్ భాయ్ శిష్యుడు యాదగిరి తన చేతులతో మలిచిన సుందరశిల్పం ఉత్పత్తి మొదలు పెడుతుంది. చదువు లేకపోయిన విషయ పరిజ్ఞానం వలన చదువుకున్న మేధావులు సైతం చేయలేని పనులను చదువురాని వారు ఆలవోకగా చేస్తుంటారు దీనికి ఉదాహరణగా యాదగిరి కనిపిస్తాడు. కార్మికుల ప్రతి గుడిశలోనూ సహజంగానే చీకటి. ఆ గుడిసేలో వుండే వాళ్ళ బ్రతుకుల్లానే. ఆ గుడిశలలో పసివాళ్ళ ఒంటి మీద బట్టపిలిక లేకుండా చిక్కిన శరీరాలతో బలహీనంగా భావికార్మిక సంపదలా బిక్కమొహల్తో తిరుగుతుంటారు.

మోహనరావుకి విద్యార్థుల సమస్యల పై ఆందోళన చేయటం కొత్తేమీ కాదు విద్యార్థి సంఘ నాయకుడిగా వుంటూనే తరువాత కంపెనీలో పనిచేసేటప్పుడు కర్మికుల సమస్యల పై కూడా పోరాటం చేస్తాడు. ప్లాంటు ఆగకూడదు ప్రొడక్షన్ తగ్గకూడదు కార్మిక ఐక్యతను దెబ్బతీయాలి ఏం చేస్తారో ఎలా చేస్తారో చేయండి అనేది ఎం.డీ స్లోగాన్.

“పని చేసి పైసలడిగితే గేట్ బంద్!

అదేమిటని అడిగితే ఉద్యోగం బంద్!

అందుకే మనం అంటున్నాం జులుంబంద్ అని”. **(కార్మికగీతం. పుట:133)**

అంటూ కార్మికులు ఐక్యంగా బంద్ ప్రకటిస్తారు. ఆలోచించటం మొదలెట్టాలే గాని వాళ్ళ జీవిత అనుభవాలే వాళ్ళ పాలిటి జ్ఞానగ్రంధాలు అనుకుంటాడు మోహన రావు. కార్మికులు పోరాటానికి ఎప్పుడు సిద్దంగానే వున్నారు. వారిని నడిపే నాయకులే వారిని ముంచేస్తున్నారు. కార్మికులు తమకు జరిగే అన్యాలకు ఎదురు తిరగటానికి తమ కష్టానికి తగిన ఫలితం పొందటానికై అవసరమైన ఏ పోరాటానికైనా సిద్దంగానే వున్నారు అయితే వారికి ఎలా పోరాడాలో వారి శత్రువు లెవరో ఎలా సంఘ టితం కావాలో చెప్పే నాయకులు లేరు. మేనేజ్మెంట్ కి అమ్ముడుపోయే శివకృష్ణా, అమీరుద్దీన్ లాంటి కార్మిక నాయకుల వలన కార్మిక వర్గం ఒక వైపు మేనేజ్మెంట్ చేసే దోపిడిని ఎదుర్కోవాలి, రెండో వైపు ఈ నాయకులు చేసే ద్రోహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంటుంది. మోహనరావు మిత్రుడు గోపాలరావు ఏ విషయానైనా మూలంలోకి వెళ్ళి ఆలోచించమంటాడు ఎవరు ఏ విషయాన్ని గురించి మాట్లాడినా

దాన్ని శ్రామిక జనాల్ని గొప్ప చేసే వరకు తెసుకెళ్లి ముగిస్తాడు. శ్రమా మీద నమ్మకమున్న వాడు శ్రామికుల మీద అపారమైన సానుభూతి వున్నవాడు. ఆవేశమే అన్నీ అనర్ధాలకు మూలం. ఏ విషయానైనా సరే నేమ్మదిగా చర్చించుకొని మనకు అనుకూలమైనా పని చేసుకోవాలి అని కార్మికులు భావిస్తారు .

నిజానికి రాజకీయాలు లేని యూనియన్ వుందా? యూనియన్ ఏమిటి ఈ దేశంలో నివసించే ప్రతి మనిషి ఏదో ఒక రాజకీయానికంకితమైనవాడే ప్రతి కార్మిక సంఘం వెనక ఏదో ఒక రాజకీయ సంస్థా వుంటుంది.కార్మికులంతా కలిసికట్టుగా పోరాటానికి సిద్దమైతారు వారి కష్టం ఫలం వారు పొందటానికి అసలు నడవాల్సి వుంది అని తెలిస్తే చాలు నడవటానికి వాళ్లెం బద్దకించరు దోవ తెల్సిందా సరి! తెలవకపోయిన సరే వాళ్ళు తెలుసుకుంటారు వేసిన దోవ లేకపోతే వేసుకుంటూ వెళ్తారు. వున్న పేటలు, బాటలు అన్నీ వాళ్ళు వేసినవి కావు? దునియాకే మజ్దూర్ ఏక్ హై. ప్రపంచ కార్మికులంతా ఒకటే అని చాటుతున్న వారిని ఉద్దేశించి శ్రీనివాసరావు ప్రసంగిస్తాడు. ఒక కార్మికుడి కష్టం మరొక కార్మికుడికే పూర్తిగా అర్ధమవుతుంది ఒక కష్టజీవి కోసం మరొక కష్టజీవి మాత్రమే కన్నీరు కార్చగలడు ఆ కన్నీరు తుడవ గలడు. అంటూ మాట్లాడుతాడు. ప్రతి కార్మిక సంఘం ఐక్యతను చాటుతు వారి ఆలోచనలు భవిషత్ లోకి అమిత వేగంగా ప్రయాణిస్తాయి. ఆ భవిష్యత్ అతి మనోహరంగా వుంటుంది.

ఈ నవలలో పేజి పేజి నా రచయిత బాధ్యత కనిపిస్తుంది. నిజాయితీతో కూడిన స్పందన కనబడుతుంది. కళ కళ కోసం కాదు కళ పీడిత ప్రజల వృద్ధి కోసం అనే నానుడికి ఈ రచన నిలువెత్తు సాక్ష్యం.

## 2.9 చేదుపాట

ఈ నవలలో చదువుల పేరుతో విద్యార్థులకు బాల్యాన్ని దూరం చేసే తల్లిదండ్రులను, నేటి కార్పొరేట్ విద్యా వ్యవస్థను గురించి అలాగే పరీక్షలు, మార్కుల కోసం బట్టి పట్టించే విద్యా విధానాన్ని గురించి వివరించారు. చదువుల పేరుతో ఈ సంస్కృతి ఎందుకు? ఏప్పుడు? ఏలా? పుట్టిందో కాని ప్రస్తుతం అదే నడుస్తుంది. ఈ నవల ప్రధానంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థ విధానాన్ని, అరుణ్ పాత్ర ద్వారా ఎం.సెట్ రాసే విద్యార్థి లోకాన్ని గురించి వివరిస్తుంది.

ఈ నవల ప్రారంభంలో కేశవరావు కుమారుడు అరుణ్ ఏం.సెట్ పరీక్షలకు చదువు తుంటాడు. కేశవరావు మిత్రులు రామ్మూర్తి, వేణుగోపాల్ లు కేశవరావును కలవటానికి వారి ఇంటి వద్దకు వస్తారు. ఈ మిత్రులంతా కలిసి అనేక విషయాలపై చర్చించు కుంటూ వుంటారు. ఈనాటి పిల్లలకు అసలు జీవితం దాని రంగు రుచి ఏమన్నా తెలుసా? చిన్న పిల్లలకి బాల్యం వుందా మన దేశంలో మాటలు రావటం ఆలస్యం స్కూలు, మార్కులు, సిలబస్ గాడిద బరువులు. ఒక్కసారిగా అందరికీ ఈ దేశంలో బాల్యం ఇంత ఆకస్మాత్తుగా ఎందుకు మాయమైందో అర్థంకాక అయ్యోమయంలో పడ్డారు. బాల్యం సంగతేమో కానీ నా బాదంతా యువకులకు యవ్వనం లేదే అని అంటాడు వేణుగోపాల్ నిజంగా ఏ యువకుడిని చూడు దిగులు మోహలేసుకొని కనపడతాడు. ఒక నవ్వు ఒక తుళ్ళింత ఉండదు. 17,18 సంవత్సరాల ప్రాయంలోని ఆ యువకులను చూస్తుంటే కాస్త జ్ఞానం వున్న వాళ్ళేవ్వరికైనా విపరీతమైన జాలి కలుగుతుంది.

"వాళ్ళ భవిష్యత్ ఏమిటో తెలియక

ఏం చదివితే ఏం లాభమో తెలియక

అసలు చదవటం ఎందుకో తెలియక

చదివాక ఏం చేయాలో తెలియక వున్నారు.

ఎవరెవరో తమకి తెలియని వాళ్ళు తమ కోసం పన్నిన ఉచ్చుల్లో చిక్కుకొని గిల గిల లాడుతున్న యువకులు వాళ్ళు.

యువకులే కాని వారిలో ఉత్సాహం లేదు

నిరాశా పూర్తిగా వాళ్ళని మింగేసింది

యువకులే కాని వారికి ధైర్యం లేదు

భవిష్యత్తును గురించి భయం వారి నర నరాల్లో నిండిపోయింది. యువకులే కాని వారిలో ఆవేశం లేదు. క్షణ క్షణం చదువు వారితో ఆడుతున్న ఆటలకు విసుగుచెంది ఆవేశం ఆవిరైపోయింది. ఉత్సాహం, శక్తి, ధైర్యం, ఆవేశం ఏమి లేని నీరసపు ఆకారాలతో, ఆందోళనతో అలల్లాడిపోతు తిరిగే యువకులను చూడటం హృదయ విచారకరంగా ఉండాలి కాని హృదయం ఎవరికుంది ఈ దేశంలో." **(చేదుపాట. పుట:41).** ఒక మంచి సాహిత్యం, ఒక మంచి సంగీతం, నృత్యం, ఓ ఆట, ఓ పాట అసలు ఏది లేదు వాళ్ళకు అసలు ఏది తెలియదు ఎంత సేపు చదువు, పరీక్షలు అదే జీవితం అయిపోయింది. జీవితం అంటే ఈ కాలపు పిల్లలకు ఏం తెలుసు? ఎందుకిదంత ఈ చదువుల రాట్ రేస్. దేనికోసమండి ఈ పరుగులు డబ్బు కోసమా డబ్బుకోసం ఇంత కష్టపడాలా! జీవితాన్ని బలివ్వాలా? ఈ నాటి చదువుల్ని పిల్లల్ని తలుచుకుంటే రామ్మూర్తికి పిచ్చెక్కేలా వుంది. అసలు డబ్బు సంపాదించటానికి చదువు అనవసరమండి మీ ఇష్టమొచ్చిన ఇంజినీర్ పెరో, డాక్టర్ పెరో చెప్పండి ఆయన కంటే ఎక్కువ డబ్బు సంపాదిస్తున్న చదువు లేని వాణ్ని నేను చూపిస్తా అంటాడు రామ్మూర్తి.

దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తుంది. నిరుద్యోగం ఎందుకుంది మనకు చేతకాక. మన దేశంలో జనాభా ఎంత? డాక్టర్ లు ఎంత మందున్నారు? ఎంత మందికి ఎందరు డాక్టర్ లు ఆ రేషియో ఏమి బాగోలేదని ఆ మధ్య ఓ రిపోర్ట్ చదివా. దేశం సాంకేతికంగా చూసుకుంటే ఏ దశలో వుంది. ఎంత వెనుకబడివుంది ఎంత మంది ఇంజినీర్ ల కైనా పనుంది. ఎన్ని డ్యామ్ లు కట్టొచ్చు, ఎన్ని నీళ్ళను సముద్రాల పాలు కాకుండా చూడవచ్చు. ఎన్ని వేల ఎకరాల బంజరు భూములను సాగులోకి తేవచ్చు. శ్రమపడే వాళ్ళు తక్కువున్నారా. సరైన ప్రణాళికలు లేవు. సరైన పరిపాలన లేదు. అంతే అదే వున్ననాడు నిరుద్యోగము లేదు. దేశంలో ఇంత దరిద్రము లేదు వుండదు కూడా.

ఈ పిల్లలంతా సినిమా పిచ్చిలో పడి ఎన్ని ఘర్షణలకు లోనవుతున్నారు. ఎంత అమూల్యమైన సమయాన్ని  వృధా చేస్తున్నారు ఏం చెయ్యాలి వీళ్ళు?  చదువుల్లెవా? అందరికీ వున్నాయి. వున్న వాళ్ళకి  ఇంటరెస్ట్ లేని చదువులు ఏదో ఇంట్లో పోరు పడలేక టైమ్ పాస్ కోసం  చదువుతున్నారు. వాళ్ళు చదివే చదువుల మీద వాళ్లకేమీ ఇష్టం లేదు. కొందరైతే అర్ధాంతరంగా చదువు మానేశారు. వీళ్ళకి చేయటానికి పనులు దొరకవు ఏం చేస్తారీ యువకులంతా ? వంట్లో శక్తి మనసు నిండా ఉరకలేసే ఉత్సాహం ఏం చేస్తారు ఎక్కడికి వెళ్తారు దేశం ఎంత యువశక్తిని ఎంతో వృధా చేసుకుంటుంది. అనుకుంటు చర్చిస్తుంటారు ఈ మిత్రబృందం.

అరుణ్ కు ఎం.సెట్ లో సరైనా ర్యాంక్ రాకపోవటం తన కంటే తక్కువ మార్కులు వచ్చిన గిరిజన కులానికి చెందిన విద్యార్ధికి సీటు రావటం వల్ల తిట్టుకుంటాడు దానికి కేశవరావు సర్దిచెప్తూ మనం పై కులాల వాళ్ళం కింది కులాల వారికి చేసిన అన్యాయానికి మనం కష్టపడాలి. మనతాత, ముత్తాతల మూలాన మనకు వచ్చిన సుఖాలను అనుభవించినప్పుడు కష్టాలు కూడా అనుభవించాలి. చదువుల్లో ఎక్కువ తక్కువలు ఉద్యోగాల్లో వ్యత్యాసాలు హోదాల్లో చిన్నపెద్ద కులాల్లో ఉన్నతము నీచము మనుగడల్లో పెద్ద గొప్ప  ఎన్ని అసమానతలున్న వ్యవస్థ మీద రావలోయి కోపం. పాపం నిన్న గాక మొన్న భయం భయంగా జ్ఞాన సంపాదనలోకి వచ్చిన బలహీన వర్గాల మీదనా నీకు కోపం అంటూ మందలిస్తాడూ.

“డబ్బుతో ముడిపడకుండా లభించే ఆనందం వున్నతం. అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూడటం, ఆకాశం లో పయనిస్తున్న చంద్రున్ని చూడటం ....ఎగురుతున్న పిట్టలను చూడటం ..కేరింతలుకొట్టే పిల్లలను చూడటం వీటినుండి లభించే ఆనందానికి డబ్బుకు సంబంధం లేదు” (**చేదుపాట**. **పుట**:17) అనుకుంటుంటాడు కేశవరావు. కేశవరావు ఇలాంటి ఆనందాలనే కోరుకుంటూ వుంటాడు. రక రకాల అనుభవాలు, సుఖాలు, ఆనందాలు ఆలాగే సమస్యలు అదే జీవితం. మనిషనే వాడు కష్టాలకు భయపడి చావుకోసం పరుగుతిస్తే  మానవజాతే భూమి మీద మిగలదు. ఎప్పుడు ఏదో ఒక సమస్య ప్రతి వాడికి వుండనే వుంటుంది దాన్ని అధిగ మించటానికి కృషి చేయాలి.

అరుణ్ కి ఈ చదువు గురించి సాగుతున్న నాటకంలో జీవితం అంటే వీరక్తి కలిగింది. ఈ నాటకాన్ని  ఆపి నిజంగా చదువుకోవాలి అని అనుకోని గట్టిగాఅరిచి తన గదిలోకి  వెళ్ళిపోతాడు. కేశవరావు, శారద అరుణ్ గది దగ్గరికి వెళ్ళి కిటికీలో నుండి చూస్తారు. అరుణ్ లెనిన్ రాసిన 'రాజ్యాంగ యంత్రం – విప్లవం'  అనే పుస్తకాన్ని దీక్షగా చదువుతుంటాడు. ఆ పుస్తకాన్ని చదువుతున్న కొడుకుని చూసి అలాంటిపుస్తకాలు చదివినవారు బాగుపడతారు. అతని జీవితంలో నిజమైన మార్పు మొదలైంది అని భావిస్తారు కేశవ రావు, శారద.  దీనితో ఈ నవల ముగుస్తుంది.

ఈ నవల ఎత్తుగడలో పాఠకుడిని పట్టుకొని లాక్కుపోతే ముగింపు కళ్ళు తెరిపిస్తుంది. మంచి శైలితో ప్రస్తుత విద్యా విధానంలోని సమస్యను చాలా చక్కగా వివరించారు.

# 2.10 భద్రం కొడుకో

ఈ నవలను అక్కినేని కుటుంబరావు గారు కార్మికునిగా వున్నప్పుడే బాలకార్మికుల గురించి చాలా సమాచారాన్ని సేకరించారు దాన్ని తరువాత కాలంలో స్క్రిప్ట్ రూపంలోకి మార్చి భద్రం కొడుకో సినిమాగా రూపొందించారు. ఇది సినిమా నవల. ఈ నవలలో ప్రధానంగా బాలకార్మికుల వ్యధ భరితమైన జీవితాలను గురించి, బాల కార్మిక వ్యవస్థను గురించి వివరించారు. ఈ నవల తెలంగాణ మాండలికంలో నడిచింది.

ఈ నవలో ప్రధాన పాత్ర శ్రీను. ఈ నవల ప్రారంభంలో ఓ చలికాలపు ఉదయం మంచు పూర్తిగా పోలేదు. పెద్ద చిన్న అందరూ చెరీ చలి మంట కాచుకుంటూ వుంటారు. శ్రీను తన కోడిపుంజుతో వాళ్ళ మధ్య వచ్చి కూర్చుంటాడు. పెద్దలు శ్రీనుకు ఆ కోడిపుంజుతో గల అనుబంధాన్ని గమనించారు. ఒకాయన పుంజును తయారు చేస్తున్నావా పందానికి అని అంటాడు. బాగా తెలిసిన వ్యక్తి అందుకొని వాడి బాబు కోసుకొని తినేస్తాడు అని అంటాడు. అంతలోనే ఒకరు పరేగెత్తుకొచ్చి ఒరేయ్ శ్రీను మీ నాయనమ్మ పిలుస్తుంది రా అంటాడు. శ్రీనుకి తల్లి చిన్నప్పుడే మరణిస్తుంది. తండ్రి తాగుడుకు బానిసై రోగంతో మంచానా పడి మరిణిస్తాడు. తండ్రి మరణం తరువాత శ్రీను భవిష్యత్తు గురించి సమాలోచన జరుగుతుంది. చూసుకునే వాళ్ళు లేకపోవటం వలన నానమ్మ కోరిక మేరకు శ్రీను వాళ్ళ అక్క దగ్గర హైదరాబాద్ కి వేళ్ళ వలసి వస్తుంది. అక్కడితో శ్రీను జీవనపోరాటం మొదలవుతుంది. బ్రతుకు తెరువుకోసం శ్రీను ను ఒక టీ కొట్టులో పనికి కుదురుస్తాడు శ్రీను వాళ్ళ బావ వెంకటేశం. ఆ టీ కొట్టులో కప్పులు ఎలా తియాలో టేబుల్ ఎలా తుడవాలో శ్రీనుకి చూపిస్తాడు బాలకిషన్. శ్రీను పనిలో చేరిన మొదటి రోజే శ్రీను మొఖంలో ఎక్కడలేని కష్టాలు కనిపిస్తాయి. ముఖమంత చిన్నగా చేసుకొని టేబుల్ శుభ్రం చేస్తుంటాడు. ఆరే ఎందుకు రా బై పరేశాన్ అవుతున్నావ్ రెండు రోజుల్లో పని అల్కగా అవుతది. సేటు భీ మంచోడే కాని ఈ పాటలే నెత్తినొప్పి లేస్తది. అని బాల కిషన్ తన కష్టం తను చెప్పుకున్నాడు. సేటు ఆ పాత టేపు రీకార్డర్ లో పెట్టే పాత హిందీ పాటలు బాలకిషన్ కు నచ్చవు అందువలన బాల కిషనే సేటు ను

అడిగి తనకు నచ్చిన మంచి తెలుగు పాటలను పెట్ట మంటడు. సేటూ పెట్టే పాత హిందీ పాటలంటే అతనికి పడదు తెలుగు పాటలు వినాలని అతని కోరిక అది ఎప్పటికీ తీరనికోరిక గానే మిగిలి పోతుంది. ఎవరికే కష్టాలున్న పని ఆగకూడదు రజాక్ సప్లయి చేయాలి శ్రీను, బాలకిషన్ కప్పులు, ప్లేట్లు తీయాలి, సత్తెమ్మ కడగాలి ఈ విధంగా వారి పని జరుగుతుంటుంది.

శ్రీనుకి రాను రాను అలవాటవుతుంది. శ్రీను రోజు చుట్టూ పక్కలున్న షాప్ లలో టీ ఇచ్చి వస్తుంటాడు. అప్పుడే శ్రీనుకి యాదగిరితో పరిచయం ఏర్పడుతుంది. వీరి పరిచయం స్నేహంగా మారి మంచి స్నేహితులవుతారు. యాదగిరి కూడా ఇంటికి వెళ్ళేటప్పుడు అప్పుడప్పుడు వచ్చి శ్రీను కోసం ఆ టీ దుకాణంలో వుండే వాడు. వీరిద్దరికి మంచి స్నేహం కుదరటంతో ఒక రోజు దుకాణాలు అన్ని బంద్ వుండటం వలన వీళ్ళు నగర మంత సరదాగా చుట్టి వస్తారు .

ఒక రోజు యాదగిరి స్కూటర్ బాగుచేస్తుండగా గోపాలం మాష్టారు యాదగిరి పనిని మెచ్చుకుంటూ వుంటాడు. చదువు కుంటావ అని అడుగుతాడు కాని ఆ చదువు మనకు పడదు అంటాడు యాదగిరి. తరువాత కొంత కాలానికి అక్కడ పని నచ్చక శ్రీను, యాదగిరి ఇద్దరు అక్కడ నుండి వేరే ప్రాంతానికి వెళ్ళి ఆ నగరంలో తిరుగుతుంటారు. తరువాత వచ్చి పోయే రైళ్ళల్లో తిరుగుతూ అడుక్కుంటూ జీవిస్తుంటారు. అక్కడ వారికి వారి లాంటి పిల్లలు చాలా మంది కనిపిస్తారు. వారితో పాటు తిరుగుతు జీవిస్తారు. అ పిల్లలలో మల్లి అనే అమ్మాయితో శ్రీను, యాదగిరికి పరిచయం ఏర్పడి స్నేహంగా మారుతుంది. అలాగే శ్రీను, యాదగిరి, మల్లి మంచి మిత్రులవుతారు. రైల్ పెట్టెలలో తిరుగుతు అడుక్కుంటూ వచ్చి పోయే రైల్ లను ఎక్కుతూ ఆనందిస్తుంటారు. అక్కడే పిల్లలను ఆడుక్కనే వారిగా తయారు చేసే వారిని చూస్తారు. పిల్లలు అడుక్కు వచ్చినదాంట్లో కొంత వారికి ఇచ్చి మిగతాది వీళ్ళు తీసుకుంటారు. ఇది ఒక రకమైన వ్యాపారం ఆలాగే ఆడపిల్లలను వేరే ఊర్లకు అమ్మేయటం చేస్తుంటారు. ఒక్కొక్కసారి ముంబై నుండి వచ్చే వ్యక్తులకు వీరు ఆడపిల్లలను అమ్మేస్తుంటారు. ఒక రోజు గోపాలం మాస్టర్ రైల్వేస్టేషన్ లో యాదగిరిని చూస్తాడు. కాని వేరే మీటింగ్ మీద వెళ్తుండటం, రైల్ సమయం అవటం వల్లన మాట్లాడలేక పోతాడు. వచ్చిన తరువాత యాదగిరి గురించి వెతుకుతాడు కాని ఆచూకీ దొరకదూ.

ఒక రోజు మల్లి కనిపించకుండా పోతుంది. మల్లి కోసం శ్రీను, యాదగిరి వెతుకుతుంటారు కాని మల్లి ఆచూకీ తెలియదు అక్కడ వున్న అవ్వను అడుగుతారు. నిన్న ముంబై నుండి వచ్చిన ముఠాకి అమ్మేసారేమో అంటుంది. యాదగిరి వెళ్ళి మల్లిని ఏం చేశావని రాజన్నను అడుగుతాడు. అతనిని మళ్ళీ మల్లినీ ఏం చేశావ్ చెప్పు లేదంటే పోలీసులకు చెబుతా అంటాడు. వీడు నిజంగానే పోలీసులకు చెబితే తన పరిస్థితి ఏంటని భావించి యాదగిరిని మల్లిని చూపిస్తా అంటూ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి చంపేస్తాడు. మీటింగ్ తరువాత వచ్చిన గోపాలం మాస్టర్ యాదగిరిని వెతుకుతూ వుంటాడు. శ్రీను కనబడితే యాదగిరి గురించి అడుగుతాడు శ్రీను గోపాలం మాస్టర్ ని ఆ బాల కార్మికులుండే వైపుకి తీసుకెళ్తాడు. ఆ ప్రాంతం నుండి ఒకొక్కరిగా పిల్లలు వచ్చి గోపాలం మాస్టర్ చుట్టూ చేరుతారు. గోపాలం మాస్టర్ వారిని చూసి ఆశ్చర్య పోతాడు. ఇంతమంది పిల్లలను చూసి ఇంతమంది ఎలా వున్నారు వీరి జీవితం ఏంటి అనుకుంటూ వీరి పరిస్థితులపై ఆందోళన చెంది ఇంతమంది బాల కార్మికులు ఇలాంటి దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారా? అని వీరికోసం ఏమైనా చేయాలని ఆలోచిస్తూ అక్కడినుండి వెళ్ళిపోతాడు. ఆ పిల్లలు తమను ఆదుకొని వ్యక్తులపట్ల, సమాజంపట్ల, వ్యవస్థలపట్ల కోపంగాను ధీనంగాను చూస్తుంటారు. ఈ నవల అనాధబాలల వ్యదార్ధ జీవితాలకు దర్పణం పట్టిందని చెప్పవచ్చు.

# 2.11 అమ్మ

ఒక స్త్రీ వివాహంతో సంబంధం లేకుండా తనకు నచ్చిన పురుషుని వల్ల తల్లి కావాలనుకోవటం ఈ నవలలో ప్రధానాంశం. ఈ నవల శారద అనే మధ్య తరగతి యువతి చుట్టూ తిరుగుతుంది. శారదకు కట్నకానుకల విషయంలో వచ్చిన విభేదాల వలన పెళ్లి ఆగిపోతుంది. అప్పటినుండి పెళ్లి చేసుకోదు తరువాత ఉద్యోగ రీత్యా ఒంటరిగా వుంటుంది. దేశంలో మగవాడు మంచి వాడైతే అవుతాడేమో గాని ఏ మొగుడు మాత్రం మంచివాడు అవుతాడంటే నమ్మనంటుంది నిర్మలా. శారద సహోవుద్యోగులు, మిత్రురాళ్ళు నిర్మల, పద్మలు నిజంగా నీ ఒంటరి జీవితమే బాగుంది అంటుంటారు. కాని నిజానికి ఒంటరితనంలో వున్న బాధ వాళ్ళకేం తెలుసు అనుకుంటుంది శారద. శారద రోజు ఆఫీసు నుండి ఇంటికి ఒంటరిగా వెళ్తుంటే తలుపులు వెక్కిరిస్తున్నట్టు వుంటాయి. శారద హృదయం ఏదో తెలియని నీరాశతో నిండిపోతుంటుంది. ఏంటి ఈ ఒంటరి జీవితం అనుకుంటు వుటుంది. చాలా కాలం తరువాత తన తమ్ముడు వాళ్ళ భార్య, తన కూతురు శశితో కలిసి శారద దగ్గరికి వస్తారు. ఒంటరిగా ఉన్న శారద మనసు తన తమ్ముడు వాళ్ళు వస్తున్నారంటే ఎక్కడ లేని ఆనందంతో నిండిపోతుంది. తమ్ముడి కూతురు శశి తెలివిగలదే కాదు చురుకైనది కూడా చిరునవ్వులు చిందిస్తూ చిద్విలాసంగా తిరిగేది. అన్నిటి కన్నా చిన్నపిల్లలకు ఉండే సహజమైన అమాయకత్వం, మంచితనం శారదని మంత్ర ముగ్ధురాల్ని చేస్తాయి. శశి వాళ్ళు వచ్చి అప్పుడే ఇరవై రోజులు దాటుతాయి. ఈ ఇరవై రోజులు ఇరవై క్షణాలలా గడిచాయి శారదకి. జీవితంలో ఎన్నడూ రోజులు ఇంత త్వరగా గడవలేదు. ఇంత బిజీ గాను, ఆనందంగాను గడవలేదు.

చంద్రశేఖరం చాలా మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి. శారద వాళ్ళ ఆఫీసులోనే పనిచేసే సహోవుద్యోగి. పెళ్లి తరువాత చిన్న చిన్న విషయాలకు చంద్రశేఖరం భార్య అతన్ని సూటిపోటి మాటలతో మానసికంగా హింసించేది. చంద్రశేఖరం ఇంట్లో ఆమె పోరుపడలేక మానసిక ప్రశాంతత

కోసం బయట, పార్క్ లలోనూ తిరుగుతుండేవాడు ఆ విధంగా శారద, చంద్రశేఖరంకు మంచి స్నేహం కుదుర్తుంది. చంద్రశేఖరం గురించి తెలిసిన తరువాత శారద శేఖరం పై జాలిపడి అడుగుతుంది మంచి భర్త దొరికితే చాలు జీవితాంతం అతనికి ఊడిగం చేస్తాం అనుకునే భార్యలున్న మన సమాజంలో మీకు మీ భార్య నుండి సమస్యలు ఎందుకొస్తాయి నాకు అర్థం కావట్లేదు అంటుంది శారద. దానికి చంద్రం చూడడానికి ఇదేదో నా ఒక్కడి విషయంలా కనిపిస్తుంది గాని అది నిజంగా కాదు. "మన సమాజంలో నూటికో కోటికో ఒక భార్య భర్త కలిసి సుఖంగా వుంటున్నారేమో కానీ ప్రతి సంసారం లోను కలతలు సమస్యలు వుండనే వుంటాయి. అందుక్కారణం 'పెళ్ళి'

' పెళ్ళా '

అవును పెళ్లి చేసుకునేటప్పుడు మనం కాని మన పెద్ద వాళ్ళు కాని ఏం చూస్తాం చదువుందా, ఉద్యోగముందా, ఆస్తుందా, మంచి కుటుంబమేనా అందముందా గుణంమంచిదేనా ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వుంటాయి. ఇవి అన్ని వున్న సరే ఈ పెళ్ళైన తరువాత గోడవలు వస్తునే వుంటాయి. అన్ని వున్న ప్రతి మనిషికి స్వభావం అనేది ఒకటుంటుంది ప్రతి మనిషి జీవితాన్ని ఒక కోణం నుండి చూస్తాడు." **(అమ్మ పుట:50)** ఈ టెంపర్ మెంట్స్ ఈ వాల్యూ సిస్టమ్ ఇవన్ని కలిస్తేనే ఆ పెళ్లి సక్సెస్ అవుతుంది లేకపోతే నా లాగే ఏడుస్తూ గడుపుతున్నారు కోట్లాది మంది అంటాడు. పెళ్లి అనేది జీవితనికి ఎంత ముఖ్యమొ పిల్లలకి తెలియదు పేద్దలేమో రక రకాల అజ్ఞానంతో తమ పిల్లలేమిటో వారికేమి కావాలో కూడా తెల్సుకోలేని స్థితిలో ఆస్తులు, కట్నాలు చూసి పెళ్లిలు చేస్తారు దానివల్లే వివాహ వ్యవస్థ ఇలా తగలడుతుంది. ప్రతి సమస్యకి పరిస్కారం వుంటుంది. దీనికి వుంది ! కాని సమస్యలు లేకుండా చేసుకోవటానికి ధైర్యం కావాలి. ఆ ధైర్యం లేకనే చాలా మంది సమస్యల్లోనే సుఖాన్ని కనిపెట్టి సంతోషిస్తూ వుంటారు. నేను అంతే ! అంటూ తన సంసార జీవితాన్ని వివరిస్తాడు.

శారదకు గగన్ తో పరిచయం ఏర్పడుతుంది. గగన్ చాలా చురుకైన అమ్మాయి గగన్ శారదను ఆంటీ పెళ్లి కానందుకు మీరేమీ బాధపడలేదా అని అడుగుతుంది. దానికి శారద ఇదొక చిక్కు ప్రశ్నమ్మ ! అన్నిటికన్నా ముఖ్యంగా ఈ ఒంటరి తనానికి బాధపడతాను! కానీ పెళ్లి అయితే సుఖపడగలిగే అవకాశాలున్నాయా! నేను చూస్తున్న నా స్నేహితులెవ్వరు సుఖంగా లేరు. వాళ్ళు ఒక

రకమైన కష్టాలు అనుభవిస్తుంటే నేనోరకం! కాని నాకు ఇదే సుఖమనిపిస్తుంది. అంటూ ఆలోచనగా అంటుంది శారద. చిన్న పిల్లవి పెళ్లి గొలలోకి  రామాకు, ప్రేమదోమ అనకు అంటుంది శారద. అదేమిటాంటి ! ప్రేమకి వయసు. వుందమ్మ చిన్నతనంలో ప్రేమ అనుకూనేది ప్రేమ కాదు. అది జస్ట్ ఎట్రాక్షన్ అంతే. కేవలం ఆకర్షణ. ప్రేమకి బోలెడంత ఆకలి దానికి ఎక్కడివి చాలవు. అభిరుచులు కలవాలి విలువలు కలవాలి టెంపర్మెంట్స్ కలవాలి. ఇవన్ని పాతికేళ్ళలోపు వాళ్ళకు తెలియవు ఎందుకంటే  అప్పటికి  వాళ్ళ వ్యక్తిత్వాలే ఒక రూపుదిద్దుకోవు. కొత్తగా వచ్చిన యవ్వనం అది చేసే మాయ తప్ప. జీవితం ఒక రంగుల స్వప్నంలా వుంటుందే కాని జీవితపు వాస్తవం వారికి అర్థంకాదు. పాతికేళ్ళు వచ్చే దాకా పెళ్లి చేసుకొకు చక్కగా ప్రపంచ సాహిత్యం చదువుకొ మంచి సినిమాలు చూడు. మంచి స్నేహాలు చెయ్యి ప్రపంచాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు అంటూ గగన్ కు సలహాలు ఇస్తుంది. కాని గగన్ నవ్వి వూరుకుంటుంది. కాని తరువాతకు అందరి అమ్మాయిలగానే ప్రేమ వలలో పడి  జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కుంటుంది.

గగన్ చంద్రశేఖర్ కూతురు అని శారదకు ముందు తెలియదు. ఒక రోజు శారదను భోజనానికి తన ఇంటికి ఆహ్వానిస్తాడు చంద్రశేఖర్. శారద  తరువాత గగన్ గురించి తన ప్రేమ వ్యవహారాన్ని గురించి, అనాలోచిత నిర్ణయాల వలన గగన్ గర్భందాల్చటం గురించి  ఈ వ్యవహారాలన్నీ చంద్రశేఖరంకు చెబుతుంది. చంద్రశేఖరం నమ్మలేక పోతాడు. అందరి  తల్లిదండ్రులు తమ పిల్లలు ఉత్తములే అనుకుంటారు. కాని నిజానికి వాళ్ళు ఏం చేస్తున్నారు అనేది వారిని గంనిస్తుండాలి. ఒక్కొక్క సారి వారి పిల్లల గురించి  బయట ప్రపంచానికి తెలిసినంత తొందరగా తల్లి తండ్రులకు తెలియదు.

గగన్ విషయంలో చంద్రశేఖర్  శారద సలహాను కోరతాడు. స్నేహం వున్నాక బాధ్యతలు లేకుండా ఎక్కడికి పోతాయి బాధ్యతలు లేని  స్నేహం ఎన్నాళ్ళు నిలబడుతుంది అని గగన్ బాధ్యతను తాను స్వీకరిస్తుంది. శారద ఒంటరితనంతో బాధపడుతుంటుంది కాబట్టి గగన్ కు జన్మించబోయే బిడ్డను తాను పెంచుకోవాలని అనుకుంటుంది. దానికి చంద్రశేఖరం, గగన్ లు కూడా అంగీకరిస్తారు. తరువాత కొన్నాళ్ళకు గగన్ ప్రియుడు తిరిగి రావటంతో గగన్ అతనితో కలిసి తన

బిడ్డను శారద వద్ద నుండి  తెచ్చుకుంటుంది. శారద ఒంటరి అవుతుంది. చాలా ఆలోచించిన తరువాత చంద్రశేఖరం వంటి మంచి వ్యక్తితో ఒక బిడ్డను కంటే ఎలా వుంటుంది అనే ఆలోచన వచ్చి చంద్రశేఖరంను ఇంటికి ఆహ్వానించి నీ వలన నేను తల్లిని కావాలనుకుంటున్న దానికి నీ సహకారం కావాలి అని అడుగుతుంది. పుట్టపోయే బిడ్డకు నీ ఆస్తి ఐశ్వర్యాలు ఏం అక్కర లేదు అంటూ చంద్రశేఖరంను అడుగుతుంది కాని చంద్రశేఖరం దానికి అంగీకరించడు. నిజానికి ఒక పురుషుడు సమాజంలో తన సంతానానికి కులాన్ని, ఆస్తిని మొదలైనవి చాలా ఇవ్వవలసి వస్తుంది. అందులోనూ చంద్రశేఖరం భయస్థుడు కావటం వలన భయపడి అంగీకరించడు. శారద అలా అడిగినందుకు ఫీల్ అవుతుంది. అక్కడి నుండి వేరే ప్రదేశానికి ఉద్యోగ్యారీత్యా బదిలీ పై వెళ్లిపోతుంది. పెళ్లి చేదు అనుభవంగా మిగలటం వల్ల కలిగిన బాధలో ఒకరు, పెళ్లి లేకుండా పిల్లలమీద ప్రేమతో కుమిలిపోయే స్థితి మరొకరిది.

కొన్నాళ్ళ తరువాత శారద జాడను తెలుసుకొని  చంద్రశేఖరం, గగన్  శారదను కలవటానికి వస్తారు. శారద కూడా వాళ్ళను పరామర్శిస్తుంది. శారద కొంతమంది ఆనాధ పిల్లలను చెరదిసి పోషిస్తుంటుంది. చంద్రశేఖరం శారదతో సంభాషిస్తాడు. శారద తల్లితండ్రుల ప్రేమ పుష్కలంగా వున్న పిల్లల్ని నా పిల్లలుగా చేసుకోవాలని కొన్నాళ్ళు, నే నే పిల్లలను కనాలని కొన్నాళ్ళు ఏవేవో వూహాల్లో వున్నాను. తల్లిగా వుండటానికి నే నే పిల్లలను కనవలసిన అవసరం లేదు. ఈ సమాజంలో తల్లి ప్రేమకు నోచుకోని చిన్నపిల్లలు ఎందరో వున్నారు వాళ్ళలో ఎవరికైనా నా ప్రేమను పంచుకోవచ్చు అని తెలుసుకోవటానికి ఇన్నాళ్ళు పట్టింది నాకు అంటున్న శారదను ఆరాధనతో చూస్తాడు చంద్రశేఖరం. దీనితో  ఈ నవల ముగుస్తుంది.

# 2.13 కొల్లేటి జాడలు

ఈ నవల ఫ్లాష్ బ్యాక్ రూపంలో నడుస్తుంది. శ్రీనివాసరావు, రాధాకృష్ణ అనే ఇద్దరు మిత్రులు పట్టణంలో స్థిరపడి కొన్నాళ్ళకు వారు పుట్టి పెరిగిన పల్లెటూరిని చూడటానికి వస్తారు. కాలనుగుణంగా సమాజంలో వస్తున్న మార్పుల వలన పల్లెలు ద్వంశమైపోతున్న విధానం వారి కళ్ళకు కనిపిస్తుంది. ఈ నవలను 1950 కాలంలో నడిపించాడు రచయిత. శ్రీనివాసరావు చెరువు గట్టు మీద నిలబడి చూస్తాడు. కనుచూపుమెర అనంతంగా కనపడాల్సిన కొల్లేరు ముక్కలు ముక్కలు గా కనపడింది. ఎన్నో రకాల మొక్కలతో, తీగలతో, పూవులతో కనపడాల్సిన కొల్లేరు పగిలిన అద్దం ముక్కల్లా తెల్ల తెల్లబోతు కనపడింది. బుల్లి బుల్లి పడవల లాంటి బాతుల బారుల్లేవు, ఎగిరే పూల పోట్లాల్లాంటి పక్షుల సందడి లేదు. ప్రపంచ పటం నిండా అడ్డుదిడ్డమైన గీతలతో విభజించబడిన దేశాల్లా కొల్లేరు నిండా గట్లు తెగిపడిన గట్లు. రాధాకృష్ణ శ్రీనివాసరావు భుజం మీద చెయ్యి వేశాడు. అరవై ఏళ్ల క్రితపు కొల్లేరు జ్ఞాపకాలు శ్రీనివాసరావు మనసునిండా ఎలా నిండివుంటాయో రాధాకృష్ణకు తెలుసు కొల్లేటితో వారిద్దరికి గల బాల్యపు అనుభవాలు, అనుభూతులు బంధాలై పెనవేసుకొని వున్నాయి. శ్రీనివాసరావు మనసులో రెగిన కల్లోలం రాధాకృష్ణకు అర్థమవుతుంది.

నిర్మలంగా రంగు రంగుల రెల్ల పూలతో రకరకాల కలువపూలతో, కలే కాయలతో నీటితో పాటు ఊగుతూ, తేలుతూ, తులుతూ స్వాగతాలు చెబుతున్నట్టుండే పట్టుకుచుల్లాంటి నాచు మొక్కలతో, నీటి మొక్కలపై నృత్యాలు చేస్తూ ముగ్గులు, బొమ్మలు గీసే చిన్ని చిన్ని కీటకాలతో, కొన్ని లక్షల పక్షులతో కళ కళ లాడే జల జీవారణ్యం కొల్లేరు. ఇవ్వాళ్ళ మురికి కూపమై రక రకాల రోగకారక క్రిములకు నిలయమై పర్యావరణ విలయమై, పక్షులకు విషవలయ నిలయమై అన్ని జీవరాశులకు అభయమిచ్చే కొల్లేరు ధనకాంక్ష పరుల చేతుల్లో పడి వినాశనానికి నిదర్శనంగా జనాలకు మృత్యు సదృశ్యంగా మారిన విధానం వారికి కనిపిస్తుంది. సహజంగా బలంగా పండే చేపలను ఇప్పుడు పని గట్టుకు పెంచుతున్నారు.

సూర్య చంద్రులను తన గర్భంలో దాచుకోగలననే గర్వంతో నిండు చూలాలీ వలే మంద మందయానాలు చేస్తున్న కొల్లేరు వారిద్దరి కళ్ళముందు నిల్చింది. ఇద్దరు కొంచెంగా వెనకకు తిరిగి చూశారు ఒంటి నిట్టాడి ఇళ్లతో కళ కళ లాడే పులపర్రు ఆ ఇళ్ల నుండి పరుగెత్తుకొచ్చే పిల్లలు, ఏటివర కర్రబిళ్ళా ఆడుకునే పిల్లలు, నత్తల్ని నత్త గుల్లల్ని ఏరుతు వుండే పిల్లలు గేదెల మేత కోసం గడ్డి కోసుకొని మోసుకెల్లే పిల్లలు జాడలో ఈత కొడుతునో, జాడ గట్టున నడుస్తునో దాళ్వా గడ్డి మోస్తూన్నో సందడి సందడిగా తిరిగే పిల్లలు ఏటివార మోరలెత్తి అంబా అని అరుస్తూ వెళ్లే ఆవుల, గేదేల మందలు, బారులు బారులుగా వచ్చి ఆకాశానికి రంగులు అద్దుతు ఒక్కసారి క్రమశిక్షణ గల సైనిక సమూహల్లాగా కొల్లేటిలో దిగే పక్షులు అన్ని ఒక్కసారిగా వారి కళ్ళ ముందు సజీవంగా నిలబడ్డాయి. వాళ్ళీ లోకంలో లేనట్టు వాళ్ళ మొఖాలు చూస్తేనే తెలిసి పోతుంది. జ్ఞాపకాల పడవలెక్కి దిగుతూ స్మృతి మందిరాల్లో విడిది చేస్తూ కాల ప్రవాహంలో వెనకకు నడుస్తున్నారు. ఆ నడక చాలా అనాయాసంగా, హాయిగా వుంది వాళ్ళిప్పుడు శ్రీనివాసరావు, కృష్ణుడు అనే పిల్లలు.

పులపర్రులో ప్రధానంగా కమ్మ, వడ్డిరాజులు అనే రెండు కులాల వారే కనిపిస్తారు. ఈ వూరిలో కమ్మవారందరు వ్యవసాయం చేస్తే వడ్డిరాజులు చేపలవేట వీరి జీవన ఆధారంగా వుంటుంది. కమ్మ వారందరూ వేరే వూరి నుండి వచ్చి ఈ లంక గ్రామంలో స్థిర నివాసం ఏర్పరచుకుంటారు. కొల్లేట్లో అక్కడక్కడ చిన్న చిన్న లంకలున్నాయి. కోమటిలంక, మనుగులూరి లంక, మోతేవారిలంక ఈ వూరికి కాస్త దగ్గరలో వున్న లంకలు. ఈ లంకల్లో పశువులకి ఎంత తిన్న తరగని మేత అందుకే పిల్లలు గోడ్లను ఈ లంకలకి తోలుకొస్తారు. ఎన్ని మందలు వచ్చిన అన్నిటి కడుపు నింపే కన్న తల్లిలా అక్కున చేర్చుకునేది కొల్లేరు. ఈ కాలంలోనే కొల్లేట్లోకి బహుదూరపు బాటసారుల్లా ఎన్నో పక్షులు వచ్చి రకరకాల రంగులద్దేవి. తమ కూతలతో, అరుపులతో కొత్త సంగీతాన్ని తెచ్చేవి. ఉదయం అవుతునే గుంపులు గుంపులుగా ఆకాశంలో పక్షులు మంద మందలుగా నేల మీద ఆహారం కోసం ఈ సరస్సుకి చేరుకునేవి. రంగు రంగుల చిన్న పెద్ద పక్షుల కల కల రావాలతో రక రకాల పూలతో కొల్లేటి సౌందర్యం ప్రకృతిలోని సర్వ వర్ణ స్వరసంగమం లా కనిపిస్తుంది. ఎన్నో రకాల పక్షులకు అలవాలమై కొన్ని లక్షల జీవరాశులకు ఆహారాన్ని పెట్టి కొల్లేటి ఒడ్డున, కొల్లేటి లోనూ. లంకల్లాంటి గ్రామాలువందకు పైగా ఉండేవి. ఆ గ్రామాల్లో ఒక గ్రామం

పులపర్రు. పులపర్రుకి అరమైళ్ళు దూరంలో కైకలూరు నుంచి ఏలూరు వైపు వెళ్ళే బాటా ఉండేది. పులపర్రులో బ్రహ్మణులు మాల మాదిగలుగాని లేరు. వీళ్లతో పని పడితే పక్క ఊర్లోనుంచో కైకలూరు నుంచో పిలిపించుకోవాల్సిందే.

చుట్టూ ఎటుచూసిన నీళ్ళు. దూరంగా లంక గ్రామాలు. నీళ్ళలో చేపలు, పీతలు, నత్తలు, పాములు జలగలు ఒకటేమిటి సమస్త జలచరాలు, నీటిపైన గాలికి ఊగుతూ పచ్చని గడ్డిజాతులు వీటిని తింటూ పశువులు, పక్షులు, కీటకాలు, ప్రకృతిలో ఉన్న అన్ని జీవులు ప్రకృతిమీదే ఆధారపడి ప్రకృతిలో లీనమౌతూ ఏదో ఒక మహాద్భుత సత్యాన్ని ఆవిష్కరిస్తున్నట్లుంది కొల్లేరు. అక్కడ తృప్తిగా మేస్తున్న పశువుల మందలతో ఉన్న పశువుల కాపరులు కూడా ఏదో ఒకటి తింటూ, పశువులు, పక్షులు తాగే నీళ్ళు తాగుతూ సమిష్టి జీవనం సాగిస్తుంటారు. సాయంత్రపు వేళ రోజంతా వేటతో అలసిపోయిన వేలాది పక్షులు ఒకదానికొకటి హెచ్చరించుకుంటూ ఆకాశంలోకి ఒక్కసారిగా లేసేవి. ఆకాశమంతా పక్షుల క్రమశిక్షణకి, సమైక్యతకి పులకించిపోతుండేది.

ఎప్పుడైతే బ్రతకడానికి గాక లాభాల వేటకి ప్రకృతిని సహజవనరుల్ని మనం కొల్లగొడతామో అప్పుడు మనం పర్యావరణానికి ముప్పు తేస్తున్నట్లే. కాకపోతే మన ప్రభుత్వాలకి ముందు చూపుండాలి. ఎన్ని చట్టాలున్న అన్నిటిని తుంగలో తొక్కి రేపటి మనుషులగురించి, ప్రకృతి గురించి పట్టించుకోక పచ్చనోట్లు పోగేయ్యటంలో పడిపోయాం. ప్రకృతితో సహజీవనం చేయటం మానేసి నాశనం చేయటం మొదలుపెట్టాం. ఇదంతా పెద్ద వినాశనానికే. గ్లోబల్ వార్మింగ్, క్లైమెట్ చేంజ్ వాటి పరిణామాలే. "మనం ఉన్నచోట జరిగే విధ్వంసాన్ని పట్టించుకున్నమా? సమాజం పట్ల బాధ్యత లేకుండా ఉన్నాం. పేపర్లు చదివి తిట్టుకుంటాం, టీవీలు చూడలేక కట్టేయటం నేర్చుకున్నాం 'ఓటర్లమయ్యంగాని బాధ్యత గల పౌరులం కాలేదు." **(కొల్లేటిజాడలు. పుట:208)** అంటూ కొల్లేరు వాళ్ళకొక జ్ఞాపకం వర్తమాన విషాదం! అంతే అంటూ ఈ నవల ముగుస్తుంది .

# 2.13 తొలి అడుగులు

శ్రీనుకి అయిదారేళ్ళు ఉంటాయి. కొల్లేటిజాడల్లో అనుభవాల సారాన్ని జీర్ణించుకున్న శ్రీను మెదడుకు ఇరవైయేళ్ళు ఉంటాయి. జ్ఞానముంది కాని అక్షరజ్ఞానం సున్నా. అమ్మ కన్నీళ్లు, అక్క ముందరచూపు శ్రీనును బడివైపు తరిమాయి. కలేకాయలు తామరపప్పు తింటూ, పక్షుల్ని, ప్రకృతిని జీవరాశుల్ని, జలారాశుల్ని తన స్వంత ఆస్తులుగా అనుభవిస్తూ గోడ్లను కాచుకుంటూ కష్టానికి సుఖానికి తేడా ఏమిటో తెలియకుండా హాయిగా బ్రతుకుతున్న శ్రీను చదువు పేరుతో కొల్లేటి నుంచి చౌటపల్లికి ఎగుమతి చేయబడ్డాడు. దానితో శ్రీను జీవితంలో కొల్లేటి జాడలు అధ్యాయం ముగిసి 'తొలి అడుగులు' మొదలవుతాయి.

ఉదయం ఆరు గంటలవుతుంది. శ్రీనివాసరావు పక్కనే పార్కులో నడకకు బయలుదేరాడు. అప్పుడే చాలా మంది నడక వీరులు తమ జీవితాల్లోకంతా మహత్తర కర్తవ్యం నిర్వహిస్తున్న వాళ్ళలా దీక్షగా నడుస్తున్నారు. అంతలోనే  శ్రీనివాసరావు ఎదురింట్లో వుండే పీయూష్ అనే విద్యార్థి భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. ఈ రోజులలో ఎంతోమంది పిల్లలు చదువులు చదవలేక తల్లితండ్రుల ఒత్తిడి తట్టుకోలేక చిన్నతనం నుంచి అల్లారుముద్దుగా పెరిగి కష్టం అంటే తెలియకుండా పెరిగి ఒక చిన్న మార్కుకి, ఒక ర్యాంకుకి, ఒక తిట్టుకి, ఒక చెంపదెబ్బకి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు.

"తన తరం ఎలా పెరిగింది? అందరి సంగతి ఎందుకు? తనేలా పెరిగాడు గొడ్లు కాసూకునేవాడు. బళ్ళో చేరటమే మహాభాగ్యం అయిన వాడు నాలుగు అక్షరం ముక్కలకోసం ఏనిమిదేళ్ళ నుంచి ఇంటా బయట అంతులేని చాకిరీ చేశాడు. అది చాకిరీ అని ఇప్పుడనుకుంటున్నాడు కాని  అప్పుడు అది తన పని, బాధ్యత. తన కోసం తన వాళ్ళకోసం ఇష్టంగా పడే కష్టం. నవ్వుతూ తుళ్ళుతూ, ఆడుతూ, ఏడుస్తూ, దెబ్బలు తింటూ, పడుతూ, లేస్తూ ఎలా  బడికి వెళ్ళాడు ఎలా చదివాడు తిండికి మొహంవాచి  బడికేళ్ళేదాక పని చేసి, మైళ్ళునడిచి బడికెళ్ళి బడి వదలగానే సావాసగాళ్ళతో ఆడి మళ్ళా పని చేసి దీపం బుడ్డి ముందు నిద్రకు తూలుతు ఏం చదివాడో

తనకిప్పుడు గుర్తుకులేదు. ఐనా చదువంటే తనకు ప్రాణం. పుస్తకాలంటే పిచ్చి. నెల పరీక్షల్లో, ఆర్నెల్ల పరీక్షల్లో తప్పేవాడు. పోనిలేరా దిగులుపడమాకు ఈ సారికి పాస్ అవుతావులే అనేవాడు తండ్రి. ఈ యాభైయేళ్ళలో తండ్రులు ఎంత మారారు? పిల్లలెంత మారారు? చదువులు ఎంత మారాయి? పీయూష్ లాగా ఎందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎందుకిమార్పు ? ఎవరు తెచ్చారు ? డబ్బా ? స్కూల్ ఆ ? విద్యా విధానమా? అన్ని ఉన్న పీయూష్ ఇంత బలహీనుడు ఎందుకు అయ్యాడు" **(తొలి అడుగులు. పుట:23)**.

కొల్లేట్లో గొడ్లు మళ్ళేసుకుంటున్న తనను అక్క వాళ్ళింట్లో ఉండి చదువుకోవాలని తల్లిదండ్రులు ఒప్పించి చౌటపల్లి తెచ్చి బళ్ళో చేర్చిన రోజులు గుర్తుకు వచ్చాయి శ్రీనివాసరావుకి. జారిపోతున్న లాగు పైకి లాక్కుంటూ, తలమీద ముళ్ళకంపలా నిల్చున్న జుట్టునిచేత్తోనే అణుచుకుంటూ తండ్రితో పాటు గోపాలం మాష్టారు దగ్గర బడికి భయం గానే వెళ్ళాడు. కాని ఆ భయం వేరు. ఆ భయంలో ఎంతో అభయం కూడా ఉంది. గోపాలం మాష్టారు కొడితే నాన్న తనను చచ్చిన ఆ బళ్ళో ఉంచడు అనే అభయమది. కళ్ళ నుంచి నీరు కారుతున్న శ్రీనివాసరావు పెదవులమీద అతి సన్న నవ్వు మెరిసింది. శ్రీనివాసరావు తన జీవితపు 'తొలి అడుగుల' స్మృతిలో నుండి అంతా తేలికగా బయటపడలేకపోయాడు. ఇవాళ ఇలా జీవితాన్ని సమర్థవంతంగా నిర్మించుకోగలిగాడంటే బలమైనా ఆ తొలి అడుగుల పునాదే కదా కారణం అనుకున్నాడు. ఇప్పటి పిల్లలకు ఆ పునాది లేకుండా చేస్తున్నామా ? "కష్ట పడాలయ్య! ఇప్పుడు కష్ట పడితేనే తరువాత సుఖపడతావ్ ! ఎక్కడైనా సరే కష్ట పడ్డవాళ్ళకే సుఖం దక్కుతుంది. జీవితంలో ఎప్పుడు ఎంత కష్టమైన పడొచ్చురా ఇష్టముండాలి అంతే మనకిష్టమైన పని చేయటానికి ఎన్ని కష్టాలైనా పడాలి అప్పుడే మనకిష్టమైనవి మనం పొందుతాం..కష్టం కదా అని మనకిష్టమైనవి చేయకపోతే మనకు ఇష్టం లేని బతుకు బతకవలసి వస్తుంది" **(తొలి అడుగులు. పుట: 46)** అని గోపాలం మాష్టారు చెబుతుండే మాటలు శ్రీనుకి గుర్తుకు వస్తాయి.

సంపూర్ణానంద శాస్త్రి ధర్మారావుని చూసి ఏరా ధర్మనందనా నేను గమనిస్తున్న ప్రతి శుక్రవారం బడి ఎగ్గొడుతున్నావ్ ఆడపిల్లలాగ ఏదన్నా శ్రావణ శుక్రవారం వ్రతం చేస్తున్నవా! ఈ

శుక్రవారపు రహస్యాన్ని చెప్పు వింటాను అంటాడు. సంపూర్ణానంద శాస్త్రి ఎప్పుడు చిటపటలాడుతుండేవాడు. రెండే సందర్భాలలో నవ్వుతాడు ఒక్కటి తన దగ్గర ప్రైవేట్ లో చేరమని అడిగినప్పుడు రెండోది ప్రైవేట్ లో చేరని వాళ్ళను ప్రశ్నలడిగి చెప్పలేనప్పుడు కొట్టటానికి వస్తున్నప్పుడు. ఆయనకు అపారమైన జ్ఞాపకశక్తి వుంటుంది. పొరపాటునకూడ తన దగ్గర ప్రైవేట్ లో చేరిన వాళ్ళని కఠిన ప్రశ్నలడగడు, చేరని వాళ్ళని తేలిక ప్రశ్నలు అడగడు. ఇంగ్లిష్ పాఠం చెప్తూ నోటిని రకరకాలుగా వంకరటింకరగా తిప్పుతాడు. నోరు తెరిచి మూసి నాలుకని లోన పేదాలకి పళ్ళకి మధ్య తిప్పుతుంటాడు. ఆయన చేసే విన్యాసాలు చూస్తూ ఎలాగో పుట్టాల్సినవాడు. మనిషిలా పుట్టడా అని అనుమానంగా చూస్తుంటాడు శ్రీను. పులపర్రు స్కూల్ లో చేరినప్పటినుంచి శ్రీనుకి ఈ సంపూర్ణానంద శాస్త్రి ఒక సింహ స్వప్నమైపోయాడు. మొదటి పీరియడ్ ఇంగ్లిష్ ఇంటి కాడా పనులన్ని అయ్యి రెండూ మైళ్ళు నడిచి వచ్చేసరికి క్లాసులు మొదలవుతాయి. శాస్త్రి గారు శ్రీనుని ప్రైవేట్ లో చేరమని అడిగితే వారిది పాల వ్యాపారం పొద్దునా, సాయంత్రం తిరిగి పాలు పట్టుకోవాలి కాబట్టి ప్రైవేట్ కి రావడం కుదరదని చెప్తాడు.

'ఓహో'! మరి యాపారమే చేసుకో ఈ దరిద్రపు చదువేందుకు నీకు మా ప్రాణాలు తీయడానికా? పో ! అని నీ సంగతి చూస్తాలే అన్నట్టు తలాడించాడు. బ్యూటీఫుల్ కి స్పెల్లింగ్ చెప్పు అన్నాడు శాస్త్రి గారు శ్రీనుని. ఆ చూపుల్లో లేడిని వేటాడే వేటగాడి చూపు వచ్చిపడింది. గుడ్లువేసుకొని చూస్తావేరా! చెప్పు అంటూ శాస్త్రి కళ్ళతో కత్తి నూరుతూతున్నాడు. శ్రీనుకి మొండి ధైర్యంతో పాటు ఇంగ్లిష్ ని సంస్కరించాలనే పట్టుదల కూడా వచ్చింది . బీ .వై .యూ .టీ.ఐ.ఎఫ్ .యూ .ఎల్ అని ఏం చేస్తావో చేసుకో అన్నట్టు నీ దిక్కున్న వాడితో చెప్పుకో అన్నట్టు నిర్భీతీగా చూశాడు. ఈ బ్యూటీలో మేముంటాం అంటే మేముంటాం అని వచ్చి ఇరుక్కున్న వై .యూ లు తమని ఉండనివ్వలేదని ఇ.ఏ.లు శాస్త్రిని చూసి బిక్కమొకం వేశాయి. శిష్యుని రూపంలో ఉన్న శ్రీను కన్నా ఆ పరాయి అక్షరాలే ప్రియమైపోయాయి శాస్త్రి గారికి ! శాస్త్రి గారు బెత్తాన్ని ప్రేమగా నిమురుతూ వచ్చాడు. పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు వంటి మీద దెబ్బ ఎరుగని శ్రీను ఈ దరిద్రపు ఇంగ్లిష్ మూలాన దెబ్బలు తినటానికి ఒక విరుడిలా వచ్చి నిలబడ్డాడు. సంపూర్ణానంద శాస్త్రి సంపూర్ణమైన ఆనందంతో శ్రీను కాలి పిక్కల మీద ఈడ్చి కొడతాడు. రంగయ్య గారు శ్రీనుని తీసుకోని పంతులును హెచ్చరించి

వస్తాడు. మాయసభలో ధుర్యోధనుడి  కన్నా ఎక్కువ అవమానంగా భావిస్తూ క్లాస్లోకి వచ్చిన శాస్త్రికి తలొంచుకొని దొంగ చూపులు చూస్తూ కనపడ్డాడు శ్రీను. 'చిత్రవధ అంటే చిత్ర విచిత్రంగా చంపడం. దానికి కత్తి అవసరం లేదు. కత్తికన్నా పదునైన నాలుకతో చిత్రవిచిత్ర సంభాషణ వైచిత్రితో ఒక మనిషిని కూళ్ళ పొడవచ్చు. దానికి కావాల్సింది తెలివితో పాటు మనసు నిండా కసి, కర్కశత్వం. అవి శాస్త్రి గారికి పుష్కలంగా ఉన్నాయి. కత్తి నూరుతున్న వాడి ముందుకు వెళ్ళి తలవంచి నరుక్కో మనడంఎంత కష్టమో శ్రీనుకి శాస్త్రి గారి క్లాసుకి వెళ్ళడం అంతేకష్టంగా వుండేది.

నలుగురు పిల్లలు చేరాలే గాని ఆటలకెం కొదవ. అలాగే శ్రీను, ధర్మారావు, ఆరేన్నార్ వంటి మిత్రులతో ఆడటానికి బయలుదేరుతాడు. బడికి వెళ్ళేటప్పుడు వీళ్ళు పూజారి పిచ్చయ్య గారి ఇంటికాడా కల్సుకోని కబుర్లు చెప్పుకుంటూ పొలాల గట్లా వెంట పచ్చని పొలాల మధ్యలో నుండి ప్రకృతిని ఆస్వాదిస్తూ వెళ్ళేవారు. గట్లమీద వెళ్తూ రైతులు పెట్టుకున్న దోసా, పెసర, బుడంకాయాల్ని తింటూ వెళ్ళేవాళ్ళు. అప్పుడప్పుడు వాళ్ళ నాయనమ్మ పోరు పడలేక భద్రయ్య పంచే కట్టుకొని వస్తాడు. స్కూల్ కి పంచే కట్టుకొని వచ్చే విద్యార్థి భద్రయ్య ఒక్కడే.

ప్రతి ఇంట్లో నలుగురికి తక్కువ కాకుండా పిల్లలుండటం వలన సాయంత్రం అయిందంటే వీధులన్నీ మగ పిల్లలతోనూ వాకిళ్ళన్ని ఆడపిల్లలతోనూ కళకళ లాడిపోయేవి. కర్రబిళ్ళ, గోలీలు, చెడుగుడు, తొక్కుడు బిల్లా వంటి ఆటలతో పిల్లలు సాయంత్రాలను సంపన్నం చేసే వారు. ఇవన్నీ అయ్యేసరికి శరీరానికి కావలసినంత  వ్యాయామం దోరికేది కాని నేటి పిల్లల పరిస్థితిని చూసి జాలిపడతాడు  శ్రీనివాసరావు. స్కూల్ కి రావటం పోవటం శ్రీను బృందానికి ఆటలానే వుంది. వీరి బాల్యం, విద్యార్థి దశ ఎంతో అందంగా, ఆనందంగా గడిచేది. అత్త ఒక్కింటికోడలే, ఇంటిగుట్టు, విజయకోటవీరుడు, మనోరమా, పెద్దమనుషులు వంటి అనేక సినిమాలను చూస్తూ ఒకవైపు చదువును మరోపక్క కష్టాలతోకూడిన జీవితాన్ని సమానంగా అనుభవిస్తాడు శ్రీనివాసరావు.

చదువు విషయంలో ఇప్పటి తరానికి, అప్పటి తరానికి మధ్య గల తేడాను, విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పును ఈ నవలలో చాలా చక్కగా వివరించాడు  రచయిత.

## 2.14 పనివాడి తనం. (కథల సంపుటి)

అక్కినేని కుటుంబరావు నవలలతో పాటు ఒక కథల సంపుటిని కూడా రచించారు. ఈ కథ సంపుటి లో మొత్తం 17 కథలున్నాయి. ఈ కథలను ఇక్కడ సంక్షిప్తంగా వివరిస్తాను.

### 2.14.1 కథ.

19వ శతాబ్దంలో కథానిక ప్రక్రియ ఆంగ్లం నుండి తెలుగులోకి ప్రవేశించింది. కథ, కథానిక పదాలను పర్యాయ పదాలుగా వాడుతున్నారు. 'Short Story' అన్న ఆంగ్ల పదానికి సమానార్థకంగా "కథానికా" అన్న పదాన్ని ఇంద్రగంటి హనుమశాస్త్రి గారు ఉపయోగించారు. అయితే ఆధునిక కథ సాహిత్యం 1910లో గురజాడ 'దిద్దుబాటు'తో ప్రారంభమైందని చెప్పవచ్చు. గురజాడ వారు దిద్దుబాటు కథకు మొదట పెట్టిన పేరు 'కమిలిని'. మొదట దిద్దుబాటు కథను ఆంధ్రభారతి పత్రికలో ప్రచురించారు. అప్పటి నుండి నేటి దాకా తెలుగు కథ దిన దిన ప్రవర్ధమాన మవుతూ ఈ కథ ప్రపంచం విస్తరిస్తుంది.

### 2.14.2 కథ నిర్వచనాలు.

ప్రపంచ రచయితలందరు కథను సమర్థవంతమైన జనరంజకమైన సాహిత్య ప్రక్రియగా గుర్తించి వున్నారు. 'షార్ట్ స్టోరీ' ని ఆంగ్ల విమర్శకులు, సాహితీకారులు వివిధ రకాలుగా నిర్వచించారు.

- "A short story is a prose narrative requiring from half an hour to one or two hours into perusal putting the same idea, into different phraseology, we may say that a short story is a story that can be easily read at a single sitting" (Hudson, W. H. P:557)

- "A prose narrative briefer than the short novel, more restricted in character and situations, and usually concerned with a single effect" (Karl Backson, P :203) అని నిర్వచించారు.
- " A short story concentrates on a single character in a single situation at a single moment" (Harry shaw. P: 249)
- " సాధారణముగా నాతి విస్తృత క్షేత్రము కలిగి, ఒకానొక సంవేదనముతో కూడి స్వయం సంపూర్ణమై దానిలోని విభిన్న తత్వములను ఏకోన్ముఖముగా చూపు ఇతివృత్తాత్మక గద్యకవిత శిల్పఖండమును కథానిక అనవచ్చు" (కుటుంబరాయశర్మ,బొడ్డపాటి. పుట:31)
- 'ఒక రకమైన ఎత్తుగడ, నడకతీరు, ముగింపు, పరిమిత పాత్రలు, ఆ పాత్రలకు చక్కని పోషణ, వస్తువిన్యాస వైశిష్ట్యము, ఒక జీవిత సత్యమును ప్రతిపాదించుట, అన్నిటిని మించి వస్త్వైక్యముండి వినోదమో, విజ్ఞానమో, వికాసమో కలిగించగల చిన్నకథ కథానిక" (నాగయ్య, జే. పుట:831)
- 'ఏకాంశవ్యగ్రమై స్వయం సమగ్రమైన కథాత్మక వచన ప్రక్రియ' (దక్షిణమూర్తి,పోరంకి. పుట: 33)

## 2.14.3 కథానిక లక్షణాలు.

పోరంకి దక్షిణమూర్తి 'కథానిక వాఙ్మయం' అనే పుస్తకంలో కథానిక లక్షణాలను ఈ విధంగా వివరించాడు.

1. " **సంక్షిప్తత**: అవసరమైనంత మేరకే వివరణలు, వర్ణనలు, సంభాషణలు ఉండాలి. వస్తువులో గాని, సన్నివేశంలో గాని పాత్రలలో గాని విస్తృతి లేకుండా ప్రతి అంశము ప్రధానంగా, ప్రయోజనాత్మకంగా ఉండాలి.

2. **ఏకాంశవ్యగ్రత:** కథ అంతటికీ ఒకే అంశం లక్ష్యంగా వుండాలి. ఇతర అంశాలు సంధర్భానుసారంగా వచ్చినా మొదటి నుంచి చివరిదాకా ఒకే ప్రధానాంశం కొనసాగాలి.
3. **నిర్భరత:** పాఠకుడిలో గాని రచయితలో గాని మనసు ఏకాగ్రతగా ఉండాలి. అంటే చదివేటప్పుడుగాని, రచయిత రాసేటప్పుడు గాని మనసు లగ్నమయ్యేలా వుండాలి.
4. **స్వయం సమగ్రత:** కథలోని వస్తువు దానికదే సమగ్రంగా వుండాలి. ఏదో కొరవడిందన్న భావం లేదా అనవసరంగ ఉన్న దన్న భావంగాని కలగకూడదు.
5. **సంవాద చాతుర్యం:** కథలోని సంభాషణలలో నేర్పు వుండాలి. అంటే ఆ సంభాషణలు ప్రధాన అంశానికి, పాత్రలకి బలం చేకూర్చేలా, ప్రయోజనాత్మకంగా వుండాలి. సందర్భశుద్ధి, ఔచిత్యం ముఖ్యమన్నమాట.
6. **ప్రతిపాద్య ప్రవణత :** ప్రతిపాదించ దలచుకున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దాని వికాసానికి వివరణకి తోడ్పడేలా రచించాలి. అసలు విషయాన్ని వదిలేయ కూడదు.
7. **ప్రభావాన్వితః** తన రచన పాఠకుడి మీద ఎటువంటి ప్రభావాన్ని లేదా ముద్రను చూపుతుందో అనే ఎరుకతో కథ రచనా చేయాలి." **(తెలుగు సాహిత్య చరిత్ర– ద్వానా శాస్త్రి. పుట:589)**

కథ రచనకి వస్తువు ప్రధానమే అయినా ఎత్తుగడ, నడక, భాష మలుపు ముగింపు, పాత్ర పోషణ, సన్నివేశ కల్పన, వర్ణన, శీర్షిక, శైలి మొదలైనవి కూడా చాలా అవసరం. వీటివల్ల కథకి సాహిత్య విలువ ఏర్పడుతుంది. కథను రచించటంలో కూడా చాలా రకాలున్నాయి. రచయిత చెప్తునే పాత్రల ద్వారా చెప్పటం, ఉత్తమపురుషలో చెప్పటం, కేవలం సంభాషణల ద్వారా లేదా లేఖల ద్వారా చెప్పటం, డైరీ పద్ధతిలో చెప్పటం, వర్ణనాత్మకంగా చెప్పటం, ఫ్లాష్ బ్యాక్ గా చెప్పటం మొదలైన పద్ధతులున్నాయి.

## 2.14.4 రాధారాణి చచ్చిపోయింది.

ఈ కథ మొత్తం రాధా పాత్ర చుట్టూ తిరుగుతుంది. రచయిత బాల్యంలో తన పిన్ని కూతురు రాధాను గుర్తు చేసుకుంటూ ఈ కథను కొనసాగిస్తాడు. రాధా నాకేపుడన్న గుర్తుకు వస్తే ఎప్పుడన్నా ఏమిటి? అసలు రాధాను ఎప్పుడు మర్చిపోయాను? మా స్నేహం, మా ఆటలు కబుర్లు నిజంగా నాకో అదృష్టం పట్టిందన్నా అపురూపమైంది జరిగిందన్నా రాధతో స్నేహమే. రాధ ఎంత అందంగా వుండేది. ఆడవాళ్ళ గురించి అందం గురించి నాకప్పుడు చాలా ఇష్టాలు, అభిప్రాయాలుండేవి. అందమైన ఆడవాళ్ళలో నాకెప్పుడూ లోపాలు కనిపించేవి కావు. వాళ్ళు చక్కగా నవ్వుతూ మాట్లాడుతుంటే నోరు విప్పకుండా నిశబ్దంగా చూస్తు వుండాలి అనిపించేది. ఎందుకల్లా చూస్తావు అనేది రాధ ఎన్నోసార్లు ఏం చెప్పాలో తెలియక నవ్వే వాడిని. రాధ ప్రశ్న నా నవ్వు ఎప్పుడు కొత్తగా వుండేవి. వారి నాటకాలతో, కథలతో, ఆటలతో వారి చిన్న ప్రపంచం ఎంతో విశాలమైపోయేది. రాధకు చదువక్కరలేదని బడి మానిపించేస్తారు. మనిషిని తిర్చిదిద్ద గల మంచి పుస్తకాలేవో తెలుసుకోగలిగినప్పుడు అవి చదివి మనసు విశాలం చేసుకోగలిగినప్పుడు తనకు నిజంగా చదువుపై గౌరవం కలిగి ఆ పుస్తకాలన్ని నిజంగా రాధ చదివితే ఎంత బాగుండు అనుకునే వాడు.

రాధకు పెళ్ళి అని తెలిసి ఉత్తరం రాస్తాడు. అందులో

'రాధా'

అసలీ పెళ్ళికి అర్ధం ఏమిటి ?

స్త్రీ ని అనాధ అనుకోని ఒక మగాడు సనాధని చేయటం ఆ అనాధ రాధాయి వుండటమా ? ఈ పెళ్ళిలన్ని వూరికే కూలిపోయే చవుడు గోడలు రాధ విటికేం పునాది బలముంది? ఆచారాల కూళ్ళేగాని? ప్రేమనుభవము ఆత్మఔనత్యము ఎదగని మానసిక వికలాంగులంతా చేరి రెండు చిన్న జీవితాల్ని చేర్చి బందించి రాక్షసపు ముళ్ళు వేస్తారు. ఆ నిర్బందాన్నే జన్మ జన్మల అనుబంధం

అనుకుంటాం. నిజం రాధా ! ఈ పెళ్ళిలలో ఏముంది? ఆచార, సంప్రదాయాల సరిహద్దులు. భార్యలో, భర్తలో నీచ భాగ్యస్వాములను భరించడాలు. స్త్రీల సౌందర్య త్యాగాలు, పురుషుల వికృత ఆర్భాటాలు, అహంకారాలు అఇష్టాలతో అసంతృప్తులతో చీకటి మాటు గుడ్డి కాపురాలు జీవితమంతా అపార్ధాలతో, అసుయలతో, ఆపోహలతో, కీచులాటలతో ధూర్భరాలు ఇవేగా పెళ్ళిల వల్ల పొందే వరాలు? బాజాల బ్యాండ్మేళ్ళాలు హోరులో నీ కలల సంగీతం నీకు వినపడనివ్వక గ్యాస్ లైట్లు, ట్యూబ్లైట్ల మిరుమిట్లతో నీ స్వప్నలోకాలు నీకు కనబడనివ్వక నీ ఆదర్శ ప్రపంచాన్ని నీ నుంచి గారడీ వాళ్ళలాగా మాయం చేసి అన్ని మరుపుకి తెచ్చి పెళ్ళి అనే మురికికూపంలోకి నిర్ధయగా నిన్ను కూడా గెంటేస్తారు. అప్పుడు నిన్నేవ్వరు రక్షించగలరు. అంటూ పెళ్ళి చేసుకోవద్దని ఉత్తరం రాస్తాడు. కాని రాధ పెళ్ళి అయిపోతుంది.

చదువు ముగిసిన తరువాత జీవితమే నాతో రాజీ పడి నా విద్యని సద్వినియోగం చేయగల ఉద్యోగం ఇప్పించింది అనుకోని రాధని చూడటానికి వెళ్తాడు. రాధ నీ కోసం పుస్తకాలు తెచ్చాను. అని ఇవ్వబోతే పుస్తకాలా? ఎందుకు? మా అత్తగారు తిడుతుంది పుస్తకాలు చదివితే అంటుంది. పుస్తకాలు చదివితే మీ అత్త తిడుతుందా? ఏది? ఆ జంతువుని ఒకసారి నాకు చూపించు అంటాడు. ఆమె చుట్టూ హీనపరిస్థితులు అతనికి అర్ధం అయ్యాయి. కాని రాధ కూడా వాటిలో ఇమిడిపోవటామా? వ్యక్తి బలం పరిస్థితుల హీనత్వాన్ని ధిక్కరించవద్దా అనుకుంటాడు? రాధ మొహం చూస్తాడు. మహావికృతంగా ఉంటుంది. అనాకారులైన స్త్రీలంతా ఆ మొహంలో తిష్టవేసినట్లు అతనికి కనిపిస్తారు. యుగ యుగాల సనాతనత్వం ఆమే మొహంలో గూడు కట్టినట్లుగా, తరతరాల బానిసత్వం ఆ మొహం మీదే తాండవిస్తునట్లుగా అతనికి కనిపిస్తాయి. తన కాలపు రాధను స్మరిస్తూ అక్కడినుండి వెళ్ళిపోతాడు.

## 2.14.5 నక్సలైట్లొస్తున్నారు జాగ్రత

ప్రజలను నక్సలైట్లనుండి కాపాడటానికి ప్రభుత్వం పంపగా వచ్చిన పోలీసులు సింహాద్రి ఇంటిముందు కోస్తారు. వచ్చిన ఆ పోలీసులు నక్సలైట్ల బారి నుండి మిమ్మల్ని కాపాడటానికి వచ్చాం అంటారు సింహాద్రితో. వచ్చిన వాళ్ళకేం లాభమండి ? నా దగ్గర ఏముందని పోవ టానికి? మొన్నోక నక్సలేటాయన వచ్చేల్లాడు లెండి మా దొరగారు మమ్మల్ని దోస్తున్నారని ఆయనకి ఎదురు తిరగాలని ఇంకా ఎటెటో చెప్పి వెళ్ళాడండి. అయిన మా దొరగారెట్ట దోస్తారండి మేమంటే ఆయనకు ఎంత దయోనండి ఆ బాబు గారి సల్వవల్లే ఇంత మందిమి కష్టం చేసుకొని బతుకుతున్నామండి. మా అయ్యను, వాళ్ళ అయ్యను నవ్కర్లుగా పెట్టుకొని కష్టం చేయించుకొని నాలుగు గింజలు పెట్టే ఆయన మమల్ని ఎందుకు దోస్తారండి. ఇలా సింహాద్రి ఏదో చెప్పుకుంటూ పోతుంటే. సిక్కు పోలీసు సింహాద్రి మెడ పట్టుకొని మీ ఇంటికి కాపలా కాయటానికి మిమ్మల్ని నక్సలైట్ల నుండి కాపాడటానికి వచ్చాం. పోయి వంట చేయించమంటాడు. ఆ ఇంట్లో అందరూ శవాల్లా వున్నారు. ఆ ఇంట్లో ఒక్కరికీ డొక్కశుద్ధి లేదు. "సింహాద్రి భార్య నర్సమ్మ సింహాద్రి వంక చూసింది.

సింహాద్రి పోలీసుల వంక

పోలీసులు కోళ్ళ వంక

కోళ్ళు గిన్నెల వంక

గిన్నెలు పోలీసుల నోళ్ల వంక

నోళ్ళు పొట్టల వంక చూశాయి" (**పనివాడితనం. పుట:23**) ...అంతా నిశబ్దం. శబ్దం చేసే శక్తి సహజంగానే లేదు ఆ ఇంట్లో వాళ్ళకి .

సింహద్రికి తెల్సిందల్లా తన యజమాని వ్యవసాయ పనుల్ని చేస్తూ కష్ట పడటమే. ఆ జ్ఞానము ఆ గుణము తనకు తన పూర్వీకులనుండి సంక్రమించింది. అతని పూర్వీకులంతా కూడా తమ

బాల్యాన్ని, యవ్వనాన్ని, మిగతా జీవితాన్ని  అంతా ఆ దొరల జీవితాల ముందు కుమ్మరించిన వాళ్ళే. ఉదృతమైన యవ్వనంలో కూడా సింహాద్రి పూర్వులు అతని తండ్రి, తాత, ముత్తాతలు అంతా తమ భార్యల్ని, వాళ్ళ అందాల్ని తమ దొరలకి, దొరతనానికి వదిలి ఎన్ని చలికాలపు వెన్నెల రాత్రులు దొరల పొలాలకి, ధాన్యాగారాలకి కుక్కల్లా కాపలా కాశారో ఆఖరికి తామంత చేశామని వాళ్ళకి తెలియదు. దొరలు తాము నిర్మించుకున్న సమాజపు సంతలో పెద్ద కట్నాలిచ్చి చదువుకున్న అల్లుళ్ళను కొనుక్కునే  వాళ్ళు. కాని సింహాద్రి పూర్వీకులకు పూర్వం నుండి ఆ పాత గుడిసే లోనే, చిరిగిన గుడ్డలతోనే దారిద్ర్యంలోనే గడిచి పోయింది. పాత గ్రంధాలను తిరగ రాసిన నవీన ఛాందస కవులకు వెయ్యి నూటపదహార్లు, కాశ్మీర శాలువలు ఇచ్చి సత్కరించి ధర్మదాత, కళాపిపాసి, కవి పోషకుడు ఇట్లాంటి బిరుదులను పొందారు దొరలు. ఆ కవులు ఈ దొరల గొప్ప సత్కారాలను గౌరవాలను స్వీకరించి ఈ దొరల సేవకుల సేవలను అనుభవించి ఈ దొరల మీద కష్టమైన కంద పద్యాలను రాసి  వెళ్ళే  వారు. కాని  వీళ్ళు అంటే సింహాద్రి పూర్వులు వాళ్ళకి సేవ చేయటమే తమ ధర్మంగా భావించేవాళ్ళు.

ప్రజలను నక్సలైట్లనుండి కాపాడటానికి దయ గల ప్రభుత్వం పంపగా ఎప్పుడు ఇంటి నుండి బయలు దేరారో ఇప్పుడు భార్యలు గుర్తుకొచ్చారు ఆ రక్షక భటులకు. వారికి లోపల సారాయి, కోడి కూర కోరికలు పనిచేస్తున్నాయి. సింహాద్రి శవపు భార్యవంక ఆకలిగా చూశారు. కాని  వాళ్ళ దృష్టి కోణాలు సింహాద్రి పదమూడేళ్ళ కూతురు మీద పడ్డాయి. ఆమె వారి కోరికలకు బలవుతుంది.

## 2.14.6 విలువలు

ఈ కథలో రచయిత పేదరికం నుండి వచ్చి జీవితంలో స్థిరపడిన ఐదుగురు మిత్రుల విభిన్న మైన జీవితాలను వివరించారు. రంగారావు, ప్రసాద్, సుందరరావు, కృష్ణమూర్తి, కేశవరావు లు ఈ ఐదుగురు మిత్రులు కలిసి బార్ కు వెళ్తారు. సరిగ్గా అప్పుడు ఆ మెడ మెట్లెక్కుతున్నసమయాన ప్రసాద్ కి తన చిన్నతనంలో తండ్రి తనని ఎత్తుకొని మెడమెట్లు దిగటం గుర్తొచ్చి కాళ్ళు తడబడతాయి. మెడమెట్లకి ప్రసాద్ కి చాలా సెంటిమెంటల్ సంబంధం వుంది.

ఆ వూరి మున్సిపల్ ఛైర్మన్ దగ్గర కుర్రవాడిగా వున్నప్పటి నుండి నడిమి వయసు వరకు ఆ పని ఈ పని చేయగా చేయగా ఆయన ప్రసాద్ వాళ్ళ నాన్నకు ఒక పనికిరాని సిటిబస్ ను ఇస్తాడు. దానికి చిన్న చిన్న రిపేర్ లు చేయించి మొత్తాన్నికి ఆ డొక్కుబస్సులోనే సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రయాణికులను కుక్కి కొంత సంపాదించాక ఒక పాత మెడ కొంటాడు. కొన్నాళ్ళకు ఆ బస్సుకు రిపేర్లు, వేరే బస్సుల వాళ్ళతో పోటీ వీటిని తట్టుకోలేక అప్పులు చేయాల్సివచ్చి అప్పులకు బదులుగా ఆ బస్సుని, ఆ మేడని ఇచ్చి వూరి అవతల  పూరిపాక వేసుకుంటాడు. ఇంకా రంగారావు సంగతి చూస్తే తన సంపాదనంత దుబారా ఖర్చులు చేస్తూ భార్య సంపద మీద ఆధారపడి  జీవిస్తాడు. సుందరరావు కి ఇష్టం లేని పెళ్ళి చేస్తారు. పైగా ఇస్తామన్న కట్నం తన చేతికి ఇవ్వక ఇదిగో అదిగో అని ఆశపడ్డం మిగిలింది. మామను కట్నం అడిగితే మనమంతా ఒక్కటే అనుకున్నాను మీరొక్కటి నేనొక్కటి కాదు అని కబుర్లు చెబుతాడు. అలాగే కృష్ణమూర్తి విషయానికొస్తే పేదరికం నుంచి వచ్చిన కృష్ణమూర్తికి పేదరికంలో మునిగివున్న తల్లి తండ్రులు గల కృష్ణమూర్తికి పేదరికంలోనుండి తెలి ఘనాపాఠిగా, హైలెవెల్ వ్యక్తిగా మర్యాదస్తుడిగా చలామణి కాదల్చిన కృష్ణమూర్తికి తాగుతుండగా తల్లి మజ్జిగ ఇచ్చే దృశ్యం, తండ్రి మిట్ట మధ్యానపు ఎండలో భుజాన కాడి వేసుకోని డెభైఏళ్ళ వయసులో చెమటతో తడిసిన చర్మం పైన సరైనా బట్టయినా లేకుండా తాను స్నానం చేయటానికని నీళ్ళు తిసుకొచ్చి తాటి చెట్టు కిందా నిడలా పెట్టి అయ్యా! స్నానం చెయ్యరా! ఎండలో బడొచ్చావ్ రాయ్యా! అంటున్న దృశ్యాలు

మదిలో మెదులుతాయి. ఈ విధంగా ఈ మిత్రులంతా ఆ తాగే సమయంలో వారి మూలాలు, తల్లిదండ్రుల కష్టాలు వారు ఆ కష్టాలనుండి ఎదిగిన క్రమం ఒకొక్కటి గుర్తుకొస్తుంటుంది.  వీరు తిరిగి వారి ఇళ్ళకు వెళ్ళిపోతారు. అక్కడితో కథ పూర్తవుతుంది.

## 2.14.7 వాయిదా

ఈ కథలో రచయిత కార్మికులను, వారి పేదరికాన్ని యాజమాన్యాల దాష్టీకాన్ని వివరించారు. వానలు కురవాలి, వరిచేలు పండాలి, మా ఇల్లు నిండాలి అన్నట్టు. ఫ్యాక్టరీ సెక్రటరీ వర్కులు జరగాలి వుత్పత్తి పెరగాలి మా జేబులు నిండాలి అంటాడు తప్ప కార్మికుల సమస్యలను పట్టించుకోడు. ఫ్యాక్టరీలో పని చేసే చంద్రయ్యకు ప్రమాదం జరుగుతుంది. సెక్రటరీకి తెలిసి కంగారుగా బాగా దెబ్బ తగిలిందా? అంటాడు. సానుభూతితో కాదు కార్మికులకు ఏమైనా ప్రమాదాలు జరిగితే ఆ నష్టాన్ని బట్టి వాళ్ళకు కొంత డబ్బు ఇవాల్సి వుంటుంది. యాజమాన్యం దగ్గర నుండి చంద్రయ్య ఎంత డబ్బు దోచుకుపోతాడో అని సెక్రటరీ కంగారు. చంద్రయ్యను ఇ.యస్.ఐ ఆసుపత్రికి తిసుకువెళ్తారు. కాని అక్కడి వైద్యులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుంటారు. చంద్రయ్యతో పాటు వెళ్ళిన శ్రీనివాసరావు ఇదంతా గమనిస్తూ 'సహనం గాడిదల లక్షణం' అంటాడు గోర్కీ. కాని ఇక్కడ ఆ లక్షణమే చెల్లుబాటు అయ్యేలా వుంది అంటూ సహనం వహిస్తాడు. చివరకు వైద్యుల నిర్లక్ష్యం వలన చంద్రయ్య మరణిస్తాడు.

మన కళ్ళ ముందు ఇంకో జీవి సాటి మనిషి అంత బాధ పడుతుంటే ఆ బాధని నివారించ గలిగే  విద్యలన్ని మన చేతిలో వుంటే వెంటనే ఆ బాధని పోగొట్టాలనే ఆరాటం కలగదా? ఆ జీవిని ప్రేమగా ఓదార్చాలని హృదయం కొట్టుకోదా? బాధతోకొట్టుకునే మనిషితో ఒక చల్లని మాట, ఒక మెత్తని నవ్వు, ఒక ప్రేమార్ద్రమైన చూపు అంత మాత్రం ఇవ్వలేమా? అంటూ తోటి కార్మికులు విచారిస్తూ వెళ్లిపోతారు. దీనితో ఈ కథ ముగుస్తుంది.

## 2.14.8 కీర్తి శేషుడు

వేసవికాలపు మిట్టమధ్యాన్నపు వెళలో మజ్దూర్లకు ఐరన్ సామాన్లను లారీ లోకి లోడ్ చేయమని తన ఏ.సీ గది లోంచి ఆదేశాలు జారి చేస్తాడు ప్రొపరైటర్ రాజాసుబ్రమణ్యేశ్వర రావు. గుమాస్తా వెళ్ళి మజ్దూర్లైన మైసయ్య, నర్సింహా, యాదమ్మ, రాములుకు చెబుతాడు. ఏం సార్! ఎట్లా చెయ్యాలే గింత ఎండ్ల? ప్లేట్ లు పట్టుకునేందుకే శాతనైతలేదు అంటారు. ఐరన్ ప్లేట్ లు ఎండకి కణ కణ మండుతున్నాయి. మేనేజర్ వచ్చి కూలీ  కోసం వచ్చారా, కూచుందాం అని వచ్చారా ? ఇష్టమైతే చేయండి కష్టమైతే పొండి  అని కసురుకుంటాడు. తప్పని సరై పనికి సిద్దమైతారు ఆ నలుగురు. కణ కణ మండుతున్న ప్లేట్లతో ధారగా ఒళ్ళంతా చెమటలు. ఎండ, ప్లేట్ల వెడికి  ఒళ్ళంతా వుడికిపోతుంది. ఇంటువంటి భద్రత లేని పని పరిస్థితులలో ఇలాంటి పనులు అంటే ఫ్యాక్టరీలకైతే యూనియన్, లేబర్ఆఫీసర్ లు వుంటారు వర్కర్లకు ఎవరుంటారు? చట్టాలన్ని కాగితాల మీద కార్మికులకోసమే వున్నట్టు కనిపిస్తాయి కాని న్యాయం మాత్రం కంపెనీ వారికే అనుకూలం. అందుకే ఈ మైసయ్య, నర్సింహాలు తమ గానుగలను భుజానా వేసుకుంటున్నారు అరవైఏళ్ళ  మైసయ్యను ఇంత వయసులో ఈ బరువు పని ఎందుకు చేస్తావయ్యా వేరే తేలిక పని ఏదన్నా చూసుకోని బతక రాదు? అని గుమస్తా హృదయంలో నుంచి వచ్చిన సహానుభూతితో అంటాడు.

ప్రొపరైటర్ గుమస్తాను పిలిచి ఎంత వరకు వచ్చిందయ్య మీ లోడింగ్ అన్నాడు. గుమస్తా అవుతుందండి చేస్తున్నారు ఎండలో ప్లేట్ లు కాలి వుండటం వలన లోడ్ చేయటం కష్టం అవుతుంది అంటాడు. సుబ్రమణ్యశ్వరరావు లోడింగ్ జరుగుతున్నా విధానాన్ని చూడటానికి వస్తుంటాడు. అంతలోనే మైసయ్య ఎండ వెడికి తట్టుకోలేక మరణిస్తాడు. అతని కొడుకు రాములు ఏడ్వటం గమనించి  మిగతా కార్మికులు అట్టు వైపు వస్తుంటారు. వస్తున్న కార్మికులను గమనిస్తూ కేకలేస్తూ, కసురుతూ గుండే నొప్పితో సుబ్రమణ్యేశ్వర రావు ఆసుపత్రిలో చేరుతాడు. మేనేజర్ ప్రోపరైటర్ సుబ్రమణ్యేశ్వర రావు కి సేవలు చేయటానికి గుమస్తాను ఆసుపత్రికి పంపిస్తాడు. సుబ్రమణ్యేశ్వర రావు రెండవ భార్య సామ్రాజ్యం కూడా అక్కడే వుంటుంది. సుబ్రమణ్యేశ్వరరావుకి వూరిలో బాకీలు

ఇవ్వవలసిన వాళ్ళు చాలామంది వున్నారు. ఈయన నిద్రలో కూడా బాకీలు ఇవ్వవలసిన వారిని కలవరిస్తూ మరణిస్తాడు. మరుసటి రోజు పేపర్ లో ఈయన మరణవార్తను గొప్ప పారిశ్రామికవేత్త మరణించాడు, పరమపదించారు, కీర్తిశేషులయ్యారు అంటూ ఈయన చేసిన సామాజిక సేవలను గుర్తుచేసుకుంటూ వార్తలు వస్తుంటాయి. ఇందులో ప్రొప్రయిటర్ పాత్ర చుట్టూ తిరిగే మైసయ్య, సూపర్ వైజర్, రెండవ భార్య సామ్రాజ్యం, లోడింగ్ గుమాస్తా, వూరిజనంతో గల ఆర్థిక సంబంధాలతో  రచయిత ఈ కథను అద్భుతంగా చిత్రించారు.

## 2.14.9 మనిషోచ్చాడు

లక్ష్మికి తొమ్మిదేళ్ళుంటాయి. ఒకటో తరగతి వరకు చదివిన లక్ష్మికి తండ్రి వీరడు చదువు కుడుపెడతదంటే? మేకలను మేపు అంటాడు లక్ష్మిని. లక్ష్మికి కూడా చదువు కూడెట్టదనే నమ్మకం కుదిరినట్టుంది. మెదలకుండా మేకలను మేపటం మొదలు పెడుతుంది. వారి వూరు దాటగానే అన్ని కొండలు, తుప్పలు, చెట్లు, చెమలతో ఆ ప్రదేశమంత పచ్చగా అడవిలా వుంటుంది. ఆ మేకలలో ఒక మేకపిల్ల అంటే లక్ష్మికి చాలా అభిమానం ఆ పిల్ల మేకకి కూడా పుట్టగానే తల్లి చనిపోతుంది లక్ష్మి లాగా. ఆ పిల్ల మేక కూడా ఎప్పుడు లక్ష్మి చుట్టూ తిరుగుతుంటుంది.

దూరంగా వున్నా పల్లెల నుండి కూడా మేకలను, గొర్రెలను మేపటానికి ఈ కొండకి వస్తుంటారు. వారిలో ఒక పాటగాడు కూడా వున్నాడు అతని పేరు రాములు వాడికి ఇరవై ఏళ్ళుంటాయి. కాని వాడి శ్రోతలంతా పదేళ్ళలోపు వాళ్ళే. విశాలంగా వున్న ప్రదేశాలలో ఎత్తుపల్లాల్లో ఆ కొండ ఒక్కోసారి మంచి సందడిగాను ఒక్కోసారి నిర్జనారణ్యంగాను వుంటుంది. మధ్యాహ్నం పూట మేకలు చెట్ల నీడలలో విశ్రాంతి తీసుకుంటున్నాయి నిశబ్దం కొండలను ఎలుతుంటుంది. వున్నట్టుండి నాలుగు చెట్లవతలనుండి పక్షులు అరుస్తాయి. ఓ పొదచాటు నుండి తోడేలు వచ్చి చూస్తుండగానే పిల్లమేకను పట్టుకొని పారిపోతుంది. లక్ష్మి ఉలిక్కిపడి కేకలేస్తూ కర్రపుచ్చుకొని అరుస్తూ  తోడేలు వెళ్ళిన వైపుకి పరుగులు తీస్తుంది. తోడెలోచ్చిందా ? అని కంగారులో తన గొర్రెలెమైనాయోనని పరుగులుతీశాడు ఎంకటేశు. రాములు ఏడుస్తున్న లక్ష్మిని గుచ్చి గుచ్చి చూస్తూ ఏటేల్లింది? పద అన్నాడు తోడేలు పోయిన దిక్కు చూపిస్తూ లక్ష్మి పరుగు తీసింది లక్ష్మి వెనుకే రాములు కూడా. అప్పటికి వారు చాలా దూరం పరిగెత్తారు తల్లి లేని పిల్ల మేక మీద పెంచుకున్న అభిమానమంతా పొంగుకొచ్చి లక్ష్మికి ఎక్కడ లేని దు:ఖమంత వచ్చింది. రాములుకి మేక పోయిందన్నదిగులు లేదు వాడు నిజంగా తోడేలు కోసం రాలేదు. ఒక ఆడ పిల్ల అలా ఒంటరిగా దొరకటం చాలా సంతోషంగా అనిపించింది. లక్ష్మికి రాములు మనిషి ఆకారంలో వున్న మృగం కన్నా హీనంగా కనిపించాడు. రాములు చూపులు తోడేలు చూపుల్లా వుండటం గమనించింది. అంతలోనే

రాములు అచ్చం మేక మీదకి ఊరికిన తోడేలు లానే లక్ష్మి మీదకి ఊరికాడు. దూరాన మంద దగ్గరున్న వేంకటేశుకి కొండల్లోంచి చిన్నపిల్ల కేకలు, ఏడుపులు వినిపించాయి. ఏడుపు వినిపించిన వైపు వెతుక్కుంటూ వెళ్ళిన వేంకటేశుకి పొద పక్కన ఒంటిమీద బట్టలు లేకుండా లక్ష్మి పడిపోయి వుండటం చూస్తాడు. వేంకటేశుని చూసి రాములు పరిగెత్తబోయాడు కోపంతోనూ అసహ్యంతోనూ వేంకటేశు రాయి తీసుకొని రాములు తలకేసి కొడతాడు. లక్ష్మి అత్యాచారానికి గురవుతుంది.

## 2.14.10 తప్పు

ఈ కథలో ఆడపిల్లలను కనటం వారిని పెంచి పెద్ద చేసి ఘనంగా వివాహం చేయటం ఎంత పెద్ద తప్పో తెలియజేస్తూ నేటి వరకట్న వ్యవస్థ పై రచయిత వ్యంగ్యంగా రాసిన కథ ఇది.

సీతాపతి తండ్రి లక్ష్మిపతి చనిపోతూ కొడుక్కి లక్షణంగా డబ్బు, పొలం, ఇతర ఆస్తుల రూపేణా బాగానే ఇచ్చిపోయాడు. లంకంతకొంపలో తల్లి వెంకమ్మ ఒక్కతే వుండేది. సీతాపతి ఆ రోజుల్లో బయటిపేత్తనాలతోనే ఎక్కువ కాలం గడిపేవాడు. వివాహం తరువాత సీతాపతి ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుక్కి తండ్రి అయ్యాడు. మొదట్లో ఆడపిల్లలను కనటం తప్పేకాదని వాదించిన సీతాపతి 'పదుగురాడు మాట పాటియై ధరచెల్లు అన్నట్టు' లోకరీతి అలా వున్నందు వల్లో లేక తనకే తెలిసివచ్చిందో గాని అది తప్పు అంటే తప్పేనని ఒప్పుకోక తప్పలా. ఎప్పుడో ఏ వెన్నెల రాత్రో వాకిట్లో మంచం వేసుకొని ఆకాశం వంక చూస్తూ రేపు చెయ్య బోయే పొలం పనుల గురించి ఆలోచిస్తుండగా అతనికి ఎవరు గుర్తు చేయకుండానే అతని తప్పు ఎదురుగా వచ్చి నిలబడేది, పక్కన వచ్చి కూర్చునేది. అమాయకంగా కళ్లలోకి చూసేది. అతని తప్పు నెమ్మది నెమ్మదిగా అతని పొలాన్ని, పశువుల్ని, ఆస్తుల్ని తినేయటం మొదలెట్టింది. ఇప్పుడు సీతాపతిని చూస్తుంటే జాలిపడని పురజనులుండరు. ఇంతకీ సీతాపతి చేసిన తప్పు ఏంటంటే

మొదటి తప్పు – ఆడపిల్లని కనటం

రెండవ తప్పు – ఆ పిల్లకు ఘనంగా పెళ్లి చేయటం.

ఈ కాలంలో ఇవేమన్న చిన్న తప్పులా? తప్పించుకోగల తప్పులా మీకు మాత్రం తెలవదూ? అంటూ ఈ కథ ముగుస్తుంది.

## 2.14.11 ఈరడింట్లో పెళ్లి

బండిరడు అనే దళితుడు తన కూతురి పెళ్ళికి డబ్బు అవసరమై ఆ వూరి భూస్వామి జగన్నాథం దగ్గరికి తను, తన కూతురు లచ్చితో వచ్చి డబ్బులు అడుగుతాడు. లచ్చిని చూసి ఇదేవర్రా అంటాడు జగన్నాథం. ఇది నా కుతురండే అంటాడు బండిరడు. బండిరడి కూతురు బండిరడి కూతురు అంటే యెంటో అనుకున్నా నీ కూతురు గుర్రంలా బాగుందిరా! అంటాడు లచ్చి వంక తినేసేటట్టు చూస్తూ. జగన్నాథానికి అరవైయేళ్ళుంటాయి. పట్నంలో చదువుకునే మనవరాళ్ళుంటారు. అయితే వాళ్ళ గురించి మాట్లాడేటప్పుడు మహాలక్ష్మి, బంగారబొమ్మలు అని సంభోదిస్తాడు. బయటివాళ్ళ అమ్మాయిల్ని, తమకింద పనిచేసే వాళ్ళ పిల్లలనైతే సినిమా అమ్మాయిల్లాగానూ, బాగా బలిసి సవారికి సిద్దంగా వున్నా గుర్రాల్లాగానూ కనపడతారు అతనికి. అప్పుడే దీనికి పెళ్ళేందుకు రా అంటాడు బండిరడితో. జగన్నాథానికి ఆ నిమిషానా సంఘాన్ని ఎదిరించి విప్లవాత్మకమైనా పనొకటి చేస్తే బాగుంటుందనిపిస్తుంది. అదేమిటంటే లచ్చిని తను వుంచుకుంటే బాగుంటుందని కాని మళ్ళీ ఎన్నో తలనొప్పులు. ఒకటి కులం తక్కువది, రెండు అంతా ఈ వయసులో నికిదెంబుద్ధి అంటారు. ఇంట్లో అందరి ముందు తలదించుకోవలసి వస్తుంది. ఛీ ఛీ అయినా దీనితో మనకేంటి అనుకోని తన విప్లవాత్మకమైన నిర్ణయాన్ని మార్చుకుంటాడు.

దొర మౌనాన్ని చూసి ఏమనాలో తోచక బండీరడు వెయ్యి రూపాయలు అడుగుతాడు. వెయ్యా? ఎక్కడి నుండి తేనురా! అని సర్లే నీకు కాత్తెదో పొలం వున్నట్టుంది అంటే అవును దొర మీ పొలం పక్కనే అంటాడు బండిరడు. సర్లే ఒక్కగానొక పిల్ల మీ మాలపల్లి మొత్తం ముక్కున వేలేసుకునేటట్టు ఘనంగా పెళ్లి చెయ్యి అంటాడు. దానికి లచ్చి ఖుషి అయిపోయి కిల కిల నవ్వుతుంది. ఆ నవ్వు చూసి జగన్నాథం ఓసీ నీ అందమార ! ఏం నవ్వు నవ్వావే అంటు అదే సమయంలో లచ్చి జబ్బ మీదోక దెబ్బ వేస్తే బాగుండు అని అతని మనసు లబ లబ లాడింది కాని ఆ పిల్ల దూరంగా వుండటం వలన కుదరలేదు. ఈరడు లచ్చి పెళ్లిని ఘనంగా జరిపిస్తాడు. జగన్నాథం బండిరడిని పిలిపించి నీ పొలం నాకమ్మినట్టు కాగితం రాయించా అది పోగా నూవ్వింకా ఆరు వందలు బాకీ వున్నావు దీని మీద వేలిముద్రలు వెయ్యమంటాడు. అదేంటి దొర అట్టంటావు పొలం

అమ్ముకునేటట్టయితే ముందే అమ్ముకోలేకపోయానా? మీ దగ్గరకొచ్చి అప్పేందుకు అడుగుతా పొలం అమ్మేది లేదంటూ వీరడి  మనసు భయంతో అల్లకల్లోలం అయిపోతుంది. జగన్నాథం తాపీగా నువు కూలీ నాలి చేసి ఎంత సంపాదిస్తావు? నువ్వెంత తింటావు నాకెంతిస్తావు? నువ్వు ఎన్ని జన్మలు సంపాదిస్తే నా అప్పు తీర్చగలవు రా ఎ(రోడా? అందుకే ఇప్పుడు పొలం నాకమ్మెయి సంపాదించినప్పుడు రా నీ పొలం నీకేఇస్తా. దీని వల్ల నీకు వడ్డీ తప్పుతుంది అన్నాడు తాపీగా చిరు నవ్వులు చిందిస్తూ . అది కాదు దొరా అని అంటున్న బండీరడిని అరేయ్ ! నాకు కోపం తెప్పించమాకా అని జగన్నాథం మీదకు లేస్తుంటాడు. తన తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన ఈ పొలం కూడా దొరల పాలవుతుంటే అది తట్టుకోలేక మతిస్థిమితం కోల్పోయి బండీరడు నా పొలం నా పొలం అంటూ వుర్లోకి పరుగులుతిస్తాడు.

## 2.14.12 బస్సెళ్ళిపోయింది

ఈ కథ అంతా బుజ్జిగాడు అనే పాత్ర చుట్టూ తిరుగుతుంటుంది. తన తండ్రెందుకు ఎప్పుడు అంతా అసహనంగా కసిగా, అశాంతిగా వుంటాడో అర్థంకాదు బుజ్జిగాడికి. బుజ్జిగాడు వాళ్ళ అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళటానికి అమ్మతో పాటు బస్సు కోసం  ఎదురు చూస్తుంటాడు. బస్సు జనంతో కిట కిట లాడుతుంటుంది. బుజ్జి వాళ్ళ అమ్మతో పాటు బస్సు ఎక్కుతాడు. ఈ బస్సు సహజంగానే సర్వమత సమ్మేళనంగా, నానాజాతి సమితిలా వుంటుంది. అందరూ తిట్టు కుంటున్నారు తామేక్కిన కదలని బస్సుని ఈ వెధవ ప్రయాణాన్ని అందుకు కారణమైనా దరిద్రపు బతుకుల్ని. మగవాళ్ళంతా వినేవాడు లేకపోయినా తమ తమ ఆజ్ఞానాల్నే  జ్ఞానాలుగా తలచి ఎదుటివారిని పూర్తి ఆజ్ఞానులుగా తలచి ఎవరికి తోచింది వారు వాగుతున్నారు. ఆ కదులుతున్నా బస్సు సర్వకుల సమ్మేళనంలా వుంది. కూర్చోవటానికి స్థలం లేక రాంబాబు బుజ్జిగాడిని ఒళ్ళో కూర్చొబెట్టుకొని మాట్లాడుతూ తన బాల్యాన్ని గుర్తు తెచ్చుకుంటున్నాడు. మనసు ఆనందంతో నిండిపోతుంది.

నీకందరికన్నా ఎవరంటే ఇష్టం? అని అడుగుతాడు రాంబాబు బుజ్జిగాడిని అమ్మ అంటాడు బుజ్జిగ్గాడు. తరువాత అమ్మమ్మ, తాత, అమ్మ, గోల్లీలు వస్తున్నాయి కాని నాన్న రావటం లేదు. మరి నానంటే అంటాడు రాంబాబు ఇష్టం లేదు అంటాడు బుజ్జిగాడు? అంటే అందరికన్నా ఎక్కువగా తండ్రిని ద్వేషిస్తున్నాడన మాట. ఇంత చిన్న మనసులో అంత పెద్ద ద్వేషాన్ని ఎంతలా కష్టపడి సంపాదించుకున్నాడో ఆ తండ్రి అనుకుంటాడు రాంబాబు. రాంబాబు ముందు సీట్లలో కూర్చున్న పిల్లలను చూస్తాడు. ఒక చిన్నాడు చేతులు, కళ్ళను తిప్పుతూ మాటల బాంబులు పేల్చేస్తుంటాడు. తమ్ముడికి  తోడుగా  అక్క కూడా. తన పిల్లలిద్దరిని చూస్తూ వాళ్ళ మాటలను వింటూ ఆ తల్లి ఎంత ఆనంద పడుతుందంటే లోకంలో కన్న తల్లులకి మాత్రమే తెలుస్తుంది ఆ సతోషం. పిల్లల ముద్దు ముద్దు మాటలకి తనని తాను మర్చిపోయి ఆనందసముద్రంలో మునకలేస్తుంటుంది. ఆహా ! పిల్లలను కన్న తల్లుల్లారా మీ జన్మ ధన్యం అనుకుంటాడు రాంబాబు. వింత రంగులకలల్లో తేలిపోతున్న

బుజ్జిగాడిని వెనుక నుంచి ఒరే బుజ్జిగా మనురోత్తంది దిగు దిగు అనే మాట వినబడగానే రాంబాబు ఒళ్ళోంచి దిగి అతని వంక స్నేహంతో చూస్తూ ఈనాన్న ఎందుకేప్పుడు ఇట్లా వుంటాడు? ఈ రాంబాబు లాగా ఎందుకుండడు అనుకుంటూ వెనక్కి తిరిగి చూసుకుంటూ బస్సు దిగుతాడు బుజ్జిగాడు. బస్సు వెళ్ళిపోతుంది. అంతటితో కథ ముగుస్తుంది. ఈ కథలో పిల్లల పట్ల చూపించాల్సిన ప్రేమ, అప్యాయతల గురించి ఈ కథలో చక్కగా వివరించారు.

## 2.14.13 నేరం

ఒక నేర విచారణ కొరకు సి.ఐ.డి వారు ఒక ఆఫీసుకి వస్తారు. సి.ఐ.డి. వారు వచ్చారని తెలుసుకొని స్టాఫ్ అందరు తాము పూర్వం చేసిన తప్పులు గుర్తు చేసుకుంటూ ఎవరికి వారు లోలోపల భయపడుతుంటారు. ఆనందరావు దొంగ నోట్లముద్రణా చేసినపనికి, నారాయణ రావు లంచం తీసుకున్న విషయం తెలిసి పోయిందేమో అని, విష్ణు నాయక్ అదనపుకట్నం విషయంలో భార్యను హత్యచేసిన విషయంలో వీరికి తెలిసి విచారణకు వచ్చారేమో అని ఇలా ఒకొక్కరూ ఒకొక్క నేరం చేసి ఎవరికి వారు లోలోపల భయపడుకుంటూ పైకి మాత్రం దర్జాగా నటిస్తుంటారు. వీరిలో సహజంగా భయస్థుడు అమాయకుడు అయిన హనుమంతును వెంకటేశం హడల్గొడుతూ వుంటాడు. ఇంతలో వీరస్వామి వచ్చి హనుమంతును మన ఆఫీసులో దొంగలేవరున్నారండి అంటే "ఎడిసినట్టుంది నువ్వు చెప్పేది ఏదో ఒక తప్పు చేసిన వాడినో, దొంగతనాలు, దోపిడులు చేసిన వాణ్ణో పట్టుకెళ్తే ఇక పోలీసుల గొప్పేముంది? ఏ తప్పుచేయని నీలాంటి వాడిని పట్టుకెళ్తేనే వాళ్ళకు కీర్తి, పత్రికలలో పతాక శీర్షికలు నూ" **(పనివాడితనం. పుట:79)** అని నవ్వుతాడు వెంకటేశం. ఆనందరావు మనసులోని ఆలోచనల ముందు ఏ సూపర్ ఫాస్ట్ రైళ్ళు పోటీపడలేకపోతున్నాయి. అలాగే నారాయణ రావు మనస్థితి ముందున్న మాదిరిగా లేదు పదివేలకు కక్కుర్తిపడి లంచం తిసుకున్న విషయం తెలిసిపోయింది అనుకోని ఇవాళ్ళతో తన పని అయిపోయిందని భావిస్తాడు.

మేనేజర్ లలిత కుమారిని పిలిచి వారికి పరిచయం చేస్తాడు. వారు లలితను తిసుకెళ్తారు. దొంగల్నో నేరస్తులనో పట్టుకోవలసిన వాళ్ళు లలితను తిసుకెళ్తున్నారేమిటి అని ఆలోచిస్తుంటారు వారు. లలిత అప్పుడప్పుడు పాటలు పాడుతుంది. ఆవిడ ఆ పాటలు పాడుతుంటే నిజమే కదా అనుకునే వాళ్ళు వీరంతా. పేదలను భూస్వాములు, కార్మికులను పెట్టుబడిదారులు దోచుకుంటున్నారని ఈ దోపిడిని ఎదిరించేందుకు జనం కదలాలని చెప్తునందుకే లలితకుమారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు? అనుకున్నాడు హనుమంతు. ఎన్ని సార్లు చెప్పానో ఆ నాటకాలు

ప్రజాసేవ మానేయమ్మ అని వింటేనా అంటాడు మేనేజర్ స్టాఫ్ తో. విష్ణు, ఆనందరావు, నారాయణ రావు మొదలైన వారి నుండి ఒకేసారి 'యస్ సార్' అని ఏకగ్రీవంగా వినిపిస్తుంది. ఈ కథ ప్రజలకోసం పాటుపడేవారిని నేరస్థులుగా పరిగణించే స్థితిని వివరిస్తుంది.

## 2.14.14 విలువలు-2

సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించే కేశవరావుకి కొన్ని విలువలుంటాయి. కేశవరావు మల్లీశ్వరి సినిమా చూడటానికి వెళ్తాడు. తన మిత్రుల దగ్గరికి చదువు కోవటానికి వెళ్తున్నాను అని చెప్పి కేశవరావు కుమారుడు నాగరాజు కూడా  సినిమాకి వెళ్తాడు. హాలులో కూర్చున్న కేశవరావు వెనుక సీట్లలో జులాయి వెధవలు కూర్చుంటారు. సినిమాను చూస్తూ వెటకారాలు, అసభ్యకరమైన కామెంట్లు చేస్తుంటారు. సహజంగానే వారిలో వెకిలి వ్యవహారం కనిపిస్తుంది. కేశవరావు తనని తాను మందలించుకున్నాడు. తనకి తెలుసు ఏ సంస్కృతి ఏ విషపు వాతావరణం ఈ దేశాన్ని ఈ దేశ ప్రజలను మంచికళను ఆనందించలేని స్థితికి తీసుకువచ్చిందో ఏ వ్యవస్థ ఈ ప్రజలను తన విషపు కౌగిలిలోకి తీసుకొని ఏది మంచి ఏది చెడు అనే విచక్షణ జ్ఞానాన్నిసైతం తెలియని స్థితికి తెచ్చిందో అనుకుంటూ ఆ వ్యవస్థ పై కోపం రావాలి జనం మీదకాదు అని తనని తాను మందలించుకుంటాడు. మనుషులకు నవ్వు ఒక వరం కాని విళ్ళ నవ్వులో ఎంత వెక్కిలితనం? ఎంత కసి ?  అనుకుంటాడు. అతనికి శ్రీ శ్రీ గేయం గుర్తుకు వస్తుంది.

'నీవు చూసే వెక్కిలిచూపు, నీవు తీసే కూని రాగం

మాకు తెలియని నీ ప్రపంచపు మహారణ్యపు చిక్కుదారులు ' **(పనివాడితనం. పుట: 92)**

అంటూ ఈ దుర్మార్గపు వ్యవస్థకుబలై దానినే వెక్కిరిస్తున్నారా విళ్ళు అనుకున్నాడు. ఆ వెనుక సీట్లలో కూర్చున్నా ముగ్గురు పశువులను వారు చేసే వికృత కామెంట్ లను చూసి భరించలేక వారివంక చూస్తాడు కేశవరావు. ఆ ముగ్గురు పశువులలో ఒక పశువుని తన పుత్రరత్నంగా గుర్తించిన కేశవరావుకి ఎక్కడ లేని నిస్సత్తువ కమ్మేస్తుంది  కేశవరావు కలలు, అతని కళాత్మక హృదయం అతని విలువలు అతని సంస్కారం అన్ని కళ్ళ ముందే ధ్వంశమవుతుంటే చూడలేనట్టుగా తలపట్టుకొని అలానే కూలబడి పోతాడు కేశవరావు. నేటి కాలపు యువకుల సహజ ప్రవృత్తిని ఈ కథలో చూడొచ్చు.

## 2.14.15 పిచ్చీ పిచ్చీ పిల్లంగోర్

ఈ కథ ప్రారంభంలో పిల్లలందరూ ఆట ఆడుకుంటూ నిజమైన దొంగని పట్టుకుంటారు. అతని పేరు సత్యం. సత్యం, సత్యవతి చిన్నతనమంత ఆటలతో గడిపారు. ఎదిగాక కలలు కన్నారు కాని వారి కలలన్ని కల్లాలయ్యాయి. సత్యవతికి తన తండ్రి బలవంతంగా పెళ్ళి జరిపిస్తాడు. సత్యానికి మనసు దేనిమీద నిలవక ఏ పని చేయలేక ఊళ్ళుబట్టి పోతాడు. ఏవరో ఎక్కడో కనబడి నీకు తెలుసా మీ సత్యవతి భర్త చనిపోయాడు అని చెప్తారు. ఆమెను ఓదార్చాలని సత్యం వస్తాడు. ఇంతకుముందు సత్యవతికి తన అవసరంలేకున్నా ఇప్పుడు మాత్రం తన అండ కావాలని భావిస్తాడు. తాము కలిసి బతకాలని భావిస్తారు. మీకెవరికి కష్టం కలగకుండా నేను ఈమేను మీ ముందే పెళ్లి చేసుకొని తీసుకెళ్తాను అంటాడు సత్యం. కాని ఆ ఊరి పెద్దలు సూర్యనారాయణ, నల్లాడు, గోవిందయ్య, పట్టభిరామయ్య వంటి వారు సత్యం, సత్యవతిలకు గుండు కొట్టిస్తారు. నల్లాడు సత్యవతిని భర్తపోయిన పదిరోజులనుండి చూస్తున్నాడు. ఊళ్ళో ఎవరైనా భర్తపోయిన ఆడ అనాధలున్నారంటే వాళ్ళకి నల్లాడు నాధుడవ్వాల్సిందే వెనుకబడిన కుల, మతాల ఆడవాళ్ళని, ఆర్థికంగా చితికిన సంసారాలలో వున్న ఆడవాళ్ళని భర్తలు పోయిన ఆడవాళ్ళని చెండుకు తినటంలో నల్లాడు గణతికెక్కాడు. ఇక గోవిందయ్య ఆ వూళ్ళో ఎంత మంది మొగుళ్ళ చేతుల్లో చావుదెబ్బలుతిన్నాడో లెక్కలేదు. పట్టాభిరామయ్యకి కొడల్తో అక్రమసంబంధం వున్న విషయం అందరికీ తెలుసు. తప్పు చేసినందుకు ఇలా గూండ్లు గియాల్సివస్తే ఇక్కడున్న వారిలో ఒక్కరికీ కూడా నెత్తిమీద జుట్టువుండదు అనుకుంటాడు గుండ్లుగిసే కోటప్ప. అవినీతుల్ని కూడా అవేనీతుల్లా చెయ్యగలసత్తా డబ్బుకుంది మరి అనుకుంటాడు కోటప్ప. సత్యం, సత్యవతి ఇద్దరుకూడా ఊరు మూర్ఖత్వానికి సిగ్గుపడి, ప్రజల పశుత్వానికి విస్తూపడి వారి దుర్మార్గానికి మౌనంపాటిస్తూ వూరు వదిలి వెళ్ళిపోతారు. ముప్పయి సంవత్సరాల తరువాత రాంబాబుకి ఆ సంఘటన గుర్తొచ్చి ఆ ఘటనలో తను భాగమైనందుకు సిగ్గుపడతాడు.

## 2.14.16 మనుషులు

ఈ కథలో రమణ మంచి మనస్తత్వాన్ని ఆసరాగా తీసుకొని అతనిని అందరూ మోసం చేస్తుంటారు. బందువులకైతే ఒక లిమిట్ వుంటుంది. స్నేహానికేముంటుంది. నువు తెలివి తక్కువ వాడివైతే ప్రతివాడు స్నేహంపేరు చెప్పి నిన్ను వాడుకునే వాడే! అదే అయింది రమణ విషయంలో కూడా. చిన్ననాటి స్నేహితుడోక్కడు ఇల్లు కట్టుకుంటున్నాను చాలా కష్టాలలో వున్నాను అని రమణకు ఉత్తరం రాస్తాడు. రమణ తన దగ్గర డబ్బులు లేకపోయిన మిత్రుని దగ్గర అప్పుచేసి మరి అతనికి డబ్బులు పంపిస్తాడు. రమణ మిత్రుడు రమణను అతను తిరిగి డబ్బులిస్తాడని నమ్మవచ్చా అని అడుగుతాడు డబ్బులిస్తూ. వాడు తిరిగి ఇస్తాడని నేను పంపడం లేదు రా వాడు నా చిన్ననాటి స్నేహితుడు. ఇద్దరం కలిసి ఎన్ని ఆటలు ఆడుకున్నాం, స్కూల్ కెళ్తూ, వస్తు ఎన్ని కబుర్లు చెప్పుకొని వుంటాం. వాడు ఇబ్బందులలో వున్నానని వ్రాశాడు కాబట్టి నేను డబ్బు పంపుతాను అంటాడు రమణ. ఎన్ని మాట్లాడినా అతనితో వాదనలో నెగ్గలేం మహానుభావులు అననే అన్నారుగా "మొండివాడు రాజు కన్నా బలవంతుడని" అనుకోని రమణకు డబ్బులిస్తాడు అతని మిత్రుడు. రమణ తనకు ఉత్తరం రాసిన తన చిన్ననాటి మిత్రునికి డబ్బులు పంపిన తరువాత అతను రాసే ఉత్తరాలు కూడా రావటం ఆగిపోతాయి.

ఈ కథలో మనుషుల సహజ స్వభావాన్ని వివరించాడు రచయిత.

## 2.14.17 దొరకదండి బాబు

సుబ్బారావు, రాంబాబు అనే ఇద్దరు మిత్రులు వారి మిత్రడు ప్రభాకరరావు యొక్క మూడు సంవత్సరాల రిసర్చ్ పేపర్లను సూట్ కేసులో పెట్టుకొని విజయవాడ నుండి హైదరాబాద్ కు బస్సులో వస్తుండగా కోదాడలో అలాంటి సూట్ కేస్ తో బస్సు ఎక్కిన వ్యక్తి పొరపాటున దానిని తీసుకెళ్ళి పోతాడు. సుబ్బారావు కంగారూ పడుతుంటే వెనుక సీటు నుండి ఒక వ్యక్తి దొరకదండి బాబు అంటుంటాడు. మరోవ్యక్తి దొంగలు ఏవిధంగా తెలివిగా దొంగతనాలు చేస్తున్నారో చెప్తుంటాడు. అంతలో సుబ్బారావు వారి సూట్ కేస్ ను పోలిన మరొక సూట్ కేస్ ను గుర్తిస్తాడు. అందులో రెండుజతల బట్టలుంటాయి. ఇంతలోనే ఒకతను లేచి సెమినార్ లో కొత్త థియరీ చెప్పబోతున్న పాత జ్ఞానిలా ఈ మధ్య దొంగలు చాలా తెలివి మారారు అంటాడు. ఆయన చెప్పటం పూర్తి కాకముందే మరో వ్యక్తి మధ్యలో అడ్డుపడి 'దొంగలసలు ఎప్పుడు తెలివి గల వాళ్ళే' అని ఆ మాట కొస్తే ' తెలివిగల వాళ్ళంతా దొంగలే' అన్నాడు మరొక వ్యక్తి. ఓరి వీళ్ళదుంప తెగ! ఏమిటి? జనం ఇంత అద్భుతమైన సూత్రీకరణలు ఇంత అవలీలగా చేసి పడేస్తున్నారు అంటాడు రాంబాబు. నిజంగా ఈ సూత్రీకరణకి మనం రావాలంటే కనీసం రెండు పిహెచ్.డి.లు చేయాల్సుంటుంది అంటాడు సుబ్బారావు. బస్సు బెజవాడ బస్ స్టాండ్లో ఆగుతుంది. అంత వరకు చాలా సంతోషంగా ఒక వినోదయాత్ర ముగించుకొని వస్తున్న స్కూల్ పిల్లల్లాగా సర్వం మరిచిపోయి ఆనందడోలికల్లో ఊగిన జనం బస్సు దిగి వెళ్ళిపోతారు. వీళ్ళు బస్ దిగుతుండగా ఒక వ్యక్తి వచ్చి సారీ సర్ పొరపాటున నా సూట్ కేస్ అనుకోని తీసుకెళ్ళాను ఇదిగో మీ సూట్ కేస్ అంటున్న వ్యక్తిని ఆరాధనతో చూశారు మిత్రులిద్దరూ. వెనూక సీట్ లో కూర్చొని దొరకదండి బాబు అంటు వచ్చిన వాడిని ఏడి వెనుక సీటు వాడు అంటు అతని వంక కోపంగా చూస్తాడు రాంబాబు.

# 2.14.18 బండి

పెట్టుబడిదారి నాగరికత ఫలితంగా మారిన గ్రామీణ సాంఘిక జీవితం, నూతన ఆర్థిక వ్యవస్థ ప్రభావంతో మారిన మానవ సంబంధాలను గురించి ఈ కథ వివరిస్తుంది. రాము అనే గ్రామీణుడు పట్నం వెళ్ళి స్థిరపడతాడు. పట్నం రమ్మని తల్లిదండ్రులను ఎన్నిసార్లు పిలిచిన ఇద్దరం వున్నంత కాలం ఇక్కడే వుంటాము. ఒకరు పోయాక రెండో వారిని తిసుకెళ్ళు అనేవారు వాళ్ళు. తరువాత కొద్దికాలానికి తండ్రి మరణిస్తాడు. తల్లి మిగులుతుంది. నాన్న ప్రాణానికి ప్రాణమైన బండి మిగుల్తుంది. ఈ బండిని అమ్మేసి పట్నం వెళ్ళాలి అనుకుంటాడు కాని అతనికి మనసొప్పదు. ఈ బండితో ఏమిటి మీకంత అనుబంధం! ఇవ్వాళ రేపు రక్తమాంసాలున్న మనుషులకే అభిమానాలు అనుబంధాలు కరువవుతున్నాయి. అలాంటిది చెక్క బండితో ఏమిటి అయినకాడికి అమ్మేయక అంటుంది అతని భార్య శాంత. ఇది చెక్క బండా? నాతో ఎన్ని ఆటలాడింది? నన్నెంత దూరాలు మోసింది, తిప్పింది నాకెంత ఆనందాన్నిచ్చింది ఈ పిచ్చిముండా అంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాడు.

ఎప్పుడు సినిమాకి బయలుదేరిన రాముతో మీ అత్తను ముందు కూర్చోమనరా చిన్నా అనేది వాళ్ళమ్మ వెంటనే తెరలు తెరలుగా నవ్వు ముంచుకొచ్చేది రాముకి. అప్పుడే అత్త బండిలోని చేపమీద నుండి జర్రున జారి రోడ్డు మీద పడుతున్నట్టు కనిపించేది. ఎదవ! ఆడి నవ్వు చూడు ఎప్పుడో ఓసారి జారానని ఇక ఎప్పుడు జారతానా? బండిలో కూర్చోవటం నాకేమొచ్చు లే మీ అమ్మ కొడుకులంత నేర్పు నాకెక్కడిది! అనేది అత్త. ఆ నవ్వులో అత్త మొఖం భలే గమ్మత్తుగా ఉండేది. అనుకుంటూ బండితో తనకు గల ఎన్నో జ్ఞాపకాలు నెమ్మరేసుకొని బండితొగల బంధాన్ని తెంచుకోలేక అమ్మకానికి వెనకాడుతాడు రాము. అటు గడిచిన కాలపు జ్ఞాపకాలను, సెంటిమెంట్లను వదులుకోలేక వడ్రంగికి అమ్మేస్తే డబ్బోస్తుంది కాని వాడు ప్రాణపదమైన బండిని ముక్కలు ముక్కలుగా చేసి పీటలు, కుర్చీలు చేస్తాడు. అది రాము సహించలేడు కనుక ఆ బండిని కిరాయికి తోలుకుంటానన్న వీరడికి ఉచితంగా ఇచ్చేస్తాడు.

"బూర్జువా వర్గానిది పై చేయి అయిన చోటల్లా పితృస్వామ్యక, జానపద వంటి సకల సంబంధాలను నిర్మూలించింది. మనిషికి మనిషికి మధ్య నగ్నమైన స్వలాభం తప్ప కిరాతనమైన డబ్బు లావాదేవీ తప్ప ఇక ఏ సంబంధాన్ని మిగలనివ్వలేదు. అది మనిషి విలువను రూపాయిల్లోకి మార్చింది" ఈ విధానాన్ని రచయిత చాలా చక్కగా వివరించారు.

(**పనివాడితనం కథసంపుటి పుట:**123) ( పై వాక్యాలను ఈ కథ పై చల్లసాని ప్రసాదరావు గారు జ్యోతి మాసపత్రికలో జూన్ 1989 న రాసిన వ్యాసం నుండి తీసుకోవటం జరిగింది.)

## 2.14.19. లాడికోడు గట్టుకాడ

ఈ కథలో రాంబాబు పట్నం వెళ్ళి అక్కడే స్థిరపడిన గ్రామీణ విద్యార్థికుడు తన స్వగ్రామానికి ఏదైనా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో వారి గ్రామానికి వంతెన సౌకర్యం లేకపోవటంతో ఆ గ్రామానితో తనకు గల అనుబంధం వలన లాడికోడు అనే ప్రాంతం దగ్గర కాలువపై వంతెనను నిర్మిస్తానని చెప్తాడు. ఈ విషయమై ఆ ఊరి సర్పంచ్, పాత మునసబు దగ్గరికి వెళ్తాడు. సర్పంచ్ మాట్లాడుతూ వేంకటేశ్వరరావు చెప్పాడు రా అబ్బాయి నువు చేద్దామనుకున్న పని మంచిదే కాని అని ఆగాడు సర్పంచ్. అంతలో మునసబు అందుకొని అసలు విషయం ఏమిటంటే అబ్బాయి ఇరవై ఏళ్ళు వచ్చి రాకముందే నువు ఈ వూరు వదిలిపెట్టి వెళ్ళిపోయావా? మేం పెద్దవాళ్ళమంతా నువు పుట్టక ముందు నుండి ఉన్నాం కాని ఏనాడూ లాడికోడు మాకు అడ్డం కాలా? వంతెన కట్టుకుంటే  తప్పేం ఉంది కాని ఊళ్ళో ఇంతమంది పెద్దమనుషులు వుండి చెయ్యని పనిని నువు ఎక్కడి నుండో వచ్చి చేస్తే తెల్లారి పొద్దున్న లేచి ఊళ్ళో మొఖాలెత్తుకు తిరగ గలమా? లోకులూ కాకులు పొడిచినట్టు పొడవరా? అంటాడు. అని దాని సంగతి మర్చిపోయి నీ సంగతి నువ్వేదో చూసుకో అంటారు సర్పంచ్, మునసబు. రాంబాబు అసహ్యంతో ఎంటో విళ్ళు మంచి చేయ్యరు, చేస్తామంటే చెయ్యనియ్యరు అనుకుంటూ తిరిగి వెళ్ళిపోతాడు.

ఈ కథ లో అంతర్లీనంగా గ్రామీణ సమాజంలో జరిగే ప్రాంతీయ రాజకీయాల స్వభావాన్ని వివరించటం జరిగింది. గ్రామ రాజకీయాలు, పెత్తందారీతనం కలిసి స్వచ్ఛమైన గ్రామ వాతావరణాన్ని  కలుషితం చేయటం ఈ కథలో చూడవచ్చు.

## 2.14.20 పనివాడి తనం

"బూర్జువా వర్గానిది పై చెయ్యి అయిన చోటల్లా అది పితృస్వామిక, జానపద వంటి సకల సంబంధాలను నిర్మూలించింది. మనిషికి మనిషికి మధ్య నగ్నమైన స్వలాభం తప్ప కిరాతమైన డబ్బు లావాదేవి తప్ప ఇక ఏ సంబంధాన్ని మిగలనివలేదు అది మనిషి విలువను రూపాయిల్లోకి మార్చింది." ఈ విధానాన్నే ఈ కథలో చాలా హృదయాత్మకంగా వివరిచారు కుటుంబరావు. ." **(పనివాడితనం పుట:124)** .

ఈ కథలో శిల్పకారుల వ్యధభరితమైన జీవితాలను చిత్రించారు రచయిత. వెంకటాచారి, తిరుమలాచారి ఇద్దరు మేనత్త, మేనమామ బిడ్డలు పైగా కుండ మార్పిడి వివాహం చేసుకున్నారు. పెళ్ళవగానే కులవృత్తి కూడు పెట్టదని గ్రహించిన తిరుమలాచారి కృష్ణ తీరం నుండి మూసి తీరానికి వచ్చి ఉద్యోగం చేస్తుంటాడు. వెంకటాచారికి శిల్పాలు చెక్కడం ఒక వ్యసనమై పోతుంది. వెంకటాచారి తాత పేరు కూడా వెంకటాచారినే. ఆయన ఆంధ్రదేశంలో పేరు పొందిన శిల్పాచార్యుడు. ఆయన కాలంలో వాళ్ళ ఇల్లు ఒక గురుకులంగా ఉండేది. ఎక్కడెక్కడి నుండో యువకులు వచ్చి శిల్పాలు చెక్కటం నేర్చుకొని వెళ్తుండే వారు. కొడుకు రామాచారిని కూడా అతను ఒక శిష్యుడిగానే చూశాడు. అయితే రామాచారి కాలంలోనే శిల్పవిద్య కడుపు నింపుతుందా అన్న సందేహం మొదలైంది. రామాచారి చివరి రోజుల్లోనే పేదరికాన్ని చవి చూసి కొడుకు గురించి దిగులు పడుతూ మరణిస్తాడు. వెంకటాచారికి తాత గారి పోలికలొచ్చాయి కాని తాత పుట్టిన కాలంలో పుట్టక పోవటంతో ఆ అదృష్టం మాత్రం రాలేదు. వెంకటాచారిని బాదించే విషయం ఏమిటంటే తన తండ్రి తనను చూసి సంతోషపడినట్టే తను తన కొడుకును చూసి సంతోష పడాలనుకున్నాడు కాని తమ దరిద్రానికంతటికి ఈ శిల్పా విద్యే కారణమన్నట్లుగా ప్రవర్తించేవాడు ప్రసాదు.

మొదటిసారి హైదరాబాద్ వచ్చిన వెంకటాచారి, ప్రసాదుని తీసుకొని పార్వతి, తిరుమలాచారి, వారి అమ్మాయి పద్మజా అందరూ కలిసి బిర్లామందిర్ కి వెళ్తారు. అక్కడ రకరకాల బొమ్మలు అమ్మేకాడా వెంకటాచారి చెక్కిన రాధాకృష్ణుల విగ్రహం కనబడుతుంది. ఆ విగ్రహంలో

జీవంఉట్టి పడుతుంది. ఆ విగ్రహాన్నిచూస్తూ  తిరుమలాచారి భార్యతో పనివాడితనమంటే ఇది అంటాడు. నిజం ఎంత చక్కటి శిల్పం! ఎంత గొప్ప శిల్పి చెక్కాడో! అంటుంది పార్వతి. ప్రసాదు ఆ విగ్రహాన్ని తన తండ్రి వెంకటాచారి చెక్కాడని చెప్పబోతాడు కానీ వెంకటాచారి అతన్ని ఆపేస్తాడు. తిరుమలాచారి " నువ్వు బంగారం సృష్టించు అమ్ముకోవటం తెలియకపోతే అది మట్టితో సమానం. సృష్టించేవాడికి అమ్ముకోవటంరాదు. అందుకే సృజన ఎంతగొప్పదో అంత పేదది నేను చెప్పే పనివాడితనం ఇలా అమ్మగలిగిన వాళ్ళది. ఈ కాలంలో పనివాడి తనమంటే అదే అదే అసలైన పనివాడితనం"**(పనివాడితనం. పుట:138)** అంటుంటే నువ్వు మాట్లాడేది నిజమేనేమో కాని సృష్టించే చేతులే లేకపోతే ఏం అమ్ముకొని పనివాడితనం చూపిస్తారు రా వీళ్ళంతా అని వెంకటచారి ఉక్రోషం, ఆవేదనతో అంటాడు. అప్పుడు తిరుమలాచారి సంపాదనా లేదని నువ్వు శిల్పాన్ని సృష్టించటం మానుకున్నావా? గిట్టుబాటు ధర లేదని ఏ రైతన్న సాగుచేయటం మానుకున్నాడా? కొడుకులు చూడటం లేదని ఏడ్వటమే కానీ కొడుకులను కనటం మానుకుందా ఏ తల్లయినా? సృజన కోసం పుట్టిన వాళ్ళు సృష్టిస్తుంటే సంపాదన కోసం పుట్టిన వాళ్ళు సంపాదిస్తుంటారు. అందుకే ప్రసాదు చేతులకు అమ్ముకోవటం నేర్పిద్దామనుకుంటున్నా అంటాడు తిరుమలాచారి.

ఆ మాటలను అంగీకరించలేక ఏం సమాధానం చెప్పాలో తెలియక తన చేతులవంక చూసుకుంటాడు వెంకటాచారి ఈ చేతులు సృష్టించటానికే పుట్టాయి. అమ్ముకోవటానికి కాదు అని మరో సారి మనసులోనే స్థిరంగా అనుకోని నిట్టూరుస్తాడు. దీనితో ఈ కథ ముగుస్తుంది.

నవల, కథ రెండు కథాత్మక వచన సాహిత్యంలో అంతర్భాగాలే అయినప్పటికి దేనిపరిధి దానిది. నవల పరిమాణం కంటే కథ పరిమాణం చిన్నది. ఇతివృత్త సంఘటనల్లో పాత్రల సంఖ్యలలో, వర్ణలలో, సన్నివేశ కల్పనలలో కథకున్న పరిమితులు నవలకు లేవు. కథానిక చదవటమంటే తలుపు చిల్లుగుండ తోటలో వికసించిన గులాబీపువ్వును చూడటం లాంటిది. నవల చదవటమంటే గది తలుపులు రెండు తెరుచుకొని గులాబీపువ్వుతో బాటు తక్కిన పువ్వులను మొక్కలను, తోట మొత్తాన్ని చూడటం వంటిది! అని హిందీ విమర్శకుడు జగన్నాథ ప్రసాద్ శర్మ కవితాత్మకంగా నవలకి, కథానికకి గల బేధాన్ని  వివరిస్తారు.

మూడవ అధ్యాయం

# అక్కినేని కుటుంబరావు రచనలు – సామాజిక పరిశీలన

"సామాజిక అవగాహన లేని సాహిత్యం వాసన లేని పువ్వులాంటిది" అని అనిశెట్టి సుబ్బారావు గారన్నట్లు సామాజిక చరిత్రను అవగాహనా చేసుకోగల రచయిత సాంఘిక స్పృహతో సాహిత్యాన్ని సృష్టిస్తాడు. బాధ్యత కలిగిన ప్రతి ఒక రచయిత కర్తవ్యం కూడా ఇదే . అక్కినేని కుటుంబ రావు తన రచనలలో అనుభవం, ఆలోచన, అధ్యాయనాలను అక్షరాలుగా మలిచారు. రచయితలు ఆలోచనపరులు, తాత్వికులు అయ్యేకొద్ది లేదా రచయితలుగా ఉన్న తమ పాత్ర ప్రచారకులుగా గురుతరమైంది అని గుర్తించేకొద్ది వారి దృష్టిలో కల్పనా కన్నా కర్తవ్యానికి ప్రాధాన్యత పెరుగుతుంది. అక్కినేని కుటుంబరావు గారు తన రచనలలో మధ్యతరగతి సామాజిక జీవితాలను చాలా విస్తృతంగా వివరించారు.

"నువ్వు చెప్పేది ఏదైనా నీదై వుండాలి! నీలోంచి రావాలి" అని తిలక్ అన్నట్లు అక్కినేని కుటుంబరావు రచనలన్ని ఆయన గతకాలపు జీవితం, స్వీయానుభవాల నుండి వచ్చినవే. వీరి రచనలలో సమకాలీన సాంఘిక జీవితాలను, ప్రజాసమస్యలను సమకాలీన సమాజంలో వస్తున్న రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక మార్పులను వివరించారు. వీరి రచనలలో వేశ్యల బ్రతుకులను, వెట్టిచాకిరి విధానాన్ని, జమిందారిఆగడాలను, వరకట్న బలిపశువుల్ని, ఆర్థిక అసమానతలను, పెట్టుబడిదారీ విధానాన్ని, కార్మిక కర్షకుల శ్రమను, విద్యావ్యవస్థను, స్త్రీల వ్యథాభరితమైన జీవితాలను, రాజకీయ వ్యవస్థలోని లోపాలను, గ్రామీణ జీవితాలను వివరించారు. వీరి రచనలలో స్త్రీలకి మహోన్నత స్థానం ఇవ్వబడింది. సమాజంలో స్త్రీ కి విద్యా, ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్నప్పుడు సమాజ పురోభివృద్ధి తప్పక జరుగుతుందని సమాజంలో స్త్రీ, పురుషులు వేరు వేరు కాదని లింగ సమానత్వం (Gender equality) ని తన రచనల ద్వారా ప్రతిపాదించారు.

కుటుంబరావు రచనలు సమాజాన్ని ప్రశ్నించేలా రేపటితరానికి మానవతనడకలు నేర్పేలా వుంటాయి. నిజానికి  రచయిత జీవితానికి, రచనలకు ఒక అవినాభావ సంబంధం ఉంటుంది. తెలుగు సాహిత్యంలో చలం, జాషువా, విశ్వనాథ సత్యనారాయణ వంటి వారికి ఆ ప్రత్యేక లక్షణం వుంది. వారు స్పందించిన జీవితమే ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారి రచనల నిండా పరుచుకొని వుంటుంది అక్కినేని కుటుంబరావు కూడా ఆ కోవకు చెందిన వారే. వీరి రచనలు చదువుతున్నంత సేపు వాస్తవానికి దగ్గరగా వెళ్తున్నట్లనిపిస్తుంది. వీరి రచనలలో ఎటువంటి  అతిశయోక్తులు ఆడంబరాలు  వుండవు. ఆర్థిక అసమానతల  వాస్తవిక స్వరూపాన్ని సమాజంలో అన్నీ వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను, రాజకీయవాదులు సామాజిక వాతావరణాన్ని కలుషితంచేస్తున్న వైఖరిని కుల, మత, వర్గ సమస్యలను పేదరికంలో వుండే జీవనసౌందర్యాన్ని  జీవితంలో తొంగి చూసిన అనుభవాలు, అనుభూతులు, ఆవేదనలను కలగలిపి అక్షరరూపంలో మన ముందు పరుస్తారు. జీవితం, సాహిత్యాలకు అవినాభావ సంబంధాలుగా వ్రాసిన సాహిత్య తపస్వీ అక్కినేని కుటుంబరావు. ఈ అధ్యాయంలో కుటుంబరావు  గారి రచనలలో గల సామాజిక అంశాలను వివరిస్తాను.

## 3.1 స్త్రీవాద దృక్పథం

ఏ ఆధునిక రచయిత వ్యక్తిత్వాన్నైనా పరిశీలించే సమయంలో స్త్రీ పట్ల ఆ రచయిత భావాలను పరిగణలోకి తీసుకోవలసి వుంటుంది. ఇది మారుతున్న స్త్రీ పునరుజ్జీవనంలో ఒక ముఖ్య పాత్ర వహిస్తుంది. స్త్రీకి శతాబ్దాల దాస్యం నుండి విముక్తి లభించాలని, క్రమ క్రమంగా అన్ని రంగాలలో పురుషునితో పాటుగా సమాన స్థానాన్ని పొందాలని హృదయ పూర్వకంగా కోరే ఆధునిక రచయితలలో అక్కినేని కుటుంబరావు ముందుంటారు. స్త్రీవాద సాహిత్యాన్ని చూసినట్లైతే స్త్రీలు తమపై జరుగుతున్నా అన్నీ విధాలైన దోపిడిని చైతన్యవంతంగా ఎదిరించి పోరాడాలని ప్రబోదించే రచనలను స్త్రీవాద రచనలుగా చెప్పవచ్చు. దోపిడి స్పృహ నుండి పోరాట చైతన్యం దాకా ఈ స్త్రీవాద సాహిత్యం విస్తరించి ఉంది. వ్యక్తిగతంగా పురుషాధీపత్యాన్ని వ్యతిరేకించే ధోరణి నుండి వ్యవస్థాగతమైన రాజకీయాలలో సంఘర్శించే వరకు ఈనాటి  స్త్రీవాద రచనలు విభిన్న దశల్ని రూపుదిద్దుకున్నాయి.

అక్కినేని కుటుంబరావు రచనలలో స్త్రీవాద దృక్పదాన్ని చూసినట్లైతే సొరాజ్జెం, అథోజగత్ సహోదరి, వేణుగానం, మోహనరాగం, అమ్మ పూర్తిగా స్త్రీవాద దృక్పథంతో వచ్చిన రచనలు. మిగతా రచనలలో కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో స్త్రీల ప్రస్తావనలున్నాయి. ప్రతి రచనలోను స్త్రీవాద దృక్పథం కలిగి వుండటం బహుశా ఓల్గా, చలం గారి ప్రభావం అయి వుండవచ్చు.

అక్కినేని కుటుంబరావు రచనలలో స్త్రీవాద కోణం ఎక్కువగా కనిపిస్తుంది. ఆయన సొరాజ్జెం నవలను చూసినట్లైతే ఇందులో కులం ప్రధానంగా ఉన్న లింగ అసమానతలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి. మాలపల్లేలోని స్త్రీల శ్రమదోపిడి, లైంగిక దోపిడి గురించి ఎంత చెప్పాడో అగ్రవర్ణాల స్త్రీలు గురయ్యే గృహహింస గురించి అక్కడి పితృసామ్యం గురించి కూడా రచయిత వివరించారు. లింగ అసమానతల ప్రభావం (Gender inequalities) ఏ కులంలో స్త్రీలపై అయిన వుంటుందని రచయిత చాలా బలంగా వివరించాడు. ఈ నవలలో మహాలక్ష్మమ్మ టీచర్ గా పని చేస్తూ భర్త చేసిన అప్పులను తిరుస్తుంటుంది. పెళ్ళైన కొత్తలో మహాలక్ష్మమ్మ తన నేర్పుతో, ఓర్పుతో భర్తను మార్చాలనుకుంటుంది. కానీ చివరకు పేకాట ఆడే భర్తను పోషించటం అలవాటు చేసుకుంటుంటుంది. అలాగే భానుమతి, పోనమ్మల వంటి అగ్రవర్ణ స్త్రీలు పితృస్వామ్యపు బురదలో కూరుకుపోతే మాలపల్లే లోని దళిత స్త్రీలు ఆర్థిక పరిస్థితులు బాగాలేక వనరులు లేక అనేక హింసలకు గురి అవుతారు. ఈ అంటరాని స్త్రీల తరతరాల దుఖం, కన్నీళ్ళు, ఆవేశం, ఆకలి అవమానం అన్నీ కూడా వీరి రచనలలో కనిపిస్తాయి. ముఖ్యంగా పేదరికంలో వుండే సొరాజ్జెంను తల్లి పద్దాలు గురించి మహాలక్ష్మమ్మ అడుగుతుంది "మీ అమ్మ ఏం తింటందే ? ఎప్పుడు చూసిన సగం సచ్చిన మనిషిలాగే ఉటుంది అని ఆ ...

ఏం తింటాదుండే దాని మొకం అదేం తినదుండే

ఏం తినకపోతే ఎట్టా బతుకుతారే

అదేనెంటండే ? మాలపల్లిలో మా అమ్మ లాంటోళ్ళు సానా మందుండారండి. ఎట్టా తింటారుండే పుట్టకే మాల పుట్టక అయితే" **(సోరాజ్జెం. పుట:120)** అంటుంది సొరాజ్జెం. దళిత బాలికలు బడికి దూరంగా వుండటం వయసుకి మించి బరువు బాధ్యతలు మోయటం చూడొచ్చు. నిజానికి అగ్రవర్ణ

పురుషాధిక్య సమాజానికి దళిత స్త్రీ అంటే చులకన కుల వివక్షకు సంబంధించిన దాడి దళిత స్త్రీల విషయంలో లైంగిక దాడిగా మారుతుంది. మానభంగం, వేధింపులే కాకుండా దళిత స్త్రీలని నాలుగు గింజల కోసం కూలి కల్పించి ప్రలోభపెట్టి కులపెత్తనాన్ని ప్రదర్శించి దళిత స్త్రీల శరీరాలను ఆక్రమించటం సొరాజ్యం నవలలో కనిపిస్తుంది.

అథోజగత్ సహోదరి నవలలో కథ నాయికా దుర్గా అమాయకురాలు. భర్త అని నమ్మిన్న వాడి చేతనే అమ్మివేయబడుతుంది. దుర్గాతో పాటు రేణు వంటి తెలివైన అమ్మాయిలు ప్రేమ, సినిమా పిచ్చితో తమ జీవితాలను తామే నాశనం చేసుకొని ఈ రొంపి లోకి లాగబడే విధానాన్ని చూడవచ్చు. ఈ నవలలో ప్రధానంగా 1960 దశాబ్దం నుండి పేదరికం కారణంగా అన్నీ కులాలకు చెందిన స్త్రీలు ఈ వ్యభిచార వృత్తిలోకి లాగబడ్డారు. స్త్రీల శరీరాలతో లాభసాటి వ్యాపారం చేయవచ్చనే దుర్మార్గపు ఆలోచన అనేక మందిని ఆ వ్యాపారంలోకి దింపింది. అమ్మాయిలను ఎత్తుకు పోవటం, అమ్మేయటం, బలవంతంగా వృత్తిలోకి దింపటం వీరి శ్రమమీద పట్టుకోసం వారిపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించటం వారి పై హింసను ప్రయోగించటం, వీరి ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా పని చేయించటం వంటి దుర్మార్గపు విధానాలు ఈ నవలలో కనిపిస్తాయి. అలాగే వీరి చుట్టూ హింసా వలయంగా వున్న పోలీసు, న్యాయ వ్యవస్థలను చూడవచ్చు. స్త్రీ అవిద్య వలనా ఎంతటి ధీన స్థితిలో వుందో తన జీవితాన్ని ఎంతగా బానిసత్వంలోకి దిగజార్చుకుంటుందో పనివాడితనం కథల సంపుటి లో చూడవచ్చు. వేణుగానం నవలలో వేణు, మోహనరాగం నవలలో సుజాత, అమ్మ నవలలో శారద వంటి స్త్రీలు విద్యావంతురాళ్ళు కావటంతో తమకు ఎదురైన ఆపదలను ఎదురుకునే ధైర్యం, వివేకం తెగువ వీరిలో కనిపిస్తుంది. వేణు అప్పారావు, శేఖరం విషయంలో నిరార్థకమైన చదువు కేవలం డాంబిక ప్రదర్శన కోసమే కానీ మౌలికమైన మానవీయ విలువలను అది నేర్పలేదు చదువు కంటే సంస్కారం ముఖ్యం అని తెలుసుకోగలుగుతుంది. అలాగే మనుషులకు, మానవీయ విలువలకు, మానవ సంబంధాలకు విలువనివ్వక అన్నింటిలో ఆర్థిక మూలాలను అన్వేశించే మనస్తత్వం కొందరిలో వుంటుంది. సామాజిక సంబంధాలను కేవలం డబ్బుతో తూకం వేయటం వీరికి తెలిసిన విద్యా. ఈ నవలలో సుందరరావు ఆలోచనలన్నీ డబ్బుతో ముడిపడి వుంటాయి. జీవితాన్ని ఆదర్శవంతమైన విలువలతో గడిపేవారు వీరికి అసమర్థులుగా కనిపిస్తారు. సమర్థతను కేవలం

ధనసంపాదనతోనే లెక్కగడతారు. మోహనరాగం నవల ఏ సామాజిక సమస్య అయిన కాగితం మీద పరిష్కారం కాదనే వాస్తవాన్ని చూపిస్తుంది. ప్రేమ వివాహాల విషయంలో కూడా చదువుకున్న స్త్రీలకి కుటుంబాలనుండి ఎదురయ్యే సమస్యలను ఈ నవలలో చూడవచ్చు.

ఆధునిక యువతి ఎలా ఆలోచించకూడదో ప్రతిదీ వ్యతిరేక దృక్పథంతో ఎలా చూడ కూడదో అలానే మనిషి ఎలా బ్రతకాలో ఎంత ఆదర్శవంతంగా జీవించాలో చెప్పటానికి మోహనరాగం నవలలో సుజాత పాత్ర ఒక మంచి వుదాహరణ. విద్యా, ఉద్యోగం ఆధునిక స్త్రీని బాధ్యతయుతమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలే కానీ తలబిరుసుతనానికి తావివ్వకూడదు అనే విధానాన్ని వేణుగానం నవలలో చూడవచ్చు. ఆలాగే కరువుకాటకాలలో స్త్రీల దుర్భరపరిస్థితులను కళ్ళకు కట్టినట్లు చూపించారు రచయిత.

ఒంటరి స్త్రీల జీవితాల చిత్రణ స్త్రీ వాద రచనలలో ప్రబలంగా కనిపించే అంశం. ఈ అంశాన్ని అమ్మ నవలలో చూడవచ్చు. ఒక స్త్రీ వివాహంతో సంబంధం లేకుండా తనకు నచ్చిన పురుషుని వలన తల్లి కావాలనుకోవటం ఈ నవలలో ప్రధానాంశం. దాంపత్య జీవితంలో తాను ఆశించిన ఆనందాన్ని పొందలేని సందర్భంలో చంద్రంకు తన ఆఫీసులో శారద పరిచయమవుతుంది. చంద్రం దాంపత్యం లోని స్తబ్దత శారదకు తెలిసి జాలి పడుతుంది. అయినా అతని వ్యక్తిత్వాన్ని మెచ్చి తన ద్వారా తల్లి కావాలని ఆశిస్తుంది. ప్రేమించిన వాడు తనతో కలిసి జీవించిన, జీవించకున్నా తనకో బిడ్డను కావాలనుకోవటం తప్పేమీటని అమ్మ నవలలోని కథ నాయిక శారద అడుగుతుంది. ఒంటరి స్త్రీలు ఎదురుకుంటున్న వేదనల్ని, వారి జీవితమే అనివార్యమైన పోరాటంగా మారుతున్న వాస్తవాన్ని రచయిత వివరించారు.

**పనివాడితనం** కథల సంపుటి లోని 'రాధా రాణి చచ్చిపోయింది' కథలో వివాహ వ్యవస్థలో స్త్రీ జీవితం ఎంతగా ప్రభావితమై ఉంటుందో వివరించబడింది. సమకాలీన సమాజంలో సమిష్టి కుటుంబాలు విచ్ఛిన్నమై తరాల మధ్య అంతరం పెరిగింది పెళ్లికాని, అయిన స్త్రీలు రకరకాల సమస్యలను ఎదురుకుంటున్నారు. సమాజంలోని ప్రతి అంశం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో

మహిళలపై ప్రభావం చూపుతుంది అనేది కాదనలేని వాస్తవం. మతం, కట్నం, అందచందాలు, హోదాల వంటీవి వినియోగదారి సంస్కృతి వారి వ్యక్తిత్వాలను, జీవితాలను తారుమారు చేస్తున్నాయి.

సమాజంలో స్త్రీ నైతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మౌలికమైన మార్పులను ఆశించటం వ్యక్తిగత అనుభవాలతో కలిగిన అవగాహనతో పరిష్కారాలను సాధించటం జీవితాన్ని అర్థంచేసుకోవటానికి అనేక కోణాలను సూచించటం స్త్రీవాదంలో కనిపించే కొన్ని ప్రధాన లక్ష్యాలుగా చెప్పవచ్చు.

## 3.2 దళితవాద దృక్పథం.

" ప్రతి సాహిత్య ఉద్యమానికి ఒక సిద్ధాంతం ఉన్నట్లే దళిత సాహిత్యానికి ఒక సిద్ధాంతం వుంది అదే అంబేద్కరిజం. మార్క్సిజం వర్గాన్ని పట్టించుకున్నట్లుగా అంబేద్కరిజం వర్ణాన్ని పట్టించుకుంటుంది మార్క్సిజం వర్గ దృష్టితో సమాజాన్ని చూస్తే అంబేద్కరిజం వర్గదృష్టితో పాటు వర్ణదృష్టికి అధిక ప్రాధాన్యాన్నిస్తుంది" (**దళిత సాహిత్యం–తాత్విక దృక్పథం – జి. లక్ష్మి నరసయ్య. పుట: 23**) తరతరాలుగా ఈ దేశంలోని దళితులు అనేక అవమానాలను ఎదురుకొన్నారు. అనాదిగా ఉన్నత వర్గాల వారు వర్ణాలు, కులాలను దేశంలో ప్రతిరూపంలో పెంచారే తప్ప నిర్మూలించే ప్రయత్నాన్ని వైదిక సమాజం పూనుకోలేదు అనేది వాస్తవమైన విషయం అందుకే జి.ఎస్ ఘుర్యే 'ఈ కులం ఆర్య సంస్కృతి పునాదిగా గల్గిన బ్రహ్మణత్వానికి పుట్టిన బిడ్డ' అని ఇలా వ్యాఖ్యానించాడు.

"I may conclude that cast in India is a brahmanic child of the INDO ARYAN culture cradled in the Land of the Ganga and the Jamuna and hence transferred to other part of the country"

Cast and Race in India – (G.S. Ghurye - page no. 176.1979)

బానిస సమాజ వ్యవస్థలో నెలకొన్న వర్ణవ్యవస్థ చట్రంలోనే ఈ దేశంలో భూస్వామ్యవ్యవస్థ రూపుదిద్దుకుంది అనేది అందరూ అంగీకరించాల్సిన విషయం. ఈ వర్గదోపిడి స్వభావం అనేది ఎప్పుడు ఒకేలా ఉండదు ఒక్కొక్కసారి జరుగుతున్నా దోపిడిని దోపిడీకి గురవుతున్నవారు కూడా

గుర్తించలేనట్టుగా వుంటుంది. దీనిని గుర్తించిన దళితులు 'ఇంకానా ఇకపై సాగదు' అంటూ జ్యోతిరావుపూలే, అంబేద్కర్ అందించిన స్ఫూర్తితో ఆత్మగౌరవంతో వారి చరిత్రను వారే లికించుకున్నారు. అక్కినేని కుటుంబరావు రచనలలోని సొరాజ్జెం నవలలో దళితుల నికృష్ట జీవితాల వెనకున్న అగ్రవర్ణ స్వభావాన్ని, అగ్రవర్ణ భావజాలం వలన దళితులు తమ భూములను, ప్రాణాలను కోల్పోతున్న విధానాన్ని వివరించారు. ఈ నవలలో గ్రామీణ మూలాలను స్పృశిస్తు అట్టడుగు దళిత జీవన యదార్థ చిత్రణ కనిపిస్తుంది. దళితులు ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక దోపిడిని కళ్ళకు కట్టినట్లు అక్షరీకరించారు రచయిత. వీధిలో, బడిలో, పొలంలో, ఆట పాటల్లో కులస్వరం ఎలా బుసలు కొడుతుందో మన కళ్ళకు కనిపిస్తుంది. ఒక దళిత స్త్రీ ఇంట్లో, సమాజంలో ఎన్ని అవమానాలను ఎదుర్కొంటుందో సొరాజ్జెం నవలలో చూడవచ్చు. దళితుల సామాజిక, వ్యక్తిగత జీవితాలలోని పరిణామాలను చూస్తే భూసమస్య, కులసమస్య, రాజకీయాలు, కుటుంబ సంబంధాలు, సామాజిక సంబంధాలలో వీరి జీవితాలను ప్రభావితం చేసే అంశాలు కనిపిస్తాయి.

భారతీయ సామాజికవ్యవస్థలోని ఆర్థిక, సాంఘిక అసమానతలు వివక్షత వీరి జీవితాలలో స్పష్టంగా కనిపిస్తాయి. చిన్న చిన్న కమతాలు గల దళిత వ్యవసాయదారులు తమ వ్యవసాయంలో చెదూ అనుభవాలనే చవిచూస్తారు. ఉదహారణకు పనివాడితనం కథల సంపుటిలోని 'ఈరడింట్లో పెళ్ళి' కథలో బండిరడు అనే దళితుడు తీసుకున్న అప్పు తీర్చలేకపోవటం వలన జగన్నాథం అనే భూస్వామి అతని భూమి లాక్కోవటం వలన ఈరడు బ్రతుకుదెరువు కోల్పోయి పిచ్చివాడైన విధానాన్ని చూడవచ్చు. అలాగే దళితులు పేదరికం కారణంగా తమ పిల్లలను పాఠశాలలకు పంపే అవకాశం నుండి దూరమయ్యే విధానం, ఒక వెళ పంపించినప్పటికి వారి ఆర్థిక దుర్భర పరిస్థితుల మూలంగా మధ్యలోనే చదువు మానేయటం చూస్తాం. పరువు ప్రతిష్టలు ఆత్మాభిమానం వంటివి కేవలం సామాజికంగా పై కులాల వారికే వుంటాయని భావించటం వర్గసమాజ లక్షణం. కింది కులాలవారికి ఇవి వుండవలసిన అవసరం లేదని కూడా భూస్వామ్యసమాజం భావిస్తుంది. కులం అగ్రవర్ణాల వారిలో ఆధిపత్య భావనను కలిగించి వనరులను స్వంతం చేసుకోవటం, శ్రమను దోపిడి చేయటం, హింసదౌర్జన్యాలతో దళితులను అణచటం, వాళ్ళ ఆత్మగౌరవాన్ని కించపరిచి అవమానించటం చూస్తాం. వనరులపై ఆధిపత్యం లేకపోవటం అనే భావనా సొరాజ్జెం నవలలో కనిపిస్తుంది. సొరాజ్జెం

ను తీసుకొని ఎంకడు మూల్లంక వెళ్ళి తాటికాయలు తెచ్చుకుంటాడు. మూల్లంక ఎవరి స్వంత ఆస్థి కాదు తాటికాయలు ఇంటికి తీసుకెళ్తుంటే దారిలో ఎదురైన అమరయ్య వాటి గురించి కోపంగా మాట్లాడుతాడు మీవి కాదని చెబితే 'ఎవర్రై రా లంజాకొడక నావైతే ఎముకల్లో సున్నం లేకుండా కుమల బోడవనూ' (**సొరాజ్జెం. పుట:50**) అంటూ తన కుల అహంకారాన్ని ప్రదర్శిస్తాడు. అలాగే సోమయ్య అనే బ్రహ్మణుడు మరణిస్తే ఆయన స్వర్గానికే పోతాడని ఆయన చేయించిన పూజలు ఆయన్ని స్వర్గానికే తీసుకెళ్తాయని పద్దాలుతో చెబుతాడు ఎంకడు. సోమయ్య ముగ్గురి పెళ్ళాలను మందుపెట్టి చంపిన సరే బ్రహ్మణునిగా స్వర్గమే పొందుతాడంటాడు. ఎందుకని అని పద్దాలు అడిగితే 'బెంబడి పుటకమరి' అంటాడు ఎంకడు దేవుడి కందరు సమానమేనంటగా అందరూ సమానమేంటి ఎంత సమానమైన బేంబళ్ళ దారి ఏరు అంటాడు ఎంకడు. అగ్రవర్ణాల వారికి ఆస్పృశ్యత వారి అవసరాల మేరకే వుంటుంది. అందుకు వుదాహరణగా ఈసనివేశాన్ని చూడవచ్చు. కళ్ళు కనిపించని పోనమ్మ అనే వృద్దురాలు తన కర్ర పట్టుకొని ఇంటిదాకా చేర్చే పని మాల పిల్లల్ని చేయనిస్తుంది కళ్ళు కనపడవు కాబట్టి తప్పదు కనబడితే మిమల్ని నా కర్ర పట్టుకొనిచ్చేదాన్నంట్రా? దగ్గరకొస్తే కర్ర తిరగేసేదాన్ని గాని రామ రామ అని పిల్లలతో చెప్పగలిగే ధైర్యం ఆమెకు తన కులం ఇచ్చింది.

ఈ నవలలో భయంకరమైన దృశ్యం దళితుడైన జోజీ హత్య. జోజీ దొంగతనం చేశాడని యజమాని నలచంటబ్బాయి ఆరోపణ. ఆ వూరిలోని ఇతర భూస్వాములు కోపంతో ఒకొక్కరూ ఒక్కో విధంగా జోజీ ని ఎలా చిత్రహింస పెట్టాలో చెపుతారు కాని ఒక్కరు కూడా ఏం దొంగతనం చేశాడు? ఎప్పుడు చేశాడు అని అడగరు. మాలపల్లి నుండి జోజీ ని రక్షించటానికి యువకులొస్తున్నారని విని భూస్వామి నలచంటబ్బాయి జోజీని తగలబెట్టేస్తాడు. మాలపల్లే యువకులు పోలీసుస్టేషన్లో కేసు పెడతారు, కోర్టుకివెళ్తారు కానీ పోలీసులకి, లాయర్లకి ఒక ఎకరం పొలం అమ్మి ఖర్చుపెట్టి భూస్వామి నల్లచంటబ్బాయి తప్పించుకుంటాడు. పొలం గట్టు గొడవలలో మాలపల్లే యువకులే జోజిని హత్య చేసినట్టు న్యాయవాదులు నిరూపించటంతో మాలపల్లి యువకులు నేరస్తులవుతారు. చట్టం కూడా బలహీనులని, చిన్న కులం వాళ్ళని అలుసుగా తీసుకొని అగ్రకుల దొషులవైపు నిలబడి బాధితులనే నిందితులుగా నిలబెట్టే ఉదాంతం సొరాజ్జెంలో కనిపిస్తుంది.

ఆధునిక సమాజంగా ఎదగటంలో ప్రధానపాత్ర వహిస్తున్న విద్యను అందుకోవటంలో పేదరికం, కులఅణిచివేత ఏవిధంగా వుందో చేదుపాట, మోహనరాగం, సౌరాజ్యం, వేణుగానం, భద్రంకొడుకో, పనివాడితనం రచనలలో చూడవచ్చు. సామాజిక నిబద్ధత గల అక్కినేని కుటుంబరావు రచనలలో విప్లవభావాలు, నిరసన ధోరణులు ఎక్కువగా కనిపిస్తాయి. నూతనవ్యవస్థ కోసం, సర్వజన సమానత్వపు సంఘనిర్మాణం కోసం తపించే ఆశయం ఆయన రచనలలో కనిపిస్తుంది. అయితే అభ్యుదయ కవులలాగే ఈయన కూడా సాంఘికచైతన్యం కోసం, కుల రహిత, వర్గ రహిత సమాజం కోసం స్పందించిన ఆనవాళ్ళు చాలా వున్నాయి. అలాగే అట్టడుగు జాతి అభ్యున్నతి కోసం ఆయన రచనలలో తపన, ఆర్ద్రత కనిపిస్తాయి. ఒక కవి లేదా రచయిత యొక్క సాంఘిక వాతావరణం, సామాజిక ప్రతిస్పందన అతని చైతన్య స్థాయిని నిర్ణయిస్తాయనటానికి అక్కినేని కుటుంబరావు రచనలు ఒక ఉదాహరణ.

## 3.3 పర్యావరణ స్పృహ.

అక్కినేని కుటుంబరావు తన రచనలలో పర్యవరణ పరిరక్షణ స్పృహను గురించి కూడా వివరించాడు. ముఖ్యంగా ' కొల్లేటిజాడలు' నవల ఆసియాలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు అయిన కొల్లేరు కథ. ఈ నవల కొల్లేరు సరస్సు సృష్టించిన వ్యవస్థ నడుమ విరిసిన బాల్యస్మృతుల మాధుర్యం, ఒకనాటి కొల్లేటి భౌగోళిక నిర్దిష్టతను అది సృష్టించిన, నడిపించిన జీవనాన్ని మన కళ్ళకు కడుతుంది. అలాగే స్థానిక సాంఘికతను వివరిస్తుంది. అభివృద్ధి పేరుతో సహజవనరులను మాయం చేసి జీవావరణాన్ని, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న విధానాన్ని అలాగే ప్రస్తుత కాలంలో జీవనవిధానంలోను ఆహారపు అలవాట్లలోను, ఆర్థికవ్యవస్థలోనూ వస్తున్న విపరీతధోరణులను చూస్తున్నాం. మానవుడు తన స్వార్థబుద్ధితో, అత్యాశతో ప్రకృతి పై దాడి చేయటం మొదలెట్టాడు స్వమన్వయం చోట సమరం మొదలైంది ఫలితంగా ప్రకృతి, జంతువులు పక్షులు నాశనం కాబడుతున్నాయి. శతాబ్దాల నుండి రైతులు సంప్రదాయ సమాజాలు, ప్రజలు జీవవైవిధ్యాన్ని ఒక ఉమ్మడి సంపదగా చూసేవారు కాని పాలకులు పర్యావరణాన్ని అభివృద్ధి పేరిట, నాగరికత పేరిట

ధ్వంశం చేస్తునారు. వ్యక్తిగత సంపద పెంచుకోవటం కోసం జనాన్ని బతికించే వనరులను నాశనం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు అభివృద్ధి క్రమానికి మధ్య సమతుల్యత ఉండాలి కానీ పర్యావరణాన్ని మూల్యంగా చెల్లించి సమాజం సంపదను పెంచుకోకూడదు. అభివృద్ధి, పర్యావరణం రెండు సమతూకంలో ఉండాలి అని ఈ రచనా మనకు బోధిస్తుంది. కానీ ఈ కొల్లేటిజాడల్లో రాజకీయాలున్నాయి పెట్టుబడివుంది మనం వూహించలేనంత వ్యాపారం ఉంది. వీటిని రక్షించుకోవాలంటే ప్రభుత్వాలకు ముందుచూపు వుండాలి అంటాడు రచయిత.

ఈ నవలలో చివరకు ప్రకృతితో సహజీవనం చేయటం మానేసి నాశనం చేయటం మొదలుపెట్టాం ఇదంతా పెద్ద వినాశనానికే పేపర్లలో చదువుతున్నాంగా గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ చేంజ్ అని దేశమంతా ఇదే జరుగుతుంది కొల్లేటిలోను ఇదే జరిగింది. అంటూ మనం ఉన్న చోట్ల విధ్వంసాన్ని పట్టించుకున్నామా ? బాధ్యతగా కుటుంబాలను బాగుచేసుకున్నాం కానీ సమాజం పట్ల బాధ్యత లేకుండా ఉన్నాం. అదంతా ప్రభుత్వాల పని ప్రభుత్వం చూడాలి, చూస్తుంది అనుకోని వదిలేశాం. పేపర్లు చదివి తిట్టుకోవటం, టివి లు చూడలేక కట్టేయటం నేర్చుకున్నాం “ఓటర్లమయ్యాం కాని బాధ్యత గల పౌరులం కాలేకపోయాం” **(కొల్లేటి జాడలు. పుట:208)** అంటూ సామాజిక బాధ్యతతో పాటు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను రచయిత వివరిస్తారు.

## 3.4 రాజకీయ దృక్పథం.

“సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. రాజకీయ వ్యవస్థ సమాజాన్ని నడిపిస్తుంది సాహిత్యం సమాజానికి ఆత్మ వంటిదైతే రాజకీయవ్యవస్థ దానికి శరీరం వంటిది. సాహిత్యం అంతరికంగా ప్రవహించే జీవశక్తి అయితే రాజకీయం బహిరంగ కార్యరూపంలో కనిపించే ప్రజాశక్తి.” **(సాహిత్యం-సమాజం-రాజకీయాలు - జగన్నాథం, షేర్వారం. పుట:74)** ఈ రెండు అనోన్యమైన సంబంధం కలవి సమాజ ప్రగతికి ఇవి రెండు అవసరం. అక్కినేని కుటుంబరావు తన రచనలలో సాహిత్యాన్ని, సమాజాన్ని, రాజకీయవ్యవస్థను, ఆర్థికస్వేచ్ఛను చాలా చక్కగా విశ్లేషించారు. సొరాజ్జెం నవలను చూసినట్లైతే స్వాతంత్రం వచ్చిన తొలి రోజులలో భూస్వాములు

రాజకీయనాయకులుగా ఎదిగిన క్రమానికి బ్రహ్మం ప్రతీకగా కనిపిస్తాడు. అలాగే కార్మికగీతం నవలలో ఫ్యాక్టరీ యజమానులకు, రాజకీయ నాయకులకు గల సన్నిహిత సంబంధాలు చూడవచ్చు. రాజకీయపార్టీలు తమ సిద్ధాంతాలకనుగుణంగా కార్మిక సంఘాలను ఏర్పరుచుకోవటం కనిపిస్తుంది. కార్మికులలో పనిచేయటానికి కనీస చైతన్యం, కార్మికవర్గం పట్ల సానుభూతి వుండే నాయకులను తయారు చేయటంలో రాజకీయ పార్టీలు విఫలమైనట్లు కనిపిస్తాయి. ప్రతి కంపెనీలో తమ ఉనికి ఉండాలి అని కార్మికులను మాయచేసి, దాదాగిరి చేసే వారిని కార్మికనాయకులుగా తయారు చేసే విధానం చూడవచ్చు. వారు వ్యక్తిగతంగా ఆస్తులు సంపాదించుకోవటం, యాజమాన్యాలతో కుమ్మక్కవటం సమ్మెలు ఆపేయటం వంటివి చేస్తూ రాజకీయనాయకులుగా ఎదగటమే తమ పనిగా భావిస్తుంటారు అబ్దుల్లా లాంటి కార్మికసంఘ నాయకులు. అలాగే ఈ న్యాయస్థానాలు, చట్టాలు, ప్రభుత్వాలు అన్నీ ఫ్యాక్టరీ యాజమాన్యాలనూ వారి ఆస్తులను రక్షించే రక్షణ కవచాలుగా ఎలా పని చేస్తాయో వివరించారు. ఫ్యాక్టరీ యజమానులు తమ రాజకీయ ప్రాబల్యంతో కార్మికనాయకులను సృష్టించి పెంచి పోషించి తమ ప్రయోజనాలు ఎలా నెరవేర్చుకొంటాయో ఈ నవలలో చూడవచ్చు.

మోహనరాగం నవలలో ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలను, పథకాలను అక్కడి కరువును ఆ కరువు ప్రాంతంలోని ప్రజలజీవితాలను ప్రభుత్వాల వైఫల్యాలను రచయిత చాలా స్పష్టంగా మానవీయ కోణంలో చెప్పారు. ఇందులో "ఎవరు ఎవరిని అభివృద్ధి చేస్తున్నారు? అభివృద్ధి చేసే వారీగా తమను తాము భావించుకుంటున్న వారెవరూ? అభివృద్ధి చెందాల్సిన ప్రజలను ఎన్ని వర్గాలుగా విభజించవచ్చు? ఆ ప్రజల సాంఘిక, ఆర్థికపరిస్థితుల భిన్నత్వాన్ని గురించి కనీస అవగాహన అభివృద్ధి చేస్తామంటూ వచ్చే వారికి ఉందా? వారు ప్రజలతో తమ సంబంధాన్ని ఎలా నిర్వచించు కుంటారు? ఎలా ఏర్పరుచుకుంటారు? ఫలానా విధంగా అభివృద్ధి చేయ్యాలని ప్రభుత్వం చేసుకున్నా ఎంపికలు ఏవిధంగా నిరుపయోగంగా మిగిలిపోతాయి? మార్పుకోసం ప్రభుత్వం ఏర్పరచుకొన్న ఎజెండా ఏ ప్రజలకోసమో ఆ ప్రజల బాధలకు, అవసరాలకు అది బాధ్యత వహిస్తుందా? లేక ఆ ప్రజలతో ఏ మాత్రం సంబంధం లేనివారు బయట ఎక్కడి నుండో తయారు చేసిన ఎజెండాను ప్రభుత్వం ఈ ప్రజల మీద రుద్దుతుందా? **(సంతులిత – పుట:83)** ఇవన్నీ అభివృద్ధిని గురించి కీలకమైన ప్రశ్నలు ఈ ప్రశ్నలన్నిటిని మోహనరాగం అడుగుతుంది.

కొల్లేటిజాడలు నవలలో ప్రభుత్వాల వైఫల్యాలను, రాజకీయ నాయకులు తమ స్వార్ధప్రయోజనాల కోసం పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని దెబ్బతిస్తున్న విధానాని వివరించారు. సహజ వనరులను రక్షించే బాధ్యత గల ప్రభుత్వాలు బాధ్యతారాహిత్యంగా చట్టాలను చేస్తూ పర్యావరణాన్ని దెబ్బతిస్తున్న విధానాలను ఈ నవలలో చూడవచ్చు. చేదుపాట నవలలో విద్య వ్యాపారంగా మారి కార్పొరేట్ వ్యవస్థల ఆదాయం ఊహాతీతంగా పెరగటంతో అవి ప్రభుత్వాలను సైతం శాసించగలిగే స్థాయికి చేరుకున్నాయి. ఈ నాటి ప్రజాజీవితంలో దారిద్ర్యము, నిరక్షరాస్యత, నిరుద్యోగిత, విద్యావ్యవస్థ, ఆరోగ్య వ్యవస్థ అన్ని కూడా ప్రభుత్వ ప్రమేయం లేకుండా పరిష్కారం కాలేని అంశాలు. ప్రస్తుత సమాజంలో మనం చూస్తున్నవి ప్రజా రాజకీయాలు కావు. ధనిక వర్గ రాజకీయాలు, ధనిక వర్గ అంతసంఘర్షణ రాజకీయాలు, దోపిడి రాజకీయాలు. ఇందులో పర్యావరణ విధ్వంసాన్ని విలువైన స్థానిక వనరుల దోపిడిని ఇలాగే సాగనిస్తే భవిష్యత్ తరాల స్థితి, గతి ఏమిటనే ప్రశ్నను ఈ నవల మనముందు వుంచుతుంది.

యువత మేధో సృజనాత్మక శక్తులను వికసింపచేసే పరిస్థితులను కల్పించి వారికి సరైనా దిశానిర్దేశం చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై, రాజకీయ నాయకులపై వుంది.

## 3.5 విద్యావ్యవస్థ

ఏ దేశ అభివృద్ధిలోనైనా విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందుకే 'దేశ భవిష్యత్తు తరగతి గదులలో రూపుదిద్దుకుంటుంది' అని నెహ్రూ గారన్నట్టు. నిజానికి సామాజిక అభివృద్ధికి, సమాజ పరివర్తనకు విద్యను మించిన సాధనం మరొకటి లేదు. అక్కినేని కుటుంబరావు గారి రచనలను చూస్తే చేదుపాట నవలలో మొత్తం విద్య వ్యాపారంగా మారిన విధానాన్ని, ప్రైవేట్ యాజమాన్యాలు చదువు పేరుతో చేసే దోపిడి విధానాన్ని, విద్యార్థుల పై ఒత్తిడిని వివరించారు. విద్యార్థుల జీవితాలు చేదుపాటలై వాళ్ళ జీవితాలనుండి ఆటలు, పాటలు, సృజనాత్మకత, తల్లిదండ్రుల ప్రేమ మొదలైనవన్నీ దూరమైపోయి కేవలం యాంత్రికమైన చదువు మాత్రం మిగిలింది. నేటికి ఈ దుస్థితిని కార్పొరేట్ విద్యావ్యవస్థలలో చూడవచ్చు. ఎంసెట్ కోసం పిల్లలను సంసిద్ధం చేసే క్రమంలో తల్లిదండ్రులు తమ

పిల్లల అభిరుచులు ఆశక్తులతో సంబంధం లేకుండా ఆ చదువుల వెనుకాల పరుగులు తీయిస్తున్నారు. ఆటపాటల్లో ఆత్మీయ మానవ సంబంధాలలో మునిగి పోవాల్సిన విద్యార్థులను చదువు పేరుతో మనసు, శరీరాలు గాయమయ్యేలా చేపల్ని తోమినట్టు తోముతారు. ఈ భయంకరయాతనలో తల్లిదండ్రులు, టీచర్లు అందరూ వారిని ఒత్తిడికి గురిచేస్తారు. తోటి విద్యార్థులతో పోటీతప్ప స్నేహం బలపడదు ఎటునుంచి చిరునవ్వు, చేయూత లేక ఒంటరితనంతో పరాయీకరణకు గురై ఏ చదువు చదువుతున్నారో దాన్నే ద్వేషించే స్థితికి చేరువై విపరీతమైన మానసిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. సున్నితపు స్వభావం గల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పిల్లలకు ఏం కావాలో? వాళ్ళ భవిష్యత్ ఏమిటో? వారికి ఎటువంటి సబ్జెక్టు పై ఆసక్తి ఉందో? వారి బుద్ధి పరిపక్వత, ఆలోచన ధోరణి ఎలా ఉన్నాయో? నేటి విద్యావ్యవస్థ ఏ విధంగా వుందో ఇవేవీ గమనించని తల్లిదండ్రులు పిల్లలపై ఆనాలోచితంగా ప్రవర్తించటం కూడా ఒక విధంగా అమానుషమే. ఈ చేదుపాట నవలలో కేశవరావు, శారదల కుమారుడు అరుణ్ ను ప్రతీకగా తీసుకొని యావత్ విద్యార్థి లోకాన్ని గురించి, విద్యార్థులపై ప్రేమతో విద్యావిధానం పై బాధ్యతతో రాసిన నవల ఈ చేదుపాట.

'తొలి అడుగులు' నవలలో కూడా విద్యా వ్యాపారికరణకు లోనయి జీవిత వాస్తవికతకు ఎంత దూరమైందో చెప్పటం రచయిత ముఖ్య ఉద్ధేశ్యమైన ఒకప్పటి పల్లెటూళ్లలోని మానవసంబంధాలలో గల ఆత్మీయత, అప్యాయతలు ఈ నవలలో కనిపిస్తాయి. శ్రీను పాత్రలో రచయిత తన గతాన్ని ఆవిష్కరింపచేస్తున్నట్టు స్పురిస్తుంది. ఈ నవల 1950,1960ల కాలం నాటి సామాజిక, సాంఘిక, రాజకీయ చరిత్రకు కూడా అద్దంపడుతుంది. చదువంటే పరీక్షలు కాదు బట్టీలు పట్టటం కాదు మార్కులు ర్యాంకులు కాదు ఒక ఆట పాట లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు చదువు తప్ప మరోలోకం లేకుండా వుండటం కాదు "చదువంటే జీవించటం నేర్పాలి జీవితాన్ని ప్రేమించటం నేర్పాలి బతుకును భారం కాకుండా బతకటమేలాగో నేర్పాలి" **(తొలి అడుగులు. పుట:15)** అని కూడా బోధిస్తుంది, విడమరుస్తుంది, ముందుకు నడిపిస్తుంది ఈ నవల. నేటికీ పీయూష్ వంటి పిల్లలు చదువులు చదవలేక తలిదండ్రుల ఒత్తిడి తట్టుకోలేక కష్టం అంటే తెలియకుండా బతికి చివరకు

చదువుల ఒత్తిడితో ప్రాణాలు తీసుకుంటున్నారు. రచయిత తన కాలంనాటి విద్యావ్యవస్థను గుర్తుచేసుకుంటాడు. 'తన తరం ఎలా పెరిగింది? అందరిసంగతి ఎందుకు? తనేలా పెరిగాడు నవ్వుతూ, తూళ్ళుతు, ఆడుతూ, పాడుతూ, ఏడుస్తూ, దెబ్బలుతింటూ, పడుతూ, లేస్తూ ఏట్లా బడికెళ్ళాడు ఎలా చదివాడు! తిండికి మొహంవాచి బడికేల్లే దాకా పనిచేసి మైళ్ళు నడిచి బడికివెళ్ళి బడివదలగానే సావాసగాళ్ళతో ఆడి మళ్ళీ పనిచేసి దీపంబుడ్డి ముందు నిద్రకు తూలుతూ ఏం చదివాడో తనకిప్పుడు గుర్తులేదు. నెల పరీక్షల్లో, ఆర్నెల్ల పరీక్షలలో తప్పేవాడు 'పోనిలేరా దిగులుపడమాకు ఈ సారి పాసవుతావులే అనే వాడు తండ్రి ఈ యాభై ఏళ్ళలో తండ్రులెంత మారారు? పిల్లలెంత మారారు? చదువులెంత మారాయి?. పీయూష్ లా ఎందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎందుకీ మార్పు? ఎవరు తెచ్చారు ? డబ్బా ? స్కూళ్ళా ? విద్యావిధానమా ? అభివృద్ధి గురించి తప్పుడు అభిప్రాయాలా?' **(తొలి అడుగులు. పుట:24)** అంటూ సామాజిక పరిస్థితులను, విద్యావ్యవస్థను గురించి ప్రశ్నిస్తుంది, ఆలోచింపచేస్తుంది ఈ నవల.

విద్యార్థుల సామాజిక నేపథ్యం కూడా వారి చదువులను నిర్ణయిస్తుంది అని చెప్పటానికి సొరాజ్జెం నవలలోని దళిత విద్యార్ధులను, చేదుపాటలోని సురేందర్ అనే గిరిజన యువకుని వలన తెలుస్తుంది. ఆలాగే చేదుపాటలో రిజర్వేషన్ల అవశ్యకతను, ఆడపిల్లల చదువులను గురించి కూడా చేదుపాట వివరిస్తుంది. దేశం అభివృద్ధి చెందటానికి అవసరమైన మానవ వనరులు మన వద్ద ఉన్నాయి. నైపుణ్యంగల మానవశక్తి రేపటిసమాజానికి సంపదగా వుంటుంది అటువంటి సంపదను సృష్టించుకునేందుకు కుటుంబం, పాఠశాల, సమాజం సమన్వయంతో పని చేయాల్సిన అవసరం వుందని తన రచనల ద్వారా వివరించాడు. నూతనంగా విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు దేశ అభివృద్ధికి భాగస్వామి కావాలి. దారిద్ర్య నిర్మూలనకు, సమాజ అభివృద్ధిలో విశ్వవిద్యాలయాలు, విద్యా వ్యవస్థలు తోడ్పడితే ప్రజలు వాటిని తమవిగా భావిస్తారు లేకుంటే అవి ఆధునిక కూలీలకు అంటే నిరుద్యోగులకు అడ్డాలుగా మారుతాయని ఒక సామాజిక బాధ్యత కలిగిన రచయితగా అక్కినేని కుటుంబరావు తన ఆవేదనను వ్యక్త పరుస్తాడు.

## 3. 6 కార్మిక వ్యవస్థ సమస్యలు

తెలుగు సాహిత్యంలో కార్మికసమస్యలపై రచనలు చాలా అరుదుగానే వచ్చాయి. కుటుంబరావు కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించాడు కాబట్టి ఈ రచనా ఆయన అనుభవం నుండి వచ్చినదే. ఈ నవలలో కార్మికుల జీవితాలు, వారి జీవన విధానం యూనియన్ ల పోరాటాలు, ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు భద్రత లేకపోవటం, కార్మిక హక్కులను కాలరాస్తూ లాభాలను పెంచుకోవటానికి పెట్టుబెడిదారీ వర్గం ప్రయత్నిస్తుంటే దానికి ప్రభుత్వాలు సహకారం అందించటం, కార్మిక నాయకులను తమ చేతుల్లోకి తీసుకొని వారి ద్వారా తమ ప్రయోజనాలను ఎలా పొందుతున్నారో కుటుంబరావు కార్మికగీతం రచనలో చూడవచ్చు. పురుష కార్మికులతో పోల్చుకున్నప్పుడు మహిళా కార్మికులు దయానియమైన పరిస్థితులలో తక్కువ వేతనాలకు పనిచేస్తుంటారు. నిజానికి వ్యవసాయరంగం మొదలుకొని పరిశ్రమలు, స్వయంఉపాధి, అసంఘటిత రంగాల వరకు వారి సేవలు అవసరంలేని రంగంలేదు భద్రతలేని, సెలవులులేని, అనారోగ్యకరమైన, కార్మికచట్టాలులేని పరిస్థితులలో కూడా వారి కుటుంబాల కోసం పనిచేస్తున్నారన్నది వాస్తవమైన విషయం. కార్మికగీతంలో వేంకటేశ్వరరావు పాత్రను అద్భుతంగా చిత్రించారు రచయిత. ఏ సమస్య వచ్చినా ఒక్కరూ వెళ్ళటం వలనా పరిష్కారం కాదని సంఘటితశక్తిగా వెళ్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని చెబుతూ ప్రతి కార్మికుడు చైతన్యాన్ని కలిగి వుండాలనే విషయాన్ని తోటి కార్మికులకు బోధిస్తాడు. అందుకే కార్మికులంతా గౌరవపరమైన, భద్రతపరమైన జీవితం కోసం, చట్టపరంగా వారికి దక్కవలసిన శ్రమవిలువలకోసం పోరాట మార్గాలను ఎంచుకున్న కార్మికుల జీవితాన్ని, స్వభావాన్ని, వారి బ్రతుకులని ఫ్యాక్టరీలో ప్రతీకార్మికుడు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు సంపదను సృష్టించేది తామైతే ఆ సంపదను అనుభవించే వర్గం వేరొకటి వుందని వేంకటేశ్వరరావు గ్రహించి ఆ కార్మికులను చైతన్యవంతులుగా, శక్తివంతులుగా తమ హక్కులకోసం పోరాడటానికి సంసిద్ధం చేసిన విధానాన్ని రచయిత చిత్రీకరించారు. కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా చట్టాలు చేస్తే వారి బ్రతుకులు బాగుపడటంతో పాటు దేశం కూడా పురోగమిస్తుందని

రచయిత అంతర్లీన సందేశం కూడా ఈ నవలలో కనిపిస్తుంది. కార్మికగీతం నవల ముగింపులోకూడా రచయిత కార్మిక ఐక్యతను చాటేలా యాజమాన్యాలను హెచ్చరిస్తూ 'హంసే జో ఠకరాయేగా వో మిట్టిమే మిల్జాయెగా' **(కార్మికగీతం. పుట:282)** అంటూ సాగే వారి ప్రతిఘటన చైతన్యాన్ని భవిష్యత్తులో ఆశాజనకంగా సాగే వారి ఆలోచనలను వివరిస్తూ ఈ నవలను ముగిస్తాడు.

పనివాడితనం కథల సంపుటి లోని వాయిదా, కీర్తిశేషుడు  అనే కథలలో కూడా కార్మికుల పేదరికాన్ని, యాజమాన్యాల దాష్టీకాన్ని వివరించారు. యాజమాన్యాల నిర్లక్ష్యం వలన కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న విధానాన్ని ఈ కథలలో చూడవచ్చు. కారల్ మార్క్స్ 'నేర్పు గల చేతులకు చతురమైన బుద్దులకు మధ్యగల వైషమ్యమే మానవజాతి వ్యథాకలిత బాధాభరిత జీవితానికి మూలకారణం'  అన్న వాక్యాలు కార్మికవీరుల జీవితాలకు సరిగ్గా సరిపోతాయి. కుటుంబరావు గారు బాలకార్మిక వ్యవస్థ గురించి 'భద్రంకొడుకో' పేరుతో నవలగా రాసి తరువాత సినిమాగా మలిచారు. పారిజాత పువ్వు లాంటి నవ్వుల్ని విరజిమ్ముకుంటూ గడపాల్సిన బాల్యం ఓదార్చే ఒడిలేక లాలించే చేతుల్లేకా, ప్రేమించే హృదయం లేక తల్లడిల్లిపోతూ అడుగడుగున అవమానాలు ఎదుర్కొంటూ అర్థాంతరంగా ముగిసిపోతున్న వారి జీవితాలను గురించి కూడా చాలా హృద్యంగా వివరించారు.

## 3.7 పెట్టుబడిదారీ వ్యవస్థ

మానవజాతి మహాప్రస్థానంలో మరోప్రపంచ నిర్మాణం సాగించే మహత్తర చోదకశక్తి కార్మికవర్గం. స్వాతంత్ర ఆనంతరం భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థ క్షీణిస్తూ పెట్టుబడిదారి వ్యవస్థ ఏర్పడసాగింది. భూస్వామ్యవ్యవస్థ నాటి కాలంలో ఉత్పత్తికి భూమి ఒక్కటే ఆధారంగా ఉండేది. కాల క్రమంలో వేగంగా మారుతున్న సమాజంలో పట్టణాలు పెరగటంతో వ్యాపారం పెరగసాగింది. దీనితో పట్టణాలు పరిశ్రమల ద్వారా, పల్లెటూళ్ళు వ్యవసాయం ద్వారా ఉత్పత్తిని ప్రారంభించాయి. భూస్వాములు పెట్టుబడిదారులుగా మారారు. ఈ పెట్టుబడిదారుల చేతులలో ఉత్పత్తి సాధనాలు, యంత్రాలు, ముడివస్తువులు వుంటాయి. పెట్టుబడిదారుడు  తమకు గల ఆర్థికశక్తితో శ్రామికశక్తిని కొని ఉత్పత్తిని ప్రారంభిస్తాడు. దీనితో సంపద వేగంగా పేరిగి పెట్టుబడిదారి సమాజాలు ప్రభుత్వాలను

శాసించేస్థాయికి చేరుకున్నాయి. ఇక్కడ ఉత్పత్తి సామాజికం అవుతుంటే అధికారం, అనుభవం వ్యక్తిగతమౌతుంది. పెట్టుబడిదారి విధానంలో వేలమంది శ్రామికులు కలిసి ఒక పరిశ్రమలో ఒక వస్తువును ఉత్పత్తి చేస్తుంటే ఆ ఉత్పత్తిని సృష్టించినవారు కాక ఉత్పత్తి సాధనాల పై పెత్తనం గలవారు లాభాలను ఆర్జిస్తున్న విధానాన్ని మనం కార్మికగీతం నవలలో చూడవచ్చు.

ఈ నవల అంతా కార్మికుల జీవితాలను పరిచినట్లు కనిపిస్తుంది. దానికి తోడు తెలంగాణ మాండలికం, సంభాషణలు ఈ నవలకు జీవంపోశాయని చెప్పవచ్చు. కార్మికులలో గల అజ్ఞానం, అమాయకత్వం ముందుకుపోలేని వెనకబాటుతనం, మోహనరావు లాంటి నిజాయితీ పరులు, అమిరుద్దీన్ లాంటి అవకాశవాదులైన కార్మికనాయకులను చాలా చక్కగా చూపించారు. పెట్టుబడిదారి వర్గం, రాజకీయనాయకుల రాజీ ఫలితంగా ఆవిర్భవించిన ట్రేడ్ యూనియన్ల నాయకత్వం కార్మికవర్గం ఐక్యం కాకుండ నిరోదిస్తుంది. సామాజిక జీవన ప్రవర్తనకు సంబంధించిన మంచి చెడులను ఎవరికి వారే తన జీవితకాలంలో ఏప్పుడొక్కప్పుడు అనుభవించాలి అనే సామాజిక స్పృహ అక్కినేని కుటుంబరావు రచనలలో కనిపిస్తుంది. దీనికి వుదాహరణగా పనివాడితనం కథలసంపుటి లోని కీర్తిశేషుడు కథలో చూడవచ్చు.

## 3.8 ప్రపంచీకరణ

గ్లోబలైజేషన్ అనే పదాన్ని తెలుగులో ప్రపంచీకరణగా పిలుస్తున్నాం. ఈ ప్రపంచీకరణ ప్రభావం అన్నీ దేశాలపై బలంగా వుంది. స్వేచ్ఛ వ్యాపారం పేరుతో ఆంక్షలను సడలిస్తూ మార్కెట్ల మధ్య పోటీ పెట్టి ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చే ప్రక్రియగా అలాగే వర్తమాన విధ్వంసంగా దీనిని అవగాహన చేసుకోవచ్చు. ఈ ప్రపంచీకరణ ప్రభావం సమాజంలోని సమస్త జీవనరంగాలపై వుంది. కళ్ళముందే జరిగిన పరిణామాలు, అదృశ్యమైపోతున్న పల్లెలు, బహుళఅంతస్తుల మేడలుగా లేస్తున్న పంటపొలాలు, ధ్వంశమైపోతున్న చేతివృత్తులు, మూతబడుతున్న ప్రభుత్వరంగ సంస్థలు, వీధీనబడుతున్న కార్మికజీవితాలు, దీనసరి కూలీలుగా మారి నగరబాటపడుతున్న రైతులు. పట్టణాల

నుండి పల్లెల వరకు ప్రతిదీ వ్యాపారమైపోయి వ్యాపారాత్మక దృష్టితో చూడటం వలన కుటుంబాలు కూడా సంక్షోబంలో పడుతున్నాయి. మానవ సంబంధాలన్ని ఆర్థికసంబంధాలుగా రూపాంతరం చెందాయి. 'దేశమంటే మట్టికాదోయి దేశమంటే మనుషులోయి' అన్న గురజాడ వాఖ్యలకు దేశమంటే మట్టికాదు మనిషికాదు దేశమంటే మార్కెట్ వ్యవస్థ అనేలా వుంది నేటి జీవనవిధానం. ఈ సకల మానవ సంబంధాలను, సమస్త మానవవిలువలను శాసిస్తున్న సామ్రాజ్యవాద విస్తరణకు ముద్దు పేరే ప్రపంచీకరణ. అభివృద్ధి చెందిన దేశాల వస్తువులు, ఆలోచనవిధానం, విష సంస్కృతి పెదదేశాల పై విరుచుకుపడటానికి మార్గాన్ని సుగమం చేసినా ప్రక్రియ ప్రపంచీకరణగా చెప్పవచ్చు.

ఈ ప్రపంచీకరణ ప్రభావం వలన సంక్షేమ భావనలకు కాలం చెల్లింది. ప్రపంచీకరణ ప్రభావం విద్యా వైద్యం, సంక్షేమ విధానాలపై తీవ్ర ప్రభావాన్ని చూపించటమే కాకుండా మార్కెట్ రంగాలతోపాటు అనేక సామాజిక జీవనరంగాలకు విస్తరించింది. ఇక్కడ ఆర్థికపరంగా, సమాజపరంగా పురుషులకంటే స్త్రీలపై ప్రపంచీకరణ ప్రభావం చాలా ఎక్కువగా వుంది. ప్రపంచీకరణ మన స్వతంత్రతను, స్వేచ్చనూ, వ్యక్తిత్వాన్ని, సంస్కారాన్ని క్రమక్రమంగా హరించి వేస్తుంది అనటంలో సందేహం లేదు.

తెలుగుసాహిత్యంలో ఈ ప్రపంచీకరణ మీద అనేక రచనలు వచ్చాయి. కవులు, రచయితలు కూడా దీనికి వ్యతిరేకంగా రచనలు చేశారు. కుటుంబరావు రచనలలో కూడా ఈ ప్రపంచీకరణ ప్రభావం సమాజం పై గల విధానాన్ని చూడవచ్చు. 'కార్మికగీతం' నవలలో పెట్టుబడిదారి సమాజం కార్మికుల శ్రమను దోచుకుంటున్న విధానాన్ని, 'చేదుపాట'లో విద్యా వ్యాపారికరణకు గురై ప్రభుత్వాలు అనుసరించే విధానాల వలన విద్యా మార్కెట్ వస్తువుగా మారినా విధానాన్ని చూడవచ్చు. ఉన్నత సామాజిక లక్ష్య సాధనకోసం విద్యను ప్రజలకు అందించవలసి ఉండగా దీనిపై చేసే వ్యయాన్ని ఖర్చుగా భావించటంతో ప్రైవేటికరణ చేయటం వలన మార్కెట్లో విద్యా వ్యాపారవస్తువుగా మారింది. విద్యారంగం కార్పొరేట్ మయమై గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య శక్తులు, పట్టణ ప్రాంతాలలో పెట్టుబడిదారి వర్గాలు చేజిక్కించుకోవటం వలన విద్యా పేదలకు, సామాజికంగా వెనుకబడ్డ బలహీన వర్గాలకు అందని ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. 'తొలి అడుగులు' నవలలో

కూడా మారిన విద్యవిధానాన్ని రచయిత వివరించారు. ఆర్థికఅసమానతలకు తోడు భాష కూడా అసమానతలనూ సృష్టిస్తుందన్న వాస్తవాన్ని, ప్రపంచీకరణలో భాగంగా ప్రపంచ అధిపత్యానికి భాషను కూడా బలమైన సాధనంగా వాడుతున్న విధానాన్ని ఈ నేపధ్యంలో చూడవచ్చు. 'కొల్లేటి జాడలు' నవలలో కార్పొరేట్ వ్యవస్థ ప్రపంచీకరణలో భాగంగా ప్రకృతిలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్న తీరును, వ్యసాయరంగంలో కార్పొరేట్ కంపెనీల మందుల వలన అధిక రసాయనాలు, నీటికాలుష్యం, వాతావరణ కాలుష్యాన్ని తద్వారా ప్రకృతిలోని వైవిధ్యం నాశనం అవుతున్న విధానాన్ని చూడవచ్చు. ఈ ప్రపంచీకరణ విధానం స్త్రీలపై చూపే ప్రభావాన్ని 'అమ్మ, అథోజగత్ సహోదరి, పనివాడితనం కథలసంపుటిలో గమనించవచ్చు. 'పనివాడితనం' కథలో కులవృత్తుల గురించి వివరిస్తూ శిల్పవిద్యలో తరాల నుండి అనుభవం వున్న ఆ విద్య బతకటానికి పనికి రాదని భావించే కథ ఇది. "నువు బంగారం సృష్టించు. అమ్ముకోవటం తెలియకపోతే అది మట్టితో సమానం సృష్టించే వాడికి అమ్ముకోవటం రాదు. అందుకే సృజన ఎంత గొప్పదో అంత పెదది." **(పనివాడితనం. పుట:138)** అంటాడు తిరుమలాచారి. అతను చెప్పిన పనివాడితనం అమ్మగలిగిన వాళ్ళది. ఈ కాలంలో పనివాడితనమంటే అదే. అదే అసలైన పనివాడితనం అంటూన్న తిరుమలచారితో వెంకటాచారి 'నువు మాట్లాడేది నిజమేనేమో కానీ సృష్టించే చేతులే లేకపోతే ఏం అమ్ముకొని పనివాడితనం చూపిస్తారు వీళ్ళంతా' అంటాడు దీనితో "సంపాదన లేదని నువు శిల్పాన్ని సృష్టించటం మానుకున్నావా? గిట్టుబాటు ధర లేదని ఏ రైతన్నా సాగుచేయటం, పండించటం మానుకున్నాడ ఎప్పుడైనా ? కొడుకులు చూడటంలేదని ఏడవటమే కానీ కొడుకుల్ని కనటం మానుకుందా ఏ తల్లయినా ? సృజన కోసం పుట్టిన వాళ్ళు సృష్టిస్తువుంటే సంపాదన కోసం పుట్టినవాళ్ళు సంపాదిస్తుంటారు" **(పనివాడితనం. పుట:139)** అంటూ నిజమైన పెట్టుబడిదారీ వ్యవస్థను, ప్రపంచీకరణ పల్లెలపై చూపిన ప్రభావాన్ని ఈ పనివాడితనం కథలలో రచయితా వివరించారు.

అక్కినేని కుటుంబరావు తన రచనలలో సమకాలీన సమాజంలోని సామాన్యుల జీవితాలను చిత్రించారు. వీరి రచనలలో సామాజిక స్పృహ కనిపిస్తుంది. సామాజిక స్పృహ అంటే సమాజంలోని ఒక అంశంపై ప్రజల్లో వున్న అవగాహనను తట్టిలేపడం, కొత్త అంశాల గురించి తెలియజేయడం,

ప్రజలను సామాజిక సమస్యలపై చైతన్య పర్చటం అని చేప్పవచ్చు. ఆయన రచనలలోని నవలలు, కథలలో ఒకొక్క రచనది ఒకొక్కతీరు కొన్ని బలమైన భాషతో, మరికొన్ని గొప్ప కథాంశంతో, ఇంకొన్ని కథలు చక్కని మాండలికంతో వ్యంగ్యాన్ని అందిపుచ్చుకొన్ని వున్నాయి. జీవితానికి మించిన తాత్వికత ఇంకొకటి వుండకపోవచ్చు అందుకే ఈ రచనలలో ఆయన జీవితం, అనుభవం రెండు పెనవేసుకొని వున్నాయి. సమాజంలోని దుర్భర జీవితాలకు సాక్ష్యాలుగా ఈ నవలలు, కథలు వున్నాయి. సామాజిక జీవితంలోని ఏ సమస్యకైనా సరే హేతువాద దృక్పథంతో వాటి మూలాల్లోకి వెళ్ళి ఆ సమస్యలకు కారణాలను తన రచనల్లో నిజాయితీగా చిత్రించారు రచయిత.

నాల్గవ అధ్యాయం

# అక్కినేని కుటుంబరావు రచనలు – పాత్ర చిత్రణ

నవల, కథల వంటి రచనలలో రచయిత భావప్రకటనకు ప్రధాన ఆధారం పాత్రలే. కథ గమనానికి, భావ వ్యక్తీకరణకు పాత్రలే ప్రధాన సాధకాలు. రచయితలు సమాజంలో తమకు పరిచయమైన వ్యక్తుల్ని సంఘంలో తను చూసిన వ్యక్తుల్ని తమ రచనలలో పాత్రలకు ఆధారాలుగా గ్రహిస్తూ వారి గుణగణాల్ని యధాతథంగా గ్రహించి పాత్రచిత్రణ చెయ్యవచ్చు. కొన్నిసార్లు కల్పిత వ్యక్తుల్ని కూడా ప్రధాన పాత్రగా చిత్రించవచ్చు. రచయితకు గల పాత్రచిత్రణ పరిజ్ఞానం, యదార్ధ జీవితానుభవంతో పలురకాల పాత్రలను సృష్టిస్తాడు. సాధారణంగా రచయిత జీవితంలో ఎదురుపడిన వ్యక్తుల ఆధారంగా, అతని స్వభావంలోని వైశిష్ట్యాల ఆధారంగా ఇతివృత్తానికి అనుకూలమైనా పాత్రల సృష్టికి పూనుకుంటాడు. రచయిత శైలికూడా పాత్రోచితమై వాటి స్వభావాలను అనుసరించి ఉంటుంది. పాత్రల వలన పాఠకులకు కలిగే ప్రయోజనం ఏమిటి? అన్నప్పుడు పాఠకుల వ్యక్తిత్వానికి పాత్రలు మార్గనిర్దేశం చేస్తాయి అని చెప్పవచ్చు. రచయిత చిత్రించిన పాత్రల చిత్రణలోనే పాత్ర స్వభావం ప్రయోజనం, వైశిష్ట్యం, వైవిధ్యం ఇమిడి ఉంటాయి. నవల, కథలలో పాత్రల సంఖ్య పరిమితంగా వుండాలి అనే నిబంధన లేదూ కథ నిర్వహణకు అవసరమైన సంఖ్యలో పాత్రలను రచయిత ఎన్నుకుంటాడు. ప్రతి పాత్ర కూడా ఒక నిర్ధిష్టమైన ప్రయోజనాన్ని కలిగి వుండాలి. కథ కోసం మంచి పాత్రలను సృష్టించటంలోనే రచయిత ప్రతిభా దాగి వుంటుంది. పాత్రలకోసం పాత్రలను కాక కథ కోసం పాత్రలను సృష్టించటం వలన రచయిత ప్రతి పాత్రకు న్యాయం చేకూర్చగలుగుతాడు. పాత్రచిత్రణ స్వాభావికంగా ఉంటే అది మంచి రచనగా నిలుస్తుంది. స్వాభావికంగా అంటే రచయిత సందేశానికి, అతను చిత్రించిన సంఘటనలకి ఆ పాత్రలు అనువైనవిగా వుండాలి. పాత్ర చిత్రణలో మరో అంశం సంభావ్యత. పాఠకులకి ఫలానా పాత్ర అలా ప్రవర్తించి ఉండదు అనే భావం రాకుండా నేను అయితే అలాగే చేసేవాడిని అనే భావం

కలిగించేటట్లు చేయటమే సంభావ్యత. రచయిత సిద్ధాంత ప్రతిపాదనకు, సందేశవ్యాప్తికి అతని అధీనంలో ఉన్న సమగ్రమైన సాధనం పాత్ర మాత్రమే.

సమాజంలోని వ్యక్తులు కానీ, వ్యక్తి గాని అలాగే సాహిత్యంలోకి రారు. ఎందరిలోంచి ఎన్నో అంశాలను రచయిత గ్రహించి రచయిత పాత్రచిత్రణ చేస్తాడు. ఇదంతా వాస్తవంతో ముడిపడివున్న సృజన. " పాత్ర సృజన విషయంలో ఈ ముఖ్యాంశాన్ని మనస్సులో పెట్టుకొని రచయిత తన రచనలో పాత్రలను ఎట్లా ప్రవేశపెట్టాడు? ఆ పాత్రల ప్రవేశంలో రచయితే పూనుకొని వాటిని మనకు పరిచయం చేస్తున్నాడా? లేక సందర్భవశాత్తు నాటకీయంగా రచనలోకి పాత్రలు ప్రవేశించాయా? పాత్రలు స్వభావరిత్యా సాధారణమైన మనస్తత్వం కలిగి ఉన్నట్టివా? లేక క్లిష్ట స్వభావము, అసాధారణ స్వభావము కలిగినవా? పాత్ర తక్కిన పాత్రలమీద ప్రభావాన్ని వేసే ప్రయత్నంచేస్తూ జీవితం నుంచి తానేమీ నేర్చుకోకుండా, తానే తక్కిన అన్నీ పాత్రలకి ప్రచార ప్రభోధాలు చేసే లక్షణం కల్గిందా? లేక నవల ప్రారంభంలో ఉన్నట్లుగా కాక పాత్రకి నవలాంతంలో ఎంతోకొంత కలిగి మారుతుందా? పాత్రల స్వభావానికి అనుకూలంగా, అనుగుణంగా రచనను రచయిత తీర్చాడా? లేక విచిత్ర పరిస్థితులను సృష్టించి పాత్రలు తమ స్వభావానికి వ్యతిరేకంగాను, అనుచితంగానూ ప్రవర్తింప చేశాడా? పాత్రల ముగింపు, నిష్క్రమణ, మరణం మొదలైనవి కథావసరం కొద్ది జరిగాయా?" **(నవల-నవలా విమర్శకులు- ముదిగొండ వీరభద్రయ్య, పుట:15)** ఇట్లాంటివి ఎన్నో విషయాలు పాత్రలను గురించి ఆలోచించేటప్పుడు ప్రస్తావనకి వస్తాయి.

సాధరణంగా నవలల్లోనూ, కథలలోనూ ముఖ్య పాత్ర మొదటి అధ్యాయంలోనే ప్రవేశిస్తాడు. ముఖ్యపాత్ర కాకుండా వేరే పాత్రల్ని కూడా ప్రవేశపెట్టవచ్చు. పాత్ర ప్రవేశాన్ని గురించి David Diaches ఇట్లా అంటాడు. "Should the personalities of characters in fiction emerge from a chronological account of a group of events, or is it the duty of the novelist to take time off, as it were, in order to give a rounded description of the characters at the point when they are introduced into

the story? Novelists have employed either of these two methods and some have employed both at once". **(The Novel and The Modern World. P. 12)**

సంఘటన  నేపథ్యంలోంచి పాత్రను ప్రవేశపెట్టడం, పాత్ర ప్రవేశం తరువాతనే సంఘటన సృష్టి జరపటం. ఎటు తిరిగి వచన సాహిత్యానికి పాత్ర, సంఘటన అన్నవి రెండు ఆధార స్తంభాలు. రచయిత పాత్రల్ని వర్ణనాత్మకంగా, సజీవంగా చిత్రించ గల సమర్థుడైతే అవి పాఠకుల హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. తెలుగు సాహిత్యంలో చూసినట్లైతే గురజాడ వారి కన్యాశుల్కంలో– గిరీశం, గోపిచంద్ అసమర్థుని జీవయాత్రలో  – సీతారామ రావు, బుచ్చిబాబు(శివరాజు వెంకట సుబ్బారావు)  చివరకుమిగిలేదిలో – దయానిది, విశ్వనాథ సత్యనారాయణ గారి వెయ్యిపడగలలోని పసరిక వంటి మొదలైన పాత్రలు. సాహిత్యంలో చెప్పుకో దగినవి.

అక్కినేని కుటుంబరావు రచనలలోని పాత్రలను పరిశీలిస్తే ఓ ప్రత్యేకత కనిపిస్తుంది. ఆయన జీవించిన పరిసరాలను వాటితో అనుసంధానమైన సమాజాన్ని ఆ సమాజంలోని మనుషుల ప్రవర్తనలను నిశితంగా పరిశలించి తన రచనలలో పాత్రలుగా ప్రవేశపెట్టారు. అందువల్ల ఆయన సృష్టించిన పాత్రలు ఎక్కువగా సామాజిక పరిస్థితులకు, వాస్తవిక సమాజానికి చాలా దగ్గరగా వుంటాయి. ముఖ్యంగా కుటుంబరావు గారి రచనలలో వాస్తవికత ఆయన రచనలలోని పాత్రలలో నిలువెల్లా చోటుచేసుకోవటం గమనించవచ్చు. అక్కినేని కుటుంబరావు పది నవలలు, ఒక  కథల సంపుటిని రచించారు. వీటిలో గ్రామీణపరిసరాలలో నివసించే  బడుగువర్గాలకు సంబందించిన జీవనవిధానాలే ఇతివృత్తాలుకాగా సమాజంలోగల ప్రధానాంశాలైనా విద్యా, కార్మిక వ్యవస్థ, స్త్రీలు, బాలకార్మికులు, పర్యావరణం వంటి వివిధ అంశాలపై భిన్నమైన రచనలను చేశారు. ఆయన రచనలలోని పాత్రలను ఈ అధ్యాయంలో కూలంకషంగా చర్చిస్తాను.

పాత్రలను వారి వారి స్వభావాలను బట్టి పరిశోధకులు, సాహిత్యకారులు, విమర్శకులు, పాశ్చాత్యులు వివిధ రకాలుగా విభజించారు. అయితే నేను అక్కినేని కుటుంబరావు రచనలలోని పాత్రలను **ఐదు** రకాలుగా వర్గీకరిస్తున్నాను.

## 4.0 అక్కినేని కుటుంబరావు రచనలలో పాత్రలు

1. ప్రధాన పాత్రలు
2. ప్రతినాయక పాత్రలు
3. ఆదర్శ పాత్రలు
4. సందేశాత్మక పాత్రలు
5. సహాయక పాత్రలు

## 4.1 ప్రధాన పాత్రలు :

### 4.1.1 సొరాజ్జెం ( సొరాజ్జెం )

ఈ నవలలో ప్రధాన పాత్ర సొరాజ్జెం. స్వాతంత్రం రోజున ఎంకడు, పద్దాలుకు జన్మించి ఆ ఊరి పెద్ద బ్రహ్మంచే సొరాజ్జెంగా నామకరణం చేయబడిన దళిత బాలిక. ఈ నవలలో కథ అంతా  ఎంకడి కుటుంబం చుట్టూ తిరుగుతుంది. తిరుపతికి చెల్లెలు సొరాజ్జెం అంటే చాలా ఇష్టం. సొరాజ్జెం తన కులం వలన  బాల్యం నుండి బడిలోను, బయట సమాజంలో అనేక అవమానాలను ఎదుర్కొంటుంది. ఒకసారి తిరుపతి సోరాజ్జెంను బళ్ళో చేర్చటానికి తీసుకెళ్తే అన్నపూర్ణశాస్త్రి  పంతులు వెటకారంగా నవ్వి "ఏమీ కాలమొచ్చి పడిందిరా? మాల లమ్ జా హుదు హులక్కూడా చదువు కావాల్సొచ్చిందా? అందుకే హన్నారు కలికాలము అని పైగా ఆడముండకి చదువా? ఆడ ముండల్ని చదివిస్తే చేతికందుతారా? పో దీనికి చదువేందుకురా తీసుకుపోయి ఎక్కడన్న పనిలో పెట్టు నాలుగు మెతుకులన్న దొరుకుతాయి" **(సొరాజ్జెం.పుట:73)** అని అవమానకరంగా మాట్లాడతాడు. తిరుపతి బ్రహ్మం గారి పేరు చెప్పే సరికి తను తప్పించుకొని సోమయాజుల దగ్గరకు వెళ్ళమంటాడు. సొరాజ్జెం ఆ బళ్ళో చిత్రహింసలను భరిస్తుంది. పిల్లలను కసితో కొట్టే పంతుళ్ళు అందులోనూ మాల పిల్లలను మరింతకసితో కొట్టే పంతుళ్ళ వలన సొరాజ్జెం తొందరగానే బడి మానేస్తుంది.

భూస్వాముల దౌర్జన్యాల వలన తండ్రి ఎంకడు, అన్న తిరుపతిని కోల్పోయిన సౌరాజ్జెం దీనస్థితిలో తల్లి పద్దాలుకు అండగా వుంటూ రైతుల ఇళ్ళలో పని పిల్లగా చేరి వెట్టిచాకిరీ చేస్తుంది. ఇక ఆ కమ్మదొరల ఇళ్ళలో శ్రమదోపిడినే కాక లైంగిక దోపిడి కూడా ఉంటుందని గ్రహించి వ్యవసాయ కూలీగా మారిపోతుంది. చివరకు ఆ ఊరిలో కూలీ దొరకక సౌరాజ్జెం వలస వెళ్తుంది.

### 4.1.2 వేణు [ వేణుగానం ]

వేణుగానం నవలలో వేణు చదువుకున్న విద్యావంతురాలు. ఆమెకు తన జీవితమంతా కలిసి బ్రతకవలసిన వ్యక్తి గురించి కొన్ని స్పష్టమైన భావాలుంటాయి. ఎప్పుడైనా ఏ పుస్తకమో చదువుతూ చదువుతూ ఒక్కసారిగా ఆలోచనల్లోకి వెళ్ళిపోతుంది. తను చదివే పుస్తకాల్లో మంచి వ్యక్తిత్వంతో, సహృదయంతో, స్త్రీల పట్ల సానుభూతితో సమాన గౌరవ అభిమానాలు వ్యక్తంచేస్తూ ఒక్కరిద్దరు మంచి వ్యక్తులు కనబడుతుంటారు కానీ నిజ జీవితంలో నిజంగా వుంటారా అనుకుంటూ వుంటుంది. మనిషిని మనిషిగా అతని ప్రవర్తనని, అతని సంస్కారాన్ని, అతని విలువల్నిబట్టి చూడాలి కానీ అతనికున్న డబ్బునిబట్టో అతనికున్న డిగ్రీనిబట్టో కాదు అనుకునే సహజమైన మనస్తత్వం కలది. తనకు పరిచయమైన తన మిత్రులు, సహోద్యోగులను చాలామందిని కలిసిన వారి భిన్నమైన మనస్తత్వాల వలన చివరకు వేణు తనవంటి అభిప్రాయాలు కలిగివున్న వెంకటప్పయ్యను తన జీవితసహచరునిగా ఎన్నుకుంటుంది.

### 4.1.3 దుర్గా [ అథోజగత్ సహోదరి ]

ఈ నవల ప్రధానంగా దుర్గా పాత్ర చుట్టూ తిరుగుతుంటుంది. సౌరాజ్జెం నవలలోని సౌరాజ్జెం తరువాతికాలంలో దుర్గగా రూపాంతరం చెందుతుంది. భర్త అని నమ్మిన వాడి చేతనే తనకు తెలియకుండానే వ్యభిచారగృహాలకు అమ్మివేయబడుతుంది. దుర్గా మొదట్లో తనకు పని కల్పించిన వాళ్ళందరూ తన మంచికోరిన వాళ్ళేనని, పోలీసులంతా న్యాయం కోసం పోరాడుతారని, కోర్టులలో అన్యాయాలను శిక్షిస్తారని, పెద్ద మనుషుల్లా కనపడే వాళ్ళంతా బుద్ధిమంతులని, మంచి బట్టలు

వేసుకున్న వాళ్ళంతా మంచి మనసులతో వుంటారని భావించేది. తరువాత తరువాతకి సమాజపు, జీవితపు ఆటుపోటూలను చవిచూస్తుంది. ఆ వ్యభిచారకూపాలలో అనేక బాధలనుభరిస్తూ చివరకు సుఖవ్యాధులతో మరణిస్తుంది.

### 4.1.4 మోహన్ [ మోహనరాగం ]

ఈ నవల మోహన్ అనే యువకుడి భావజాలం చుట్టూ తిరుగుతుంటుంది. మోహన్ నిరుద్యోగ రాకాసి కోరలనుండి తప్పించుకోవటానికి ప్రభుత్వం అమలుచేసే 'మాతాశిశు సంక్షేమ విద్యా' అనే పథకంలో నెలకు రెండువందల జీతంతో చేరుతాడు. అక్కడి గ్రామాలలో గల దూర్భరమైన పరిస్థితులను వివరిస్తూ తన మిత్రుడు చంద్రానికి లేఖలు రాస్తుంటాడు. మోహన్ తన సహచర ఉద్యోగిని అయిన సుజాతను ప్రేమిస్తాడు. మొదట ఛాయా అనే యువతి మోహన్ ని ప్రేమించిన తరువాత అతని కులం వేరు కావటంతో అతనిని దూరం పెడుతుంది. సుజాత వాళ్ళ ఇంట్లో మోహన్ సుజాత ప్రేమ విషయం తెలిసి మోహన్ వేరే కులానికి చిందినవాడూ కావటంతో పెళ్ళికి నిరాకరించి సుజాతను ఇంట్లో బందిస్తారు. సుజాత ఇంట్లోనుండి తప్పించుకొని వచ్చి మోహన్ ను కలవటంతో మేనేజర్ పంకజవల్లి తనకు తెలిసిన, స్వాతంత్రం కోసం జైలుకు వెళ్ళి వచ్చిన వీరరాఘవయ్యను పెళ్లి పెద్దగా చేయటానికి అంగీకరించి సభను ఏర్పాటు చేస్తారు. ఆ సభలో అనేక అంశాలను చర్చిస్తారు. మోహన్ సుజాతల వివాహం జరుగుతుంది. మోహన్ తన మిత్రుడు చంద్రంకు లేఖరాస్తూ ఆ గ్రామాలలో గల ప్రజల బ్రతుకుచిత్రాలను వివరిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుతీరులో లోపాలను వివరిస్తాడు. అన్నిటికి మూలం ఆకలి ఈ గ్రామాల్లో ఉండే వాళ్ళ అన్నీ రోగాలకు కారణం మాల్ న్యూట్రిషన్. వారి ప్రాథమిక అవసరాలను తీర్చకుండా ఎన్ని పథకాలు వాళ్ళ దగ్గరకు తీసుకువెళ్ళిన వృధా. చంద్రం అందరికీ అన్నీ తెలుసు తెలిసే తలవంచుకు నడిచిపోతున్నాం మనం ఏం చేయలేమా? చేయవద్దా? అంటూ మోహన్ తన మిత్రుడు చంద్రానికి చివరి లేఖ రాస్తాడు.

### 4.1.5 సుజాత [ మోహనరాగం ]

సుజాత విద్యావంతురాలు, ఆదర్శభావాలు గల యువతి. మోహన్ పనిచేసే కౌన్సిల్లోనే టీచర్ గా పనిచేస్తు శిశువులున్న మాతలకు 'కమలకుతొలిచూలు' లాంటి పాఠాలు చెబుతుంటుంది. కౌన్సిల్

లో చేరిన మొదటి రోజుల్లో ఛాయా మోహన్ గురించి సుజాత దగ్గర ఎక్కువగా మాట్లాడేది తరువాత అతని కులం తెలిసాకేమో అతని గురించి మాట్లాడటం మానేస్తుంది. అసలీ కులాలపిచ్చి ఏమిటినీకు అన్న సుజాతతో ఆదర్శాలు చెప్పకూ అవి వినటానికి చెప్పటానికి బాగుంటాయి కానీ ఆచరణలో పనికి రావు అంటుంది ఛాయా. తరువాత మోహన్ ఆదర్శ భావాలు నచ్చి సుజాత అతన్ని ప్రేమిస్తుంది. తరువాత ఇంట్లో తెలిసి అనేక కష్టాలను ఎదుర్కొంటుంది. ఈ రోజుల్లో కూడా కులాంతర వివాహాలు ఇన్ని సమస్యలకు లోనవటం అంటే నిజంగా ఇది మన దౌర్భాగ్యం అంది సుజాత. వీరరాఘవయ్య కల్పిచుకొని అమ్మాయి మీరు అంటున్న ఈ రోజులు అంటే ఇంత అభ్యుదయమో సంస్కారమో సాధించిన రోజులు అని సమాజగతమైన అనేక అంశాలను చర్చిస్తారు. తరువాత సుజాత మోహన్ ను కులాంతర వివాహం చేసుకుంటుంది.

### 4.1.6 అరుణ్ [ చేదుపాట ]

కేశవరావు, శారదల కుమారుడు అరుణ్. ఈ పాత్ర ద్వారా ఎం.సెట్ రాసే విద్యార్థి లోకాన్ని గురించి రచయిత వివరించారు. ఈ చదువు గురించి జరుగుతున్నా నాటకంలో మానసిక ఆవేదనకు గురి అవుతాడు. అరుణ్ లాంటి విద్యార్థులు వాళ్ళ భవిష్యత్ ఏమిటో తెలియక, ఎం చదివితే ఎం లాభమో తెలియక అసలు చదవటం ఎందుకో తెలియక చదివాక ఎం చేయాలో తెలియక వుంటారు. ఎవరెవరో తమకి తెలియని వాళ్ళు తమకోసం పన్నిన ఉచ్చుల్లో చిక్కుకొని గిల గిల లాడే యువకులకు వారి భవిష్యత్తు గురించి భయం వారి నర నరాలలో నిండిపోయింది. అరుణ్ ఎం.సెట్ కు ప్రిపేర్ అయిన మంచిర్యాంక్ రాదు. చదువుపై ఆసక్తి లేని అరుణ్ తరువాత తేరుకొని తనకు ఇష్టమైన చదువు చదవటానికి సిద్దపడతాడు. రచయిత ఇందులో కార్పొరేట్ విద్యావ్యవస్థ విధానాన్ని, ఏం.సెట్ రాసే విద్యార్థి లోకాన్ని గురించి అరుణ్ పాత్రను ప్రతీకగా చేసి వివరించాడు.

### 4.1.7 శ్రీను [భద్రం కొడుకో ]

ఈ నవలలో ప్రధాన పాత్ర శ్రీను. శ్రీనుకి తల్లి చిన్నప్పుడే మరణిస్తుంది. తండ్రి తాగుడికి బానిసై మరణిస్తాడు. దానితో శ్రీను అతని నానమ్మ కోరిక మేరకు తన అక్క వారి దగ్గర హైదరాబాద్ కి వెళ్ళ వలసి వస్తుంది. అక్కడితో శ్రీనుకి జీవనపోరాటం మొదలవుతుంది. శ్రీను వారి బావ వెంకటేశం

శ్రీనుని ఒక టి కొట్టులో పనికి కుదురుస్తాడు. మెకానిక్ షాప్ లో పనిచేసే బాలకిషన్ తో శ్రీనుకి పరిచయం ఏర్పడి ఇద్దరు మంచి మిత్రులవుతారు. సెలవు రోజుల్లో ఇద్దరు కలిసి  హైదరాబాద్ ను చుట్టి వచ్చే వారు. తరువాత పని నచ్చక ఇద్దరు కలిసి వేరే ప్రాంతానికి వెళ్ళి వచ్చి పోయే రైళ్ళలో తిరుగుతుంటారు. అక్కడ వాళ్ళకు మల్లి అనే అమ్మాయితో స్నేహం ఏర్పడుతుంది. శ్రీను, యాదగిరి, మల్లి మంచి మిత్రులవుతారు. వీరు వచ్చి పోయే రైల్ లను ఎక్కుతూ ఆనందిస్తుంటారు. అక్కడే పిల్లలను అడుక్కునే వారిగా తయారు చేసే వారిని చూస్తారు. మల్లిని, మల్లిలాంటి ఆడపిల్లలను ముంబాయి నుండి వచ్చే వ్యక్తులకు రాజన్న అనే పిల్లలతో వ్యాపారం చేసే వ్యక్తి  అమ్మేస్తుంటారు. శ్రీను, యాదగిరి మల్లికోసం వెతుకుతారు కాని ప్రయోజనం వుండదు. ఆ వెతికే క్రమంలో శ్రీను తనలాంటి బాలకార్మికులను అనేకమందిని చూస్తాడు. భవిష్యత్తు మీద ఆశతో అలానే తనను ఆదరించే వారికోసం చూస్తూ వుంటాడు.

### 4.1.8 శారద [ అమ్మ ]

శారదకు పెళ్ళి సమయంలో కట్నం సమస్య వలన పెళ్ళి ఆగిపోతుంది. అప్పటినుండి ఉద్యోగరీత్యా శారద ఒంటరిగా జీవిస్తుంటుంది. శారద సహోద్యోగులు అయిన నిర్మల, పద్మలు నిజంగా నీ ఒంటరి జీవితమే బాగుంది అంటుంటారు కాని నిజానికి ఒంటరి జీవితంలో వున్న బాధ వాళ్ళకేం తెలుసు అనుకుంటుంది శారద. రోజు ఆఫీసు నుండి ఇంటికి ఒంటరిగా వెళ్తుంటే తలుపులు వెక్కిరిస్తున్నట్టు వుంటాయి. శారద హృదయం ఏదో తెలియని నీరాశతో నిండిపోతుంది. ఏంటి ఈ ఒంటరి జీవితం అనుకుంటుంది. శారద వారి ఆఫీసులో పని చేసే చంద్రశేఖరం మంచి వ్యక్తిత్వం గల మనిషి ఆలాంటి చంద్రశేఖరంతో వివాహంతో సంబంధం లేకుండా  తను తల్లి కావాలనుకుంటుంది అందుకు శారద చంద్రశేఖర్ ను అడుగుతుంది కాని అతను ఒప్పుకోడు. శారద అలా అడిగినందుకు ఫీల్ అవుతుంది. అక్కడినుండి ఉద్యోగరీత్యా బదిలీ పై వేరే ప్రదేశానికి వెళ్ళిపోతుంది. కొన్నాళ్ళకు శారద తేరుకొని తల్లిగా వుండటానికి నేనే పిల్లలను కనవలసిన అవసరం లేదు ఈ సమాజంలో తల్లి ప్రేమకు నోచుకోని చిన్నపిల్లలు ఎందరో వున్నారు వాళ్ళలో ఎవరికైనా నా ప్రేమను పంచుకోవచ్చు అని తెలుసుకోవటానికి ఇన్నాళ్ళు పట్టింది నాకు అనుకుంటుంది.

### 4.1.9 శ్రీనివాసరావు [ కొల్లేటి జాడలు ]

శ్రీనివాసరావు మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. పట్టణంలో స్థిరపడి కొన్నాళ్ళకు తను పుట్టి పెరిగిన పల్లెటూరిని చూడటానికి వస్తాడు. కాని కాలంతో పాటు మారుతున్న సమాజంలో వస్తున్న మార్పుల వలన పల్లెలు ధ్వంసమైపోతున్న విధానం అతనికి కనిపిస్తుంది. చిన్నప్పుడున్న కొల్లేటి సరస్సు ప్రపంచీకరణ వలన, అభివృద్ధి పేరుతో ధ్వంసమైన విధానంను చూసి తన కాలం నాటి బాల్యాన్ని, అక్కడి జీవన పరిస్థితులను ఒక్కసారిగా గుర్తుకుతెచ్చుకొని భావోద్వేగానికి లోనవుతాడు. కొల్లేటిలో కలేకాయలు తామరపప్పుతింటూ, పక్షులను, ప్రకృతిని, జీవరాశులను, జలరాశుల్ని ఆస్తులుగా అనుభవిస్తూ, గొడ్లను కాచుకుంటూ కష్టానికి, సుఖానికి తేడా ఏమిటో తెలియకుండా గడిచిన తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటాడు. నిజమైన వాస్తవిక పరిస్థితుల గురించి తన కాలంనాటి అనుబంధాలను కొల్లేటి సరస్సులో గడిచిన తన బాల్యపు అనుభూతులన్ని ఒక్కసారిగా అతని కళ్ళముందు కదులుతాయి. కొల్లేటి సరస్సు లాంటి అనేక సరస్సులను దేశంలో రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం ప్రకృతిని పాడుచేస్తున్న విధానాన్ని, పర్యావరణ కాలుష్యాన్ని గుర్తు చేస్తూ ఓటర్లమైయాం కాని బాధ్యత గల పౌరులం కాలేదు అనుకోని తన చిన్ననాటి జ్ఞాపకమైన కొల్లేరును తలుచుకొని తిరిగి వెళ్ళిపోతాడు.

### 4.1.10 శ్రీను [ తొలి అడుగులు ]

ఈ నవలలో శ్రీను పాత్రలో శ్రీనివాసరావు (రచయిత) తన ఆత్మగతాన్ని ఆవిష్కరింపచేస్తున్నట్టు కనిపిస్తుంది. కొల్లేటిజాడలలో శ్రీనివాసరావు చదువు పేరుతో చౌటపల్లికి ఎగుమతి చేయబడతాడు. తనకోసం తనకు ఇష్టమైన వారికోసం కష్టపడుతూ చదువు కుంటాడు కాని దానికెప్పుడూ శీను బాధపడలేదు. శీను పనిచేస్తూ చదివాడా? చదువుతూ పనిచేశాడా? అంటే రెండునూ. 'ఇష్టమైతే కష్టమనిపించదు మరి'. తొలిఅడుగులలో శీను తెలుసుకున్న జీవితసత్యాలు 'ఇష్టమైనవి పొందాలంటే కష్టపడాలి' శీనుకి తన తరం చదువు పేరుతో ఒత్తిడి లేకుండా ఎదిగిన క్రమం గుర్తుకువస్తుంది. మిత్రులతో కలిసి నవ్వుతూ, తుళ్ళుతూ, ఆడుతూ, పాడుతూ, ఏడుస్తూ దెబ్బలుతింటూ, పడుతూ, లేస్తూ సినిమాలు చూస్తూ ఎలా బడికెళ్ళాడు? అంటూ తన గతాన్ని తనే

గుర్తు చేసుకుంటాడు. తన కాలం నాటి విద్యావ్యవస్థకు ఇప్పటి విద్యావ్యవస్థకు మధ్య గల భేదాన్ని పోల్చుకొని ఈ యాభై ఏళ్ళల్లో ఎందుకీ మార్పు? ఎవరుతెచ్చారు? స్కూళ్ళా? విద్యా విధానమా? పీయూష్ లాంటి తనకు తెలియని ఎంతోమంది పిల్లలు చదువులు చదవలేక తల్లిదండ్రుల ఒత్తిడి తట్టుకోలేక చిన్నతనం నుండి అల్లారుముద్దుగా పెరిగి కష్టం అంటే తెలియకుండా బతికి ఒక చిన్న మార్కుకి, ఒక ర్యాంకుకి, ఒక తిట్టుకి, ఒక చెంపదెబ్బకి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. కొల్లేటిలో గొడ్లుమల్లెసుకునే తనకు అక్క వాళ్ళింట్లో వుండి చదువుకోవాలని తల్లిదండ్రులు ఒప్పించి చౌటపల్లి తెచ్చి బళ్ళోచేర్చిన రోజులు గుర్తొస్తాయి శ్రీనివాసరావుకి. తన జీవితపు తొలి అడుగుల స్మృతిలో నుండి అంతా తేలికగా బయటపడలేక పోతాడు. ఇవాళ ఇలా వున్నాడంటే జీవితాన్ని సమర్థవంతంగా నిర్మించుకోగలిగాడంటే బలమైన ఆ తొలిఅడుగుల పునాదే కదా కారణం అనుకుంటాడు. ఇప్పటి పిల్లలకు ఆ పునాది లేకుండా చేస్తున్నామా? అంటూ 'చదువంటే పుస్తకాల్లో పాఠాలు బట్టి పట్టటం కాదు చదువంటే జీవించటం నేర్పాలి, జీవితాన్ని ప్రేమించటం నేర్పాలి బతుకుని భారం కాకుండా తియ్యగా బతకటమెట్లాగో నేర్పాలి అనుకుంటాడు. తన జీవితంలోని ప్రతి అంశాన్ని ఈ పాత్ర మనకళ్ళకు కదుతుంది.

## పనివాడితనం (కథల సంపుటి)

### 4.1.11 రాధా [రాధారాణి చచ్చిపోయింది]

రాధా అందమైన యువతి. బాల్యాన్ని ఆనందభరితంగా గడిపిన స్త్రీలంతా వివాహం తరువాత పరిస్థితులకు అనుగుణంగా ఎలా మారిపోతారు అనేది రాధా పాత్రలో చూడవచ్చు. ఆడపిల్లలకు కట్నాలు ఇవ్వలేని తల్లిదండ్రులు ఎవరో తెలియని వ్యక్తులకు ఇచ్చి వివాహం చేస్తారు ఈ పెళ్లిలలో వుండే ఆచార సంప్రదాయాల సరిహద్దులు భార్యలో, భర్తలో నీచ భాగ్యస్వాములను భరించటాలు స్త్రీల సౌందర్య త్యాగాలు, పురుషుల వికృత ఆర్భాటాలు, అహంకారాలు కనిపిస్తాయి కాబట్టి వివాహం చేసుకోవద్దని రాధా మిత్రుడు ఆమెకు సందేశమిస్తాడు. కానీ రాధా పెళ్లి జరిగిపోతుంది. ఆమెను

చూడటానికి తన మిత్రుడు వస్తాడు. చూసి ఆమె చుట్టూ వున్న హీనమైన పరిస్థితులను అర్థం చేసుకుంటాడు. రాధామొహం మహావికృతంగా ఉంటుంది. అనాకారులైన స్త్రీలంతా ఆ మొహంలో తీష్టవేసినట్టు కనిపిస్తారు. అప్పుడున్న రాధానే నా అనిపించి తిరిగి వచ్చేస్తాడు. రాధా పాత్ర ద్వారా స్త్రీల వివాహ అనంతర జీవితాలలో, పరిస్థితులలో వచ్చే మార్పులను చూడవచ్చు.

### 4.1.12 సింహాద్రి [ నక్సలైట్లోస్తున్నారు జాగ్రత ]

సింహాద్రి పాలేరుగా పనిచేస్తుంటాడు. సింహాద్రి తండ్రులు, తాతలు, ముత్తాతలు కూడా పాలేర్లే. అలా చేస్తున్నందుకు వారికి దొరికేవి గుప్పెడు గింజలే. అతనికి తెలిసినదల్లా పగలంతా తన యజమాని వ్యవసాయ పనుల్ని చేస్తూ కష్టపడటమే. ఆ జ్ఞానమే, ఆ గుణమే అతనికి తన పూర్వులనుండి సంక్రమించింది. అర్ధరాత్రి శీతకాలపు చలిలో సింహాద్రి వాళ్ళ ఊరిని రక్షించటానికి వచ్చిన పోలీసుల దాష్టికానికి వీరి కుటుంబం బలవుతుంది. ఈ సింహాద్రి పాత్ర తరతరాల నుండి భూస్వాముల దగ్గర పాలేర్లుగా పనిచేస్తున్న అణగారిన వర్గాలకు, వారి జీవితాలకు ప్రతీకగా కనిపిస్తుంది.

### 4.1.13 చంద్రయ్య [ వాయిదా ]

ఈ కథలో చంద్రయ్య పాత్ర కార్మికవర్గానికి ప్రతీకగా నిలుస్తుంది. చంద్రయ్యతో సెక్రెటరీ ఓవర్ టైమ్ డ్యూటి చేయించటం వలన ఆ ఫ్యాక్టరీలో చంద్రయ్య ప్రమాదానికి గూరవుతాడు. ఆ యాజమాన్యాల శ్రమ దోపిడి విధానానికి అతని చెయ్యి దెబ్బతింటుంది. యాజమాన్యాలు ఆరోగ్యకరమైన, సురక్షితమైన పని వాతావరణాన్ని కలిపించటంలో విఫలమై ప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టకపోగా కార్మికులకు యాజమాన్యం ఎటువంటి సహాయాన్ని అందించదు. చంద్రయ్య ఆరోగ్యానికి ఎటువంటి భద్రత కల్పించదు. కార్మికుల శ్రమను పెట్టుబడిగా పెట్టి ఎదిగిన యాజమాన్యాలు వారికి సరైన సౌకర్యాలను కల్పించటంలో ఎలా విఫలమవుతున్నారో తెలియజేస్తూ వారి విధానాల ద్వారా కార్మికుల జీవితాలు ఎలా ప్రమాదాలకు గురవుతున్నాయో ఈ చంద్రయ్య పాత్ర ద్వారా ఈ కథలో రచయిత వివరించాడు. చంద్రయ్య వంటి కార్మిక వీరుల శ్రమలలోనుంచి

పుట్టిన సంపదను నిజానికి అనుభవిస్తున్న దోపిడి వర్గానికి మధ్య సంఘర్షణను మనం మార్క్సిస్ట్ దృక్పథంతో చూడవచ్చు.

### 4.1.14 మైసయ్య [ కీర్తిశేషుడు ]

మైసయ్య ఫ్యాక్టరీలో రోజుకూలీగా పనిచేస్తుంటాడు. వేసవికాలంలో ఒకనాడు మిట్టమధ్యాహ్నం తీవ్రమైన ఎండలో ఇనుపసామానులు లారీలోకి లోడు చేయవలసిందిగా ప్రొప్రయిటర్ సుబ్రమణ్యేశ్వరరావు చెబుతాడు. మిగతా కూలీలతో పాటు అస్థిపంజరం లాంటి అరవై ఏళ్ళ మైసయ్య కూడా పనులులేక ఇటువంటి బరువైన భద్రతలేని పనిని చేస్తుంటాడు. ఫ్యాక్టరీకైతే లేబర్ఆఫీసర్ ఉంటాడు. మరి వర్కర్లకు ఎవరుంటారు? ఆ ఎండ వెడికి తాళలేక మైసయ్య కుప్పకూలిపోతాడు. ఫ్యాక్టరీ లో ఇతర చోట్ల పనిచేసే వర్కర్లు ఇది తెలిసి మైసయ్యవైపు రాబోతున్న వర్కర్లను కసురుతు కేకలేస్తూ ప్రొప్రయిటర్ అరుస్తున్నాడు కాని మైసయ్య మాత్రం కళ్ళుతెరవలేదు అరవైఏళ్ళ మైసయ్య వడదెబ్బకు తట్టుకోలేక చనిపోతాడు.

### 4.1.15 సుబ్రమణ్యేశ్వరరావు [ కీర్తిశేషుడు ]

సుబ్రమణ్యేశ్వరరావు ఫ్యాక్టరీ ప్రొప్రయిటర్. అతనికి వారి వూళ్ళో రెండువందల ఎకరాలుండేవి. అందులో వందఎకరాలు అమ్మేసి ఫ్యాక్టరీ పెడతాడు. ఇంకా వేరే ఫ్యాక్టరీలలో భాగాలు కూడా వుంటాయి. ఆ వూళ్ళో వీళ్ళది జమీందారికుటుంబం. సుబ్ర్యమణ్యేశ్వరరావు గుండేపోటుతో ఆసుపత్రిలో చేరుతాడూ ఆయనకు సేవలు చేయటానికి తన రెండో భార్య సామ్రాజ్యం కూడా పక్కనే వుంటుంది. ఈయనకి తన ఊళ్ళోను, పక్కఊళ్ళో బాకిలివ్వాల్సిన వాళ్ళు చాలామంది వుంటారు వాళ్ళా బాకీలు తీర్చక చాన్నాళ్ళయింది దీనితో ఈయన తరచుగా నిద్రలో బాకీల గురించి కలవరిస్తుంటారు. ఆసుపత్రిలో పక్కనే వున్న భార్య సామ్రాజ్యాన్ని నీళ్ళడుగుతాడు ఆమె ఇచ్చాక తాగేసి ఆ గ్లాసును నెలకెసికొట్టి దాన్ని అందుకోబోతున్న ఆమెను లాగి ఒంచి నాలుగ్గుద్దులు గుద్ది ఆయాసంతో మంచం మీదపడి అప్పుడు చచ్చిపోతాడు. సామ్రాజ్యాన్ని రోజుకు ఐదుసార్లన్న కొట్టకపోతే అతనికి ఆరోజు ఏదో పిచ్చెక్కినట్టుగా వుండేది. అలా అలవాటైపోయింది ఆమెను కొట్టడం. ఏమైనా అంటే వయసులో వున్న భార్యకి భయం, భక్తి వుండాలనేవాడు. మర్నాడు పత్రికల

నిండా ఆయన యువకుడిగా వున్నప్పటి ఫోటో తరువాత వివిధ రంగాలలో ఆయన చేసిన బహుముఖ సేవల గురించి ప్రముఖుల సానుభూతులను గురించి పత్రికలలో  కీర్తిశేషుడు శ్రీ మన రాష్టంలో పారిశ్రామిక రంగానికి ఎనలేని సేవ చేశారు అంటూ పత్రికలలో ప్రకటనలు వేస్తుంటారు.

## 4.1.16 లక్ష్మి [ మనిషోచ్చాడు ]

లక్ష్మికి చిన్నప్పుడే తల్లి మరణిస్తుంది. లక్ష్మి ఒకటోతరగతి వరకు చదువుకుంది లక్ష్మి తండ్రి వీరడు అంతలో కొన్ని మేకలను కొంటాడు. "చదువు కుడేడతందంటే? మేకల్ని  మేపు" **(పనివాడితనం పుట:56)** అని అంటాడు లక్ష్మిని. లక్ష్మికి కూడా చదువు కూడెట్టదనే నమ్మకం కుదిరి మేకల్ని మేపటానికి వెళ్తుంది. ఆ మేకలలో లక్ష్మికి ఒక పిల్ల మేక అంటే చాలా ఇష్టం ఎందుకంటే లక్ష్మికి లాగే ఆ పిల్లమేకకి కూడా పుట్టగానే తల్లి చచ్చిపోతుంది. తల్లి లేని పిల్లమేక అంటే తల్లి లేని ఈ పిల్లకి ఎంతో అభిమానం. ఆ పిల్ల మేకకూడ ఎప్పుడు లక్ష్మి చుట్టూ తిరుగుతుంటుంది. లక్ష్మి వున్న ఊరు దాటగానే అన్నీ కొండలు, తుప్పలు, చెట్లు, చెమలతో ఆ ప్రదేశమంత పచ్చగా అడవిలా వుంటుంది. అదే కొండమీద దూరంగా వున్న పల్లెల నుండి మేకలను గొర్రెలను మేపటానికి వచ్చేవారు. వాళ్ళలో ఒకడు రాము ఇతనికి  వచ్చినవన్ని బూతుపాటలే. ఆడపిల్ల కనిపిస్తే చాలు సినిమా గీతాలు అలపిస్తాడు. ఆ అడవిలో ఓ రోజు లక్ష్మి చిన్న మేకపిల్లని తోడేలు ఎత్తుకెళ్తుంది. రాము ఏడుస్తున్న లక్ష్మిని చూసి తోడేలు ఎటువెళ్ళింది చూపించమని తీసుకెళ్లి అత్యాచారం చేస్తాడు.

## 4.1.17 సీతాపతి [ తప్పు ]

మొదట్లో సీతాపతి కండలుతిరిగిన శరీరంతో ఆరోగ్యకరంగా, ఉత్సాహంగా, సంతోషంగా వుండే వాడు. సీతాపతి తండ్రి లక్ష్మీపతి చనిపోతూ కొడుక్కి డబ్బు, పొలం, ఇతర ఆస్తుల రూపేణా బాగానే ఇచ్చిపోయాడు. లక్షణమైన ఏ చెడు అలవాట్లు లేని సీతాపతికి మా అరుణ నిస్తామని ఒకరు, మా కరుణనిస్తామని మరొకరు మా సీత నిస్తామని మరొకరు ఇలా అమ్మాయిలను కన్నా తల్లిదండ్రులు సీతాపతి తల్లి దగ్గరికి తిరుగుతూ ఉండేవారు. పెళ్ళైన కొన్నాళ్ళకు సీతాపతి ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుక్కి తండ్రయ్యాడు. భార్య సీత పిల్లల సంబరంలో పడింది. ఆ తప్పుచేసిన పదిహేనేళ్ళ తరువాత సీతాపతికి కష్టాలు మొదలైనాయి. ఆడపిల్లలను కనిపెంచి పెళ్ళిలుచేయటంతో

సీతాపతి ఆస్థి అంతా హరించుకు పోతుంది. సీతాపతి చేసిన తప్పేంటంటే మొదటి తప్పు – ఆడపిల్లను కనటం, రెండోతప్పు–ఆ పిల్లకి ఘనంగా పెళ్లిచేయటం. ఈ రోజుల్లో ఇది ఏమైనా మామూలు తప్పా. అంటూ రచయిత సీతాపతి పాత్రను చాలా వ్యంగ్యంగా, ఆలోచనాత్మక ధోరణిలో సాహితిసమాజానికి పరిచయం చేశాడు.

### 4.1.18 బండీరడు [ ఈరడింట్లో పెళ్ళి ]

బండీరడు ఒక దళితుడు. తన అమ్మాయి పెళ్ళికొసం ఆ వూరి భూస్వామి జగన్నాథం దగ్గర అప్పుచేస్తాడు. అప్పుచేసి కూతురిపెళ్ళి ఘనంగా జరిపించిన బండిరడుకి ఆ అప్పు దినదినం గండంగా మారింది అసలుకంటే కోసరెక్కువ అన్నట్టు వడ్డీ పెరిగి చివరికి ఆ భూస్వామి జగన్నాథం బండిరడి పొలాన్ని లాక్కుంటాడు. తాతల నాటినుండి వస్తున్న పొలాన్ని తలుచుకొని బండిరడు నా పొలం నాపొలం అంటూ తలుచుకొని పిచ్చివాడై పోతాడు. ఇటువంటి దోపిడిదారి విధానాలు మనకు భూస్వామ్య వర్గంలో అనేకం కనిపిస్తాయి.

### 4.1.19 బుజ్జిగాడు [ బసెళ్ళిపోయింది ]

బుజ్జిగాడు వాళ్ళ అమ్మమ్మ వాళ్ళ ఊరు వెళ్ళటానికి అమ్మతో పాటు బస్సు కోసం ఎదురుచూస్తుంటారు. బస్సు సహజంగానే జనాలతో కిట కిట లాడుతుంది. అందులో సీట్లో కూర్చున్నా వ్యక్తి బుజ్జిని తన దగ్గర కూర్చోమని చెపుతాడు బుజ్జి తల్లి అనుమతితో కూర్చుంటాడు. అతను చాలా సరదాగా బుజ్జిగాడితో కబుర్లు చెప్పుకుంటూ వుంటాడు. బుజ్జి తన తండ్రి ఎందుకు ఎప్పుడు అంత అసహనంగా వుంటాడు. ఈ రాంబాబు లా ఎందుకు వుండదు అనుకుంటాడు. బస్సు దిగేటప్పుడు అతనివంక ప్రేమతోచూస్తూ బుజ్జిగాడు ఇంటికి వచ్చేస్తాడు.

### 4.1.20 కేశవరావు [ విలువలు-2 ]

కేశవరావు విలువలతో జీవిస్తుంటాడు. ఒక రోజు కేశవరావు మల్లీశ్వరి సినిమా చూడటానికి వెళ్తాడు. అక్కడ బాధ్యత లేని యవ్వనంతో వున్న అనేకమంది యువకులను వారి వేషధారణను చూసి తనలో తనే ఎటు వెళ్తుంది ఈ సమాజం ఈ యువకులు బాధ్యత రాహిత్యంగా ఎలా వుండగలుగుతున్నారు అనుకుంటాడు. సినిమాలో ఆ యువకుల కేరింతలు, ద్వందఅర్ధపదాలతో అరుస్తుంటారు కేశవరావు వారిని చూసి సహించలేక ఎవరి పశువులు ఇలా వున్నారు అనుకోని ఒక్కసారి వాళ్ళ ముఖాలు చూస్తే బాగుండు అనే కోరికని అణుచుకుంటాడు. కేశవరావు ముందువరుసలోనే కూర్చున్నా మిత్రత్రయాన్ని మల్లీశ్వరి సినిమాని చూసి వెక్కిలికామెంట్ చేసి, పశువుల్లా ప్రవర్తిస్తూన్న వాళ్ళను చూడకుండా వుండలేకపోయాడు. చూసి అందులో ఒక పశువు తన పుత్రరత్నంగా తెలిసి  కేశవరావు సీట్లోనే కూలబడిపోతాడు. కేశవరావు కలలు, అతని కళాత్మక హృదయం అతని విలువలు, అతని సంస్కారం అన్నీ కళ్ళముందే ధ్వంశమవుతుంటే చూడలేనట్లుగా తల పట్టుకొని అలానే పడిపోతాడు.

### 4.1.21 రమణ [ మనుషులు ]

రమణ చాలా సహృదయుడు, మృదుస్వభావం కలవాడు కానీ అతని మంచితనాన్ని స్నేహం పేరు చెప్పి అతన్ని వాడుకుంటుంటారు. చాలా సార్లు మిత్రులకు, బందువులకు డబ్బుసహాయం చేశాడు కానీ ఎవ్వరూ తిరిగిఇవ్వలేదు. ఒకసారి చిన్ననాటి మిత్రుడు కష్టాలలో వున్నానని ఇల్లు కట్టుకుంటున్న సహాయంకావాలని రమణకి ఉత్తరం రాస్తాడు. కాని ఆ చిన్ననాటి స్నేహితుడు ఎవరో రమణకి తెలియదు అయిన అప్పుచేసి మరి అతనికి డబ్బులు పంపిస్తాడు. డబ్బులు పంపించిన తరువాత రమణకు అతని దగ్గర నుండి ఉత్తరాలు రావటం ఆగిపోతాయి. అవసరం వున్నప్పుడు ఒకలా లేనప్పుడు మరోలా ప్రవర్తించే మనషుల సహజసిద్ధమైన స్వభావాన్ని ఈ పాత్ర ద్వారా రచయిత వివరించారు.

### 4.1.22 సుబ్బారావు [ దొరకదండిబాబు ]

సుబ్బారావు తన మిత్రునితో కలిసి ప్రయాణించే బస్సులో తన రీసర్చ్ పేపర్లను పొరపాటున వేరే వ్యక్తి తీసుకెళ్ళిపోతాడు. అంతలో వెనుక కూర్చున్న వ్యక్తి దొరకదండి బాబు అంటుంటాడు. కానీ ఆ బుస్సులో ఒకొక్కరూ ఒకోవిధమైన ఫిలాసఫిని మాట్లాడుతుంటారు నిజానికి జనాలు ఇంత తెలివిగా, చమత్కారంగా మాట్లాడుకోవటాన్ని చూసి సుబ్బారావు మనం ఇలాంటి ఫిలాసఫిని మాట్లాడాలంటే కనీసం ఒక రెండు, మూడు పిహెచ్.డి లు అయినా చేయవలసి వుంటుంది. అని తన మిత్రునితో చెప్పి నవ్వుకుంటారు. చివరకు తన సూట్కేసు తీసుకెళ్ళిన వ్యక్తి తన పొరపాటును గమనించి తిరిగి సుబ్బారావుకి ఇచ్చేస్తాడు. సుబ్బారావు తన రీసర్చ్ పేపర్ దొరకటంతో ఊపిరి పిల్చుకుంటాడు.

### 4.1.23 రాము [ బండి ]

రాము పట్నంలో స్థిరపడతాడు తల్లిదండ్రులను కూడా ఇంకా ఈ ఊళ్ళో ఏం వుంటారు? తన దగ్గరకు వచ్చేయమని అడుగుతాడు కానీ ఇద్దరం ఉన్నంత కాలం ఇక్కడే! ఒకరు పోయాక రెండో వారిని తీసుకెళ్ళు అని వారనే వారు. తండ్రి మరణించిన తరువాత తల్లిని తీసుకెళ్ళటానికి ఆ ఊరిలో వున్న పొలం, ఇల్లు అన్నీ అమ్మేశాడు రాము. కాని బండితో తనకు ఒక ప్రత్యేకమైన అనుబంధం వుంటుంది. 'ఈ బండితో ఏమిటి మీకంత అనుబంధం! ఇవాళా రేపు రక్తమాంసాలున్న మనుషులకే అభిమానాలు, అనుబంధాలు కరువవుతున్నాయి చెక్క బండితో అయిన కాడికి అమ్మేయకా' అంటుంది భార్య శాంతం. నీకేం తెల్సు ఇది చెక్కబండా నాతో ఎన్ని ఆటలాడింది, నన్నెంతెంత దూరాలు మోసింది, నాకెంత ఆనందానిచ్చింది అంటూ తనకు ఆ బండితో గల అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకుంటాడు రాము. బండి వంక చూస్తున్న రాముకి ఆ ఊరితో, పొలాలతో, ఈ కాలువలతో, ఈ పక్షులతో, ఈ విధులతో, ఇళ్ళతో, ఈ మనుషులతో వున్న అనుబంధాలన్నీ ఒకసారి గుర్తుకు వస్తాయి. ఇవన్నీ వదిలి మళ్ళీ తన పొగలోకి, తన గతుకులరోడ్లలోకి, చితికిన బతుకులలోకి వెళ్ళాలి అని ఆలోచిస్తూ ఆ బండిని అమ్మక కిరాయికి తిప్పుకోవటానికి ఇచ్చి వెళ్తాడు.

### 4.1.24 రాంబాబు [ లాడికోడు గట్టుకాడ ]

రాంబాబు పట్నంలో స్థిరపడతాడు. తను పుట్టి పెరిగిన ఊరికి ఏమైనా మంచి చేయాలనే ఉద్దేశంతో పల్లెటూరికి వస్తాడు కానీ అక్కడి ప్రాంత రాజకీయనాయకులు అతను చేద్దామనుకుంటున్న పనులకు అడ్డుపడతారు. ఒకడు ఏటికి లాగితే ఒకడు కోటికి లాగినట్టు ఆ ప్రాంత మున్సబు, సర్పంచ్ రాంబాబు ఈ ఊరికి మంచి చేసి వచ్చే ఎన్నికలలో నిలబడటానికి సానుభూతి కోసం పనులు చేద్దామని అనుకుంటున్నాడు అని ప్రచారం చేస్తారు. నిజానికి ఆ ప్రాంతానికి వచ్చే నిధులను మున్సబు, సర్పంచ్ తినేస్తుంటారు. కాని వాటి గురించి ఆ ప్రాంత ప్రజలకు అంతా అవగాహన లేకపోవటం, నిరక్ష్యరాసులు కావటం మూలాన వారికి ఆ నిధుల గురించి తెలియదు. ఎప్పుడో ముప్పై ఏళ్లక్రితం ఈ పల్లెటూరి నుండి వెళ్ళిపోయిన రాంబాబు వచ్చి మళ్ళీ ఊరికి మంచి చేస్తాను సౌకర్యాలు కల్పిస్తాను అంటే ఆ ఊరిసర్పంచ్, మున్సబ్ పరువు పోతుంది అని భావించి అతని పనులకు అడ్డుపడి రాంబాబుని ఆ ఉరినుండి పంపించేస్తారు. రాంబాబుకి మాత్రం ఆ ఊరి రాజకీయాలు నచ్చక ఆ ఊరితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వచ్చేస్తాడు.

### 4.1.25 వెంకటాచారి [ పనివాడితనం ]

రామాచారి కుమారుడు వెంకటాచారి మంచి శిల్పి. వెంకటాచారి తాత పేరు కూడా వెంకట టాచారినే ఆయన ఆంధ్రదేశంలోనే పేరుపొందిన శిల్పాచార్యుడు. ఆయన కాలంలో వాళ్ళ ఇల్లు ఒక గురుకులంగా ఉండేది ఎక్కడెక్కడి నుండో యువకులు వచ్చి శిష్యులై శిల్పాలు చెక్కడం నేర్చుకొని వెళ్ళేవారు. కొడుకు రామాచారిని కూడా శిష్యుడిగానే చూసేవాడు. ఈ వెంకటాచారి పుట్టిన నాలుగేళ్ళకు పెద్ద వెంకటాచారి చనిపోతాడు. మనవడితో వినాయకశిల్పం చెక్కించాలనే పెద్దవెంకటాచారి కోరిక తిరకుండనే చనిపోయాడని కొడుకు రామాచారి బాధపడతాడు. కానీ చిన్న వెంకటాచారిలో తాతను మరిపించే పనివాడి లక్షణాలు కనిపిస్తాయి. వెంకటాచారికీ తాత పోలికలు వచ్చాయి కానీ తాత పుట్టిన కాలంలో పుట్టక పోవటంతో ఆ అదృష్టం మాత్రం రాలేదు. రాను రానూ శిల్పాల కోసం ఎవరు అడగకపోయినా వెంకటాచారికి శిల్పాలు చెక్కటం ఒక వ్యసనంగా

మారిపోతుంది. వెంకటాచారి తన తండ్రి తనను చూసి సంతోషపడినట్టే తను తన కొడుకుని చూసి సంతోషపడాలనుకుంటే ఆ కోరిక తీరలేదు. ఓసారి వెంకటాచారి తయారు చేసిన శిల్పానికి తక్కువ ధరకు తీసుకెళ్తారు. వెంకటాచారి వారి అబ్బాయి ప్రసాదు ఇద్దరు కలిసి హైదరాబాదులో వున్న తిరుమలాచారి ఇంటికి వస్తారు. అందరుకలిసి బిర్లామందిర్ కి వెళ్లినప్పుడు అక్కడ వెంకటాచారి చెక్కినశిల్పం కనిపిస్తుంది. దానిని చెక్కింది వెంకటచారినే అన్న విషయం వారికి తెలియదు ఆ శిల్పాన్ని చూసి మురిసిపోతారు. తిరుమలచారి భార్యతో పనివాడితనమంటే అది! అంటాడు. నిజం ఎంత చక్కటి శిల్పం! ఎంత గొప్ప శిల్పి చెక్కాడో! అని పార్వతి ఆనందంగా అంటుంది. దానికి తిరుమలాచారి శిల్పుల గురించి కాదు అమ్మే వాళ్ళ గురించి "నువు బంగారం సృష్టించు అమ్ముకోవటం తెలియకపోతే అది మట్టితో సమానం. సృష్టించే వాడికి అమ్ముకోవటం రాదు. అందుకే సృజన ఎంతగొప్పదో అంత పేదది" **(పనివాడితనం. పుట:138)** నేను చెప్పేది ఇలా అమ్మగలిగిన వాళ్ళ గురించి ఈ కాలంలో పనివాడితనం అంటే అదే అంటున్న తిరుమలాచారితో వెంకటాచారి నువ్వు మాట్లాడేది నిజమేనేమో కాని సృష్టించే చేతులే లేకపోతే ఏం అమ్ముకొని చూపిస్తారు ఈ పనివాడితనం అంటాడు అని ఈ చేతులు సృష్టించటానికే పుట్టాయి కాని అమ్ముకోవటానికి కాదు అని తన చేతులవంక చూస్తాడు వెంకటాచారి.

### 4.1.26 తిరుమలాచారి [ పనివాడితనం ]

వెంకటాచారి, తిరుమలాచారి మేనత్త మేనమామ బిడ్డలు. వెంకటాచారి కన్నా ఐదేళ్ళు చిన్నవాడు తిరుమలాచారి. కాని చిన్నప్పటినుండి చనువుగా పెరిగారు. పెళ్ళవగానే కులవృత్తి కూడు పెట్టదని తిరుమలాచారి కృష్ణతీరం నుండి మూసితీరానికి వచ్చేస్తాడు. భార్య పార్వతి, కూతురు పద్మజాతో కలిసి ఇబ్బందులు లేకుండా ఒక చిన్న ఉద్యోగం చేసుకుంటూ హాయిగా బతుకుతుంటాడు. మారుతున్న సమాజ పోకడలను అర్థం చేసుకొని బతకటం నేర్చుకున్నవాడు.

### 4.1.27 రామప్రసాద్ [ పనివాడితనం ]

రామప్రసాద్ వెంకటాచారి కుమారుడు. తమ దరిద్రానికంతటికి శిల్పావిద్యానే కారణమన్నట్లు ప్రవర్తించేవాడు. తండ్రి బలవంతం మీద పని నేర్చుకున్నాడు కాని అతనేనాడు మనస్ఫూర్తిగా శిల్పం చెక్కలేదు. మొక్కుబడిగా, యాంత్రికంగా ఉలి పట్టుకున్న ప్రసాదుని చూస్తే మనసు చివుక్కుమనేది తండ్రి వెంకటాచారికి. తండ్రి వెంకటాచారి జీవితకాలంలో పడ్డ కష్టాలను, పేదరికాన్ని చూసిన ప్రసాదు శిల్పావిద్య కడుపునింపదు అని నిశ్చయించుకుంటాడు. మామ తిరుమలచారి ప్రసాదుకు శిల్పవిద్యామీద ఇష్టం లేదని తెలిసి అతనికి వ్యాపారం చేసే విధానాన్ని నేర్పాలనుకుంటాడు. ప్రసాదు కూడా శిల్పవిద్యా తప్ప మరేదైనా నేర్చుకోవటానికి ఆసక్తి చూపిస్తాడు. ఈ పాత్ర మారుతున్న సమాజానికి అనుగుణంగా జీవించవలసిన రీతిని వివరిస్తుంది.

## 4.2. ప్రతినాయక పాత్రలు

### 4.2.1 బ్రహ్మం [ సొరాజ్జెం ]

స్వాతంత్రయానంతర భూస్వాములు రాజకీయ నాయకులుగా ఎదిగిన క్రమానికి ప్రతీకగా ఈ పాత్ర కనిపిస్తుంది. బ్రహ్మం మాలపల్లె లాంటి చుట్టూ పక్క గ్రామాలకు పెద్దమనిషిగా చెలామణి అవుతాడు. తన కులబలం, ధనబలం, అధికారబలాన్ని ఉపయోగించి ఊరిలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేవాడు. మాలపల్లేలోని దళితులు ఇతని పొలంలో ఉచితంగా పనులు చేయవలసి వచ్చేది. పెద్దమనిషిగా చలామణి అయ్యే ఆయన తన వూరిలోని దళితులచేత ఉచితంగా పొలం పనులు చేయించుకునేవాడు. ఓసారి ఎర్రసత్యం అనే భూస్వామి తన దగ్గర పనిచేసే పాలేరు సహదేవుడిని కొట్టడంతో సహదేవుడికి క్షమాపణ చేపవలసిందిగా దళిత యువకులంతా కలిసి ఎర్రసత్యం ఇంటికి వెళ్తారు. అంతలో మంచివాడు, తెలివైనవాడు అని భావించిన బ్రహ్మం రానే వస్తాడు. మాల వాళ్ళంతా బ్రహ్మంకి నమస్కారాలు చేస్తారు. ఆయన అందులో కలగ చేసుకొని ఏళా పొళా లేదంటరా? చిన్నతరం పెద్దతరం లేదంటరా? మీరింతమంది ఒక్కసారిగా ఇలా ఇంటిమీదకి

రావటం అనేది అదేంత ఘోరమైన తప్పో మీకు తెలియదురా తెలిస్తే మీరిట్ట వచ్చేవాళ్ళు కాదు మీరిట్ట వచ్చారని తెలిస్తే ఢిల్లీ నుండి గవర్నమెంట్ సైన్యాలు వచ్చి మీమల్ని చంపి కవాతు చేస్తాయి. అంటూ బ్రహ్మం వచ్చినప్పటి నుండి మాల వారిని చల్లబర్చటానికి బయపెట్టడానికి ప్రయత్నిస్తాడు. చివరికి దొరల తరపున వకల్తాపుచ్చుకున్నవాడిలా మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చి అందరినీ పంపించేస్తాడు. భూస్వామ్య వర్గానికి ప్రతినిధిగా వుంటూ దళిత వర్గాలపై అధికారాన్ని చెలయిస్తుంటాడు.

### 4.2.2 లాడ్జి ప్రోప్రయిటర్ [ అధోజగత్ సహోదరి ]

ఇది పేరులేని పాత్ర. సినిమా వ్యామోహంలో మద్రాస్ కు వెళ్ళిన రేణు, రామ్మోహన్ లు ఆ సినీజగత్తు లోని అంధకారాన్ని గ్రహించి తిరిగి వచ్చేయాలనుకుంటారు. ఆ రోజురాత్రి ఒకలాడ్జిలో దిగుతారు వేణు అందానికి పరవసుడైన ఈ లాడ్జి ప్రొప్రయిటర్ ఎలాగైనా తనని అనుభవించాలని అనుకోని రామ్మోహన్ ను చంపించేస్తాడు. తరువాత రేణును బలాత్కరిస్తాడు. రేణు ఎంత ప్రతిఘటించిన నిస్సహాయరాలుగా మిగులుతుంది. వేణునే కాదు ఆ లాడ్జికి వచ్చే అందమైన ఆడపిల్లలను కూడా ఇలాగే బలాత్కరించి తరువాత వ్యభిచారకూపాలకు అమ్మేస్తుంటాడు.

### 4.2.3 శివకృష్ణ [ కార్మికగీతం ]

శివకృష్ణ ఫ్యాక్టరీలో ఇండస్ట్రీస్ యూనియన్ ప్రెసిడెంట్ గా వుంటాడు. నిజానికి కంపెనీ యాజమాన్యమే అతనిని వాళ్ళ గుప్పెట్లో వుంచుకోవటానికి ప్రెసిడెంట్ గా నిలబెడుతుంది. ఇతను కార్మికసంఘానికి నాయకునిగా వుంటూ యాజమాన్య వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తుంటాడు. స్వప్రయోజనాలకోసం కార్మికులను మాటలతో మభ్యపెట్టి వారి డిమాండ్ ల గురించిమాట్లాడక మేనేజ్మెంట్ ఇచ్చింది తినాలే మళ్ళీ పెట్టమని చెప్పాలే అప్పుడే మనకు జర ఎక్కువ దొరుకుతది అని అంటాడు. అన్ని సాధించుకుంటాం సాధించుకునే దాకా విశ్రమించం కాని అన్నీ ఏ ఎగ్రోడిస్తాడు

వయా? మేనేజ్మెంట్ మనకన్నా బద్మాష్ ఉన్నది మనకన్నా తెలివైనది ఎరుకైనదా? అంటూ యాజమాన్య వర్గానికి అనుగుణంగా వ్యవహరిస్తాడు.

### 4.2.4 రాజన్న [ భద్రంకొడుకో ]

రాజన్న గూండాగిరి చేస్తుంటాడు. రైల్వేస్టేషన్ లో చిన్న పిల్లలను బెదిరించి వారితో బిక్షాటన చేయిస్తుంటాడు. అలాగే అప్పుడప్పుడు ముంబయి నుండి వచ్చే వారికి అమ్మాయిలను అమ్మే స్తుంటాడు. రాజన్న మల్లిని కూడా అలాగే అమ్మేశాడు. అది తెలిసిన యాదగిరి రాజన్నను చూడగానే కోపంతో రాజన్న మీదకు దూకుతాడు. మల్లినెంచేసినవ్ అని ఉరిమినట్టే అడుగుతాడు. రాజన్న యాదగిరి వైపు చూసి వీడు ఎక్కడివరకుపోగలడో అంచనా వేసుకుంటాడు. యాదగిరికీ అ చూపులను భరించే సహనంలేక మళ్ళీ ఉరిమినట్టే అడుగుతాడు. మల్లిని ఏం చేసినవ్ బే భాడకావ్ చెప్పు లేదంటే పోలీసులకి చెబుతా. అందరికీ చెప్పి ని అంతుచూస్తా, నిన్ను ఖతం చేస్తా అంటాడు. యాదగిరి అరుపులకి రాజన్న అదిరిపడి వీడు అన్నంత పని చేయగలడు అని భావించి. మల్లిని చూపిస్తా రా అంటాడు. ఆ మాట యాదగిరి మీద మంత్రంలా పనిచేస్తుంది. అతని మాటనమ్మి మల్లిని చూడాలనే ఆశతో రాజన్న వెనుక వేళ్తాడు యాదగిరి. రాజన్న యాదగిరిని కొండ ప్రాంతానికి తీసుకెళ్లి చంపేస్తాడు.

### 4.2.5 జగన్నాథం [ ఈరడింట్లో పెళ్ళి ]

జగన్నాథం ఆ ఊరిలో భూస్వామి, మోసపూరిత మేధావి. బండీరడు తన కూతురిని తీసుకొని జగన్నాథం ఇంటికి వస్తాడు. జగన్నాథం బండిరడీ కూతురినిచూసి ఎవర్రా ఇది అంటాడు నాకుతురండి అంటాడు బండీరడు. లచ్చిని చూసి అరవైఏళ్ళ జగన్నాథానికి విప్లవాత్మకమైన పనొకటి చేస్తే బాగుండు అనిపించింది. అదేంటంటే లచ్చిని తను ఉంచుకోవాలనుకున్నాడు కానీ మళ్ళీ మరెన్నో తలనొప్పులు వస్తాయి. అందులోనూ ఆమె మాలదైపోయింది, మళ్ళీ ఈ వయసులో నీకీదెంబుద్ది

అంటారు. అని అయిన దీనితో మనకెంపని అనుకోని బండిరడికి డబ్బులు ఇస్తాడు. బండిరడు అనే ఈ దళితుని కూతురి పెళ్ళికి డబ్బులు అప్పుగా ఇచ్చి ఆ డబ్బులకు అసలు, వడ్డితో కట్టవలసిన బాకీ కింద బండీరడి పొలాన్ని లాక్కుంటాడు. తాతల కాలం నాటి పొలంను లాక్కోవటంతో బండీరడు పిచ్చివాడైతాడు. జగన్నాథం మనకు ఈ రచనలో భూస్వామ్య, దోపిడిదారి వర్గానికి ప్రతీకగా కనిపిస్తాడు. పాత్రల రూపకల్పనతో పాటు వారి స్వభావాలను కూడా స్పష్టంగా పాఠకులకు అనుభవం లోకి వచ్చేటట్టు చూపిస్తూ. పాత్ర ప్రవర్తనకు కారణాన్ని రచయిత వివరిస్తాడు. ఇందులో కులసమస్య, ఆర్థిక సమస్య వంటి సంఘటనలు కూడా పాత్రల ప్రవర్తనలకు కారణాలుగా చెప్పవచ్చు.

## 4.3 ఆదర్శపాత్రలు

### 4.3.1 తిరుపతి [ సొరాజ్జెం ]

సొరాజ్జెం నవలలో ఎర్రెంకడు, పద్దాలు కుమారుడు తిరుపతి. సొరాజ్యానికి అన్న తిరుపతి అంటే చాలా ఇష్టం. ఇతను నాగభూషణం అనే భూస్వామి ఇంట్లో చిన్న పాలేరుగా పనిచేస్తుంటాడు. తిరుపతి ఇప్పుడిప్పుడే లోకాన్ని చూస్తుంటాడు. తన తాతలు పాలేర్లే, తండ్రి పాలేరే తను పాలేరే అంటూ తన భవిష్యత్తుని గురించి ఆలోచిస్తుంటాడు. ఒకసారెప్పుడో ఆటలాడుకుంటూ బడికిటికీల దగ్గరికెళ్తే మాలముండ కొడుకుల్లారా పొండవతలకి అని తిట్టారని తిరుపతి మళ్ళీ ఆ ఛాయాలకు వెళ్ళలేదు. మాల సహదేవున్ని వాళ్ళ దొర ఎర్రసత్యం కొట్టడాని అతనితో క్షమాపణ చెప్పించాలని మాలపల్లి నుండి యువకులనంత తీసుకొని వెళ్తాడు తిరుపతి. ఎర్రసత్యంను సహదేవునికి క్షమాపణ చెప్పమని అంటున్న తిరుపతిని చూసి తమ పరువంత గంగాలో కలిసినట్టు భావించిన ఎర్రసత్యం 'వురేయ్ తిరుపతిగా నువ్వేర్రెంకడి కొడుకువి కాదంటారా. నీకు ఎర్రెకిందిరా ఎర్రిలంజా కొడుకా. నీకు ఎర్రిఎక్కింది చాలక మాల్లంజాకొడుకులందరికి ఎర్రెకించి అర్థరాత్రి నా మీదకి యుద్ధానికి వచ్చావురా అంటూ తిడుతుంటాడు. బ్రహ్మం కలగ చేసుకోవటం వలన దళిత యువకులు అక్కడినుండి వెళ్ళిపోతారు. అప్పటినుండి మళ్ళీ మాలపల్లి అన్న మాలముండాకొడుకులన్న దొరలకి వొళ్ళుమండేది. అప్పటినుండి తిరుపతి పనిబడితే వూరికి సగంపీడవిరగడవుతుంది అని గట్టిగా విశ్వసించారు ఆ

వూరిని ఉద్ధరించే ఆసాములు. నాగభూషణం తిరుపతిని పనిలోంచి తీసేస్తాడు. అప్పటినుండి తిరుపతి కూలీగా మారుతాడు. కూలీలంతా వూళ్ళో కూలీరేట్లు పెంచాలని ఏకగ్రీవంగా తీర్మానిస్తారు. కానీ దొరలు కూలీ రేట్లు పెంచకా పక్కవూరినుండి కూలీలను పిలిచి పనులు చేయిస్తుంటారు. తిరుపతి వారికి విషయాన్ని చెప్పి వారిని రాకుండా ఆపుతాడు. దీనితో పురుషోత్తమ రావు తిరుపతిని వారి మిత్రులను చంపించేస్తాడు. చివరకు కూలీ రేట్లు పెంచమని చేస్తున్న సమ్మేలో వాదోపవాదాలు పెరిగి హత్యలకు దారితీసిందని పోలీసులను, న్యాయస్థానాలను నమ్మిస్తాడు. తమ హక్కులకోసం పోరాడినా తిరుపతి చివరకు దొరల చేతిలో బలవుతాడు.

## 4.3.2 సత్యం [ భద్రంకొడుకో ]

సత్యం మాస్టారు సంఘసేవకుడు. ఒక సారి అతని స్కూటర్ ను బాగుచేసిన యాదగిరి ప్రతిభకు మెచ్చుకొని చదువుకుంటావా అని అడుగుతాడు కానీ యాదగిరికీ చదువుకంటే పని మీదనే ఎక్కువ ఆసక్తి అందువల్ల వెళ్ళడు. సత్యం మాస్టారుకు యాదగిరి అప్పుడప్పుడు రైల్వేస్టేషన్ లలో తారసపడేవాడు. సత్యం శ్రీను, యాదగిరిని చదివించాలని భావించేవాడు కాని వారికి ఆసక్తిలేదు. వీరిని ఎలాగైనా మార్చాలని భావిస్తాడు. సత్యం శ్రీను,యాదగిరిలను అక్కడనుండి తీసుకెళ్ళటానికి వస్తాడు కానీ అక్కడ వాళ్ళలాంటి వీధిబాలలు చాలామంది వుంటారు. సత్యం బీతవాహుడై తన చుట్టూచేరిన పిల్లలను చూస్తే అర్ధమైంది సమస్య ఎంత భయంకరమో తను చేయగలిగింది ఎంత అల్పమో. ఏ ఒక్కరూ చేయగల పనేనా ఇది వీరికోసం ఏమైనా చేయాలి అని ఆలోచిస్తూ సత్యం అక్కడి నుండి వెనుదిరుగుతాడు.

### 4.3.3 చంద్రం [ మోహనరాగం ]

మోహన్ మిత్రుడు చంద్రం. చంద్రం తన మిత్రుడు మోహన్ కు ఉత్తరాల ద్వారా సమాచారాన్ని అందిస్తుంటాడు. మోహన్ కాలేజీరోజుల్లో చంద్రంతో కలిసి చదువుకున్న జ్ఞాపకాలను, చంద్రం యొక్క విలువైనా సలహాలను మళ్ళీ గుర్తుకుతెచ్చుకుంటూ ఉత్తరాలు రాస్తుంటాడు. ఒక విధంగా చంద్రం పాత్రలో రచయితా ఒదిగిపోయి తన భావాలను, అభిప్రాయాలను కలిపి ఈ నవల ద్వారా సమాజానికి అందించాడా అనిపిస్తుంది. చంద్రం చాలా విలువైనా, ఉన్నతమైన భావాలు గల మనిషి. మోహన్ చంద్రంతో కళాశాలలో చదివే రోజుల్లోనే సమాజాన్ని చూసి సమాజంపట్ల ఒక బాధ్యతతో వున్నవాడిలా కనిపిస్తాడు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని కూలంకషంగా చర్చించి మిత్రుడు మోహన్ కి సమాజం అంటే ఇది కాదు అసలైన సమాజం పల్లెల్లో జీవిస్తుంది. అంటూ అట్టడుగువర్గాల జీవన విధానాలను చదివే రోజులలోనే నిశితంగా పరిశీలించిన వాడిలా కనిపిస్తాడు. నిజానికి అక్కినేనికుటుంబరావు రచనలలోని పాత్రలలో ఈ చంద్రం పాత్ర ఒక ఆదర్శమైన పాత్రగా కనిపిస్తుంది. చంద్రం యొక్క విలువలను, అభిప్రాయాలను తన మిత్రుడు మోహన్ ఈ నవలలో అడుగడుగున స్మరిస్తూ వుంటాడు. చంద్రం వంటి విలువైన మిత్రుడు జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒకరు వుండాలని అంటు మోహన్ జీవితంపై చంద్రం స్నేహం చూపించిన ప్రభావం ఈ నవలలో కనిపిస్తుంది. ఈ పాత్ర ద్వారా జీవితాన్ని,సమాజాన్ని గురించి అన్నీ కోణాలనుండి తెలుసుకోవటానికి చంద్రం వంటి మిత్రుడు ఒకడు కావాలి అనిపించేంతగా రచయిత ఈ పాత్రను తీర్చిదిద్దాడు.

### 4.3.4 వీరరాఘవయ్య [ మోహనరాగం ]

వీరరాఘవయ్య స్వాతంత్ర సమరయోధుడు. మోహన్,సుజాతల పెళ్ళికి ఇతనిని ముఖ్య అతిధి గా మేనేజింగ్ డైరెక్టర్ పంకజవల్లి పిలుస్తుంది. ఆయన తన కాలం నాటికి ప్రస్తుత కాలం నాటికి మారిన సమాజ పరిస్థితులను గురించి వివరిస్తాడు. ఈ రోజుల్లోకన్న మా రోజుల్లోనే ప్రజలు సంస్కారవంతంగా, స్వేచ్ఛగా, న్యాయంగా, చైతన్యవంతంగా ప్రవర్తించారు. కాని నేడు దోపిడీలు, అక్రమాలు, అన్యాయాలు, మానభంగాలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు పేరిగాయి మనుషులు

మనుషుల్లా మెలుగుతున్నారా? ఈ చుట్టువున్న ఇంటిని చూపిస్తూ ఇవన్నీ గవర్నమెంట్ ఇచ్చిన భూములు ఇందులో ఇంటిని కష్టపడి నిర్మించుకున్నా. ఇవ్వాళ నా కొడుకు కోడలు నాకింత ముద్ద పెడుతున్నారంటే ఇవిగో ఈ ఆస్థిని చూసే ఏ ఆస్తులు లేకపోయినా కన్న తల్లిదండ్రులకు ఇంత అన్నం పెట్టటానికి ఇవేమన్నా మా రోజులా? మీ రోజులు గాని అంటూ కాలంతో పాటు మారుతున్న సమాజ స్థితిగతులను, సామాజిక సంబంధాలను వివరిస్తారు.

## 4.3.5 కేశవరావు [ చేదుపాట ]

చేదుపాట నవలలో ప్రధానపాత్ర అరుణ్ తండ్రి కేశవరావు. కేశవరావుకి బుర్రవేడెక్కినప్పుడల్లా ఇరానీ హోటల్ కి వెళ్ళి ఛాయ్ తాగటం గొప్ప రిలీఫ్. ఛాయ్ తాగుతూ ఇరానీ హోటల్ లో వున్న వారిని, వస్తున్న వారిని గమనించటం కేశవరావుకి వినోదం. అంటే డబ్బుతో ముడిపడకుండా లభించే ఆనందం వున్నతం అని అతనికో అభిప్రాయం. అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూడటం, ఆకాశంలో పయనిస్తున్న చంద్రుని చూడటం, ఎగురుతున్న పిట్టలను చూడటం, కేరింతలు కొట్టే పిల్లలను చూడటం...వీటి నుండి వచ్చే ఆనందానికి డబ్బుకి సంబంధం లేదని అనుకుంటాడు కేశవరావు. చుట్టూ పక్కల వున్న పిల్లలను చూసి ఈ పిల్లలంతా ఈ సినిమా పిచ్చిలో పడి ఎన్ని ఘర్షణలకు లోనవుతున్నారు. ఎంత అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తున్నారు. ఏం చెయ్యాలి వీళ్ళు? చదువుల్లెవా? వున్నా వారికి ఆసక్తిలేదు ఏదో ఇంట్లో పోరుపడలేక టైమ్ పాస్ కోసం చదువుతున్నారు. కొందరైతే అర్ధాంతరంగా చదువు మానేస్తున్నారు. వీళ్ళకు చేయటానికి పనులుదొరకవు ఏం చేస్తారి యువకులంతా! దేశం ఎంత యువశక్తిని వృధాచేసుకుంటుంది అంటూ ఆలోచిస్తుంటాడు.

### 4.3.6 పిచ్చయ్య [ కొల్లేటి జాడలు ]

పిచ్చయ్య అని అందరూ ప్రేమగా పిలుచుకునే అట్లూరి పిచ్చేశ్వరరావు పులపర్రులో డిగ్రీ వరకు చదువుకున్న మొదటివాడు. చదువుతో పాటు చురుకుగావుండి పురందరితో చనువుగా వుంటూ, అన్నీ సమస్యల గురించి ఆలోచించే గుణము కలవాడు. పిచ్చయ్య కైకలూరులో చదువుతున్న రోజుల్లోనే ఆంధ్రాలో కమ్యూనిస్ట్ ఉద్యమం బలపడుతుంది. ప్రతి గ్రామంలోకి యువకుల ద్వారా సోషలిస్ట్ భావాలు ప్రవేశిస్తున్నాయి. ఊళ్ళో వారందరికి పిచ్చయ్య కమ్యూనిస్ట్ జీవితప్రయాణం కొత్తగా ఉండి ఆసక్తిగా చూసేవారు. ఆ ఊరి వారు పేర్లుకూడా వినని కలకత్తా, బొంబాయి, ఢిల్లీ వంటి నగరాలకు పిచ్చయ్య వెళ్ళివచ్చాడంటేవాళ్ళకెంతో గొప్ప. కొంత కాలం నౌకాదళంలో పనిచేశాడు. అలాగే తెలుగు ప్రజల్లో పెద్దవిప్లవ చైతన్యం తెచ్చిన త్రిపురనేని రామస్వామి గారి అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. ఆ ఊరి సమస్యను గుర్తించి కొల్లేటిలో వున్న పొలాలను గట్లుకట్టి సమిష్టి వ్యవసాయం చేయ్యాలి ఉరందరూ కలిస్తేనే ఈ పని అవుతుంది. పొలం అందరిదీ పని అందరిదీ పంట అందరిదీ. మూడు నెలలు తిరగకుండా మీ కష్టాలు తిరుతాయి అంటూ ఆ ఊరి ప్రజలకు అమూల్యమైన సలహానిచ్చి. వారి అభివృద్ధికి మార్గాన్ని చూపించిన విద్యావంతుడు.

### 4.3.7 అబ్దుల్లా [ కార్మికగీతం ]

అబ్దుల్లా ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తుంటాడు. మంచి మాటకారి, విప్లవ భావాలతో ఉండేవాడు. కంపెనీలో ఎక్కడ కరెంట్ ట్రబుల్ ఇచ్చిన అబ్దుల్లానే పిలుస్తారు. అతను నవ్వుతూ వచ్చి క్షణాలలో పని చేసేస్తాడు. పని చేసినంత సేపు రకరకాల కబుర్లు చెబుతు నవ్విస్తుంటాడు. అందుకే కార్మికులంతా ఆయనను ఇష్టపడతారు. అబ్దుల్లా ప్రతి కార్మికుడితో కష్ట సుఖం గురించి మాట్లాడతాడు. అందరం ఒకే రకపూ బాధపడుతున్నాం అని చేసిన పనికి ప్రతిఫలం దొరకాలంటే అందరం కలవాలి, కలిసినిలవాలి, నిలిచి కొట్లాడాలి, కొట్లాడి సాధించాలన్నాడు, సాధించి బ్రతకాలన్నాడు. అందరి బ్రతుకులకోసం అవసరమైతే కొందరు చావాలని కార్మికులను వారి శ్రమ ఫలితాన్ని అనుభవించటానికి ఉత్తేజపరిచేవాడు. ఆ మాటలే మేనేజ్మెంట్ కి షాక్ కొట్టాయి. ఈ

విషయాన్ని గ్రహించిన కంపెనీ యాజమాన్యం అబ్దుల్లాని కరెంట్ షాక్ తో చంపేస్తుంది. కంపెనీలో ప్రతి కార్మికుడికి అబ్దుల్లా ఒక ఆదర్శం.

## 4.4. సందేశాత్మక పాత్రలు.

### 4.4.1 రేణు / సీమటపాకాయ్ [ అథోజగత్ సహోదరి ]

రేణు చాలా అందమైనది, ఉన్నత కుటుంబానికి చెందినా విద్యావంతురాలు. పుస్తకాలు చదువుతూ వుండేది. తను చదివిన ఒక నవలలో హీరోయిన్ అందం వలన నాజూకైనా మనస్తత్వం వలన అమాయకత్వం తొణికిసలాడే మొఖం వలన. పల్లెటూరి నుండి బయలుదేరి మద్రాసు చేరుకొని సినీతారగా అవకాశాలు రావటంతో ఆంధ్రుల అభిమాన తారగా వెలుగొంది, తాను ప్రేమించిన పల్లెకారున్నీ పెళ్ళాడి ఎలా స్వర్గసుఖాలు పొందిందో వుందేగాని ఈ సినిమాలోకపు ఊబి గురించి ఇసుమంతయినా లేదు. రేణు తన మిత్రుడు రామ్మోహన్ తో కలిసి సినిమాలలో నటి కావాలనే ఆశతో మద్రాస్ కు చేరుకుంటుంది. నిజానికి రేణుకి సినిమాలోకి రావటానికి చాలా అర్హతలున్నాయి కాని ఆడదానికి ఏ వేషం కావాలన్న ముందు తన వేషం విప్పి అందరికీ కనపడాలి ఇది గ్రహించిన వేణు, తన మిత్రుడు రామ్మోహన్ లకు ఇద్దరికీ సినిమాపిచ్చి వదిలి సినిమాలోకపు కలల్నుంచీ వాస్తవంలోకి వస్తారు. తిరిగి వచ్చేదామనుకునే క్రమంలో మనుషుల అమానుషత్వాల వలన రేణు మానభంగానికి గురై వ్యభిచార గృహానికి అమ్మివేయబడుతుంది. ఒక ఒంటరి, ధీనమైన స్త్రీని బలాత్కరిస్తే చేడేదీ స్త్రీ ఎలా అవుతుంది? తనకు ఇష్టం లేకుండా జరిగినదానికి తనకేం బాధ్యతుంటుంది? అనుకుంటుంది రేణు. చివరికి రేణు తన ప్రమేయం లేకుండానే వ్యభిచార గృహాలకు అమ్మివేయబడుతుంది.

### 4.4.2 గగన్ [ అమ్మ ]

గగన్ అందమైన యువతి ఈమెకు శారదతో మంచి పరిచయం ఏర్పడుతుంది. చదువుకునే రోజుల్లోనే రాకేష్ ను ప్రేమిస్తుంది. తన వలన గర్భవతి అవుతుంది. శారదకు గగన్ తో గల స్నేహబంధం వలన గగన్ బిడ్డను తను పెంచుకుంటానని తీసుకుంటుంది. కాని కొన్నాళ్ళ తరువాత గగన్ తన ప్రియుడు తిరిగివచ్చి తమ బిడ్డను తమకు ఇచ్చేయమని అడుగుతారు. గగన్ వాళ్ళ నాన్న చంద్రశేఖరావు గగన్ తో మన పరిస్థితినిబట్టి మనం ప్రవర్తిస్తున్నామే గాని అవతల ఓ మంచిమనిషిని ఎంత కష్టపెడుతున్నామో ఆలోచించావా అంటాడు. అయిన ఇన్నాళ్ళు ఆమెను కష్టపెట్టాం ఇప్పటికైనా ఆమెకు శ్రమ తగ్గించినవాళ్ళమవుదాం అంటు తన పాపను తీసుకొని గగన్ వెళ్లిపోతుంది. గగన్ వంటి అమ్మాయిలు చదువుకునే రోజుల్లోనే ప్రేమ, పెళ్లి వంటి వ్యవహారాలలో చిక్కుకొని జీవితాన్ని పాడుచేసుకుంటున్న విధానాన్ని ఈ పాత్ర ద్వారా రచయిత చిత్రించారు.

### 4.4.3 రమణమ్మ [ మోహనరాగం ]

రమణమ్మ గారు బి.ఎస్సి వరకు చదువుకున్నారు. చదువుకునే రోజుల్లోనే రమణమ్మ చౌదరిని ప్రేమిస్తుంది. ఇంట్లో పెళ్ళికి ఒప్పుకోక పోవటంతో వేరే వూరికి వచ్చి స్థిరపడతారు ప్రేమగా జీవితం గడుపుతుండగా చౌదరికి ఆక్సిడెంట్ అవుతుంది ఆ యాక్సిడెంట్లో చౌదరి మరణిస్తాడు. రమణమ్మ ఒంటరిదైపోతుంది. ఏం చేయాలో తెలియని స్థితిలో వేరే వూరికి వచ్చి బతకటానికి హోటల్ నడిపిస్తుంది. చౌదరి, రమణమ్మ కలిసి జీవితాంతం కలిసి బతకాలనుకున్నారు కాని వీధి వక్రీకరించింది చివరికి రమణమ్మ ఒంటరిగా మిగులుతుంది. జీవితం అంటే ఇదే అనిపిస్తుంది రమణమ్మకు. అతనికోసం ఆమె, ఆమె కోసం అతను ఎన్నో కష్టాలు పడ్డారు ఎందరినో ఎదిరించారు కాని చివరికి వారి జీవితాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. జీవితంలో ఏది శాశ్వతం? కష్టాలా ..కన్నీళ్ళా...నవ్వులా... ఆనందాలా...ధనమా...ఏదికాదు జీవితం ఆశాశ్వతం, చంచలం ఏ రోజు ఈ రోజులాంటిది కాదు. దీనికోసం దిగులుపడటం అనవసరం. నా దిగులు, బాధ, జ్ఞాపకాలు అన్ని

చౌదరియే. మిగిలినవి ఏవి నన్ను బాధించలేవు అనుకుంటుంది రమణమ్మ. ఈ నవలలో రమణమ్మ పాత్రను రచయిత వున్నతంగా తీర్చిదిద్దారు.

### 4.4.4 వెంకటప్పయ్య [ వేణుగానం ]

వెంకటప్పయ్య చదువుకున్నవాడు తెలివైనవాడు. పుస్తకాలు చదవటమంటే ఇతనికి చాలా ఇష్టం. చాలా చమత్కారంగా మాట్లాడుతాడు. ఇతనికి సాహిత్యమన్న,సంగీతమన్న చాలా అభిమానం. కాలక్రమంలో వెంకటప్పయ్యకు వేణుతో పరిచయమేర్పడుతుంది. ఆ పరిచయం స్నేహంగా మారుతుంది. వేణు కూడా వెంకటప్పయ్య లానే ఆలోచిస్తుంది. వీరికి సాహిత్యాన్ని చదవటం చాలా ఇష్టం. ఇద్దరు కలిసి మిత్రులతో అప్పుడప్పుడు సినిమాలకు వెళ్తుండేవారు. వెంకటప్పయ్య వేణుని ఓ రోజు తను పని చేసే ఫ్యాక్టరీకి తీసుకెళ్తాడు. నిజంగా కార్మికులు ఎంత గొప్పవాళ్ళు ఎంతెంత అధ్భుతమైన వస్తుసముదాయాన్ని సృష్టిస్తున్నారు. కార్మికులు, కష్టజీవులు, మేధావులు తలుచుకుంటే కాని పనుందా అంకుంటుంది. చివరకు వెంకటప్పయ్య ఆలోచనావిధానం, అభిప్రాయాలూ, నచ్చి వేణు వెంకటప్పయ్యను వివాహం చేసుకుంటుంది.

### 4.4.5 యాదగిరి [ కార్మికగీతం ]

యాదగిరికి అక్షరజ్ఞానం లేదు కాని పనిలో నైపుణ్యాన్ని సాధిస్తాడు. కంపెనీలో పెద్ద పెద్ద చదువులోచిన్నోళ్ళు వుంటారు కాని మిషన్ లో ఏదైనా సమస్య వస్తే వారు పుస్తకం లేకుండా బాగుచేయలేరు కానీ యాదగిరి అలా కాదు మిషన్ శబ్ధాన్ని విని చెయ్యిపెట్టి సరి చేసేస్తాడు. ఈయన ఏమి చదువుకోలేదు అనుభవంతో పైకి వచ్చినవాడు. జాఫర్ భాయ్ దగ్గర మెకానిక్ గా వున్న యాదగిరి తరువాత హెచ్.ఎస్.ఆర్.ఎమ్ లో చేరుతాడు. యాదగిరి కంపెనీలో చేరిన నాలుగు నెలల్లోనే అతని పనివాడితనాన్ని గురించి మిగిలిన కార్మికులు కథలు కథలుగా చెప్పుకునే వారు. యాదగిరి మేషిన్ మీదెక్కితే అతని చేతులలోంచి ఆజ్ఞలు తీసుకున్న విధేయులైన సేవకుల్లా మేషిన్లు

పనిచేస్తాయి. అతనికి అన్ని పనులు కొట్టిన పిండినే. ఓ సారి కంపెనీ యాజమాన్యం యాదగిరితో ఓ కొత్త కంప్రేసర్ తయారుచేయిస్తారు. ఆ తయారుచేసే క్రమంలో యాదగిరి ఒక పని రాక్షసుడిలా తయారవుతాడు. తోటి కార్మికులు ఆరే! ఏంభాయ్! నువు జాబ్ చేస్తున్నవా ఏదన్నా యజ్ఞం చేస్తున్నావా? అంటుంటారు. యాదగిరి యజ్ఞం గిజ్ఞం మనకేర్కలే పనే మనకన్ని అని నవ్వేవాడు. ఆ నవ్వులో మాత్రం ఆత్మవిశ్వాసం కొట్టొచ్చినట్టు కనిపించేది.

యాదగిరి నలభై రోజుల్లో కొత్త కంప్రేసర్ ని తయారు చేస్తాడు. ఏమి చదువుకొని యాదగిరి ఏమి చదువురాని జాఫర్ భాయ్ శిష్యుడు యాదగిరి తన చేతులతో మలిచిన సుందరశిల్పం ఉత్పత్తి మొదలుపెడుతుంది. ఆ కంపేనీకి ఎన్నో లాభాలను చేకుర్చింది. కాని అతని శ్రమకి తగిన గుర్తింపు లభించలేదు. వర్కింగ్ మేనేజర్ ఆ మిషన్ తయారుచేయించినట్టు గుర్తింపును పొందుతాడు. ది వర్కింగ్ బ్లడ్ ఆఫ్ అవర్ కంపేనీ అంటూ వర్కింగ్ మేనేజర్ ముత్యాలరావును అందరూ పొగడ్తల్తో ముంచెత్తుతారు. ఈ పాత్ర చదువుకి అనుభవానికి, నైపుణ్యానికి మధ్య బేధాన్ని చక్కగా వివరిస్తుంది. పనిలో అనుభవం, నైపుణ్యం వుండాలి గాని చదువుతో పని లేదని చెప్పే పనివాడితనానికి ఈ పాత్ర ఒక ఉదాహరణ. యాదగిరి వంటి చదువురాని నైపుణ్యం కలిగినా మేధావులందరికి ఈ పాత్ర ఒక నిదర్శనం. నిజానికి చదువుకొని, సమాజంలో నైపుణ్యంతో నిజాయితీగా బతకటానికి పనిచేసే ప్రతి కార్మిక సోదరునికి ఈ పాత్ర వర్తిస్తుంది.

### 4.4.6 రంగయ్య [తొలి అడుగులు]

రంగయ్య ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన రైతు. తనుకష్టపడుతున్న కుటుంబం పట్లా ఎప్పుడు బాధ్యతగా వుంటూ నవ్వుతూ, నవ్విస్తూ వుండేవాడు. తన చుటూ పక్కల వారిని ప్రేమించటం వారికి మంచి చేయటం మాత్రమే తెలిసిన ధర్మరాజు వంటివాడు. రంగయ్య గారి తండ్రి రత్తయ్య గారు. రంగయ్య పెళ్ళి నాటికి అతని వయస్సు ఏడేళ్ళు, అతని భార్య లక్ష్మమ్మకి నాలుగేళ్ళు. లక్ష్మమ్మ వారి అమ్మ వాళ్ళది చౌటపల్లి. రంగయ్య గారు చదువొక్కటే జీవితాన్ని మార్చగలుగుతుంది, ఏ సమస్యనైనా పరిస్కరించగలుగుతుంది అని నమ్మి పిల్లలకు చదువు చెప్పించారు. రంగయ్యకు

కొడుకంటే చాలా ఇష్టం. మనుషుల జాతి, మతం, కులం ప్రసక్తి లేకుండా అందరినీ తన వారిగా భావించే స్వభావం రంగయ్య గారిది. ఈ ప్రకృతిలో మనవి కానివి లేవాయనకి. జీవితంలో అనేక సమస్యలను, కష్టాలను అనుభవించినా ఎప్పుడు చిరునవ్వుతో చిద్విలాసంగా నవ్వుతూంటాడు. కొల్లేటిలో వ్యవసాయం వలన లాభాల కంటే నష్టాన్ని చవిచూసిన రోజులే ఎక్కువ అయినా ఎప్పుడు బాధపడని స్వభావం అతనిది. నిజానికి రైతు పుటక పుట్టినవాడికి కష్టానికి కొదవ వుండదు అనేది జగమేరిగిన సత్యం. రంగయ్య పాత్రను ఈ నవలలో మంచితనంతో పాటు మానవత్వం కలిగిన మృదుస్వభావిగా రచయిత తీర్చిదిద్దాడు.

## 4.5.0 సహాయక పాత్రలు.

### 4.5.1 నర్సమ్మ [ అథోజగత్ సహోదరి ]

నర్సమ్మ గవర్నమెంట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంటుంది. తండ్రి చిన్నప్పుడే మరణిస్తాడు. పేదరికం వలన అనేక కష్టాలను అనుభవిస్తుంది. అప్పుడే వస్తున్న యవ్వనం వలన తనను తాను కాపాడుకోవటానికి శీలాన్ని రక్షించుకోవటానికి ఎంతో కష్టపడుతుంది కాని చివరికి తప్పదు. పొట్టలో నాలుగు అక్షరం ముక్కలు బుర్రలో కాస్త తెలివి వుంది కాబట్టి ఎవడి కాళ్ళో గడ్డమో పట్టుకొని వాడికావాల్సింది వాడికి ఇచ్చి ఈ నర్సు ట్రైనింగ్ పూర్తి చేస్తుంది. మళ్ళీ ఉద్యోగవేటలో అనేక మందిని సంతృప్తి పర్చాల్సివస్తుంది. లోకంతీరు అలా వుంది మరి. ఒక ఆడది ఉద్యోగ సమయంలోనూ, బయటి సమాజంలోను ఏవిధంగా లైంగిక విధానాలకు గురవుతున్నారనే వాస్తవాన్ని ఈ పాత్ర ద్వారా చాలా హృద్యంగా చిత్రీకరించారు రచయిత.

### 4.5.2 సబితా [మోహనరాగం]

సబితా చాలా అందమైనది. మోహన్ వాళ్ళు పనిచేసే క్యాంప్ లోనే టీచర్ గా పనిచేస్తుంటుంది. అందరితో నవ్వుతూ మాట్లాడుతుంది. ఆ నవ్వే ఆమెను తప్పుగా అర్థం చేసుకోవటానికి దారితీస్తుంది. అవసరమున్న లేకున్నా కులుకులోలికిస్తుంది. ఆ కుల్లుకు చూసే

ప్రతివాడికి ఆశ పుడుతుంది. పైగా పని పాటలేని వాళ్ళంతా ఆ బడి గోడలపై చెరి పైసా ఖర్చుకాకుండా కాలక్షేపం చేస్తుంటారు. వీళ్ళందరిని చూసి రైతులు వాళ్ళ పెళ్ళాల ప్రాతివత్యంను ఈ పంతులమ్మ ఏ పాఠాలు చెప్పి సడలిస్తుందో అని వారిని చదువులకు పంపరు. సబితా ఆ వూరిలోనే రామచంద్రరెడ్డిని ప్రేమిస్తుంది అతను ప్రేమ పేరుతో సబితను శారీరకంగా వాడుకుంటాడు. ఇది గమనించిన మేనేజర్ పంకజవల్లి ఆ అమ్మాయి వల్ల క్యాంప్ కి చెడ్డపేరు రాకూడదని భావించి అక్కడినుండి తీసుకొచ్చి తనను వాళ్ళ ఆఫీసులోనే ఒక చిన్న ఉద్యోగం ఇచ్చి తన కళ్ళ ఎదుటనే పనిచేసేలా పెట్టుకుంటుంది. సబితా బుద్దిగా పనిచేస్తున్న తన నవ్వు మానలేదు. టీచర్ సబితా లాంటి నిస్సహాయత, ఒక రకమైన తెలివితక్కువతనం, అమాయకత్వం, యవ్వనం వలన కొందరాడపిల్లలు ఏ తప్పు చేయకుండానే చాలా శిక్షలు అనుభవించాల్సి వస్తుంది.

### 4.5.3 రామ్మూర్తి [చేదుపాట]

రామ్మూర్తి, కేశవరావు మంచి మిత్రులు. వేణుగోపాల్, రామ్మూర్తి కలిసి తమ మిత్రుడు కేశవరావును కలవటానికి వారి ఇంటికి వస్తారు. వారి చర్చలో భాగంగా విద్యా వ్యాపారికరణ అవుతున్న విధానాన్ని అలాగే చదువుల పేరుతో విద్యార్ధులను హింసించే విధానాన్ని గురించి రామ్మూర్తి ఈ నాటి పిల్లలకు అసలు జీవితం దాని రంగు రుచి ఏమన్నా తెలుసా? చిన్న పిల్లలకు బాల్యం వుందా! మాటలు రావటమే ఆలస్యం స్కూలు, మార్కులు, సిలబస్, గాడిద బరువులు కాని మన చిన్నతనంలో బాల్యం అంటే ఆటలు ...ఎన్ని ఆటలు ఆడుకునే వాళ్ళం. అంటూ ఒక మంచి సంగీతం, సాహిత్యం నృత్యం, ఓ ఆట, ఓ పాట ఏది లేదు. వాళ్ళకసలు ఏదీ తెలియదు. ఎంతసేపు చదువు పరీక్షలు అదే జీవితం అయిపోయింది. ఈ పరుగులు డబ్బు కోసమా! డబ్బు కోసమేనా! నిజంగా డబ్బు కోసం ఇంత కష్టపడాలా! జీవితాలను బలివ్వాలా? ఈ నాటి చదువుల్ని,పిల్లలను తలుచుకుంటూ వుంటే. రామ్మూర్తికి పిచ్చెక్కేలా వుంది. అసలు డబ్బులు సంపాదించడానికి చదువు అనవసరం అంటూ రామ్మూర్తి మీ ఇష్టమొచ్చిన ఇంజనీర్ పేరో, డాక్టర్ పేరో చెప్పండి ఆయనకంటే ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్న చదువు లేనివాడిని నేను చూపిస్తా. అంటూ తన అభిప్రాయాలను

చెబుతుంటాడు. జీవితసత్యాలను, సమాజంలోని విలువైన అంశాలను ఈ పాత్ర ద్వారా వివరిస్తారు రచయిత.

### 4.5.4 చంద్రశేఖర్ [ అమ్మ ]

చంద్రశేఖర్ మంచి మనస్తత్వం కలవాడు. తను బి.కామ్ చదివే రోజుల్లోనే ఒక అమ్మాయితో పరిచయమవుతుంది. ఆమె పేరు శ్యామల. తరువాత వీరి పరిచయం ప్రేమగా మారి చదువు పూర్తయిన తరువాత పెళ్లి చేసుకుందాం అనుకుంటారు. చంద్రశేఖర్ కు సంగీత పరిజ్ఞానం వుంటుంది. పాటలు కూడా పాడతాడు ఇతని పాటలంటే శ్యామలకి ప్రాణం. వీరి ప్రేమ విషయం చంద్రశేఖర్ వాళ్ళ నాన్నకు తెలిసి ఎవరికో మాటిచ్చాను చేసుకోకపోతే చస్తాను అని బెదిరించి చంద్రంకు వేరే పెళ్లి చేస్తారు. పెళ్ళి తరువాత చంద్రం కొంత అసహనానికి లోనవుతాడు. చంద్రం భార్య అతనిని సూటి పోటీ మాటలతో హింసిస్తుంటుంది. పెళ్ళి గురించి శారద చంద్రంను అడుగుతుంది. దానికి చంద్రం ప్రతిమనిషికి స్వభావం అనేది ఒకటుంటుంది అలాగే ప్రతి మనిషి జీవితాన్ని ఒక కోణం నుండి చూస్తాడు. ప్రతి సమస్యకి పరిష్కారం వుంటుంది. దీనికి వుంది! కాని సమస్యల్లేకుండా చేసుకోవటానికి ధైర్యం కావాలి. ఆ ధైర్యం లేకే చాలా మంది సమస్యల్లోనే సుఖాన్ని కనిపెట్టి సంతోసిస్తూ వుంటారు. నేను అంతే అంటూ శారదతో చెబుతాడు. చంద్రశేఖర్ కు పెళ్లి ఒక చేదు అనుభవంగా మిగులుతుంది. చంద్రశేఖర్ మనసు ఎరిగి శారద తనతో తల్లి కావాలనుకుంటుంది. తను ఇష్టపడే పురుషుడున్నాడు తనకు తల్లి కావాలనే కోరిక వుంది ఈ విషయాన్నే చంద్రశేఖర్ తో అడుగుతుంది కాని సమాజానికి బయపడో, బాధ్యతతోనో అందుకు అతను ఒప్పుకోడు. చివరకు అనాధపిల్లలను పెంచుకుంటున్న శారదను ఆరాధన భావంతో చూస్తాడు. చంద్రశేఖర్ కూతురు గగన్ ప్రేమ విషయంలో జీవితాన్ని పాడుచేసుకోకుండా శారద చంద్రశేఖర్ కు సహాయ పడుతుంది.

### 4.5.5 వేంకటేశ్వరరావు [కార్మికగీతం]

వేంకటేశ్వరరావు ఐ.టి.ఐ పూర్తయిన తరువాత కేసి ఇండస్ట్రీస్ క్యాంపస్ సెలెక్షన్ లో సెలెక్ట్ అవుతాడు. ఆ కంపేని లో కార్మికుల పరిస్థితులను చూసి వారిని సంఘటితపరిచి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాడు. కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం యాజమాన్యాలు ఇవ్వట్లేదని సమ్మెచేస్తాడు కాని యూనియన్ నాయకుడు శివకృష్ణ యజమాన్యానికి సహకరిస్తూ కార్మికులలో చీలికలను ఏర్పరుస్తాడు. రాత్రంతా మేషిన్ తో పాటు మేషిన్ లా పనిచేస్తూనే వేంకటేశ్వరరావు కంపేని గురించి, కార్మికుల గురించి ఆలోచిస్తుంటాడు. అతనికి తమవుళ్ళో ఎప్పుడు చూసిన ఏదో ఒక పని చేస్తుండే తండ్రి, ఇంటి చాకిరితో సతమతమయ్యే తల్లి, చదువు మానేసి వ్యవసాయం చేస్తున్న తమ్ముడు, పెళ్లి కేదిగిన ఇద్దరు చెల్లెళ్ళు, జబ్బుతో ములుగుతూ పడివుండే నాయనమ్మ, ఇంటినిండా తాండవించే దరిద్రం అందరూ, అన్నీ గుర్తొస్తాయి. అక్కడి కార్మికులతో కలిసిపోయిన వేంకటేశ్వరరావుకి ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది కాని వీరిని విడిచిపెట్టలేక వెళ్ళనంటాడు చివరికి వారి మిత్రులు అతని కుటుంబ పరిస్థితులను అర్ధంచేసుకొని వెంకటేశ్వరరావుని ఉద్యోగానికి పంపిస్తారు.

### 4.5.6 మోహనరావు [కార్మికగీతం]

మోహన్ రావు, వేంకటేశ్వరరావు ఇద్దరు మిత్రులు. ఐటిఐ పూర్తయిన తరువాత కేసి ఇండస్ట్రీస్ లో ఉద్యోగం చేస్తుంటారు. వేంకటేశ్వరరావు ఉద్యోగంపై వెళ్ళిపోయిన తరువాత కార్మికసంఘంలో నాయకత్వ బాధ్యతను చేపడతాడు. అనేక కార్మిక ఉద్యమాలను చేస్తాడు. కార్మికులతో కలిసి సమా వేశమై మాట్లాడుతూ మన బాధలు ఒకరికొకరం చెప్పుకోవటానికి ఇక్కడ కలిశాం. ఆ బాధలు ఎప్పుడు అలా భరిస్తూ వుండవలసిందేనా? అక్కర్లేదు. మరి ఎలా పోగొట్టుకోవాలి? అదే మనం ఇప్పుడు మాట్లాడుకోవాలి. మన కంపేనిలో మేనేజిమెంట్ వుంది. వాళ్ళ కింద పనిచేసే ఆఫీసర్ ల జులుం పెరిగిపోతుంది. దీన్ని ఎలా మనం ఎదుర్కోవాలి? ఇది మనం మాట్లాడుకోవాల్సింది. ఈ కంపనీలో రాత్రనకా పగలనకా మనతో పనిచేయించుకోవటమే కాని మన కష్టసుఖం చూడటంగాని, పెరిగిపోతున్న ధరల కనుగుణంగా మన జీతాలు పెంచటంగాని చెయ్యకపోగా మామూలుగా మిగతా కంపనీలో లాగా బోనస్ లు మనకివ్వటం లేదు. కంపేనికి లాభాలు కూడా బాగానే

వస్తున్నాయి. లక్షల్లో కంపనికి లాభాలు వచ్చినా  కాని కష్టపడి పనిచేసే మనకి ఇవ్వాల్సి వచ్చేసరికి ప్రాణాలు పోతున్నాయి కొడుకులకు. మనం ఏం చెయ్యాలి? ఏం చేద్దాం అది ఆలోచించాలి. మన బాధలేమిటో మనకే తెలుస్తాయి అంటాడు. మోహన్ రావు విద్యార్థి నాయకుడిగా వున్నప్పుడే అనేక సమస్యలపై పోరాటం చేస్తాడు. ఈ ఉద్యమాలు అతనికి కొత్త కాదు. మొహనరావు ఈ దేశంలో ఏం జరుగుతుంది. ఎక్కడెక్కడ ప్రజలు తిరగబడుతున్నారు. ఈ వ్యవస్థ దేశాన్ని ఎలా దోచుకుంటుంది ఇవన్నీ మీరు తెలుసుకోవాలి. రాజకీయంగా చైతన్యం పొందాలి. ఒక కార్మికుడి కష్టం మరొక కార్మికుడికే పూర్తిగా అర్ధమవుతుంది. ఒక కష్టజీవి కోసం మరో కష్టజీవి మాత్రమే కన్నీరు కార్చగలడు, ఆ కన్నీరు కూడా తుడవగలడంటూ మోహనరావు నాయకత్వంలో  తమ హక్కులను సాధించటానికి కార్మికులు  సిద్ధమవుతారు.

### 4.5.7 సుందరరావు [వేణుగానం]

సుందరరావు కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తుంటాడు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తే ఒక పుట తిని తినక చదివి ఉద్యోగం సంపాదిస్తాడు. తనలాగే కాలేజీ లెక్చరర్ అయిన  సుజాతని పెళ్లి చేసుకుంటాడు. ఇతను పేరుకే సైన్స్ లెక్చరర్  కాని ఇతని ఆలోచనలన్నీ లెక్కలతో కూడి వుంటాయి. ఏదన్నా ఒక పని ఎవరన్నా చేశారంటే దానివల్ల తప్పనిసరిగా ఆ పనికి అయిన ఖర్చుగాక పైన మరికొంత లాభం వుంటేనే చేస్తారు, చెయ్యాలి అని అతని అభిప్రాయం. సుందరరావు డబ్బుల విషయంలో ఎటువంటి మాటలు మాట్లాడటానికి కూడా వెనుకాడడు. అతన్ని మనం ఎన్ని మాటలన్న ఏమి అనుకోడు. అన్నీ సరదాగా తీసుకుంటాడు. లేదా మన తెలివి తక్కువ తనానికో, తెలియని తనానికో జాలితోకూడిన నవ్వు నవ్వుతాడు. నిజానికి కష్టాలలో పుట్టి కష్టాలలో  పెరిగిన మనుషులు రెండు రకాలుగా తయారవుతారు. మొదటిరకం ఆ కష్టానికి కారణమైన డబ్బును కేర్ లెస్ గా చూస్తే. రెండోరకం ఆ డబ్బు ఎంతైనా సరే ఎలాగైనా సరే ముడేసే రకం. ఈ మాష్టారు రెండో రకానికి చెందినవాడు. మొదట్లో సుందరరావు వేణుని పెళ్లి చేసుకోవాలనుకుంటాడు కాని అభిప్రాయాలూ కుదరక చేసుకోడు. ఎప్పుడన్న తీరిక దొరికినప్పుడు రోజు ఖర్చు చేసే లెక్కల పుస్తకాన్ని చూస్తుంటాడు.

ఒక సారి వేణు అడుగుతుంది ఎందుకు ఈ లెక్కల పుస్తకం అని దానికి సుందరరావు ఈ లెక్కల పుస్తకం లేకపోతే ఎంత డబ్బు ఎప్పుడు ఎందుకు ఖర్చుచేసామో ఎలా తెలుస్తుంది? అని ఇంత తెలివితక్కువ దద్దమ్మవే  అన్నట్టు చూస్తాడు. ప్రస్తుత సమాజంలో సుందరరావు లాంటి వ్యక్తులను మనం చూస్తూనే వుంటాం.

## 4.5.8 సత్యం (అథోజగత్ సహోదరి)

సత్యం ఒక ఆర్టిస్ట్. అతను రోడ్ల మీద బొమ్మలేస్తూ వుంటాడు. వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, రాముడు, కృష్ణుడు, సాయిబాబా బొమ్మలు వేసి రోడ్డు పక్కన కూర్చుంటాడు. తమకున్న దైవభక్తి ప్రదర్శించుకోవటం కోసమో, తమ ఇష్టదైవం పూజామందిరంలోంచి రోడ్డుమీద వచ్చిపడటం చూసి జాలిపడో జనం ఎవరికి తోచింది వాళ్ళు డబ్బులు బొమ్మకు వేసి నమస్కారం చేసి కళ్ళకద్దుకొని అక్కడి నుండి కదుల్తుంటారు. కొంత సమయం వరకు చూసి సత్యం ఆ డబ్బులను పోగేసుకొని వెళ్ళిపోతాడు. మద్రాసులో సత్యం గురువు వుండే వాడు. వాడు పెద్దతాగుబోతు కాని మంచి కళాకారుడు చాలా అందంగా బొమ్మలు వేసేవాడు. అయిదారు చోట్ల బొమ్మలు వేసి ఓ అయిదారుగురిని అక్కడ కూర్చోబెట్టే వాడు. సాయంత్రం వచ్చి ఆ డబ్బులను తీసుకొని వెళ్ళేవాడు. ఆ డబ్బులతో వీరు ఆహారం తినేవాళ్ళు మిగిలిన డబ్బులతో అతను తాగేసేవాడు. ఎవరిని ఒకరోజు కూడా ఒక మాట అనే వాడు కాదు. తల్లి, తండ్రి, భార్య భర్త , గురువు ఎవరు లేరురా అంతా డబ్బే అనే వాడు. బొమ్మలేయటానికే పుట్టినట్టు బొమ్మలేస్తూనే చనిపోవాలన్నట్టు వుండే వాడు. చివరికి ఒకనాడు తప్పతాగి లారీ కిందా పడ్డాడు. అతని దగ్గరున్న పిల్లలంతా ఒడ్డున పడ్డ చేపపిల్లల్లా గిలగిల లాడి తలోదిక్కు వెళ్ళిపోతారు. అందులో ఒకడే ఈ సత్యం. సత్యం హైదరాబాద్ చేరుకొని బొమ్మలేస్తుంటాడు. మానవత్వం కలిగిన వాడు. ఈ నవలలో ప్రధాన పాత్ర అయిన దుర్గా చివరి రోజులలో హైదరాబాద్ లో రోడ్డు పక్కన  వుండటం గమనించి తనకోసం కూడా ఒక బొమ్మను గీసి ఇస్తాడు. అలా వచ్చిన డబ్బులను బతకటం కోసం దుర్గకే ఇచ్చేస్తాడు. పేదరికంలోను మానవత్వంను చాటిన హృదయశీలుడు.

కొన్ని రచనలలో రచయిత తను గౌరవించే ఆదర్శాలను ప్రధానపాత్రల ద్వారా చెప్పిస్తాడు. అలాగే ఏ రచయితా ఒక వైజ్ఞానిక, సామాజిక లేక సాంకేతిక సిద్ధాంతాన్ని ముందుంచుకొని దానికి అనుగుణంగా నవలను గాని, కథను కాని రాయడు. ఆయా అంశాల మీద రచయితకు ఉత్సాహం, పరిశీలనా దృష్టి వుంటే రచనలో అంతర్లీనంగా చోటు చేసుకుంటాయి. కథ సన్నివేశ కల్పన, పాత్ర చిత్రణలలో రచయిత ప్రతిభ విశేషాలు ద్యోతకమవుతుంటాయి.

ఐదవ అధ్యాయం

# అక్కినేని కుటుంబరావు రచనలు – భాషాంశాలు.

ఈ అధ్యాయంలో అక్కినేని కుటుంబరావు రచనలలో ఉపయోగించిన భాష మాండలికాలు, అన్యదేశ్యాలు, జాతీయాలు, సామెతలు వంటి భాషాంశాలను వివరిస్తాను.

## 5.0 భాష

భావ వ్యక్తీకరణకు ఉపయోగించే సాధనమే భాష అని భాషావేత్తల అభిప్రాయం. "సకల జీవరాశిలోనూ మానవుడు ఒక్కడే తన భావాలను వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని, ఆలోచనల్ని బహిర్గతం చేయటానికి ముఖావయవంతో చేసే, అర్ధవంతమైన ధ్వనుల సముదాయం భాష. 'భాష్' అనే సంస్కృత ధాతువు నుంచి వచ్చిన 'భాష' అనే పదానికి మాట్లాడబడేది అని అర్ధం. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాట్లాడటం. మానవుని జంతువు నుండి వేరు చేసి అతని మేధాశక్తిని పెంపోందించేది భాష. విశ్వసృష్టిలో మాట్లాడగలిగిన శక్తివున్న ఏకైక ప్రాణి మానవుడు. భావ వ్యక్తీకరణ భాష ఆశయం.

ప్రపంచంలో మొదటి భాష ఏది? ఎప్పుడు పుట్టింది? ఎక్కడ పుట్టింది? అసలు భాషోత్పతి ఎలా జరిగింది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ జవాబులు లేవు. ఈ విషయంలో భాషా శాస్త్రజ్ఞులలో భిన్నభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. ఒక్కొక్క భాషావేత్త తన సిద్ధాంతానికి అనుగుణంగా తన వాదాన్ని వినిపించాడు. భాషావేత్తలు తమ వాదాలకు వింత వింత పేర్లు పెట్టారు. ఇంచుమించు ఈ వాదాలన్నీ సంప్రదాయం మీదా, విశ్వాసం మీదా, ఊహలమీదా ఆధారపడిపుట్టాయని చెప్పక తప్పదు. అయితే విమర్శనాత్మక దృష్టితో, హేతువాద దృక్పథంతో, నిశితంగా, లోతుగా పరిశీలిస్తే "స్వతస్సిద్ధవాదం" భాషావిర్భావాన్ని బాగా నిరూపించిందని చెప్పవచ్చు." **(తెలుగు భాషాచరిత్ర – వెలమల సీమన్న. పుట:1)** ప్రారంభంలో ప్రపంచంలో ఒకే భాష వుందని, క్రమక్రమంగా అనేక భాషలు అయ్యాయని భాషావేత్తల అభిప్రాయం. చిన్నగా వున్న ప్రపంచం ఎలా అభివృద్ధిచెంది పెద్దదిగా విస్తరించిందో అదే విధంగా భాషలు కూడా విస్తరించాయి. దేశ, కాల ప్రాంతాది

బేధాల్నిబట్టి, ఆయా జాతి జనుల ఉచ్చరణలో బేధాల్నిబట్టి వేర్వేరు రూపాలనుపొంది, వైవిద్యాన్ని పొందిందని భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయపడ్డారు. దీన్నే "ఏకముల భాషావాదం" అని అంటారు. ఇలా కాకుండా ప్రారంభంలో అనేక భాషలుపుట్టి క్రమక్రమంగా ఎక్కువ భాషలు అయ్యాయని మరికొందరి భాషావేత్తల అభిప్రాయం. దీన్ని "బహుముల భాషావాదం" అని అంటారు. మొత్తంమీదా ప్రారంభంలో ఒకే భాష అనేక మార్పులకు లోనై కాలక్రమంలో ఆ భాష నుంచి అనేక భాషలు పుట్టాయని ఎక్కువమంది భాషాశాస్త్రజ్ఞులు అంగీకరించిన విషయం.

## 5.1 భాషా లక్షణాలు.

"మానవ భాషకి ఏడు ముఖ్య లక్షణాలు ఉన్నాయి. అవి మానవ భాషని మిగిలిన ప్రాణుల భాష వార్తాప్రసారాన్నించి వేరు చేస్తాయి. కొన్ని జంతువుల వార్తా ప్రసారంలో ఈ ఏడింటిలో కొన్ని లక్షణాలు ఉన్నా అన్ని లక్షణాలు కలిసికట్టుగా ఏ మానవేతర ప్రాణి వార్తా ప్రసారంలో లేవు. ఈ లక్షణాలు.

1. నిర్మాణ ద్వైవిధ్యం (Duality)
2. ఉత్పాదనా శక్తి (Productivity)
3. శబ్దార్థ సంబంధ కృత్రిమత (Arbitrariness)
4. వక్తృ శ్రోతృ విపరిణామం (Interchangeability)
5. ప్రత్యేకత (Specialization)
6. ప్రేరణ దూరత (Displacement)
7. సాంస్కృతిక ప్రసరణ (Cultural transmission)

### 5.1.1 నిర్మాణ ద్వైవిధ్యం (Duality)

మానవ భాషలో రెండు రకాల నిర్మాణం ఉంది. కొన్ని ధ్వనులు కలిసి ఒక ఒక పదంగా ఏర్పడటం, కొన్ని పదాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడటము అన్ని భాషలలోనూ ఉన్నాయి.

## 5.1.2 ఉత్పాదన శక్తి (Productivity)

మనం ఇంత వరకు విన్న వాక్యాల నిర్మాణాన్ని అనుసరించి ఇంతకుముందెప్పుడు వినని వాక్యాలను కూడా తయారుచేసి వాడగలం. చిన్న పిల్లలు భాష నేర్చుకోవటం ఈ శక్తి వలనే సాధ్యమవుతుంది.

## 5.1.3 శబ్దార్థ సంబంధ కృత్రిమత (Arbitrariness)

ఈ శబ్దానికి ఇది అర్థం అనే సంకేతం ఒకొక్క భాషాసముదాయం ఏర్పరుచుకొన్నది. స్వల్ప సంఖ్యాకమైన అనుకరణ శబ్దాలలో తప్ప శబ్దానికి అర్థానికి సహజ సంబంధం లేదు.

## 5.1.4 వక్తృశ్రోతృ విపరిణామం (Interchangeability)

ప్రతి వ్యక్తికి మాట్లాడగల శక్తి ఇతరులు మాట్లాడింది అర్థం చేసుకోగల శక్తి ఈ రెండు ఉన్నాయి. తేనేటీగల నాట్యంలోనూ, కోతుల అరుపులలోనూ కూడా ఈ లక్షణం ఉంది.

## 5.1.5 ప్రత్యేకత (Specialization)

వార్తా ప్రసారంలో ప్రేరణ ప్రతిక్రియ ఉంటాయి. ఈ రెండింటికి సహజ సంబంధం లేకపోతే ఆ వార్తా ప్రసారంలో ప్రత్యేకత ఉన్నట్లు లెక్క. ఉదాహరణకి వడ్డన జరుగుతూవుండటం చూసి మనం చేతులు కడుక్కొని వంటింట్లోకి వెళ్ళి కూర్చుంటాం. ఈ రెండు క్రియలకు సహజ సంబంధం ఉంది. కాబట్టి ఈ వార్తా ప్రసారంలో ప్రత్యేకత లేదు. కాని "వడ్డించేస్తున్నాను, రండి" అని గృహిణి చేసే ధ్వనులకి మనం వంటింట్లో వెళ్ళటానికి సహజ సంబంధం లేదు. వీటి మధ్య సంబంధం కృత్రిమమైన శబ్దార్థ సంబంధ సిద్ది వల్ల వచ్చింది. గృహిణి వాడిన భాష తెలియని వారు ఈ మాటలు విన్నా దానికి తగిన ప్రతిక్రియ చేయలేరు.

## 5.1.6 ప్రేరణ దూరత (Displacement)

జంతువులు మనోవికారాలు కలిగినప్పుడే శబ్దాలు చేస్తాయి. కాని మానవులు వర్తమాన సంఘటనలను గురించే కాక భూత భవిష్యతులను గురించి కూడా మాట్లాడగలరు.

### 5.1.7 సాంస్కృతిక ప్రసరణ (Cultural transmission)

ఇతర ఆచార వ్యవహారాల లాగే భాష కూడా ఒకరి నుంచి ఒకరు నేర్చుకుంటారు. అంతేగాక భాష ఒక తరం వారి నుండి ఇతర తరాల వారికి నేర్చుకోవటం ద్వారా సంక్రమిస్తుంది. ఇది మానవులకి ఉన్న అనుకరణ శక్తి వల్ల సాధ్యమవుతుంది. చిన్న పిల్లలు పెద్దలను అనుకరించి భాష నేర్చుకోవటం,పిల్లలు మాట్లాడే తప్పులు సవరించి పెద్దలు భాష నేర్పటం సర్వసాధారణం. కోతులలో అనుకరణ శక్తి ఉన్నా వాటిలో సాంస్కృతిక ప్రసరణ ఉన్నదా అనే విషయం విచారణీయం".

**(ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు – పి.యస్ సుబ్రహ్మణ్యం. పుట: 9)**

## 5.2 అన్యదేశ్యాలు (Loan words)

ఏ భాషలోనైనా పదాలు దేశ్యాలు (Indigenous), అన్యదేశ్యాలు (Foreign) అని రెండు రకాలుగా ఉంటాయి. మూలభాషల నుంచి సంక్రమించినవి దేశ్యాలు తదితరాలు అన్యదేశ్యాలు. భాషలో కొత్త పదాలు చేరటానికి ముఖ్యమైన కారణం ఆదానం (Borrowing)గా చెప్పవచ్చు. అక్కినేని కుటుంబరావు రచనలలో అన్యదేశాలు.

### 5.2.1 ఆంగ్ల పదాలు :

### 5.2.1.0 వేణుగానం

సిటీ = నగరం, పటణం

అడ్రస్ = చిరునామా.

జాబ్ = ఉద్యోగం

లాటరీ = అదృష్టాన్ని పరీక్షించుకోవటం, అదృష్టాన్ని తెలియచేసేది.

కోలీగ్ = సహఉద్యోగి.

బ్రదర్ = సోదరుడు, తోడబుట్టిన వాడు.

ప్రైవేట్ = వ్యక్తిగతమైన, ఏకాంతమైన.

కంపెనీ = సంస్థ, ఒకే చోట చేరిన ప్రజల సమూహం, సహచరులు.

హేవి ఎలక్ట్రికల్స్ = భారీ విద్యుత్ సంస్థ.

సెక్రటేరియట్ = సచివాలయం.

సర్కిల్ = వృత్తం, గుండ్రంగా, వలయాకారం.

సో...సారీ = క్షమించండి.

అయాం వెరీ సారీ = నన్ను క్షమించండి.

బ్యాగ్ = సంచి, గోతాం.

ట్రాజడీ = విషాదం.

ఫోజ్ = బడాయి.

ఫ్రెండ్స్ = మిత్రులు, స్నేహితులు, చెలికాడు.

అటెన్షన్ = శ్రద్ధ, ధ్యాస.

ఫీల్ = అనుభూతి, స్పర్శ చేత తెలుసుకోవటం.

మూడ్ = మానసిక స్థితి.

గెస్ట్ = అతిథి.

షాక్ = ఆకస్మికంగాతాకు, అఘాతము,

ఆక్సిడెంట్ = దుర్ఘటన, ప్రమాదం, గండము, అకస్మాత్తుగా సంభవించేది.

వర్రీ = చింత, కలత, దుఖించు.

ఫైర్ = అగ్ని, నిప్పు, జ్వాలా, మంట.

మార్నింగ్ = ఉదయం, సూర్యోదయం.

క్లాస్ మేట్ = సహపాఠి, సహాధ్యాయుడు.

రూమ్మేట్ = సహచరుడు

కన్ స్ట్రక్షన్ = నిర్మాణము, కట్టడము

క్లర్క్. = చిరుద్యోగి

సినిమా . = చలనచిత్రం.

రివ్యూ = పునర్విచారణ, గుణదోష నిరూపణచేయు.

ఎలర్జీ = దురద

టీ = తేనీరు

- రాజారం, మధురాంతకం. 2000. **తెలుగు కథకులు – కథన రీతులు**. (1,2 భాగాలు) . హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
- రామారావు, కాళీపట్నం. 2005. **తెలుగుకథాకోశం**. హైదరాబాద్: తెలుగు అకాడమీ.
- రాధాకృష్ణ, బూదరాజు. 2000. **ఆధునిక వ్యవహారకోశం.** 2000. హైదరాబాద్: ప్రాచీ పబ్లికేషన్స్.
- రాధాకృష్ణ, బూదరాజు. 1999. **తెలుగు జాతీయాలు.** హైదరాబాద్: సరస్వతి ఆఫ్ సెట్ ప్రింటర్స్.
- రామనరసయ్య, టి.వి. 2006. **తెలుగు సామెతలు ఒక సవిమర్శక పరిశీలనము.** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లికేషన్స్.

- రాసాని, వి.ఆర్. (సంపాదకులు). 2012. **తెలుగు కథ – దళిత, మైనారిటీ, గిరిజన, బహుజన జీవితం**. చౌడేపల్లి : విజయవాణి ప్రింటర్స్.
- రెడ్డి, జి.ఎన్. 1995. **ఇంగ్లీష్–తెలుగు నిఘంటువు**. హైదరాబాద్: తెలుగు అకాడమీ.
- రెడ్డి, జి.ఎన్. **తెలుగు పర్యాయపద నిఘంటువు.** 1995. హైదరాబాద్: ప్రగతి పుబ్లిషర్స్.
- రెడ్డి, కె.ఎస్. 2011. **స్త్రీ, పురుష అసమానతా సమస్యలు**. హైదరాబాద్: ప్రగతి ఆర్ట్ ప్రింటర్స్.
- రోహిణి ప్రసాద్, కొడవటిగంటి. 2011. **ప్రకృతి – పర్యావరణం**. హైదరాబాద్: చరిత ఇంప్రెషర్స్.
- లక్ష్మణరెడ్డి, వి. 2006. **తెలుగు భాష ప్రాచీనత – ఆధునికత.** విజయవాడ: నవసాహితీ బుక్ హౌస్.
- లక్ష్మీకాంతం, పింగళి. 1991. **సాహిత్య శిల్ప సమీక్ష**. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
- వాసుదేవ్, గుగులోత్. 2017. **జీవనలిపి నానీలు– పరిశీలన.** ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంథం రాజధాని కళాశాల, చెన్నై.
- వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. 1994. **నవలాశిల్పం**. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
- వెంకటప్పయ్య, వెలగా. 2013. **తెలుగు సామెతలు**. విజయవాడ: అక్షరం ఆప్ సెట్ ప్రింటర్స్.
- వెంకటప్పయ్య, వెలగా. 2013. **తెలుగు జాతీయాలు**. విజయవాడ: అక్షరం ఆప్ సెట్ ప్రింటర్స్.
- వేంకటేశ్వరరావు, మైథిలి. 2011. **తెలుగు సామెతలు**. విజయవాడ: జే.వి. పబ్లికేషన్స్.
- వెంకటేశ్వర్లు, పుల్లాబొట్ల. 1974. **తెలుగు నవలా సాహిత్య వికాసం**. విజయవాడ: వై.ఎస్.ప్రెస్
- వేంకటేశ్వరరావు, దార్ల. 2012. **బహుజన సాహిత్య దృక్పథం**. హైదరాబాద్: సొసైటి అండ్ ఎడ్యుకేషన్.

- శంకరరావు, గుమ్మ. 1987. **మల్లాది రామకృష్ణశాస్త్రి కథలు**. హైదరాబాద్: శ్రీనివాస ప్రింటర్స్.
- శరత్ జ్యోత్స్నరాణి, ఎస్. 2007. **తెలుగుకథ సాహిత్యం–ఆధునిక దృక్పథం**. హైదరాబాద్: జ్యోత్స్నాకళాపీఠం.
- శాంసన్, పిల్లి. 2000. **దళిత సాహిత్య చరిత్ర**. గుంటూరు: యూనియన్ ప్రింటర్స్.
- శాస్త్రి, ద్వానా. 2016. **తెలుగు సాహిత్య చరిత్ర**.
- శివశంకర్, పాపినేని. 1996. **సాహిత్యం మౌళిక భావనలు**. విజయవాడ: ప్రగతి పబ్లికేషన్స్.
- శ్రీహరి, రవ్వా. 2002. **సంకేత పదకోశం.** హైదరాబాద్: ఆదిత్య ప్రింటర్స్.
- శ్రీదేవి, కిన్నెర. 2009. **దశబ్ది కథానికలు సామాజిక విశ్లేషణ.** (1956–65). ఐ.ఎల్.ఏ, బెంగళూరు.
- సత్యనారాయణ, ఎస్వీ. (సంపాదకులు). 2001. **స్త్రీవాద వివాదాలు**. హైదరాబాద్: కళాంజలి గ్రాఫిక్స్.
- సత్యనారాయణ, ఎస్వీ. (సంపాదకులు). 2004. **దళితవాద వివాదాలు.** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
- సీమన్న, వెలమల. 2004. **తెలుగు భాషా చరిత్ర**. విశాఖపట్నం: దళిత సాహిత్య పీఠం.
- సీతారామయ్య, కురుగంటి. 1994. **నవ్యాంధ్ర సాహిత్య వీధులు**. హైదరాబాద్: తెలుగు యూనివర్సిటి.
- సంజీవమ్మ, పి. 1985. **తెలుగు నవలలో సామాజిక చైతన్యం.** విజయవాడ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్.
- సత్యనారాయణ, మన్నవ. 1984. **శ్రీ అడివిబాపిరాజు నవలా సాహిత్యానుశీలనం.** గుంటూరు: శ్రీ లక్ష్మిప్రెస్.
- సాంబమూర్తి, దహగం. 2015. **తెలుగు భాషా సాహిత్య దర్పణం. (రూపాలు–ప్రక్రియలు–ధోరణులు)**.

- సుజాతరెడ్డి, ముదిగంటి. 1990. **తెలుగు నవలాను శీలనము.** హైదరాబాద్. రోహిణం పబ్లికేషన్స్.
- సుజాతరెడ్డి, ముదిగంటి. 2018. **తెలంగాణ వ్యవహార పదకోశం.** హైదరాబాద్: నవచేతన పబ్లిషింగ్ హౌస్.
- సుదర్శనం, ఆర్.వి.ఎస్. 1972. **సమాజం– సాహిత్యం**. రాజమండ్రి: శ్రీరత్న ప్రింటర్స్.
- సుబ్రహ్మణ్యం,జి.వి., మృణాళిని.సి, రమేష్,టి. 2018**. సివిల్ సర్వీసెస్ మెయిన్.** హైదరాబాద్, స్టడీ సర్కల్.
- సుబ్రహ్మణ్యం,జి.వి. 2012. **సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు**. హైదరాబాద్: తెలుగు అకాడమీ.
- సునీతారు,కె. లలిత. 2014. **దారులేసిన అక్షరాలు** (ఇరవయ్యవ శతాబ్దపు భారతీయ మహిళల రచనలు). హైదరాబాద్: అనుపమ ప్రింటర్స్.
- సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 2019**. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు**. హైదరాబాద్: పొట్టిశ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం.
- సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 2018**. ద్రావిడభాషలు**. హైదరాబాద్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం.

# రచయితతో ముఖాముఖి

## 1. మీ జీవిత నేపథ్యాన్ని వివరించండి.

నేను 5-5-1946న కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా చౌటపల్లి అనే గ్రామంలో పుట్టాను. తల్లిదండ్రులు కోటమ్మ, శ్రీరంగ నాయకులు. నాన్న దాతృత్వం మంచితనం కారణంగా నేను పుట్టేసరికే అంతకు ముందున్న ఆస్తులన్నీ కరిగిపోయాయి. నాకు ఇద్దరు అక్కలు ఉన్నారు. పెద్దక్కకి అప్పటికే పెళ్లి అయిపోయింది. చిన్నక్క పెళ్లి తర్వాత ఒక పిల్లని కని చనిపోయింది. అమ్మానాన్న నన్ను తీసుకొని అప్పటికే తాతా, బాబాయిలు ఉంటున్న కైకలూరు తాలూకాలోని కొల్లేటిలంకలో ఉన్న పూలపర్రు అనే గ్రామానికి వెళ్లారు. ఆ లంకల్లో ఉన్న మేరక బీళ్ళల్లో నాన్న వ్యవసాయం చేసేవారు. ఆ ఊరి పిల్లలలానే నేను కొల్లేటిలోకి మాకున్న మూడు నాలుగు గేదెల్ని తోలుకొని వెళ్లేవాడిని. ఊరిలో బడి గుడి లేవు. ఒక ఏకోపాధ్యాయ బడి ఉన్నప్పటికీ ఆ బురదలో పడి రాలేక ఆ ఉపాధ్యాయుడు బడి తెరిచేవాడు కాదు. ఎప్పుడో తెరిచిన పిల్లల్ని బాధేవాడు. పిల్లలకి బడికి వెళ్లడం కన్నా బర్రెల్నితోలుకోవడం మంచిదనే అభిప్రాయం ఉండేది. ఇదే విషయాన్ని నా కొల్లేటి జాడలు నవలలో వివరంగా రాశాను. అలా నాకు ఎనిమిదేళ్లు వచ్చాక చౌటపల్లిలో ఉన్న అక్కగారింటికి చేరి చదువుకోవడం మొదలెట్టాను. అక్కడ కూడా చాలా పనులు చేశాను. ఇదంతా తొలి అడుగుల్లో రాశాను. చౌటపల్లిలోనూ పెద్ద పాలపర్రు లోను ఎస్.ఎస్. ఎల్.సి వరకు చదివాను. నా జీవిత ధ్యేయం తెలుగు ఉపాధ్యాయున్ని అవ్వాలని. టీచర్ ట్రైనింగు చేయాలనివెళ్తే సీటు దొరకలేదు. లైబ్రరీయన్ అవ్వాలనుకున్నాను కానీ సరైన గైడెన్స్ లేక ఆ ప్రయత్నం చెయ్యలేదు.

1963 ఆగస్టు 28న హైదరాబాద్ కు వచ్చి బంధువుల ఇంట్లో వుంటూ ఉద్యోగ ప్రయత్నం చేశాను. చివరికి ఒక ఆక్సిజన్ కంపెనీలో రోజుకి రెండు రూపాయలకి వర్కర్ గా చేరాను. తర్వాత షార్ట్ హ్యాండ్ టైపింగ్ నేర్చుకుని అదే కంపెనీలో 24 సంవత్సరాలు పని చేసి రిజైన్ చేశాను. తర్వాత బీకాం పాస్ అయ్యాను.

## 2. సాహిత్యం ఒక వ్యాపకంగా ఎప్పుడు మొదలైంది. ?

చిన్నప్పటి నుంచి ఈ చౌటపల్లిలో ఉన్న లైబ్రరీలో పుస్తకాలు బాగా చదివేవాడిని. చందమామ బాలమిత్ర లాంటి పత్రికలు చదివేవాడిని తర్వాత సాహిత్య వారపత్రికలు బాగా చదివేవాడిని. క్రమంగా కథలు రాయాలనిపించేది. అలా సాహిత్యం పై అసక్తి పెరిగింది. చిన్నప్పుడు మా అమ్మ కథలు బాగా చెబుతుండేది. ఒక విధంగా నేను సాహిత్యాన్ని అభిమానించటానికి, సాహిత్యం పై ఆసక్తి పేరగటానికి అమ్మ చెప్పిన కథలు కూడా కారణం.

## 3. దృశ్య మాధ్యమం వైపు ఎలా వెళ్లారు.?

నేను కార్మికగీతం అనే నవలను దాదాపు పది సంవత్సరాలపాటు రాశాను. అప్పుడే బాల కార్మికుల గురించి కూడా రాయాలని నోట్స్ తీసుకుంటూ వచ్చాను. అయితే నవలలు తక్కువ మందికి చేరుతున్నాయి అనే దిగులు ఉండేది. ఆ సమయంలోనే హైదరాబాద్ దూరదర్శన్ మొదలైంది. ఒక మిత్రుడు నన్ను రెండు ఎపిసోడ్ లు ఫిలింకు స్క్రిప్టును రాయమన్నాడు. దాని పేరు 'వెర్రివాడ కుర్రవాడ' ఆ దర్శకుడు తండ్రి పాత్ర కూడా నన్నే వేయమన్నాడు. వేశాను. మరొక ఆయన ఓల్గా రాసిన 'ఇద్దరూ ఒక్కటే' అనే షార్ట్ ఫిలిమ్స్ స్క్రిప్టు రాస్తే దానిలో భార్య భర్తలుగా మమ్మల్ని వేయమన్నారు. నా తల్లిగా దాసరి పరిపూర్ణగారు వేశారు. ఆ తర్వాత ఒక సినీనిర్మాత వచ్చి 90 నిమిషాల తెలుగు ఫిలిమ్స్ కి స్క్రిప్ట్ రాయించుకున్నాడు. దీన్ని క్రాంతి కుమార్ గారు డైరెక్ట్ చేశారు. ఇవి కొన్ని వందలసార్లు డిడిలో ప్రసారమయ్యాయి. కొన్ని లక్షల మంది చూశారు. ఇది గమనించిన నేను బాల కార్మికగీతంను స్క్రిప్ట్ గా అయితే బాగుంటుందని రాయడం 39 మంది మిత్రులు కలిసి దీనిని భద్రం కొడుకో సినిమాగా చేయడం దీనికి ఎన్నో అవార్డులతో పాటు నంది అవార్డులు, ప్రెసిడెంట్ నేషనల్ అవార్డు రావడం జరిగింది. అప్పటినుంచి మరికొన్ని సినిమాలు, సీరియల్స్ తీయడం ప్రారంభించాను.

## 4. చలం గారితో మీ అనుబంధాన్ని వివరించండి.

మా ఊరి లైబ్రరీలో చలం రచనలు చదివిన నా వయసు రిత్యా అవి అంతగా అర్థం కాలేదేమో కాని ఏమేస్కో సిరీస్ లో వచ్చిన దైవమిచ్చిన భార్య, యముడి ముందు చలం రచనలు చదివాక ఎలాగైనా ఆయన్ని కలవాలనిపించింది. నేను అన్నమలై వెళ్ళి ఆయన్ని కలిశాను. చాలా విషయాలు అడిగి తెలుసుకున్నాను. ఆయన రచయితగా ఎంత అసాధ్యులో మనిషిగా అంత అనితర సాధ్యులు. చాలా గొప్ప వ్యక్తి. ఒక్కసారి ఆయనతో పరిచయం అయ్యాక దాదాపు ప్రతి వేసవిలోనూ ఆయన్ని కలిశాను. నా సందేహాలు తీరుస్తూ అయన వారానికి ఒకటో రెండో ఉత్తరాలు రాసేవారు. ఆయన రచనలన్నీ మళ్లీ మళ్లీ చదివాను, చదువుతూనే ఉన్నాను.

## 5. మీరు కథ రచనను ముందు చేశారా లేక నవలను రచించారా. ?

మా బంధువుల్లో ఒక అమ్మాయి చాలా బాగుండేది. చాలా మంచి పిల్ల. అలాంటి పిల్లకి 15 ఏళ్ల అప్పుడే పెళ్లి చేశారు. ఆ పిల్ల ఆత్మహత్య చేసుకుందని తెలిసి చాలా బాధనిపించింది. చావు అని ఒక కథ రాశాను. క్రమంగా అదే కథ 'రాధా రాణి చచ్చిపోయింది' అనే పేరుతో పనివాడి తనం కథల సంపుటిలో రూపుదిద్దుకుంది. ఈ కథను ఆంధ్రజ్యోతిలో ప్రచురించారు. అప్పటినుండి కొన్ని కథలు చూసిన, విన్న సంఘటనల నుంచి రాసేవాడిని తర్వాత క్రమంగా నవలలను రాయడం ప్రారంభించాను.

## 6. బాల సాహిత్యం రాయటానికి ప్రేరణ ఏమిటి.?

నాకు పిల్లలంటే చాలా ఇష్టం. నా మిత్రుల పిల్లలందరికీ నేను మిత్రుడ్ని. ఎప్పుడు సెలవులు దొరికిన వాళ్లు మా ఇంటికి వచ్చేస్తారు. కథలు, కబుర్లు, సినిమాలు, నాటకాలతో ఆటపాటలతో ఆ రోజులన్నీ సుసంపన్నం చేస్తారు. బాల కార్మికుల కోసం సినీమా తీశాక మరికొన్ని చిన్నపిల్లల కోసం సినిమాలు తీశాను. పిల్లలకు కొన్ని మంచి విషయాలు చెప్పాలి అని నా తాపత్రయం. అందువల్ల నా ప్రతి సినిమాలో ఆ విషయాలు ఉంటాయి.

## 7. మీ రచనలలో ఎక్కువగా గ్రామీణ వాతావరణాన్ని చిత్రించటానికి గల కారణం ఏమిటి ?

నేను తీసుకున్న ఇతివృత్తాన్ని బట్టి అది గ్రామం అయితే గ్రామీణ వాతావరణం, నగరమైతే నగర వాతావరణం ఉంటాయి.

## 8. మీ రచనలలో ఎక్కువగా స్త్రీల సమస్యల మీద ప్రస్తావించారు దానికి ఓల్గా గారి ప్రేరణ ఏమైనా ఉందా ?

ఓల్గా గారితో పెద్దగా పరిచయం లేనప్పుడే నేను దాదాపుగా నా కథలన్నీ రాసేశాను. రాధా రాణి చచ్చిపోయింది నా మొదటి కథ, సోరాజ్జెం నా మొదటి నవల. నా మీద చలం ప్రభావం ఎక్కువ. పేదవాళ్ళ మీద సానుభూతి అయినా, స్త్రీల మీద గౌరవమైన అది చలం, గోర్కి రచనలు చదవడం ద్వారా నాకబ్బిన భావాలనుకోవచ్చు. ఓల్గా ప్రభావం వలన కూడా నేనొక నవల రాశాను అది 'అమ్మ' దీనిని ఉషాకిరణ్ మూవీస్ వాళ్ళు సినిమాగా తీశారు.

## 9. ఇంకా ఏమైనా రచనలు చేస్తున్నారా ?

ఇప్పుడిప్పుడే ఒక నవల పూర్తవుతుంది. రెండు నెలల్లో ఆ నవలను ప్రచురిస్తాను. ఆ నవల పేరు 'పట్టణంలో బతుకుదామని'. నవ్వుకుంటూ..... నేను చాలా స్లో రైటర్ ని కదా!... తర్వాత కూడా రాయడానికి ప్లాన్ చేస్తున్న.

## 10. నేటి యువతరానికి మీరిచ్చే సందేశం ఏమిటి ?

నేను గాని ఎవరు గాని యువతరానికి సందేశాలు ఇచ్చే రోజుల్లో లేము. యువతరాన్ని చూసి మాత్రం నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. అయితే ఒక్క విషయం చెప్తాను. సంతోష పడాల్సిన విషయాలు, ఆనందించాల్సిన సందర్భాలు విస్మరించి పరుగులు తీస్తున్నారు. కాస్త నెమ్మదిగా..... చూశారా? యువత నా వంక ఎలా చూస్తున్నారో! అది సంగతి...

IJRAR.ORG E-ISSN: 2348-1269, P-ISSN: 2349-5138
INTERNATIONAL JOURNAL OF RESEARCH AND ANALYTICAL REVIEWS (IJRAR) | IJRAR.ORG
An International Open Access, Peer-reviewed, Refereed Journal

# అధోజగత్ సహోదరి నవల విశ్లేషణ

**జి. వాసుదేవ్**
**పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ**
**హైదరాబాద్ విశ్వ విద్యాలయం**

## పరిచయం

అక్కినేని కుటుంబరావు అధోజగత్ సహోదరి అనే ఈ నవలను రచించారు. 1960వ దశాబ్దం నుంచి పేదరికం కారణంగా అన్ని కులాలకు చెందిన స్త్రీలు వ్యభిచారవృత్తిలోకి లాగబడ్డారు. స్త్రీల శరీరాలతో లాభసాటి వ్యాపారం చేయవచ్చు అనే దుర్మార్గమయిన ఆలోచన అనేక మందిని ఆ వ్యాపారం లోకి దించింది. అమ్మాయిలను ఎత్తుకు పోవటం, అమ్మేయటం, బలవంతంగా ఆ వృత్తిలోకి దింపటం. వీరి శ్రమ మీద పట్టుకోసం వారి పై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించటం ఈ స్త్రీలకు ఇతర ప్రపంచంలో బొత్తిగా విలువ లేకుండా పోవటం దాని వలన ప్రపంచంతో వీరి సంబంధాలు బలహీన పడడం వీరి పై భౌతికదాడులు, హింస ప్రయోగించటం వీరి ఆరోగ్యాన్నిపట్టించుకోకుండా పని చేయించటం 60వ దశాబ్దం తరువాత విపరీతంగా పెరిగాయి.

## నవల విశ్లేషణ

ఈ నవల ప్రధానంగా దుర్గ అనే పాత్ర చుట్టూ తిరుగుతుంది. తన తండ్రి చావు బతుకులలో వుంటే దాన్ని ఆసరగా తీసుకొని దుర్గను డాక్టర్ లొంగ తీసుకుంటాడు. గొప్ప గొప్ప చదువులు చదివి పెద్ద పెద్ద జీతాలు తీసుకుంటూ ఇంట్లో మహాలక్ష్మి లాంటి భార్యలను వుంచుకొని కారులల్లో తిరిగే మారాజులకు కూడా ఇలాంటి చిన్న బుద్దులు ఎందుకుంటాయో కనీసపు దయా దాక్షిణ్యాలు ఎందుకు వుండవో అనుకుంటుంది దుర్గ. అక్కడ ఉన్న నర్స్ తను ఆ వృత్తిలోకి రావటానికి ఎన్నెన్ని పాట్లుపడాల్సి వచ్చిందో దుర్గకి చెబుతుంది. ఈలోకం అంతా అలాగే వుంది. నువ్వెంత పనిచేయి ఎంత కష్టపడు లాభం లేదు. నికో మగాడి అండ లేకపోయిందంటే నీ బతుకు కుక్కలు చింపిన విస్తరే అనుకో డబ్బు లేక అండగా మగాడి తోడు లేక ఈలోకంలో ఆడపిల్ల బతకటం కష్టమే దుర్గ. ఈలోకంలో ఆడపిల్ల ఒంటరిది దిక్కులేనిది కనిపిస్తే మామూలుగా చూసే మగాళ్ళు లేరని ఒక్కడేమిటి మగపుట్టుక పుట్టిన ప్రతి వాడు ఆడమనిషిని అదే మొదటిసారి చూస్తున్నట్టుగా వయసులో పెద్ద వాళ్ళైనా, చిన్న వాళ్ళయిన ఆడపిల్ల కనపడగానే గుణంలో మాత్రం కుక్కల్లాఅయిపోతారు అంటుంది. తండ్రి మరణం తరువాత దుర్గా అనేక ఇబ్బం దులను ఎదుర్కోవలసి వస్తుంది. తరువాత తనకు తెలియకుండానే వ్యభిచారగృహానికి అమ్మివెయ్య బడుతుంది.

రేణు (సీమ టపాకాయ్) లాంటి అందమైన ఆడపిల్లల్లు కూడా తెలిసి తెలియని వయసులో జీవితాలను ప్రేమ పేరుతో తమకే తెలియని సంసార లంపటత్వంలో మంట కలుపుకోవటం కనిపిస్తుంది. రేణు తను చదివిన ఒక నవలలో హీరోయిన్ అందంవల్ల, నాజూకైనా మనస్తత్వం వలన, అమాయకత్వం తొణికసలాడే ముఖం వలన పల్లెటూరి నుంచి మద్రాస్ కు వచ్చి ఆంధ్రుల అభిమాన తారగా వెలుగొంది తాను ప్రేమించిన పల్లె కారుణ్ణి పెళ్ళాడి ఎలా స్వర్గ సుఖాలు పొందిందో వుందే కాని

ఈ సినిమా లోకపు ఊబి గురించి యిసుమంత్రైనా లేదు. రేణు కూడా సినిమారంగంలోకి రావాలనే ఆసక్తితో తన ప్రియుడు రామ్మోహన్ తో కలిసి మద్రాస్ కు వస్తుంది. కాని ఆడదానికి ఏ వేషం కావాలన్న ముందు తన వేషం విప్పి అందరికీ కనపడాలి అని గ్రహించిన రామ్మోహన్, రేణు ఇద్దరు ఈ సినిమా లోకపూ కలల నుండి ఒక్కసారి వాస్తవంలోకి వస్తారు. ఈ సినిమా లోకపు ఎండమావులను నమ్ముకుంటే మన దాహం తీరదు పరుగు తప్ప ఫలితం వుండదు. అని భావించి అక్కడ వుండి మరుసటి రోజు అక్కడ నుండి వచ్చేయాలని భావించి ఒక లాడ్జ్ లో బస చేస్తారు. రేణు మీద కన్నేసిన లాడ్జ్ ప్రొపరైటర్ రామ్మోహన్ ను హత్య చేయించి రేణును బలాత్కరించి వ్యభిచార వృత్తిలోకి దింపుతాడు. ఈ విధంగా రేణు తన ప్రమేయం లేకుండానే వ్యభిచారవృత్తిలోకి నెట్టివేయబడుతుంది. తనకు తప్పక ఇలా అయింది అనుకుంది దుర్గా కాని రేణు చదువుకున్న పిల్ల కాస్తో కూస్తో ఆస్థిపాస్తులు, తల్లితండ్రులు వున్న పిల్ల మనుషుల అమానుషత్వం వల్ల ఇలా అయిపోయిందంటే ఇంకా ఎంతెంత మంది ఆడపిల్లలు ఎన్నెన్ని రకాలుగా ఈ మురికి కూపంలోకి బలవంతంగా, నిర్దయగా తొయ్యబడుతున్నారో. ఎంత మంది స్త్రీలు ఇలా ఈ వ్యభిచార కుపాలలో కుళ్ళిపోతున్నారో తలుచుకునే కొద్ది స్త్రీల మిద విపరీతమైన జాలి, ప్రేమ పురుషుల మిద తీవ్రమైన కోపం, జుగుప్స అసహ్యం పెరిగిపోతుంది దుర్గకి. ఒక స్త్రీకి మానభంగం అయ్యింది అంటే అది స్త్రీకి కాదు మొత్తం మానవజాతికి మానభంగం అయినట్లే. అసలీ మనుషులు కొందరు చెడిపోయి మానసిక వికృత ఆకారాలుగా మారి కనపడిన ఒంటరి, ధీనమైన స్త్రీని బలాత్కరిస్తే చేడెది స్త్రీ ఎలా అవుతుంది? తనకి ఇష్టం లేకుండా జరిగిన దానికి తనకేం బాధ్యతుంటుంది ? అనుకుంటుంది దుర్గా.

దుర్గ మొదట్లో

" తనకు పని కల్పించిన వాళ్ళందరూ తన మంచికోరిన వాళ్ళేనని

పోలీసులంతా న్యాయం కోసం పోరాడుతారని ...

కోర్టులల్లో అన్యాయాలను శిక్షిస్తారని ...

మగాళ్ళల్లో కూడా మంచి వాళ్ళు వుంటారని ...

పెద్ద మనుషుల్లా కనపడే వాళ్ళంతా బుద్ధిమంతులని...

మంచి బట్టలు వేసుకున్న వాళ్ళంతా మంచి మనసులతో వుంటారని ... భావించేది". దుర్గా తరవాత తరువాతకి సమాజపు పోకడలను, జీవితపు అటుపోటులను చవిచూస్తుంది. దుర్గకి ఇప్పుడు శీలం, ప్రాతివత్యం, పవిత్రత అని ఎవరన్నా అనుకుంటుంటే అవి మరోలోకపు మాటల్లా ఎక్కడో విన్న పరాయిపదాల్లా అనిపిస్తాయి. దుర్గా, సీమటపాకాయ్(రేణు)లు అనేక చేతులు, ప్రాంతాలు మారుతూ తిరుపతిలో కలుసుకుంటారు. దేవుడు వున్నాడని నమ్మి తిరుపతికి వచ్చి ఇటువంటి పాపకార్యాలు ఎందుకు చేస్తున్నారు ఈ భక్తులంతా? అది కూడా దేవుడు ఎదురుగానే లాడ్జింగ్ కిటికీ తెరిస్తే ఎదురుగా ఏడుకొండలును అంది దుర్గ రేణు తో.

ఈ ముక్క ఒకరాత్రి ఒకతనిని అడుగుతుంది దుర్గ. అతను దుర్గతో ఓసి పిచ్చిదానా! ఎక్కడో వెర్రి దాని లాగున్నావే? ఈ పనులు నీకు పాపం కాని నాకేం పాపం? ఇంకా చెప్పాలంటే నాకు పుణ్యం కూడా! ఎందుకంటావా? నీకు నాలుగు పైసలీస్తున్న అసలు ఇటువంటి పనులు మగవాళ్ళు ఎన్ని చేసిన వాళ్ళకి పోయేదిలేదు. ఆడదాని మాటంటావా? వారికి మానం ప్రాణంతో సమానం ఆడదై పుట్టాకా బతికితే పతివ్రతలాగా బ్రతకాలి లేదా ఆమెకు నరకమే. ఇక మగాడికి ఇటువంటివి పాపం కిందకిరాదు అని మనుధర్మశాస్త్రాన్ని మూడు ముక్కలలో తేల్చిచెప్పేస్తాడు. మర్నాడు విశ్రమించబోతు చనిపోయిన తరువాతకూడ మనకు నరకమే అంటు వాళ్ళు వెళ్ళబోయే నరకం గురించి రేణుకు చెబుతుంది దుర్గ.

దానికి సీమాటపాకాయ స్పందిస్తూ పాపములేదు పుణ్యములేదు దేవుడు లేడు దయ్యములేదు దేముడుంటే మనమంతా ఆయన పిల్లలమైతే మన కసలు పాపమే లేదు ఆయన రాసి పంపినట్టే మనం బతుకుతున్నాం గదా. మన నుదుట రాసిపంపాడన్న మాట 'మీరీట్లా బతకండి' అని అట్లాగే బతుకుతున్నాం అందుకే ఆయన సంబరపడాలి బుద్ధిమంతుల్లాగా నేను రాసినట్టే బతికొచ్చారు అని. దేవుడు లేడనుకో మరి ఉన్నదేమిటి? పాపములేదు పుణ్యములేదు, స్వర్గములేదు నరకములేదు వున్నది ఒక్కటే కడుపు దానిలో ఆకలి! అంతే! అంటుంది.

దుర్గకి ఒకసారి తను చూసిన పెళ్లి ఊరేగింపు గుర్తొచ్చింది. అది పెద్ద ధనవంతులింట్లో పెళ్లి. వారికి ఎంత మంది బంధువులు,స్నేహితులు కొన్ని వెలమందే వున్నారు. వారిని ఎంత అభిమానంగా, స్నేహంగా ,ఆప్యాయంగా పలకరించుకున్నారు? నిజంగా వాళ్ళంతా ఎంత అదృష్టవంతులు వాళ్ళకు తన వారంతా వున్నారు కాని తనకు ఎవరులేరని బాధపడుతుంది. కాని పిచ్చి దుర్గకి తెలియదు ఆ గౌరవాలు, అభిమానాలు, ప్రేమలు, స్నేహాలు, వినయాలు అన్ని కేవలం 'నటన' అని. ధనమహాలక్ష్మి ఆడించే నాటకమని ఆమెకి నిజంగానే తెలియదు. తను చూసి ఎంత సంతోషంగా వున్నారో! ఎంత సుఖంగా వున్నారో ! అనుకునే ఏ ఒక వ్యక్తి స్త్రీ కాని పురుషుడు కాని నిజంగా సంతోషంగా లేరని సుఖంగా లేరని ఈ సంఘంలో అలా ఉండటం సాధ్యం కాదని ఈ దేశంలోని ప్రతి వ్యక్తి తనకే తెలియని ఆశాంతితో దేని కోసమో తపనతో నిండా మునిగి వున్నారని లేదా సంపద కోసం పరుగు లో ఆలిసిపోయి పైకి నవ్వుతూ వుంటారని. మానవసంబంధాలు ఈనాడు నిజమైన స్నేహం, ప్రేమ సంతోషాలతో నిండిలేవని అన్ని సంబంధాలు అన్ని ప్రవర్తనలూ చివరికి తల్లితండ్రులు, భార్యాభర్తలు, తోడపుట్టినవాళ్లు అందరువిలువనిచ్చేది ఆ వ్యక్తికి కాదని ఆ వ్యక్తి సంపాదించే కాగితాలకే అని పాపం దుర్గకి తెలియదు.

దుర్గ అనుకుంటుంది ఒంటరిని ఒంటరిని అని కానీ దుర్గే కాదు ఈ దేశంలో ప్రతివాళ్ళు తనకి తను ఒంటరే. ఏదో ఒక దశకొచ్చేసరికి ప్రతివాళ్లు ఒంటరిగానే మిగిలిపోతారు. తిరుపతి కాని తెనాలి కాని రూపాలు మారిన అదే మనుషులు అవే బతుకులు దుర్గకి బతుకు మీద ఆసహ్యం వేస్తుంది. ఈ బ్రతుకు వ్యర్థం అనుకోని చనిపోవాలని రైల్ ఎక్కుతుంది తన చుట్టూ రైలల్లో ఏ ఆధారం లేనట్టువంటి కుంటివాళ్లు, గుడ్డివాళ్లు అడుక్కుంటూ బ్రతుకుమీద యుద్ధం చేస్తున్న రకరకాల మనుషులు కనపడతారు అ దృశ్యాలు చూసి. ఆమె ఆలోచనలు తారుమారవుతాయి. రైల్లో, బయట జనమంతా కలిసి దుర్గకి జీవనసారాన్ని, జీవితరహస్యాన్ని బోధించినట్లనిపించింది. ఎందుకీబ్రతుకు? లోంచి ఎందుకి బలవంతపు చావు? అనే ప్రశ్న వచ్చి బ్రతుకు సమరం సాగించటానికి నిశ్చయించుకుంటుంది. తరువాత మురళీతో పరిచయం దుర్గకు జీవితం పై ఆశను రేకెత్తిస్తాయి. మళ్ళీ అంతలోనే దుర్గ అదంతా ఒక పెద్దకల అందమైన కల లాగా..మెలకువరాగానే మాయమవుతుంది అనుకుంటుంది. అవన్ని! కలయితే మాత్రమేం? ఇంత చక్కని కలలు బతుకుల్లో ఎన్నడూ అనుభవించని ఆనందాన్ని కల్గించే కలలు ...ఎంత మందికొస్తాయి! అనుకుంటుంది. తరువాత మురళీ వారి ఇంట్లో ఒప్పుకోకపోవటం అతనికి వేరే పెళ్లి నిశ్చయించటం వలన దుర్గ బ్రతుకుదెరువు కోసం హైదరాబాదుకు వెళ్తుంది. అక్కడ కూడా జీవనపోరాటంలో అనేక సమస్యలను ఎదుర్కొని చివరికి సుఖవ్యాధులతో మరణిస్తుంది.

**ముగింపు**

ఈ నవలలో 1960 నుండి 1980 వరకు గల కాలంలో వ్యభిచారంలోకి బలవంతంగా నెట్టబడ్డ స్త్రీల పరిస్థితిని, వారి చుట్టూ హింసావలయంగా ఉన్న పోలీసు, న్యాయ వ్యవస్థలను గురించి రచయిత చాలా చక్కగా వివరించారు.

**ఆధార గ్రంథాలు**


1. తొలి అడుగులు - అక్కినేని కుటుంబరావు
2. తెలుగు నవలా సాహిత్య వికాసం – పుల్లాబోట్ల వెంకటేశ్వర్లు.
3. సంతులిత (రాజ్యాంగ నైతికత – అక్కినేని కుటుంబరావు నవలలు) – ఓల్గా.
4. సాంఘిక నవల – కథన శిల్పం – సి. మృణాళిని
5. నవలాశిల్పం – వల్లంపాటి వెంకటసుబ్బయ్య.

IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

# నవతరానికి "తొలి అడుగులు" నవల

**జి. వాసుదేవ్**

**పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ**

**హైదరాబాద్ విశ్వ విద్యాలయం**

## పరిచయం

తొలి అడుగులు అనే ఈ నవలను అక్కినేని కుటుంబరావు గారు రచించారు. ఈ నవలలో రచయిత యొక్క స్వీయానుభవం, బాల్యస్మృతులు కనిపిస్తాయి. ఈ నవలా ప్రారంభమే నేటి చదువుల గురించి. చదువుల పేరుతో విద్యార్థులకు బాల్యాన్ని దూరం చేసే తల్లిదండ్రులను, మార్కుల కోసం బట్టీ పట్టించే విద్యా విధానాన్ని గురించి వివరించారు. చదువుల గురించి సాగే ఈ ర్యాట్ రేస్ లో ఒత్తిడిని తట్టుకోలేకా విద్యార్థులు చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న విధానాన్ని, గతకాలంలో, నేటికీ మారిన విద్యా విధానాన్ని ఇందులో కూలంకషంగా వివరించారు.

## నవల విశ్లేషణ

ఈ నవల ప్రారంభంలో ఉదయం ఆరు గంటలవుతుంటుంది. శ్రీనివాసరావు పక్కనే పార్కులో నడకకు బయలుదేరుతాడు. అప్పుడే చాలా మంది నడక వీరులు తమ జీవితాల్లోకంతా మహత్తర కర్తవ్యం నిర్వహిస్తున్న వాళ్ళలా దీక్షగా నడుస్తున్నారు. అంతలోనే శ్రీనివాసరావు ఎదురింట్లో వుండే పీయూష్ అనే విద్యార్థి భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. ఈ రోజులలో ఎంతోమంది పిల్లలు చదువులు చదవలేక తల్లిదండ్రుల ఒత్తిడి తట్టుకోలేక చిన్నతనం నుంచి అల్లరుముద్దుగా పెరిగి కష్టం అంటే తెలియకుండా పెరిగి ఒక చిన్న మార్కుకి, ఒక ర్యాంకుకి, ఒక తిట్టుకి, ఒక చెంపదెబ్బకి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎందుకీ మార్పు ? అనుకుంటాడు శ్రీనివాసరావు.

తన తరం ఎలా పెరిగింది? అందరి సంగతి ఎందుకు? తనేలా పెరిగాడు గొడ్లు కాసూకునేవాడు. బళ్ళో చేరటమే మహాభాగ్యం అయిన వాడు నాలుగు అక్షరం ముక్కలకోసం ఏనిమీదేళ్ళ నుంచి ఇంటా బయట అంతులేని చాకిరీ చేశాడు. అది చాకిరీ అని ఇప్పుడనుకుంటున్నాడు కాని అప్పుడు అది తన పని, బాధ్యత. తన కోసం తన వాళ్ళకోసం ఇష్టంగా పడే కష్టం. నవ్వుతూ తుళ్ళుతూ, ఆడుతూ, ఏడుస్తూ, దెబ్బలు తింటూ, పడుతూ, లేస్తూ ఎలా బడికి వెళ్ళాడు ఎలా చదివాడు తిండికి మొహంవాచి బడికేళ్ళేదాక పని చేసి, మైళ్ళునడిచి బడికెళ్ళి బడి వదలగానే సావాసగాళ్ళతో ఆడి మళ్ళా పని చేసి దీపం బుడ్డి ముందు నిద్రకు తూలుతు ఏం చదివాడో తనకిప్పుడు గుర్తుకులేదు. ఐనా చదువంటే తనకు ప్రాణం. పుస్తకాలంటే పిచ్చి. నెల పరీక్షల్లో, ఆర్నెల్ల పరీక్షల్లో తప్పేవాడు. పోనిలేరా దిగులుపడమాకు ఈ సారికి పాస్ అవుతావులే అనేవాడు తండ్రి. ఈ యాభైయేళ్ళలో తండ్రులు ఎంత మారారు? పిల్లలెంత మారారు? చదువులు ఎంత మారాయి? పీయూష్ లాగా ఎందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎందుకిమార్పు ? ఎవరు తెచ్చారు ? డబ్బా ? స్కూల్ ఆ ? విద్యా విధానమా? అన్ని ఉన్న పీయూష్ ఇంత బలహీనుడు ఎందుకు అయ్యాడు?.

కొల్లేట్లో గొడ్లు మళ్ళేసుకుంటున్న తనను అక్క వాళ్ళింట్లో ఉండి చదువుకోవాలని తల్లిదండ్రులు ఒప్పించి చౌటపల్లి తెచ్చి బళ్ళో చేర్చిన రోజులు గుర్తుకు వచ్చాయి శ్రీనివాసరావుకి. జారిపోతున్నలాగు పైకి లాక్కుంటూ, తలమీద ముళ్ళకంపలా నిల్చున్న జుట్టునిచేత్తోనే అణుచుకుంటూ తండ్రితో పాటు గోపాలం మాష్టారు దగ్గర బడికి భయం గానే వెళ్ళాడు. కాని ఆ భయం వేరు. ఆ భయంలో ఎంతో అభయం కూడా ఉంది. గోపాలం మాష్టారు కొడితే నాన్న తనను చచ్చిన ఆ బళ్ళో ఉంచడు అనే అభయమది. కళ్ళ నుంచి నీరు కారుతున్న శ్రీనివాసరావు పెదవులమీద అతి సన్న నవ్వు మెరిసింది. శ్రీనివాసరావు తన జీవితపు 'తొలి అడుగుల' స్మృతిలో నుండి అంతా తేలికగా బయటపడలేకపోయాడు. ఇవాళ ఇలా జీవితాన్ని సమర్ధవంతంగా నిర్మించుకోగలిగాడంటే బలమైనా ఆ తొలి అడుగుల పునాదే కదా కారణం అనుకున్నాడు. ఇప్పటి పిల్లలకు ఆ పునాది లేకుండా చేస్తున్నామా ? కష్ట పడాలయ్య! ఇప్పుడు కష్ట పడితేనే తరువాత సుఖపడతావ్ ! ఎక్కడైనా సరే కష్ట పడ్డవాళ్ళకే సుఖం దక్కుతుంది. జీవితంలో ఎప్పుడు ఎంత కష్టమైన పడొచ్చురా ఇష్టముండాలి అంతే. మనకిష్టమైన పని చేయటానికి ఎన్ని కష్టాలైనా పడాలి అప్పుడే మనకిష్టమైనవి మనం పొందుతాం..కష్టం కదా అని మనకిష్టమైనవి చేయకపోతే మనకు ఇష్టం లేని బతుకు బతకవలసి వస్తుంది. అని గోపాలం మాష్టారు చెబుతుండే మాటలు శ్రీనుకి గుర్తుకు వస్తాయి.

సంపూర్ణానంద శాస్త్రి ధర్మారావుని చూసి ఏరా ధర్మనందనా నేను గమనిస్తున్న ప్రతి శుక్రవారం బడి ఎగ్గొడుతున్నావ్ ఆడపిల్ల లాగ ఏదన్నా శ్రావణ శుక్రవారం వ్రతం చేస్తున్నవా! ఈ శుక్రవారపు రహస్యాన్ని చెప్పు వింటాను అంటాడు. సంపూర్ణానంద శాస్త్రి ఎప్పుడు చిటపటలాడుతుండే వాడు. రెండే సందర్భాలలో నవ్వుతాడు ఒక్కటి తన దగ్గర ప్రైవేట్ లో చేరమని అడిగినప్పుడు. రెండోది ప్రైవేట్ లో చేరని వాళ్ళను ప్రశ్నలడిగి చెప్పలేనప్పుడు కొట్టటానికి వస్తున్నప్పుడు. ఆయనకు అపారమైన జ్ఞాపకశక్తి వుంటుంది. పొరపాటునకూడ తన దగ్గర ప్రైవేట్ లో చేరిన వాళ్ళని కఠిన ప్రశ్నలడగడు, చేరని వాళ్ళని తేలిక ప్రశ్నలు అడగడు. ఇంగ్లిష్ పాఠం చెప్తూ నోటిని రకరకాలుగా వంకరటింకరగా తిప్పుతాడు. నోరు తెరిచి మూసి నాలుకని లోన పేదాలకి పళ్ళకి మధ్య తిప్పుతుంటాడు. ఆయన చేసే విన్యాసాలు చూస్తూ ఎలాగో పుట్టాల్సినవాడు. మనిషిలా పుట్టడా అని అనుమానంగా చూస్తుంటాడు శ్రీను. పులపర్రు స్కూల్ లో చేరినప్పటినుంచి శ్రీనుకి ఈ సంపూర్ణానంద శాస్త్రి ఒక సింహ స్వప్నమైపోయాడు. మొదటి పీరియడ్ ఇంగ్లిష్ ఇంటి కాడా పనులన్ని అయ్యి రెండూ మైళ్ళు నడిచి వచ్చేసరికి క్లాసులు మొదలవుతాయి. శాస్త్రి గారు శ్రీనుని ప్రైవేట్ లో చేరమని అడిగితే వారిది పాల వ్యాపారం పొద్దునా, సాయంత్రం తిరిగి పాలు పట్టుకోవాలి కాబట్టి ప్రైవేట్ కి రావడం కుదరదని చెప్తాడు.

'ఓహో'! మరి యాపారమే చేసుకో ఈ దరిద్రపు చదువెందుకు నీకు మా ప్రాణాలు తీయడానికా? పో ! అని నీ సంగతి చూస్తాలే అన్నట్టు తలాడించాడు. బ్యూటిఫుల్ కి స్పెల్లింగ్ చెప్పు అన్నాడు శాస్త్రి గారు శ్రీనుని. ఆ చూపుల్లో లేడిని వేటాడే వేటగాడి చూపు వచ్చిపడింది. గుడ్లువేసుకొని చూస్తావేరా! చెప్పు అంటూ శాస్త్రి కళ్ళతో కత్తి నూరుతూతున్నాడు. శ్రీనుకి మొండి ధైర్యంతో పాటు ఇంగ్లిష్ ని సంస్కరించాలనే పట్టుదల కూడా వచ్చింది . బీ .వై .యూ .టీ.ఇ.ఎఫ్ . యూ .ఎల్ అని ఏం చేస్తావో చేసుకో అన్నట్టు నీ దిక్కున్న వాడితో చెప్పుకో అన్నట్టు నిర్భీతిగా చూశాడు. ఈ బ్యూటీలో మేముంటాం అంటే మేముంటాం అని వచ్చి ఇరుక్కున్న వై .యూ లు తమని ఉండనివ్వలేదని ఇ.ఏ.లు శాస్త్రిని చూసి బిక్కమొకం వేశాయి. శిష్యుని రూపంలో ఉన్న శ్రీను కన్నా ఆ పరాయి అక్షరాలే ప్రియమైపోయాయి శాస్త్రి గారికి ! శాస్త్రి గారు బెత్తాన్ని ప్రేమగా నిమురుతూ వచ్చాడు. పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు వంటి మీద దెబ్బ ఎరుగని శ్రీను ఈ దరిద్రపు ఇంగ్లిష్ మూలాన దెబ్బలు తినటానికి ఒక విరుడిలా వచ్చి నిలబడ్డాడు. సంపూర్ణానంద శాస్త్రి సంపూర్ణమైన ఆనందంతో శ్రీను కాలి పిక్కల మీద ఈడ్చి కొడతాడు. రంగయ్య గారు శ్రీనుని తీసుకోని పంతులును హెచ్చరించి వస్తాడు. మాయసభలో ధుర్యోధనుడి కన్నా ఎక్కువ అవమానంగా భావిస్తూ క్లాస్లోకి వచ్చిన శాస్త్రికి తలొంచుకొని దొంగ చూపులు చూస్తూ కనపడ్డాడు శ్రీను. 'చిత్రవధ అంటే చిత్ర విచిత్రంగా చంపడం. దానికి కత్తి అవసరం లేదు. కత్తికన్నా పదునైన నాలుకతో చిత్రవిచిత్ర సంభాషణ వైచిత్రితో ఒక మనిషిని కూళ్ళ పొడవచ్చు. దానికి కావాల్సింది

తెలివితో పాటు మనసు నిండా కసి, కర్కశత్వం. అవి శాస్త్రి గారికి పుష్కలంగా ఉంటాయి. కత్తి నూరుతున్న వాడి ముందుకు వెళ్ళి తలవంచి నరుక్కో మనడం ఎంతకష్టమో శ్రీనుకి శాస్త్రి గారి క్లాసుకి వెళ్ళడం అంతే కష్టంగా వుండేది. నలుగురు పిల్లలు చేరాలే గాని ఆటలకెం కొదవ. అలాగే శ్రీను, ధర్మారావు, ఆరేన్నార్ వంటి మిత్రులతో ఆడటానికి బయలుదేరేవాడు. బడికి వెళ్ళేటప్పుడు వీళ్ళు పూజారి పిచ్చయ్య గారి ఇంటికాడా కల్సుకోని కబుర్లు చెప్పుకుంటూ పొలాల గట్లా వెంట పచ్చని పొలాల మధ్యలో నుండి ప్రకృతిని ఆస్వాదిస్తూ వెళ్ళేవారు. గట్లమీద వెళ్తూ రైతులు పెట్టుకున్న దోసా, పెసర, బుడంకాయాల్ని తింటూ వెళ్ళేవాళ్ళు. అప్పుడప్పుడు వాళ్ళ నాయనమ్మ పోరు పడలేక భద్రయ్య పంచే కట్టుకొని వచ్చేవాడు. స్కూల్ కి పంచే కట్టుకొని వచ్చె విద్యార్ధి భద్రయ్య ఒక్కడే.

ప్రతి ఇంట్లో నలుగురికి తక్కువ కాకుండా పిల్లలుండటం వలన సాయంత్రం అయిందంటే వీధులన్నీ మగ పిల్లలతోనూ వాకిళ్ళన్ని ఆడపిల్లలతోనూ కళకళ లాడిపోయేవి. కర్రబిళ్ళ, గోలీలు చెడుగుడు, తొక్కుడు బిల్లా వంటి ఆటలతో పిల్లలు సాయంత్రాలను సంపన్నం చేసే వారు. ఇవన్నీ అయ్యేసరికి శరీరానికి కావలసినంత వ్యాయామం దొరికేది కాని నేటి పిల్లల పరిస్థితిని చూసి జాలిపడతాడు శ్రీనివాసరావు. స్కూల్ కి రావటం పోవటం శ్రీను బృందానికి ఆటలానే వుంది. వీరి బాల్యం, విద్యార్ధి దశ ఎంతో అందంగా, ఆనందంగా గడిచింది. అత్త ఒక్కింటికోడలే, ఇంటిగుట్టు, విజయకోటవీరుడు, మనోరమా, పెద్దమనుషులు వంటి అనేక సినిమాలను చూస్తూ ఒకవైపు చదువును మరోపక్క కష్టాలతోకూడిన జీవితాన్ని సమానంగా అనుభవించిన బాల్యాన్ని స్మరించుకుంటాడు శ్రీనివాసరావు.

**ముగింపు**

చదువు విషయంలో తరానికి, తరానికి మధ్య గల అంతరాన్ని, విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పును ఈ నవలలో వివరించారు. ఈ నవలలో రచయిత తన స్వీయ అనుభవాన్ని, బాల్యపు స్మృతులను వివరించారు. అలాగే ఈ నవలను గురించి "చదువంటే పరీక్షలు కాదు మార్కులు ర్యాంకులు కాదు. చదువంటే జీవించటం నేర్పాలి జీవితాన్ని ప్రేమించటం నేర్పాలి. బతుకును భారం కాకుండా తియ్యగా బతకడమెట్లాగో నేర్పాలి" అని కూడా ఈ నవల మనకు బోధిస్తుంది, విడమరుస్తుంది, మనల్ని ముందుకు నడిపిస్తుంది. అని సింగమనేని నారాయణ గారన్న మాటలు అక్షర సత్యాలు.

ఆధార గ్రంథాలు


1. తొలి అడుగులు – అక్కినేని కుటుంబరావు
2. సంతులిత (రాజ్యాంగ నైతికత – అక్కినేని కుటుంబరావు నవలలు) – ఓల్గా
3. సాంఘిక నవల – కథన శిల్పం – సి. మృణాళిని.
4. నవలాశిల్పం – వల్లంపాటి వెంకటసుబ్బయ్య.
5. తెలుగు నవలా సాహిత్య వికాసం – పుల్లాబోట్ల వెంకటేశ్వర్లు.

# అక్కినేని కుటుంబరావు రచనలపై వచ్చిన సమీక్షలు

## సారాజ్జెం : మన 'మిడ్‌నైట్ చిల్డ్రన్'

మనల్ని 'అర్ధరాత్రి పుట్టిన సంతానం' అని అద్భుతంగా వర్ణించిన సల్మాన్ రష్దీ ఒక పుస్తకంలో భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం ఉత్తమ రచనలన్నీ ఆంగ్లంలోనే జరిగాయనీ, భాషా సాహిత్యంలో అంత మంచి రచనలు రాలేదనీ కొట్టిపారేశాడు. అలా అన్నాడంటే ఆయనకు కచ్చితంగా అక్కినేని కుటుంబరావు గురించీ, ప్రత్యేకించి సారాజ్జం నవల గురించీ తెలిసి ఉండదు (బహుశా భారతీయ భాషా సాహిత్యం గురించే పెద్దగా తెలిసి ఉండదు.) రష్దీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన 'మిడ్‌నైట్స్ చిల్డ్రన్'లో సరిగ్గా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి క్షణానే హీరో సలీమ్ పుడతాడు. ఆ పాత్ర కథను దేశ చరిత్రకు రూపకంగా భావించి విమర్శకులు ప్రశంసలు, అవార్డులు గుప్పించారు.

కానీ భారతదేశ కథ చెప్పాలంటే ఎలాంటి మ్యాజిక్ రియలిజమూ అవసరం లేదు. అక్కినేని కుటుంబరావు లాగా వాస్తవాలను సూటిగా, నిర్భయంగా చిత్రిస్తే చాలు. దీనికి ఆయన ఎంచుకున్న పాత్ర కూడా దేశం స్వాతంత్ర్యం గెలుచుకున్న ఘడియల్లో పుట్టిందే. అయితే ఆ పాత్ర మాలపల్లెలో పుట్టిన ఒక ఆడపిల్ల పాత్ర... ఆ అమ్మాయికి బెమ్మం అనే పెద్దాయన సారాజ్జం అని పేరు పెడతాడు. సారాజ్జం పాత్రతో రచయిత చిత్రించిన 1947-64 మధ్య కాలంలోని కృష్ణా జిల్లా మాలల జీవితాలే దీని కథా వస్తువు. ఆకర్షణీయమైన ముఖచిత్రంతో ఈ పుస్తకం తృతీయ ముద్రణగా ఈ ఏడాది వెలువడింది. మన సమీప చరిత్రను మనం మరొక్కసారి గుర్తు చేసుకోవడానికి ఇది మంచి అవకాశం.




మన సమాజంలో కుల వ్యవస్థ అల్లిన అంధకారానికి సారాజ్జం నిలువెత్తు సాక్ష్యం.

"ఇవాళ్టినుండీ భారతీయులు రెండు పరస్పర వ్యతిరేక సిద్ధాంతాలతో జీవిస్తారు... రాజ్యాంగ అవతారికలో పొందుపరచిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనేవి భారతీయుల రాజకీయ ఆదర్శాలు. కానీ ఆదర్శాలను హిందూమతం నిర్మించిన సామాజిక వ్యవస్థ వారికి అందనివ్వదు" అన్న డాక్టర్ అంబేద్కర్ మాటలు భారతదేశంలో, ప్రత్యేకంగా తెలుగు సమాజంలో ఎంత నిజమయ్యాయో ఈ కథ మనకి నిరూపిస్తుంది.

స్వాతంత్ర్యం వచ్చిందని ఊరిలో సంబరాలు చేసి, బెమ్మంగారు "ఇక మనమంతా అన్నదమ్ములం" అని ప్రకటిస్తే ఆ అన్నదమ్ముల సెంటిమెంటులో నిజమెంతో సారాజ్జం తండ్రి ఎంకడుకి కొంచెం ఆలోచిస్తే అర్థమయిపోతుంది. అక్కడ నుండి స్వాతంత్ర్యం ఎవరికొచ్చిందో, వచ్చిన స్వాతంత్ర్యాన్ని వాడుకుని మొదటి రెండు మూడు దశాబ్దాల్లో ఎవరి జీవితాలు బాగుపడ్డాయో చెప్పేదే సారాజ్జం కథ. ఈ కథనంతా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా కృష్ణా జిల్లా మాండలికంలో రచయిత రాశారు. కుల వ్యవస్థ, దాని ఆధారంగా వ్యవస్థీకృతమైన ఆధిపత్య భావజాలం, శ్రమదోపిడీ, హత్యాకాండలు ఇవన్నీ సారాజ్జం జీవితాన్ని గాఢంగా ప్రభావితం చేసి చివరకు ఆమె అస్తిత్వాన్నే ప్రశ్నార్థకం చేస్తాయి.

సారాజ్జం నవల మొదటి ముద్రణ 1981లో వచ్చింది. (మిడ్‌నైట్స్ చిల్డ్రన్ కూడా అదే సంవత్సరంలో వెలువడింది.) సాహిత్యంలో, సమాజంలో దళితోద్యమం సంపూర్ణ రూపం దాల్చకముందే రాసిన పుస్తకం కాబట్టి దీనికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయ చైతన్యం పెరగడం, కొత్త చట్టాలు రావడం వలన పరిస్థితి మెరుగుపడినా ఇప్పటికీ ఇంకా దేశంలోని కొన్నిచోట్ల ఇదే పరిస్థితి కొనసాగుతుండడం, అనేక మంది సారాజ్జాలు అలాంటి బ్రతుకులే బ్రతకటం ఒక వర్తమాన విషాదం. బహుశా అందుకేనేమో రచయిత కథను, సారాజ్జం జీవితాన్నీ అసంపూర్ణంగానే ఉంచి పుస్తకాన్ని ముగించారు.

– రమణవరపు ప్రణీత్

**సారాజ్జెం** (నవల), అక్కినేని కుటుంబరావు
పేజీలు : 145, వెల : రూ.60
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు






**కొల్లేటి జాడలు**
రచయిత : అక్కినేని కుటుంబరావు
వెల : రూ. 100/-
ప్రతులకు : నవోదయ, విశాలాంధ్ర, ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలో లభించును.

# ఒక సాహిత్యావసరాన్ని తీర్చిన సామాజిక నవల!

అక్కినేని కుటుంబరావు గారు!

'సారాంశం', 'కార్మికగీతం' వంటి నవలలతో సుప్రసిద్ధుడు. 'భద్రం కొడుకో', 'అమ్మ' సినిమాలతో ప్రఖ్యాతి వహించిన రచయిత. 'నక్సలైట్లు వస్తున్నారు జాగ్రత్త' వంటి కథలతో అటు వస్తు నిబద్ధతనీ, ఇటు కథన నైపుణ్యాన్నీ చాటుకున్న కథకుడు!

ఇప్పుడు - చాలా ఏళ్లకి 'కొల్లేటి జాడలు' నవలతో సాహితీ లోకం ముందుకొచ్చారు.

'నిజమైన కొల్లేరుతో తనకున్న అనుబంధాన్నీ, ఆత్మీయతనీ, అక్కడ తాను బతికిన క్షణాల్నీ, అక్కడున్న నిజమైన మనుషుల్నీ' - పాఠకుల బుర్రల్లోకి ప్రవహింపజేశారు.

రైతు రంగయ్యగారి కొడుకు శీను - ఈ నవలలో కొల్లేరు చరిత్రని - 'ఎప్పటికీ తిరిగిరాని తన బాల్య జ్ఞాపకాల'తో, అనేక వ్యవస్థల రూపురేఖలతో, అనేక సమూహాల స్థితిగతులతో, అనేక వ్యక్తుల ఆనంద విషాదాలతో - 'నిన్న-నేడు' విధానంతో కథనం గావించాడు. ఆ విధంగా ఈ నవల ఒక స్మృతి దారి!

67 ఏళ్ల కాలవలూ కలిసి ఏర్పడిన కొల్లేరునీ, అక్కణ్నుంచీసాగిన 63 కి.మీ. ఉప్పుటేరునీ, ఆ తీరం వెంబడివున్న గ్రామాల్నీ, గ్రామీణుల్నీ - దృశ్యాత్మకంగా, అనుభూతిప్రదంగా చిత్రించి పరిచయం చేశారు రచయిత. ఈ విధంగా ఈ నవల - రచనా నైపుణ్యమూ, దర్శకత్వ ప్రతిభా కలిగిన ఒక సృజనశీలి అక్షర చలనచిత్రం!

రంగయ్య గారు, ఆయన భార్య లక్ష్మమ్మ, వాళ్ల కొడుకు శీను - అచ్చమైన మధ్యతరగతి రైతు కుటుంబ ప్రతినిధులు. చుట్టుపక్కల వారితో వారికున్న సంబంధ బాంధవ్యాలూ, ఆత్మీయతలూ, నలుగురితోనూ మంచిగా మెలగాలనే స్వభావం, ఇక్కట్లలో తమను తాము నిలువరించుకొనే స్థితప్రజ్ఞత కలిగిన సహజ మానవీయ పాత్రలు. వారి జీవన గమనంలో ఎదురయ్యే ఎత్తుపల్లాలూ, విభిన్న సంభవాలూ, సంక్లిష్టమైన ఆరాట పోరాటాలూ, అతివృష్టితో అనివార్యమైన వారి సంఘర్షణ గాఢమైన ఆర్తితో, రచనలో విబ్బరంతో ఆవిష్కరించారు కుటుంబరావు గారు. ఆ విధంగా ఈ రచన ఒక మనస్తాత్త్విక నవల కూడా!

పులపర్రు గ్రామం; దాని నైసర్గిక స్వరూపం, అక్కడి ఏకోపాధ్యాయ పాఠశాల, కాలవకట్ట మీద కట్టెలవంతెన, ఆ గ్రామ ప్రజల దైనందిన చర్యలూ, పని పాటలూ, వృత్తి ప్రవృత్తులూ - అన్నీ విశ్లేషణ, చలన చిత్రాలుగా మన కళ్లముందు నిలుస్తాయి.

నవలలో కొన్ని ఘట్టాలు ఉత్కంఠతో సాగినై. కొల్లేరు ఊరి మీదికి రావటం, ముంపుకి, జనమంతా పడవల్లో పోతుంటే, నిద్రోతున్న శీనుని చూసి కిట్టమూర్తి ఎత్తుకొచ్చి, పడవలో వేసుకుని తడవకుండా గొడుగు పట్టి మరీ తేవడం! లక్ష్మమ్మ బోషాణం మీద కాస్తంత చోటుచేసుకుని పడుకుంటే అర్ధరాత్రి వేళ - ఒక పెద్దపాము ఆమె మీద అలానే చుట్టుకుని తెల్లారేదాకా పడుండటం! తెల్లారుతుండగా లేచి 'తనున్న స్థలం తనకనుకూలమైంది కాదనుకుని' నెమ్మదిగా దిగి వెళ్లిపోవటం! ఒళ్లు గగుర్పొడిచే ఘటన! అలాగే, రెండు పార్టీలుగా విడిపోయిన ఊళ్లో - రెండు గుంపులూ ఎలిసెమీది కర్రలూ, బరిసెలూ దించి బుర్రలు పగల కొట్టుకోవడానికి తలపడితే రంగయ్యొచ్చి, అందర్నీ పేరు పేరునా పిల్చి 'గడ్డి' పెట్టటం, ఆ ప్రమాదాన్ని నివారించటం. అలాగే, ఐదేళ్లు సాగిన సమిష్టి వ్యవసాయం వివరాలు. ఆ విధంగా 'కొల్లేటి జాడలు' - విభిన్న సన్నివేశాల్లో ఉత్కంఠభరితమైన సంఘటనాత్మక శిల్పం కలిగిన నవల!

'కొల్లేటి జాడలు' ఒక సాంస్కృతిక నవల. తెలుగువారి ఆచార వ్యవహారాలూ, పండగలూ పబ్బాలూ, సంతలూ సంబరాలూ, జీవవైవిధ్యం, జనజీవన వైచిత్రి, చేపల వేటలూ, మంచినీళ్ల పోరాటాలూ, వీటన్నిటి మధ్యనా సామూహిక నిష్కాపట్యం... ఇలా ఎన్నెన్నో అంశాలు నవలంతా విస్తరించి ఆహ్లాదాన్నీ, ఆలజడినీ కూడా కలిగిస్తాయి.

వీటన్నిటికీ తోడు పర్యావరణ విధ్వంసాన్నీ, విలువైన స్థానిక వనరుల దోపిడీనీ - ఇలాగే సాగనిస్తే - భవిష్యత్తరాల స్థితి, గతి ఏమిటనే ప్రశ్నని సంధించిన ఆలోచనా ప్రేరకమైన నవల ఇది. ఒక్కమాట చెప్పాలి. సాహిత్యంలో కనుమరుగైపోతున్న సాంఘిక చరిత్ర చిత్రణ చేసిన అపూర్వ రచన - 'కొల్లేటి జాడలు' నవల!

ఎప్పుడో శారదలాంటి ఒకరిద్దరు మహా రచయితలు గద్దెక్కించిన నిఖార్సయిన 'రియలిజమ్'ని మళ్లీ నిండుగా, మెండుగా దట్టించుకున్న అచ్చమైన తెలుగు సామాజిక నవల ఇది!

కుటుంబరావు గారు ఇంత గొప్ప నవలని వెలువరించటానికి స్ఫూర్తినీ, ప్రేరణనీ కలిగించిన ఓల్గా గారికి తెలుగు సాహితీలోకం ఋణపడివుంటుంది. ఉత్తమ సాహిత్యంపట్ల అభినివేశం వున్న ప్రతి పాఠకుడూ తప్పక 'కొని' చదవవలసిన నవల ఇది!!



\- విహారి






విశ్వశాంతి శతకము : నాటి పెద్దలు పెంచిన మేటి భవిత,/నేటి జనులకు తోడుగా నిల్చుయువత, కొత్తమార్గాలు సృష్టించకోరునవత/విశ్వశాంతినాపంగుమా! వెంకటేశ!!! - ఈమని పూర్ణచంద్రరావు!

# పుస్తకం సాక్షిగా...




## మనిషికి నిర్వచనం 'వేణుగానం'

ఈ దేశంలో ప్రతిరోజూ ఎన్నో పెళ్ళిళ్ళు జరుగుతూ ఉంటాయి. పెళ్ళాడిన వాళ్ళంతా సంసారాలు చేస్తూ, పిల్లల్ని కంటూ పెంచుతూ, బతుకుతూ ఉంటారు. పెళ్ళికి అర్థం ఇదేనా? ఇద్దరు కలిసి సంసారం చేయడానికి దొరికే లైసెన్స్ లభ్దేనా మాంగల్యం అంటే? జీవితాంతం ఒక కప్పు కింద కలిసి వున్న ఇద్దరు మనుషుల మధ్య కావలసిందేమిటి? ఇన్నిన్ని విరాళలకూ, ఆత్మహత్యలూ, విడిపోవటాలూ, వంటరి బతుకులకూ మూల కారణం ఏమై ఉంటుంది? పెళ్లి మంత్రాలకే నిజంగా శక్తి ఉంటే మంగళ సూత్రపు అర్థం నిజమే అయితే జీవితం నిండా ఇన్ని యుద్ధాలెందుకు? వంట రిగా బతకటానికే ఆధునిక యువత ఎందుకు సిద్ధం అవుతుంది? జీవితానికి పెళ్లి గమ్యం కాదని తేలిందా? ఈ అనేక తనకలకు కారణం ఏమిటి? మనుష్యుల్లో అవగాహన లోపమే! అసలు పెళ్లంటే అర్థం ఏమిటి? పెళ్లెందుకు?

అక్కినేని కుటుంబరావు – 'వేణుగానం' – ఈ ప్రశ్నల నేపథ్యం నుంచి పుట్టిన ఓ సమాధానం.

వేణు బాగా చదువుకుని ఉద్యోగం చేస్తూ ఉంటుంది. ఆమెకు పెళ్లి చేయాలని పల్లెటూళ్లో ఉన్న తండ్రి తాపత్రయ పడుతూ ఉంటాడు. పూటకో మొట్టాన్ని ఆమెను పెళ్లికి ఒప్పించమని ఆమె పైకి దండయాత్ర చేయిస్తుంటాడు. వేణు– తనకు పరిచయం అయిన శేఖరం పట్ల కొన్త అభిమానం పెంచుకుంటుంది. అతనితో పరిచయం వృద్ధి అయ్యాకగానీ ఆమెకు శేఖరం అర్థం కాలేదు. మానవత్వం, దయ, కనికరం, సానుభూతి, సాహిత్యం అన్న పదాలకు కనీసం అర్థం కూడా తెలియని శేఖరం కంటే తనకంటే తక్కువ చదువుకున్న, డబ్బులేని మామూలు మనిషి వెంకటసుబ్బయ్యను పెళ్లాడేందుకు నిశ్చయించుకుంటుంది. వెంకటసుబ్బయ్యలో ఉన్న మానవీయ వ్యక్తిత్వం అభిరుచులు వేణుని దగ్గర చేశాయి. బహుశ వాళ్లిద్దరూ నిజమైన దంపతులు కావచ్చు. గతంలో 'చతుర'లో ప్రచురితమైన ఈ చిన్న నవలలో ప్రేమించటానికీ, ప్రేమించేందుకూ ఎలాంటి అర్హతలుండాలో విశదీకరిస్తుంది.

వేణు– వెంకటసుబ్బయ్యను ఎంపిక చేసుకోవడం వెనక అతని సౌందర్యం, డబ్బు, హోదా ఏమీలేవు. అతను కేవలం మనిషి. ప్రతి అనుభవానికి స్పందించగలిగే హృదయం ఉన్నవాడు. సాటి మనిషిని మనిషిగా చూడగల సంస్కారం ఉన్నవాడు. చాలు. ఈ అర్హతలు అతన్ని 'మనిషి' అని గుర్తించేందుకు చాలు. ఒక మంచి మనిషి ఒక అమ్మాయికి భర్త కాగలడు, ఒక మంచి తండ్రీ కాగలడు. స్నేహితుడూ కాగలడు. చిటికెడంత మానవత్వం లేని ఎంతో మంది మనుషులకు ఒక్క క్షణం పాటైనా తమ లోపం ఏమిటో అర్థం అయితే ఎంత బావుండు. 'వేణుగానం' చదివాక ఒక్కటి మాత్రం అనిపిస్తుంది – ఆడపిల్లలు ముందు బాగా చదువుకుని తమ కాళ్లమీద తాము నిలబడగలగాలి. సొంత వ్యక్తిత్వం సముపార్జించుకోవాలి. తమకేం కావాలో ముందుగా తెలుసుకోవాలి. జీవితం తమ గుప్పెట్లోనే ఉందనే ఆత్మ విశ్వాసం వాళ్లకి రావాలి. ఆ తరువాతే పెళ్లిని తమ జీవితాల్లోకి ఆహ్వానించాలి. తమ అభిరుచులకూ, స్వభావానికీ తమతో స్నేహానికీ సరిపోయే వ్యక్తిని ఎంచుకోగలిగే సామర్థ్యం ఇవ్వాల్టి ఆడపిల్లకు నిజంగా ఉంటే ఆమె జీవితం ఒక నిరంతర వేణుగాన ప్రవాహమే!

అక్కినేని కుటుంబరావు ఈమధ్య ఏం రాయడం లేదు. జీవితం మీద అవగాహన ఉన్నవారు అప్పుడప్పుడూ కవేరీలిస్తే సరిపోదు. నిరంతర గానం కోసం అభిమానులు చెవి ఒగ్గి ఉంటారని వారు గ్రహించాలి.

**వేణుగానం**
రచన: అక్కినేని కుటుంబరావు
వెల: 25 రూపాయలు

ప్రతులకు:
నవోదయ బుక్‌హౌస్,
కాచిగూడ, హైదరాబాద్.
(విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు)

– పి. సుజాత


## రచనలు చేరవలసిన చిరునామా

ఎడిటర్
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
రోడ్ నెం. 8, బంజారాహిల్స్,
హైదరాబాద్–34.

### చందా వివరాలు

విడి ప్రతి 7 రూపాయలు

| | |
|---|---|
| మూడు నెలలకు | రూ. 91.00 |
| ఆరు నెలలకు | రూ. 182.00 |
| వార్షిక చందా | రూ. 364.00 |

విదేశాలకు (సీ–మెయిల్)

| | |
|---|---|
| మూడు నెలలకు | రూ. 195.00 |
| ఆరు నెలలకు | రూ. 390.00 |
| వార్షిక చందా | రూ. 780.00 |

(ఎయిర్ మెయిల్)

| | |
|---|---|
| మూడు నెలలకు | రూ. 429.00 |
| ఆరు నెలలకు | రూ. 858.00 |
| వార్షిక చందా | రూ. 1716.00 |

(ఆంధ్రజ్యోతి వారపత్రిక పొందగోరు వారు తమ చందాను ఆంధ్రా ప్రింటర్స్ లిమిటెడ్, విజయవాడ పేరున డి.డిని తీసి మా చిరునామాకు పంపాల్సి ఉంటుంది. అలాగే తమ అడ్రస్‌ను స్పష్టంగా రాయాలి)

✤ యాకూబ్

# 'పనివాడితనం' చూపించిన కథల సంకలనం

## ఒకటి రెంటిని మినహాయిస్తే మొత్తం కథలన్నిటిలోను మధ్యతరగతి, గ్రామీణ జీవితమే ఇతివృత్తం.




"స్పృష్టించే చేతులే లేకపోతే ఏం అమ్ముకుని పనివాడితనం చూపిస్తారా వీళ్ళంతా?" అనే వెంకటాచారి ఆవేదన కేవలం సృష్టించటం, మోసపోవటం వంటి అంశాలకు మాత్రమే పరిమితమైంది కాదు. సమాజంలో మృగ్యమైపోతున్న జీవన విలువలు, అసలుతనానికి సంబంధించిన విషయం కూడా. మానవ సంబంధాలు ఎలా ఉంటున్నాయి. గ్రామాలు మనం అనుకునే వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నాయా? లేక మనస్తత్వాల్లో ఇంకా పాతకాలపు విలువలే పాతుకుని ఉన్నాయా? లేక అమాయకత్వపు సహజ పరిమళాలు ఇంకా గుబాళిస్తున్నాయా? అక్కినేని కుటుంబరావు కథలు చదువుతున్నపుడు ఇలాంటి ప్రశ్నలు అనేకం స్ఫురిస్తాయి.

గ్రామీణ జీవితాన్ని, అక్కడి వాతావరణాన్ని, ప్రేమలు, అనుబంధాల్ని వెలికితీసి చూపే కథా సంకలనం 'పనివాడితనం'. రచయిత 1972 నుంచి 1995 వరకు రాసిన పదిహేడు కథలు ఈ సంకలనంలో ఉన్నాయి. సంవత్సర క్రమంలో అమర్చడం వల్ల ఈ పాతికేళ్ళ కథాక్రమాన్ని కూడా అంచనా వేసే వీలు కలుగుతుంది. '72లో రాసిన 'రాధారాణి చచ్చిపోయింది' కథ స్త్రీ జీవితాలకు సంబంధించింది కాగా, అందులో 'పెళ్ళి' స్త్రీని ఏ విధంగా మారుస్తుందో, ఏ రకమైన స్పందన లేనితనానికి గురి చేస్తుందో చెపుతుంది. చివరి కథ 'పనివాడితనం' 1995లో రాసింది. ఇందులో కథాంశం శ్రమ, దోపిడీ. మొదటి కథ, చివరి కథల్లోని వస్తువుల ఎంపికలోనే ఆయా కాలాల ప్రాధాన్యతలు స్పష్టంగా తెలుస్తాయి.

భాష విషయంలో రచయితను ప్రత్యేకంగా అభినందించాలి. దానివల్ల కథలకు ఆదనపు గౌరవం వచ్చి చేరింది. 'లాడికోడు గట్టుకాడ' కథలో రాంబాబు ఊరి మీద ప్రేమతో , ఉన్న ఊరు కన్నతల్లి భావనతో సొంత ఖర్చుతో వంతెన కట్టించాలనుకున్నా ఊరి రాజకీయాలు ముందుకు సాగనివ్వవు. అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లోకి వెళ్ళి అసలు కారణాలను వెతికి చూడండని ఈ కథ ద్వారా ఆయన సూచిస్తున్నారు. గ్రామ రాజకీయాలు, పెత్తందారీతనం కలిసి స్వచ్ఛమైన గ్రామ వాతావరణాన్ని కలుషితం చేయడం ఈ కథలో గమనిస్తాం. 'బండి' కథ కూడా గ్రామీణ జీవితానికి సంబంధించినదే. గ్రామాల్లో పుట్టి నగరాలకు వలస వెళ్ళిన ప్రతి ఒక్కరిలో ఆ గ్రామంతో తెంచుకోలేని హృదయగతానుబంధం ఉంటుంది. ఈ కథ రాసింది 1989లో. ఇప్పటికీ అయినా ఫ్రెష్‌గా ఉండే కథ. ఎందుకంటే ఈ కథావస్తువు ప్రతి ఒక్కరి జీవితాన్ని స్పృశించగలుగుతుంది కాబట్టి.

కుటుంబరావు శైలి కూడా ప్రత్యేకమైనది. పాఠకులను మమేకం చేయడంలో, కథలోకి తీసుకెళ్ళడంలో విజయం సాధించే శైలి. సున్నితమైన జీవిత కోణాల్ని పట్టుకుని, వాటిని కథల్లో పాత్రలుగా మలచి, హృద్యంగా చిత్రించడమే ఆ ప్రత్యేకత. ముడిగా ఉండే గ్రామీణ జీవితాల్లోని సొగసును కథనీకరించడంలో ఆయనకు నేర్పు ఉంది. అందువల్ల కథలకాలం కంటే కథల్లోని జీవితాల వైపుకు పాఠకుడు మొగ్గు చూపడం జరుగుతుంది.

తండ్రీ కొడుకుల మధ్య ఉండాల్సిన అనుబంధం గురించి 'విలువలు-2'లో, వ్యక్తి ఆత్మసాక్షి ఎదుటపడి తాను చేసే పనుల్ని ఎత్తి చూపే సందర్భాన్ని 'విలువలు-1'లో కుటుంబరావు చర్చిస్తున్నపుడు ఒక వస్తువు పట్ల ఎలా ఇన్‌వాల్వ్ అయి కథనీకరిస్తారో అర్థం అవుతుంది. జీవన విలువలకు సంబంధించిన విషయాల్లో కుటుంబరావు గారి దృష్టి మానవత్వాన్ని ఆశ్రయిస్తుంది. ఆయనలోని మానవతా కోణం ఈ కథల్లో దర్శనమిస్తుంది.

'తప్పు', 'ఈరడింటో పెళ్ళి' ఈ రెండు కథలు ఆడపిల్లల పెళ్ళిళ్ళ నేపథ్యంలో రాసినవి. పెళ్ళిళ్ళలో చేసే అనవసరమైన ఖర్చులు, దానివల్ల చితికిపోయే కుటుంబాలలోని ఆవేదనలు ఈ కథల్లో చూస్తాం.

ఫ్యాక్టరీలు, కార్మికుల కష్టాలు, యాజమాన్యాల దురుసుతనం వంటి అంశాలతో రాసిన కథలు 'వాయిదా', 'కీర్తిశేషుడు'. కుటుంబరావు ప్రధానంగా కార్మికుల పట్ల యాజమాన్యాలు చూపే నిర్దయపై దృష్టి పెట్టారు. కార్మికులు విధులలో ఉండగా గాయ పడితే ఏ మాత్రం స్పందించని యజమాని, ఆస్పత్రికి వెళితే కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆస్పత్రులై ఉండి కూడా స్పందించని డాక్టరు, సిబ్బంది – వీటన్నిటి నేపథ్యంగా 'వాయిదా' కథ నడుస్తుంది. బాధతో కొట్టుకునే మనిషితో ఒక చల్లటి మాట, ఒక మెత్తని నవ్వు, ఒక ప్రేమార్ద్రమైన చూపు, అంతమాత్రం ఇవ్వలేమా? అనే ఆవేదన ఈ కథలోని ప్రధానాంశం. పరోప కారం తెలియనివాడు, ఇతరుల పట్ల ఇసుమంతయినా దయలేనివాడు కీర్తిశేషుడెట్లా అవుతాడని ప్రశ్నించే కథ 'కీర్తిశేషుడు'.

ఇది 1977లో రాసిన కథ. ప్రొప్రయిటర్ పాత్ర చుట్టూ తిరిగే మైసయ్య, సూపర్‌వైజర్, రెండవ భార్య సామ్రాజ్యం, లోడింగ్ గుమాస్తా , ప్రొప్రయిటర్ ఊరివాళ్ళు – వీరందరితో కథను అద్భుతంగా చిత్రించారు.

ఊళ్ళలో ఉండే ఆ అమాయకత్వాన్ని, 'శీలం' వంటి పురుషాధిక్య భావజాలపు పనిముట్లను ఇంకా ఎలా వాడుకుంటారో, స్వచ్ఛమైన ప్రేమను అర్థం చేసుకోలేని మధ్య తరగతి ఆలోచనా విధానం వంటి అంశాలను చాలా స్పష్టంగా ఈ కథల్లో వివరించారు. 'పిచ్చీ పిచ్చీ పిల్లంగోరి?' వంటి కథ ద్వారా రచయిత ఇటువంటి అంశాలను చర్చకు పెట్టారు.

విలువలకు కట్టుబడి ఉండడం ఒక అరిగిపోయిన అంశంగా చూసే సమాజాన్ని 'మనుషులు' అనే కథలో, స్త్రీ ఒంటరిగా కనిపిస్తే మృగంలా ప్రవర్తించడానికే ఎక్కువ అవకాశాలున్నాయని 'మనిషొచ్చాడు' కథలో చెప్పారు.

పిల్లల పట్ల కనపరచాల్సిన ప్రేమ అభిమానం గురించి కుటుంబరావు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వారి పట్ల చూపాల్సిన ఆప్యాయత, దాని ప్రాముఖ్యత ఏమిటో 'బస్సెళ్ళిపోయింది' కథలో చెప్పిన తీరు బాగుంది. 'నేరం' కథ ప్రజల కోసం పాటుపడేవాడిని నేరస్థుడిగా పరిగణించే స్థితిని వివరించింది.

ఒకటి రెండు కథలు మినహాయిస్తే మొత్తం కథలన్నిటిలోను మధ్యతరగతి, గ్రామీణ జీవితమే ఇతివృత్తం. మృగ్యమైపోతున్న విలువల్ని, మానవీయ కోణాన్ని పట్టి చూపే కథలివి. అలా పట్టి చూపడంతోనే ఆగక సున్నితమైన మనోభావాల్ని కూడా ఆవిష్కరించారు. స్త్రీ పురుష సంబంధాల్ని , పట్టణ నగర నాగరికతల మధ్య అంతరాన్ని , బీద ధనిక వర్గాల మధ్య వైరుధ్యాల్ని , కాలం మారినా మారని మనస్తత్వాల్ని ఈ కథలు వివరిస్తాయి. కొన్ని కథల్లో కథకుడు తాను గౌరవించే ఆదర్శాలని ప్రధాన పాత్రల ద్వారా చెప్పిస్తాడు. ఇటువంటి కథలను నడిపే పనివాడితనం ఉన్న కథకుడు అక్కినేని కుటుంబరావు. వేణుగానం, మోహనరాగం, సొరాజ్జెం, చేదుపాట తర్వాత కుటుంబరావు జీవితం పట్ల ప్రేమను పెంచుకోవడానికి, దాన్ని ఉన్నతంగా మలుచుకోవడానికి, దాని పట్ల విమర్శనాత్మకంగా ఉండడానికి మార్గాన్ని ఈ కథల ద్వారా మనకు చూపిస్తున్నారు. ✪

> పనివాడితనం (కథల సంకలనం), రచన: అక్కినేని కుటుంబరావు,
> ప్రతులకు: నవోదయ, దిశ, విశాలాంధ్ర, ప్రజాశక్తి బుక్‌హౌస్‌లు,
> పేజీలు: 139. వెల: రూ. 50.

నేను కవిని కాను. కథకుణ్ణి అంత కంటే కాను. రచయితతో ముఖ పరిచయం కూడా లేదు. కాని అక్కినేని కుటుంబరావు లాంటి చెయ్యి తిరిగిన రచయిత తన నవల ముద్రణ సందర్భంగా నాలాంటి ట్రేడ్ యూనియన్ కార్యకర్తను 'ముందుమాట' రాయాలని అడగడం మిగతా వారికి ఆశ్చర్యంగా వున్నా నాకు (లోలోపల భయం వున్నా) ఒకింత గర్వంగా కూడా ఉంది. ఈ పుస్తకం నా పీల్లేవన్న ధైర్యంతో ఒప్పుకున్నా. పైగా నేను ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఓనమాలు దిద్దుకున్న పటాన్‌చెరు 'కాన్వాస్' కూడా నన్ను ఒప్పుకోమని వత్తిడి చేసింది.

కుటుంబరావు నాకిచ్చిన కాలపరిమితి ఎప్పుడో దాటిపోయింది. ట్రేడ్ యూనియన్ రంగంలో నా బాధ్యతలు ఈ 'ముందుమాట'కు అడ్డం వస్తూనే వున్నాయి. చివరికి సిఐటియు జనరల్ కౌన్సిల్ నా పరువు నిలి పింది. కోయంబత్తూర్‌లో ఈ ముందుమాట పురుడుపోసుకుంది. ఇక్కడి నుంచి నా గోల! ఇక పుస్తకం గురించి...

అత్యంత ప్రతిభావంతంగా మలిచారు. జన్ని రెడ్డి, శివక్రిష్ణ, అమీరుద్దీన్ లను ఆయన రూపుదిద్దిన తీరు గురించి చెప్పబోతే ఈ నవలకు మరో పరిచయం చేసిన వాడినౌతాను. 'గీ హెచ్చెస్సారెం మిల్స్ మాకేలవుడోంకో గీ అమీరుద్దీన్ తడాఖా తెల్వదు... గీ అమీరుద్దీన్ గూండాగాళ్లకు గూండా! అని ఈ పోలీగాండ్లు తెలుసుకుంటారు. తెల్పేట్లు సేస్తస్తా మీరు టిఫిన్ గుంచుండ్రి!' అంటూ ఉపన్యాసం చెప్పే నాయకులు ఒక్క పటాన్‌చెరు వేం ఖర్మ! దేశమంతా ఉంటారు.

సమస్యల మూలాల్ని తాకిన రచయిత ప్రయత్నం అభినందనీయం. పేదరికం కార్మికులతో ఎన్ని పనులు చేయిస్తుంది? ఎటువంటి పనులకు పురికొల్పుతుంది? టేబుల్ పరిశ్రమ యాజమాన్యాల 'సృజనాత్మక క్వాలిటీ కంట్రోల్ పద్ధతుల'కు దినాకరి నర్సిమ్ము చేయి తెగడం, దాన్ని చూడ్డానికి ఇఎస్ఐ ఆస్పత్రిలోకి పరిగెత్తుకొచ్చిన లోకయ్య జారిపడి చచ్చిపోవడం వంటి హృదయ విదారకమైన ఘటనలు ఎన్నో! బాలయ్య తల్లి చావు ద్వారా ఆచారాలు కార్మికుల్ని ఏ విధంగా అప్పుల పాల్జేస్తున్నాయో రచయిత వివరించారు. మల్లేష్ తన మేనల్లుడు యాదగిరిని 'చదువుకుంటా వురా' అని అడిగితే 'నువ్వు ఏ కొల్వు చూస్తే ఆ కొల్వు చేస్తా' ననడం బాల కార్మిక వ్యవస్థ మూలాల్ని తెల్పుతుంది. బొంబాయి కాలనీ, నేతాజీ కాలనీల్లోని అసంఘటిత కార్మికుల జీవితాల్ని రచయిత హృద్యంగా చిత్ర

# మల్టీస్టారర్ నవల 'కార్మిక గీతం'

ఒక ఆలోచన రాగానే కాగితాలు ఖరాబు చేసి పారేయగల సమర్థులు నేటి సమాజంలో చాలామందే వున్నారు. 'తులసిదళా'ల్ని విరబూయించ గలవారు, 'కాష్మోరా'ల్ని సృష్టించగల వారికి కూడా కొదవలేదు. వ్యక్తివా దాన్ని, కెరియిజాన్ని ప్రోత్సహించే రచనలు 'విజయానికి వందమెట్లు' 'వ్యక్తి వికాసం' వెల్లువెత్తుతున్నాయి. సరుకులు కొనుక్కోవడం, అనుభవించ డమే జీవిత పరమార్థం అన్నట్లు రచనలు సాగుతున్నాయి. మానవుడు సంఘజీవనే విషయం మరుగున పడిపోతున్నది. కాని 'ఎవరికీ పట్టని కార్మికుల జీవితాలు' అధ్యయనం చేయడమే గాక, దాన్ని కథా వస్తువుగా ఎంచుకుని నవలగా మలచడానికి ధైర్యం చేసిన కుటుంబరావు ధన్యులు. 'పుస్తకం హస్త భూషణం'గా మిగల్రాదని, అదో చైతన్యదీపికగా ఉండాలన్న విషయం సామాజిక స్పృహ వున్న వారంతా అంగీకరించే సత్యం. అదే కుటుంబరావుగారూ చేశారు. చెలం అన్నట్లు 'కాలికింద పడి నలిగిన గడ్డి

> రామాయణం చదివిన తర్వాత ఎంత భక్తులైనా రావణాసురిడిపై అంత కోపం రాదు. కాని ఈ నవల చదివిన తర్వాత పెట్టుబడిదారులపైన యాజమాన్యాలపైన ఏ కార్మికుడికైనా 'వర్గకసి' రగులుతుంది. అదే దీని గొప్పతనం.

పూవు ఆర్తనాదం, విరిగిన చీమకాళ్ళ చప్పుడు' వినే ప్రయత్నం చేసిన కుటుంబరావుకు కార్మికలోకం రుణపడి ఉండాలని నా ఆకాంక్ష.

ముగ్గురు, నలుగురు హీరోలతో వచ్చే సినిమాలను 'మల్టీస్టారర్' సినిమా లనో, 'స్టార్‌స్టడెడ్' సినిమాలనో అంటాం. అలాటి నవలల్ని ఏమంటారో నాకు తెలియదుగాని, ఈ నవల్లో ఎందరు హీరోలు?! అబ్దుల్లాతో మొదలై మోహన్‌రావ్‌తో ముగుస్తుందా ఆ లిస్టు? నేను ముగియదంటాను. హెచ్ ఎస్ఆర్ఎమ్ కార్మికుల్ని పటాన్‌చెరులో అరెస్ట్ చేసిన పోలీసులు జహీరా బాద్ అవతల అడివిలో వదిలేస్తారు. ఎక్కడున్నారో తెలియదు! ఎంత దూరం నడవాలో, అసలు ఎటు నడవాలో కూడా తెలియదా కార్మికు లకు. ఒక లారీ ఆపి తమ గోడు చెప్పుకోగానే ఎక్కించుకోగలిగినంత మందిని ఎక్కించుకుంటాడు డ్రైవర్. తమ దగ్గర ఇంతే డబ్బుందన్న మోహన్‌రావుతో 'నేనడిగానా ఎంతుందని?' అన్న లారీ డ్రైవర్ హీరో కాదా? తగిలిన దెబ్బల్తో, కారుతున్న రక్తంతో ఇరవై కి.మీ. సైకిళ్ళపై ప్రయాణించిన కార్మికులు సంగారెడ్డిలో కలెక్టర్ గారికి మెమోరాండం ఇ స్తారు. చాలా సందర్భాల్లోనూ, చాలా మంది కలెక్టర్ దొరల్లానే ఈ కలె క్టరూ దాన్ని చేర్చాల్సిన చోటికే చేరిస్తే, దాన్ని యేరి 'సాపు చేసుకుని' తన ఇంటిల్లిపాదితో చదివించిన బిళ్ళ బంట్రోతూ హీరో కాదా? చివరికి సెక్యూ రిటీ ఆఫీసర్ 'ఖాన్‌సాబుగాడు', 'అబ్దుల్లా రావడానికి కంపెనోడే కారణ మనుకుంటున్నారట కద బే!' అని బెదిరించినా 'లే, లాంచన్!! నా కళ్ళతో చూసినా కదా, షాక్కొట్టే సచ్చిండ'ని కవర్ చేసిన 'పోసిగాడూ' హీరోనే! ఐందరు హీరోలను ఒకే నవల్లో సమాహారంగా కూర్చారు రచయిత.

రచయిత ఎన్నో సంవత్సరాల అధ్యయనం - కంపెనీల్ని, కార్మికుల్ని, వారి పేదరికాన్ని, పేదరికం వల్లే వచ్చిన బేలతనాన్ని, యాజమాన్యాల దాష్టీకాన్ని, సంఘటిత మయ్యేందుకు కార్మికులు చేసే ప్రయత్నాల్ని, వాటిని భగ్నం చేసేందుకు యాజమాన్యాల కుట్రలను ఈ నవల్లో

రించారు.

చక్రవర్తి, క్రిష్ణచౌదరి, జి.ఎం. గోపాలక్రిష్ణ, సేల్స్ ఆఫీసర్ బ్రహ్మానందం వంటి పాత్రలు ప్రైవేట్ పరిశ్రమల యూనియన్లతో ఏ మాత్రం పరిచయ మున్న వారికైనా తెలిసినవే. బ్రతిమాలడం, బుజ్జగించడం; జోకొట్టడం, అయితే శివక్రిష్ణ, కాకపోతే అమీరుద్దీన్‌లను ఉపయోగించడం, అన్నీ విఫ లమైనపుడు 'బ్రహ్మాస్త్రం' ప్రయోగించడం అంచెలంచెలుగా ఈ నవల్లో ప్రత్యక్షమౌతాయి.




ఓ యాభై పేజీలు చదివిన తర్వాత ముగింపు ఎలా ఉందో ముం దే చూసెయ్యాలను కున్నా. కాని తమాయించుకుని పద్ధతిగానే చదివాను. అదే మంచి దైంది. పుస్తకంలో క్రమంగా టెంపో బిల్డప్ చేసిన కుటుంబరావుగారు తన అనుభవాన్ని, సామర్థ్యాన్నంతా రంగరించి చివరి 30, 40 పేజీల్లో కుమ్మరించారు. ప్రభుత్వ వర్గ స్వభా వాన్ని అక్కడక్కడా విశదీకరించినా, చివరి పేజీల్లో కళ్ళకు కట్టారు. గవర్న మెంట్ తనకు జీతమిస్తున్నా, హెచ్ఎస్ఆ ర్ఎం గేట్ కాపలానే తన విద్యుక్తధర్మ మను కునే 'సర్కిల్', కార్మికుల మహాజర్లను బుట్ట దాఖలు చేసి, యాజమాన్యం కొమ్ముకాసే కలెక్టర్, కార్మికుల సమస్యలు పట్టని కార్మికమంత్రి వీళ్ళందరినీ మనం రోజూ చూస్తాం. రోజూ మన చుట్టూ తిరిగే పాత్రలే ఇవి. సున్నితంగా, సునిశితంగా రాజ్యాంగయంత్ర స్వభావాన్ని బహిర్గతమొనర్చారు కుటుంబరావు. అందుకే ఈ నవల ప్రతి కార్మికుడ్ని ఉత్సాహపరుస్తుంది, ఉద్రేకపరుస్తుంది.

రామాయణం చదివిన తర్వాత ఎంత భక్తులైనా రావణాసురిడిపై అంత కోపం రాదు. కాని ఈ నవల చదివిన తర్వాత పెట్టుబడిదారులపైన యాజమాన్యాలపైన ఏ కార్మికుడికైనా 'వర్గకసి' రగులుతుంది. అదే దీని గొప్పతనం.

'ప్రతిఫలం దక్కాలంటే
అందరం కలవాలి!
కలిసి నిలవాలి/నిలిచి కొట్లాడాలి!
కొట్లాడి సాధించాలి
సాధించి బ్రతకాలి!!
అందరికోసం అవసరమైతే కొందరు చావాలన్న' రచయిత సందేశం మనకు కర్తవ్యబోధ చేస్తుంది.

చివరిగా ఒక మాట! ఇంత అద్భుత నవలా శిల్పాన్ని చెక్కిన కుటుంబ రావు గారు దీనికి కార్మికగీతం కాకుండా మరో పేరు పెట్టుంటే బాగుండే దనిపించింది - రావిశాస్త్రి గారి 'పిపీలకం'లా!

– ఆర్.సుధాభాస్కర్
సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

(ఈ నెల 9న హైదరాబాద్‌లో సుందరయ్య భవన్ మినీహాల్‌లో ఆవిష్కరించనున్న 'కార్మిక గీతం' నవల ముందుమాట ఇది. సభలో శివారెడ్డి, సింగమనేని, తెలకపల్లి రవి, ఓల్గా పాల్గొంటారు)

# అపురూపమైన స్నేహితుడు చలం

అక్కినేని కుటుంబరావు

చలం గారు నా స్నేహితుడు అని చెప్పుకోగల అర్హత నాకున్న అన్ని అర్హతలలోకీ గొప్పదిగా భావిస్తాను. చలం గారి సాహిత్యం చదవటంతో ఆగక గాంధీ, నేనూ కలిసి చలానికి ఉత్తరాలు రాసేవాళ్ళం. ఆ రోజుల్లో గాంధీ నేనూ ప్రాణ స్నేహితులం.

ఒకే పుస్తకాలు చదువుతూ, ఒకే ఆలోచనలు చేస్తూ, హైదరాబాదంతా కాలినడకన చుడుతూ గొప్ప స్నేహంలో బతికేవాళ్ళం. చలంగారికి ఉత్తరాలు మహోత్సాహంతో రాసేవాళ్ళం. ఆయన మా ఉత్తరాలకు సమాధానాలు రాసే వారు. మేము చాలా చిన్నవాళ్ళం. గాంధీ బి.ఏ చదువుతుండే వాడు. నేనప్పటికే S.S.L.C తో చదువు చాలించాను ఆర్థిక స్తోమత లేక. ఒక కంపెనీలో చిన్న ఉద్యోగం చేస్తుండేవాడిని. మాకున్నది జ్ఞానదాహం యువ్వనోత్సాహం. ఆ రెంటినీ తృప్తి పర్చటానికి చలం గారు దొరికారు. ఇక ప్రశ్నలు గుప్పించే వాళ్ళం ఉత్తరాలనిండా మా పిచ్చి ప్రశ్నలకు విసుక్కోకుండా ఓపిగ్గా సమాధానాలు రాసే వారు.

మేం ఆ రోజుల్లో కవిత్వం రాసే వాళ్ళం. ఆ కవిత్వానికి ముఖ్య పాఠకుడు చలంగారే. ఆయన మా కవిత్వం బాధ పడలేక.

"మీ కవిత్వం నాకంత ఏమీ బాగాలేదు. కవిత్వాలు చదవలేను. ఇక పంపకండి" అని రాశారు. ఐనా మళ్ళీ పంపాము.

"మీ కవిత్వం నాకు బాగాలేదు. బాగా లేనిదాన్ని బావుందని అనను. ఇట్లాంటిదాన్ని కవిత్వం అనుకోకుండా మీరు నిరుత్సాహ పడటం చాలా ఆరోగ్యమైన పని"

అని రాసి ఆంధ్రదేశాన్ని మా కవిత్వం నుంచి రక్షించింది చలంగారే.

మాకు ప్రతిదీ సందేహమే అప్పట్లో 'ఆరాత్రి' కథ చదివి యిట్లా జరగటం సంభవమేనా అని అడిగాం. ఆయన సమాధానం రాస్తూ

"ఆ రాత్రి కథ సంగతి -- ఈ సెక్సు వ్యవహారాల్లో యిది జరుగుతుందీ, ఇది జరగదు అనడానికి వీల్లేదు. మీకేం తెలుసు? ఏం చూశారు లోకం? మనకు తెలిసినవైతే అవును నిజమే నంటాము. మనకు తెలియకపోతే ఇది అసంభవమంటాము. తెలిసిన కొన్ని సంఘటనలు నిజమేనని ఒప్పుకోవడం యిష్టం వుండదు. నేను కొత్తగా కథలు రాసేప్పుడు "ఇట్లాంటివి పాశ్చాత్య దేశాల్లో జరుగుతాయి. అట్లాంటివి ఈ పతివ్రతల దేశంలో జరగవన్నారు. ఇప్పుడల్లా అనటానికి ఎవరికీ సాహసం లేదు-- నన్ను తిట్టినవాళ్ల కూతుళ్ళూ, భార్యలూ, బంధువులూ ఏం చేస్తున్నారో చూస్తే!" అన్నారు.



> ఈ ప్రపంచం ఇవ్వగల సుఖాలన్నిటిలోనూ స్త్రీ పురుషాకర్షణే అతీతమైందని శాస్త్రాలే ఘోషిస్తున్నాయి. జీవితంలో జడత్వాన్ని కదిలించి, సర్వశక్తుల్నీ ప్రేరేపించి కొత్త అగ్నిలో తపన పొందించి తదితర ప్రపంచం తృణప్రాయంగా కనబడేట్టుచేసి, ధర్మాలు వొదిలించి, భీభత్స, నీచ శౌర్యపాప, సాహస కార్యాలకు సంసిద్ధుణ్ణిగా చేయుగలిగిన మహామోహాకర్షణని అనుభవించని మనిషి పీలికం కన్నాఅధముడు, జడుడు, పాషాణుడు.
>
> -చలం

ఆయన రాసిన ఉత్తరాన్ని మా మిగిలిన మిత్రులకి చూపాలని వుండేది. అట్లా చూపించవచ్చా అని అడిగాం.

"నా ఉత్తరం చూపడానికేం? ఎవరడిగినా చూపించండి" అని రాశారు.

మా ప్రేమకూ స్నేహానికీ ఆయన యిచ్చిన విలువ తల్చుకుంటే కన్నీరాగదు.

"నా మీద మీ ప్రేమ చూస్తే పాపం వీళ్ళిద్దరికీ ఏమియ్యగలను అని వ్యసన పడతాను" అని రాశారొక ఉత్తరంలో. ఆయన చిన్న ఉత్తరాలు రాస్తే మాకు తృప్తి వుండేది కాదు. పెద్ద పెద్ద ఉత్తరాలు రాయమని పోరుపెట్టే వాళ్ళం తల్లిని విరుతిర్చకోసం సతాయించే పసిపిల్లల మల్లే--

"ఊరికే రాయమంటారు. రాయడమంటే ఏమిటి అనుకున్నారు? మెదడుకి ఎంత అలసటో తెలుసా? మెదడు సరే ఈ చిన్న కుర్చీపీట మీద కూచుని నడుం, మెడ చెయ్యి ఎట్లా లాక్కుపోతాయో పైగా అక్షరాలు కనపడవు ఇక్కణ్ణించి మీ ప్రశ్నలు, రాతా (మీ లోపం కాదు) కనపడక ఆ కాయితాలు పట్టుకుని సరైన లైట్ కోసం ఎన్ని వంకర్లు తిరుగుతున్నానో" అని తన కష్టం రాశారు గానీ మాకు ఉత్తరాలు రాయటం మానలేదు. తనమంచి ప్రేమనూ స్నేహాన్నీ ఆశించిన వారికి ఒట్టి చెయ్యి చూపించటం ఆయనకు తెలియదు.

ఉత్తరాంతో తృప్తి పడక తిరువణ్ణామలై వెళ్ళి కలిశాం. ఆయన సాహిత్యం, ఉత్తరాలూ యివేవీ యివ్వలేనంత గొప్ప అనుభూతి ఆయన్ని వ్యక్తిగా చూడటం యిచ్చింది. గొప్ప మనిషాయన. ప్రేమ, దయా వొలికే కళ్ళూ, ఎంతో బాగుండే నవ్వూ, అప్పుడప్పుడూ పేల్చే మాటల తూటాలూ, సూర్యోదయ సూర్యాస్తమయాలను చూసి ఆయన పొందే తన్మయత్వం, యివి స్వయంగా చూసి అనుభవించాల్సిందేగాని ఎంత రాసినా ఎవరికీ అర్థం చేయించలేం, వెళ్ళినప్పుడల్లా వారం పదిరోజులకు తక్కువ కాకుండా వుండేవాళ్ళం. ఎన్నిరోజులున్నా ఆయనకు మాకూ తృప్తి లేదు. నేను ఆఫీసనీ, పిల్లలనీ తొందరగా బయల్దేరాంనీ అంటుంటే ఆయనకు కోపం వచ్చేది. ఒక సారి గాంధీని ఒక్కణ్ణే రమ్మని రాశారు. కుటుంబరావు వస్తే నిన్నూ తొందర చేస్తాడు నువ్వొక్కడివే రా అని రాస్తే నేను ఆసారి గాంధీవెంట వెళ్ళలేదు, అలిగి రాలేదని చెప్పమన్నాను గాంధీతో. ఆయన వెంటనే ఉత్తరం

# అక్కినేని కుటుంబరావు వివిధ చిత్రాలపై వచ్చిన సమీక్షలు

తెలుగు టైమ్స్

## బాలలకోసం ఒక అపురూపచిత్రం

## "గులాబీలు"

తెలుగులో బాలల కోసం, బాలల గురించి మంచి సినిమాలు చాలా అరుదుగా వస్తున్న నేపథ్యంలో ఒక అపురూపమైన చిత్రం రూపొందించింది. "దిడి మీడియా" సంస్థ "గులాబీలు" బాలల చిత్రం శ్యామ వస్నవనేని సమర్పణలో, చావా సుధారాణి నిర్మాతగా, అక్కినేని కుటుంబరావు దర్శకత్వంలో జూన్ మాసాంతంలో సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.

పిల్లల మనస్తత్వాలు రూపొందే క్రమాన్ని, వారికి కలిగే అనుభవాల ద్వారా బాలలు మంచి చెడుల విచక్షణ చేసుకుని, జ్ఞానాన్ని సంపాదించుకునే తీరుని "గులాబీలు" సినిమా గులాబీలంత అందంగా ఆకర్షణీయంగా చెప్పింది. పిల్లల మనసులు సహజంగా, స్వచ్ఛంగా, సున్నితంగా ఎలాంటి కల్మషాలూ లేకుండా ఉంటాయి. వాటినలాగే కాపాడి, వాటి మీద చెడు ప్రభావాలు, అవాంఛనీయ ముద్రలు పడకుండా కాపాడటం పెద్దల బాధ్యత. పసి వయసులోని చేదు అనుభవం జీవితాంతం ఆ చిన్నారుల వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేయగలిగినంత శక్తి కలిగి ఉంటుందని మనస్తత్వశాస్త్రం తెలిసినవారు అంటారు. అలాంటి చేదు అనుభవం పొందిన ఒక చిన్నారి పాప, సున్నితమైన తన మనసుని ఎలా కఠినం చేసుకుందో, తను బాధపడుతూ, తనవారినందరినీ ఎలా బాధపెట్టిందో, చివరికి దానినుంచి బైటపడి ఎలా పూర్వపు సున్నితత్వాన్ని, ఆనందాన్ని పొందిందో "గులాబీలు" చిత్రం ఆసక్తికరంగా చిత్రీకరించింది. మనకున్నదానిలో కొంత ఇతరులకు ఇవ్వటంలో ఎంత స్వచ్ఛమైన మానవీయమైన ఆనందాన్ని మనము పొందగలుగుతారో "గులాబీలు" పిల్లలకు అర్థమయ్యేరీతిలో, వారు ఆనందిస్తూ ఆలోచించే రీతిలో అపురూపంగా చెప్పింది. స్నేహం విలువనూ, స్నేహంలోని ఆనందాన్ని అందంగా చిత్రీకరించింది.

ఆనందిస్తూ, ఆ పూలతో స్నేహం చేసే సత్తెమ్మకు - ఒకప్పుడు ఒక తెల్లగులాబీ కావాలని అడిగి తన చేత దెబ్బలు తిన్న సత్తెమ్మకు తన చేతులతో గులాబీలను కోసి స్నేహంగా అందిస్తుంది. ఒక కఠినమైన అనుభవం నుంచీ, పరీక్ష నుంచి భద్రంగా బైటపడి గెలిచిన కూతుర్ని చూసి ఆనందిస్తారు. తల్లిదండ్రులు.

పిల్లలు, పువ్వులు అతి సున్నితం. "గులాబీలు" చిత్రాన్ని కూడా మన మనసుల్ని సున్నితం చేసేంత నైపుణ్యంతో చిత్రీకరించారు దర్శకులు అక్కినేని కుటుంబరావు. "భద్రం కొడుకో", "పాతనగరంలో పసివాడు" చిత్రాల ద్వారా జాతీయ, అంతర్జాతీయ అవార్డులను, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలోకి తెలుగు సినిమాను సగౌరవంగా, సగర్వంగా తీసుకెళ్ళిన అక్కినేని కుటుంబరావు పనితనం ఈ సినిమాలో మరింత పదునెక్కింది. ప్రపంచ ప్రసిద్ధ ఛాయాగ్రాహకులు మధు అంబట్, జాతీయ పురస్కారాలెన్నో పొందిన రాజన్‌లు ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమును అందంగా తీర్చిదిద్దారు.



ప్రసిద్ధ ఎడిటర్, దర్శకులు బి.లెనిన్ ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యత నిర్వహించారు. వందేమాతరం శ్రీనివాస్‌గారు వీనుల విందుగా నేపథ్య సంగీతాన్ని సమకూర్చారు.

... ప్రాణం. తను ఇంటి దగ్గరలోని ఒక గులాబీ తోటను చూసి మురిసి, ఆ తోటలోకి వెళ్ళి ఒక్క పువ్వు కోస్తుంది. పువ్వులను, ప్రకృతిని కూడా స్వంత ఆస్తులుగా పరిగణించుకుని కావలాలు కాసుకునే మనస్తత్వంగల ఆ తోట యజమానురాలు లయను కఠినంగా దండిస్తుంది. ఆ అనుభవంతో లయ మనసు కఠినమవుతుంది. ప్రాణ స్నేహితురాలు రమ్యకు దూరమవుతుంది. గులాబీల తోట పెంచుకుని వాటి అందాలను చూడటం మర్చిపోయి వాటిని లెక్కబెట్టుకోవటంలో, ఎవరూ కోయకుండా కాపాడుకోవటంలో మునిగి తన సున్నితత్వాన్ని కోల్పోతుంది. లయలో వచ్చిన మార్పుకి తల్లిదండ్రులు, రమ్య ఎంతో ఆందోళన పడతారు. ఆ పాపనెలా మార్చాలని సతమతమవుతారు. ఐతే స్కూలు పిక్నిక్‌లో ఒక గ్రామానికి వెళ్ళిన లయ అక్కడి రైతుల ఆలోచనలు విని ఆలోచిస్తుంది. ఆ గ్రామంలో ఒక పూరింట్లో నివసించే కుర్రాడు తన ఇంటిముందున్న చెట్టు పూలను లయ ఇష్టపడటం గమనించి, ఒక నిమిషం ఆలోచించకుండా వాటిని కోసి లయ కిచ్చి సంతోషంగా వెళ్ళిపోతాడు. ఆ నిమిషంలో లయ మనసు, శిలగా మారిన లయ మనసు కరుగుతుంది. రమ్యతో ఆ పూలను పంచుకుంటుంది. ఇంటికి వెళ్ళి తన తోటకు కాపలా కాస్తూ, ఆ పూలను

లయగా బేబీ వర్షిణి సంతోషంగా ఆడిపాడే పాపగా, చేదు అనుభవాన్ని మింగిన దురదృష్టవంతురాలిగా, కఠినమైన స్వార్థంతో నిండిన మనసుగల పిల్లగా, ఆ కఠినత్వాన్ని వదిలించుకున్న కరుణరస పాత్రగా అన్ని కోణాలనూ అద్భుతంగా అభినయించింది. ఇంత సంక్లిష్టమైన పాత్రను అలవోకగా పోషించేలా వర్షిణికి శిక్షణ ఇచ్చారు దర్శకులు అక్కినేని కుటుంబరావు. లయ స్నేహానికి దూరమైన పాత్రలో రమ్యగా బేబీ త్రిష మన కంటనీరు పెట్టిస్తుంది. పూలతో మాట్లాడే సత్తెమ్మగా బేబీ రవీనా మన మనసులకు హాయి గొలుపుతుంది. లయ తలిదండ్రులుగా కృష్ణశ్రీ, సురేష్‌లు హుందాగా నటించారు.

తెలుగువారు గర్వించదగిన "గులాబీలు" 1చిత్రానికి కథ మాటలు ఓల్గా రాశారు.

సాంకేతిక వివరాలు :

సమర్పణ : శ్యామ వస్నవనేని, నిర్మాత : చావా సుధారాణి కథ, మాటలు : ఓల్గా, సంగీతం : వందేమాతరం శ్రీనివాస్, ఎడిటర్ : బి. లెనిన్, సినిమాటోగ్రఫి : మధు అంబాట్, రాజన్, దర్శకత్వం : అక్కినేని కుటుంబరావు. నటీ నటులు : బేబీ వర్షిణి, త్రిష, రాహుల్, కార్తిక్, కృష్ణశ్రీ, జ్యోతిరెడ్డి, పావలా శ్యామల, ఉమాశర్మ, సురేష్.

"చిన్న పిల్లలతో
పెద్దలకోసం
రూపొందించిన చిత్రం
'భద్రం కొడుకో!'



-దర్శకుడు
అక్కినేని కుటుంబరావు

ఊహ వచ్చీరాకముందే పొట్ట చేతపట్టుకుని బతుకుపోరు బరిలోనికి వచ్చిపడ్డ చిన్నారుల జీవితాల్ని వాస్తవ ధోరణిలో చిత్రించిన చిత్రం స్వేచ్ఛాఫిలిమ్స్ వారి 'భద్రం కొడుకో' మంచి అభిరుచితో సాంఘిక ప్రయోజనానికి దోహదం చేసేలా చిత్రనిర్మాణం జరగాలన్న ఉద్దేశంతో–35 మంది వాటాదార్ల పెట్టుబడితో తయారైన ఈ చిత్రానికి మధు అంబట్ ఛాయాగ్రహణాన్ని, డా॥ యెల్లా వెంకటేశ్వరరావు సంగీతాన్ని, సత్తిబాబు కూర్పును నిర్వహించారు. ...ల్లా, హెచ్చార్కె పాటలు రాశారు. సమర్పణ : కట్టా ముత్యం రెడ్డి. నిర్మాత వి. రామచంద్ర రావు. ఈ విభిన్న చిత్రదర్శకుడు అక్కినేని కుటుంబరావుతో 'విజయచిత్ర' జరిపిన గోష్ఠిని యథాతథంగా ప్రచురిస్తున్నాము.



'భద్రం కొడుకో' చిత్రీకరణలో ఛాయాగ్రాహకుడు మధు అంబట్, దర్శకుడు అక్కినేని కుటుంబరావు

★ మీరు దర్శకుడిగా మారిన నేపథ్యం గురించి వివరిస్తారా?

మా స్వగ్రామం కృష్ణాజిల్లా గుడివాడ దగ్గర దొటపల్లి. చదువుకుంటున్నప్పటినుంచీ నాకు నటనమీద అభిలాష. ఆ అభిలాష కొద్దీ నాటకాల్లో నటించేవాణ్ణి. కొన్ని బహుమతులు కూడా పొందాను. ఆ తర్వాత ఉద్యోగరీత్యా హైదరాబాదు వచ్చి మిత్రులతో కలసి "నవోదయా" సాంస్కృతిక సంస్థ పేరిట "జనవాహిని కదిలింది" తదితర నాటకాల్లో నటిస్తూ వాటికి దర్శకత్వం కూడా వహించాను. సమాంతరంగా నాలోని రచయిత కూడా ఎదుగుతూ వచ్చాడు. కథలు, నవలలు రాయడం ఆరంభించాను. తొలి నవల "స్వాతి" పత్రిక నవలల పోటీలో (1981వ సంవత్సరంలో) బహుమతి పొందిన "స్వరాజ్యం". పల్లె నేపథ్యంగా అక్కడి హరిజనులు ఎలా అణగదొక్కబడుతున్నారో, వాళ్ళు తమని తాము ఎలా రక్షించుకోవాలో సాకల్యంగా విపులీకరించాను ఆ నవలలో. ప్రచురితమైన మరో నవల "చేదు పాట" ఈనాడు తల్లిదండ్రులు పిల్లల అభిరుచి, ఆసక్తులు తెలుసుకోకుండా వాళ్లను డాక్టరో, ఇంజనీరో చేయాలని ఒత్తిడి తీసుకు రావడం, దానికి సంబంధించిన ప్రవేశ పరీక్షలు రాయించడానికి కఠిన చర్యలు తీసుకోవడం, విద్య వ్యాపారమైన విధానం - ఈ నవలలో అంతర్లీనంగా చర్చించాను. 1987లో "కార్మిక గీతం" అన్న నవలను రాశాను. అందులో కార్మిక సంఘాలు, యాజమాన్యాల వైఖరి ఎలా ఉంటుందో, ఒకరినొకరు ఎలా దోపిడీచేసుకుంటున్నారో, ఆ రాజకీయాల్లో సామాన్య కార్మికుడు ఎలా నలిగిపోతున్నాడో చెప్పాను. ఆ నవలాస్ఫూర్తితోనే "భద్రంకొడుకో" చిత్రానికి బాల కార్మికుల అగచాట్లు, వాళ్ళని ఆ స్థితికి రానివ్వకుండా పెద్దలు ఏంచేయాలో వివరిస్తూ స్క్రిప్టును తయారుచేశాను. మిత్రుల ప్రోద్బలంతో ఈ చిత్రానికి నేనే దర్శకత్వం వహించాను.

★ దర్శకుడిగా మారకముందు దర్శకత్వ శాఖలో ఎవరిదగ్గరైనా సహాయకుడిగా పనిచేశారా?

లేదు. కనీసం నేను కథ అందించిన "అమ్మ" చిత్రం షూటింగ్ జరుగుతున్నప్పుడుకానీ, నేనే కథ రాసిన "ఇదీ జీవితం" టెలీఫిలిమ్ (క్రాంతికుమార్ దర్శకత్వం వహించారు. ఈ టెలీ ఫిలిమ్ ఆగస్టు 24, 1990న హైదరాబాదు దూరదర్శన్‌లో ప్రసారితమైంది) షూటింగ్ జరుగుతున్నప్పుడుగానీ ఆయా దర్శకుల దర్శకత్వ విధానాన్ని నేను పరిశీలించలేదు. స్క్రిప్టు నాదే కావడంతో, ఆ స్క్రిప్టు మీద నాకున్న నమ్మకమే దర్శకత్వ శాఖలో నా పెట్టుబడిగా భావించాను. అంతకుముందు నాటకాల దర్శకత్వ అనుభవం ఉండడంతో

సంభాషణల ఉచ్చారణ, భావప్రాధాన్యత మొదలైన అంశాలన్నీ కొద్దోగొప్పో నాకు తెలుసు. ఇక ఎడిటింగ్, డబ్బింగ్ లాంటి సాంకేతికాంశాలను అక్కడి అనుభవజ్ఞుల సహకారంతో ఆ విషయాలు తెలుసుకొని పూర్తిచేశాను.

**★ మొట్టమొదటిసారిగా "భద్రంకొడుకో" వంటి విభిన్న ఇతివృత్తాన్ని తీసుకొని దర్శకత్వ శాఖలోకి ప్రవేశించడం సాహసంగా భావించలేదా?**

ఇది తప్పకుండా సాహసమే! అయితే మొదటినుంచీ రచయితగా కాని, నటుడిగా కాని నేను నాదైన ధోరణిలోనే వెళ్ళానుగానీ "మూస" ధోరణిని అవలంబించలేదు. ఉదాహరణకు రచయితగా గత 22 ఏళ్ళ నుంచీ రాస్తున్నా నేను రాసిన కథలు 20, నవలలు 6 మాత్రమే. నేనెప్పుడూ, సంఖ్యను పెంచుకోవాలని చూడకుండా రాసినదాంట్లో గుణాత్మక విలువలకే ప్రాధాన్యం యిస్తూ వచ్చాను. ఉండాలనే వాదాన్ని నేను అంగీకరించలేను. అటు చెప్పదలచుకున్న విషయాన్ని కళాత్మకంగా ప్రేక్షకులకు సుబోధక శైలిలో విశదీకరిస్తూ దాన్ని వాణిజ్య పరంగా కూడా జనని పించుకోవాలనే తపనతో, అలా తప్పనిసరిగా విజయవంతమవుతుందనే నమ్మకంతో "భద్రంకొడుకో" చిత్రాన్ని రూపొందించాను. "భద్రంకొడుకో" చిత్రం పెద్దల కోసం చిన్న పిల్లలతో తీసిన చిత్రం.

**• "భద్రం కొడుకో" చిత్ర నిర్మాణంలో మీ అనుభవాలు ఏమిటి?**

ఈ చిత్రాన్ని 35 మంది వాటాదార్లం కలిసి దాదాపు 16 లక్షల వ్యయంతో నిర్మించాం. వీరందరూ కూడా మా మిత్రబృందంలో వారే! చిత్ర నిర్మాణానికి ముందు వారందరినీ సమావేశపరిచి "ఈ చిత్రంలో పెట్టుబడి అవస్థలు తట్టుకుంటూ యూనిట్ సమిష్టి సహకారంతో చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశాం. దాదాపు 150 మంది పిల్లలకి చిత్రం షూటింగ్‌కు ముందే వర్క్‌షాప్‌గా శిక్షణ ఇచ్చాము. దాంతో వాళ్ళెవ్వరూ కూడా చిత్రీకరణ సమయంలో రెండవ టేక్ అవసరం లేకుండా నటించారు. ఇంకో అంశం ఏమిటంటే ఇందులో 3 నెలల పాపాయి నుంచి 87 ఏళ్ళ వృద్ధురాలు (ఆమె నా తల్లి శ్రీమతి అక్కినేని కోటమ్మ) వరకూ అన్ని వయసుల వారూ నటించారు.

ఒకరిద్దరు తప్ప ఎవరూ వృత్తి కళాకారులు కారు. పిల్లల ఎన్నిక కూడా చాలా వరకూ మా స్వేచ్ఛా ఫిలిమ్స్ సంస్థ మేనేజింగ్ డైరక్టరు, నిర్మాతగా వ్యవహరిస్తున్న వి.రామచంద్రరావు మలకపేట (హైదరాబాదు)లో నడుపుతున్న 'వికాస భారతి', విజయవాడ సమీపంలోని



'భద్రం కొడుకో'లో సంతోష్, చిన్నా



'భద్రం కొడుకో'లో లయ



'భద్రం కొడుకో'లో లయ, సంతోష్, చిన్నా, అమరావ నర్రా

అలాగే సినిమాల్లో కూడా ఒక కొత్త దర్శకుడిగా విజయానికి ఎక్కువ అవకాశాలు వుండే 'ఫార్ములా' కథాంశాన్ని ఏదో చేపట్టి నేను మూస ధోరణిలో వెళ్ళవచ్చు. కానీ ఇప్పటికే ఎంతోమంది ఆ ధోరణిలో మెయిన్‌స్ట్రీమ్ చిత్రాలకు తమవంతు పాత్ర తాము నిర్వహిస్తున్నారు. నేను ప్రత్యేకంగా ఆ దిశలో కొత్తగా వచ్చి చేసేదేమీ లేదు. అది నా అభిమతం కాదు కూడా! అందుకే అసంఘటిత వ్యవస్థలోని బాల కార్మికుల ఇతివృత్తం తీసుకుని నా చేతనైన రీతిలో చిత్రాన్ని రూపొందించాను. అలాగని "భద్రంకొడుకో" చిత్రం ఆర్ట్‌ఫిలిమ్ తరగతికి చెందుతుందని అనను. ఆర్ట్‌ఫిలిమ్ అంటే సామాన్య ప్రజలకు దూరంగా ఉండేదనీ, వాణిజ్య చిత్రమంటే మూడు నిమిషాలకో ఫైటు, ఇంకో ఐదు నిమిషాలకో పాట మాదిరి పెట్టడం ద్వారా ఏదో సంపాదిద్దామనే ఆశతో మాత్రం పెట్టుబడి పెట్టవద్దు. ఒక మంచి చిత్రం తీసి ప్రేక్షకులకి అందించామనే ఆత్మ సంతృప్తి కోసమే మీ ధనాన్ని వెచ్చించండి" అన్నాం. ఆ మాటతో వారందరూ ఏకీభవించి పెట్టుబడి పెట్టారు. ఒకొక్క సందర్భంలో డబ్బు సర్దుబాటు కాకపోతే షూటింగ్ నిర్విఘ్నంగా సాగడానికి మా సభ్యులకు చెందిన ఆడబడుచులు తమ నగా నట్రా తాకట్టు పెట్టి డబ్బు సర్దుబాటు చేశారు. షూటింగ్ డిసెంబరు 1, 1990 న ఆరంభమై హైదరాబాదులో 40 రోజులు సాగింది. విచిత్రమేమిటంటే ఆ 30 రోజుల్లో హైదరాబాదు నగరం చాలా రోజులు కర్ఫ్యూలో, కొన్ని రోజులు కొన్ని ప్రాంతాల "కనిపిస్తే కాల్చివేత" ఉత్తర్వులు అమలులో కూడా ఉన్నాయి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఎన్నో పోరంకిలో గల 'వికాస ఉద్యానవనం' పాఠశాల నుంచి ఎన్నుకున్నాం. చిత్రంలోని ముఖ్య బాల పాత్ర ధారిణి 'లయ'ను మాత్రం ఓ పిక్నిక్‌లో తటస్థ పడితే, ఎన్నుకున్నాం. చిత్రం పూర్తయి మొదటి కాపీ వచ్చిన తర్వాత మా సంస్థ వాటాదార్లందరికీ చిత్రాన్ని చూపించినప్పుడు వారంతా ఏకగ్రీవంగా "చిత్రం చాలా బాగా వచ్చింది. మేము వెచ్చించిన ధనం ఈ విధంగా ప్రయోజన పూరితంగా ఉపయోగపడటానికి దోహదకారి అయినందుకు ఆనందంగా ఉంది. దీనిమీద లాభాలు వస్తే అవి మేము తిరిగి తీసుకోం. ఆ ధనాన్ని మళ్లీ తిరిగి అలాంటి ఆదర్శాత్మక చిత్రాలకు మూలధనంగా ఉపయోగించండి!" అని చెప్పి నప్పుడు నా హృదయం చెమర్చింది!

-వి.ఎస్.

## అనాథ బాలల యదార్థ జీవితాలకు దర్పణం పట్టిన

# "భద్రం కొడుకో"



చాలామందికి మధురమైన బాల్యం అందరికీ మధురం కాదు. ప్రత్యేకించి మూడవ ప్రపంచ దేశాల్లో కోట్లాదిగా ఉన్న అనాథ పిల్లలు, అట్టడుగు వర్గాల పిల్లలకు బాల్యం ఒకశాపం. ముక్కు పచ్చలారకుండానే ముప్పూటలా పనిభారం నెత్తికెత్తుకొని తమ లేలేత భుజాలపై బతుకుభారం మోస్తూ నలిగిపోయే అమాయక జీవులు ఈ బాలలు. ఈ వాస్తవ పరిస్థితిని కళాత్మకంగా ప్రతిబింబించిన వాస్తవిక (రియలిస్టిక్) సినిమా 'భద్రంకొడుకో'. ఈ సినిమా మనల్ని అనాథ పిల్లల జీవితాల్లోకి తీసుకెళ్తుంది. నిస్సహాయ పరిస్థితుల్లో బాల కార్మికులౌతున్న వారి బాధామయ జీవితాలతో మన హృదయం భారమౌతుంది. వారి విషాదకర జీవితాల్లో అప్పుడప్పుడూ విరిసే హాస్యం మన పెదవులపై లాస్యం చేస్తుంది. సుకుమారమైన వారి బాల్యాన్ని పిల్చి పిప్పి చేస్తున్న 'శ్రమ రాక్షసుడి'పై కోపాన్ని రగిలిస్తుంది. చిన్నారులపై కర్కశమైన అధికారాన్ని చెలాయిస్తూ వారినుండి ఎక్కువ శ్రమను రాబట్టుకోడానికి ప్రయత్నం చేసే పెద్దల పట్ల ఆగ్రహాన్ని రగిలిస్తుంది. ఈ సమాజం తమ పట్ల ప్రదర్శిస్తున్న నిరాసక్తతని బాధ్యతా రాహిత్యాన్ని ఆవేదనతో ప్రశ్నిస్తూ శీను, యాదగిరి ఒకరినొకరు ఓదార్చుకునేటప్పుడు మన హృదయాల్లో ఘనీభవించిన మంచు కరిగి కన్నీళ్ళవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతమైన విషాద సాగరంలో మనల్ని ముంచి తేల్చుతుంది. ఆవేదనను ఆలోచనగా ప్రేక్షకులలో రగిలిస్తూ సూటిగా హృదయాన్ని తాకుతుంది ఈ సినిమా.

అనాథ పిల్లలతో పాటు ఈ దోపిడీ సమాజపు కరకు కోరలకి అట్టడుగు వర్గాల పిల్లలు కూడా బలైపోతున్నారు. పట్టణాల్లో పల్లెల్లో విశృంఖలమైన దోపిడీకి గురౌతున్న శ్రామిక ప్రజలు తమ పిల్లల పట్ల ఏ రకమైన బాధ్యతలు నిర్వర్తించలేని నిస్సహాయ పరిస్థితుల్లో పిల్లల శ్రమశక్తిని కూడా అమ్మకానికి పెట్టి జీవన పోరాటాన్ని సాగిస్తున్నారు. సామ్రాజ్యవాద ఉత్పత్తి అయిన ఆకలిభూతం, కాలుష్య రాక్షసుల బారినపడి అకాల మరణాలకు గురై తమ పిల్లలను అనాథలను చేస్తున్నారు. ఈ విషయంలో పారిశ్రామిక ప్రాంతాల్లో సామ్రాజ్యవాదం నిర్వర్తిస్తున్న పాత్రనే గ్రామాల్లో ఫ్యూడలిజం పోషిస్తున్నది. సామాజిక వ్యవస్థని నడపటానికి అవసరమైన శ్రమను ఏ రూపంలోనైనా సమకూర్చుకోవటమే దోపిడీ వ్యవస్థ యొక్క అవసరం. ఈ విషయంలో అత్యంత దుర్మార్గంగా సామ్రాజ్యవాదం వ్యవహరిస్తుంది. అందుబాటులో ఉన్న ప్రతిదీ దీనికి అమ్మకపు సరుకే. స్త్రీ శరీరం నుండి చిన్నారుల శ్రమ వరకూ అమ్మకపు సరుకుగానే ఇది భావిస్తుంది. ప్రజల జీవితాలనూ అలానే తయారు చేస్తుంది. మూడవ ప్రపంచ దేశాల్లోని సహజ సంపదలను, ప్రజల శ్రమశక్తిని ఫ్యూడలిజం మిలాఖతుతో దారుణమైన నయావలస దోపిడీకి గురిచేస్తూ, శ్రామిక ప్రజల, అట్టడుగు వర్గాల పిల్లల, అనాథపిల్లల దుర్భర జీవితాలకు కారణమౌతున్నది సామ్రాజ్యవాదం. ఒక పక్క ఆహార ధాన్యాల మిగులు ఉత్పత్తులు రికార్డు స్థాయిలో సాధిస్తూనే ఇంకొక పక్క ఆకలి చావులను అదే రికార్డు స్థాయిలో సాధించగల, ఫ్యాక్టరీల్లో అత్యధిక ఉత్పత్తులను సాధిస్తూనే ప్రజల కొనుగోలు శక్తిని దారుణమైన స్థాయికి దిగజార్చగల విచిత్రమైన పరిస్థితిని సామ్రాజ్యవాద నయావలస దోపిడీ మాత్రమే సాధించగలదు. సామ్రాజ్యవాదమంటే అంతే మరి. అమానుషత్వం, సామాజిక బాధ్యతా రాహిత్యం, క్రూరత్వం, పైశాచికత్వం, అంతులేని లాభాపేక్ష ఇవన్నీ కలగలిపితే వచ్చేదే సామ్రాజ్యవాదం. మరి, ఈ అనాథపిల్లల, అట్టడుగు వర్గాల పిల్లల దుర్భర జీవితాలకు కారణమైన నయావలస దోపిడీని దాని ప్రధాన సాధనమైన రాజ్యాన్ని కూల్చకుండా ఈ పిల్లల జీవితాల్లో వసంతాన్ని ఆశించగలమా?

'భద్రం కొడుకో' ఈ పై పరిస్థితిని తడిమే ప్రయత్నం చేయలేదు. అనాథ పిల్లల పట్ల రాజ్యం యొక్క 'ఉదాసీనత'ను మాత్రమే ప్రజెంట్ చేసింది. సెన్సార్ కోరలకు అందకుండా ఒకమేరకైనా ఈ పరిస్థితిని చూపించటం కష్టసాధ్యమే అవ్వొచ్చుగాక, అసాధ్యం మాత్రం కాదు. ఈ రకమైన సినిమాని సామాజిక స్పృహ, బాధ్యత కలిగిన ఈ దర్శక రచయిత నుండి కాకుండా ఇంకెవరినుండి ఆశించగలం? బహుశా ఈ కీలకమైన విషయాన్ని పట్టించుకోక పోవటం కారణంగానే ఈ సినిమా మూడు అవార్డులను సాధించగలిగింది. అయినప్పటికీ సెక్స్, వయొలెన్స్, అవాస్తవిక జీవిత చిత్రీకరణలతో అభూత కల్పనలతో నిండిపోయిన తెలుగు సినిమా రంగంలో 'భద్రం కొడుకో' నిశ్చయంగా గొప్ప సినిమాగా మిగిలిపోతుంది. పరిస్థితుల విశ్లేషణకు పూనుకోకపోయినా వాస్తవిక పరిస్థితిని నిజాయితీగా చిత్రీకరించిన రియలిస్టిక్ సినిమాగా దర్శకనిర్మాతలు సాంకేతిక వర్గం ఖచ్చితంగా అభినందనీయులు. స్వేచ్ఛాఫిలింస్ మొదటి ప్రయత్నంగా ఈ సినిమాని గుర్తించినపుడు అభినందన రెట్టింపు అవుతుంది. పాశ్చాత్య సంగీతపు హోరుతో దెబ్బతిని పడిపోతున్న చెవుల తుప్పును తన దేశవాళీ సంగీతపు మాధుర్యంతో వదలగొట్టిన ఘనత సంగీత దర్శకులు ఎల్లా వెంకటేశ్వరరావు గారికి దక్కుతుంది. చాన్నాళ్ళకో ఒక అద్భుతమైన సినిమా చూసిన అనుభూతి ఈ సినిమా ద్వారా మనం మిగుల్చుకోగలం.

– చైతన్య

# సహజానుభూతులకు అద్దం

**అవాస్తవికత, అసహజత్వం, అతిశయాలు లేకుండా చిన్నారుల మనసుల్ని సెల్యులాయిడ్‌పై ప్రతిబింబించిన బాలల చలన చిత్రం**

చిత్రం: పాత నగరంలో పసివాడు
తారాగణం: హిమాలయ్, రమ్య, శిశిర్, హిమాంశు
స్క్రీన్-ప్లే, దర్శకత్వం: అక్కినేని కుటుంబరావు

బాలల చిత్రం అనగానే చాలామందికి ఓ చిన్నచూపు, 'ఎలా తీస్తేం ఏంలే' అన్న ఉదాసీనత ఉంటాయి. కానీ, నిజానికి పిల్లల కోసం పిల్లలతోనే చిత్రం తీయడం పిల్లలాట కాదు. దాని కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎంతో శ్రమపడాలి. చాలా కొద్దిమందికి మాత్రమే ఆ తీరిక, ఓపిక ఉంటాయి. మరి అవి లేకనో, వ్యాపార సూత్రంగా లాభదాయకం కాదనో తెలుగులో అలాంటి చిత్రాల నిర్మాణానికి ఎవరూ ధైర్యం చేయడం లేదు. ఈ నేపథ్యంలో ఏటికి ఎదురీది, ఓ నిబద్ధతతో రూపొందిన చిత్రం పాత నగరంలో పసివాడు. పేరుకు పిల్లల సినిమాయే అయినా, పెద్దలు కూడా చూసి ఆనందించదగ్గ చిత్రం ఇది. చాలా కాలం తరువాత తెలుగులో తీసిన పూర్తి బాలల చిత్రం కావడం మరో విశేషం. తొలి చిత్రం భద్రం కొడుకో (1992) ద్వారా జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ ప్రభుత్వ అవార్డులు సాధించి, ద్వితీయ చిత్రం తోడు (1997)కు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందిన అక్కినేని కుటుంబరావు(53) తీసిన తాజా చిత్రం అనగానే, పాత నగరంలో పసివాడుపై ఆసక్తి కలగడం సహజం. భద్రం కొడుకోలో బాల కార్మికుల సమస్యను పెద్దల హృదయాలను తట్టి లేపేలా చిత్రించిన కుటుంబరావు ఈ చిత్రంలో పిల్లల ఆకాంక్షలు, ఆలోచనల్ని వారి మనసులకు దగ్గరగా తెరకెక్కించారు.

కథలోకి వస్తే- హైదరాబాద్‌లోని ఓ స్కూల్‌లో చదివే చిన్న కుర్రాడు చందు (హిమాలయ్). అతని తండ్రి మాధవరావు ('మహర్షి' రాఘవ) ఓ ఉద్యోగి. తల్లి శారద (పుష్ప) సాధారణ గృహిణి. పిల్లలందరి లాగానే చందు చిన్న బుర్రలో కూడా ఎన్నెన్నో కోరికలు, ఏవేవో ఆశలు... సవాలక్ష సందేహాలు... పక్కింటి వాళ్ళ కుక్కపిల్ల సీబూ అంటే చందూకు ప్రాణం. రోజూ దానితో ఆటలు, ఆ ఇంటి వాచ్‌మన్ నిజాముద్దీన్ తాత (బాలయ్య)తో మాటలు- చందు దినచర్యలో భాగం. నిజాముద్దీన్ తాత, చందూలో తన బుల్లి మనుమరాలు నూర్జహాన్ (రమ్య)ను చూసుకుంటూ ఉంటాడు. తమ మాటల్లో ఎప్పుడూ వినవచ్చే నూర్జహాన్ లాంటి చెల్లెలు కావాలనీ, సీబూ లాంటి కుక్కపిల్లని ఇంట్లో పెంచుకోవాలనీ చందు ఆశపడుతుంటాడు. కుక్కపిల్లను పెంచుకోవడమనే చిన్న కోరికని చందూ వాళ్ళమ్మ పక్కన పెడుతూ వస్తుంటుంది. చందూకి స్కూల్‌లో తనతో పాటు చదివే జాయ్ విల్సన్ (సుదర్శ తేజ) బెస్ట్ ఫ్రెండ్. విల్సన్ స్నేహం, కొత్త టీచర్ సుమలత (సుమ) ఇచ్చే ప్రోత్సాహం - ఇలా కథ నడుస్తుంటుంది.

ఇంతలో ఉన్నట్టుండి పక్కింటివాళ్ళు నిజాముద్దీన్‌ని పనిలో నుంచి తీసేస్తారు. దాంతో తిరిగి తిరిగి అక్కడకు దూరంగా చార్మినార్ సమీపంలోని ఓ బ్యాంకులో పనికి కుదురుతాడు నిజాముద్దీన్. అలా నిజాముద్దీన్ దూరంగా వెళ్ళిపోయిన కొన్ని రోజులకు ఆ సంగతి తెలీక అతని మనుమరాలు నూర్జహాన్, ఊరి నుంచి తాతను చూడడానికి వస్తుంది. ఇంట్లో ఎవరూ లేని పరిస్థితుల్లో చందూ ఆ పాపకు సాయపడాల్సి వస్తుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగువాడికి తోడుపడవోయ్' అని తాను చదివిన గురజాడ సూక్తిని ప్రమాణంగా తీసుకొని ఆ పసివాడు, ఆ పిల్లను తీసుకొని పాత బస్తీకి ప్రయాణమవుతాడు. చార్మినార్ దగ్గర్లోని బ్యాంకులో నిజాముద్దీన్ తాత దగ్గరకు ఆ పాపను చేర్చడానికి చందూ చేసే ప్రయత్నం, ఆ క్రమంలో వారికి ఎదురైన చిత్రమైన పరిస్థితులు, పోలీసుల హడావిడి, ఇంట్లో పెద్దవాళ్ళ కంగారు... ఇలా




> అంతర్లీనంగా మత సామరస్యాన్ని చాటుతూ, 'సొంత లాభం మానుకొనైనా పొరుగువాడికి సాయం చేయా'లని చెప్పకనే చెబుతుందీ చిత్రం.

చకచకా సాగిపోతుంది సినిమా. ఎట్టకేలకు పిల్లిపిల్ల, కుక్కపిల్ల, చేపపిల్ల, రెండు పిట్టలతో పిల్లలు ఇంటికి క్షేమంగా చేరతారు. నూర్జహాన్, తాతని కలుసు కుంటుంది. కథ సుఖాంతమవుతుంది.

కథలో కానీ, కథనంలో కానీ, చిన్నారుల నటనలో కానీ ఎక్కడా అతిశయం, అసహజత్వం లేకపోవడం చెప్పుకోదగ్గ విషయం. బాలల చిత్రం అనగానే మాయలు, మంత్రాలు లాంటివి పెట్టకుండా సాధారణంగా పిల్లలందరిలో కనిపించే అలవాట్లు, ఆలోచనలనే ఇందులో బొమ్మకట్టారు. కథ, కథను మించి సహజమైన సంభాషణలు ఈ చిత్రానికి పెద్ద ఎసెట్. ఆ క్రెడిట్ ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గాది. 18 రోజుల పాటు షూటింగ్ జరుపుకొని, దాదాపు 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణమైన ఈ చిత్రం కోసం దాదాపు 800 మంది పిల్లలను చూసి, ప్రధాన పాత్రధారులను ఎంచుకొని, వారికి 20 రోజులు శిక్షణనిచ్చారు. అలా ఎంపికైన విజయవాడ వాస్తవ్యులు హిమాలయ్ (8 ఏళ్ళు- ఇప్పుడు నాలుగోతరగతికి వచ్చాడు), రమ్య (5 ఏళ్ళు - ఇప్పుడు ఒకటో తరగతి చదువుతోంది) అంచనాలకు మించి సహజంగా నటించారని చెప్పక తప్పదు.

మధు అంబట్ కెమేరా పనితనం, ముఖ్యంగా చార్మినార్‌ను ఎలివేటెడ్ యాంగిల్‌లో చూపిస్తుంటే, ఆకాశంలో మేఘాలు కదిలే దృశ్యం ప్రేక్షకులపై చెరగని ముద్రవేస్తుంది. పాతబస్తీకి తగ్గట్టుగా శంతనూ మహాపాత్రా అందించిన అరబ్బీ శైలి సంగీతం మనల్ని సన్నివేశంలో సంలీనం చేస్తుంది.

"నా పేరు చందు, బి. చందు" అని ఇంటిపేరుతో సహా చెప్పే పిల్లల మనస్తత్వం, బయటకు వెళ్ళి ఆడుకోవడానికి మైదానాలే లేకుండాపోయిన ఈ రోజుల్లో పిల్లలు ఇంట్లోనే ఉత్తుత్తి క్రికెట్ ఆడుతూ, తమకు తామే కామెంట్రీ చెబుతూ అభినయించడం; పుస్తకం లోపల దాచుకున్న నెమలి పింఛం, గులాబీ పువ్వులను చిన్నారులు అపురూపంగా చూసుకోవడం లాంటి హృదయాన్ని తాకే సహజమైన సంభాషణలు, సన్నివేశాలు కనిపిస్తాయీ చిత్రంలో. చొక్కావు వెంకట రమణ మ్యాజిక్, పోలీసులుగా మల్లికార్జునరావు, కాదంబరి కిరణ్‌కుమార్‌ల హాస్యం పిల్లల్ని ఆకట్టుకుంటాయి. ఈ చిత్రానికి కోడైరెక్షన్ బాధ్యతలు కూడా నిర్వహించిన ఓల్గా పాత బస్తీలోని చిడియాఖానా దగ్గర రాత్రివేళ షూటింగ్ జరుపుతూ, అసాంఘిక శక్తుల నుంచి ఎదుర్కొన్న ఇబ్బందుల్ని వివరిస్తూ- అన్ని శ్రమలకు గురైనా, "మంచి చిత్రం తీశామని మాకెంతో సంతృప్తి కలిగింది" అని ఇండియా టుడేతో అన్నారు. ఈ చిత్రం చూశాక ప్రేక్షకులు కూడా ఆ అభిప్రాయంతో ఏకీభవిస్తారు.

– రెంటాల జయదేవ

# "తెలుగువారంటే చిన్నచూపు"

**- అక్కినేని కుటుంబరావు**

హైదరాబాద్‌లో నవంబర్ మూడో వారంలో జరిగిన అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవంలో తెలుగువారి పరువు దక్కించిన వ్యక్తి ఎవరైనా ఉంటే ఆయన అక్కినేని కుటుంబరావే అవుతారు. 'భద్రం కొడుకో' చిత్రంతో సినిమా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆయన ఆ తర్వాత మరో నాలుగు అర్థవంతమైన ఫీచర్ ఫిల్ములకు దర్శకత్వం వహించారు. ఆరు నవలలు, యాభైకిపైగా కథల్ని రచించిన కుటుంబ రావు దినసరి వేతన కార్మికుని దశనుంచి అర్థవంతమైన సినిమాల (పాతనగరంలో పసివాడు, తోడు, గులాబీలు, అమూల్యం) దర్శకునిగా ఎదిగారు. జీవితంలోని అనేక పార్శ్వాలను స్వయంగా అనుభవించడంతో వాటిని చక్కగా ఆవిష్కరించగలుగుతున్నారు. అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవంలో పోటీ విభాగమైన ఆసియన్ పనోరమాలో 'అమూల్యం' చిత్రం ప్రదర్శితమై పిల్లల మనసుల్లో అనేక బాధ్యతాయుత ఆలోచనల్ని నింపింది. కొడుకింట్లో జీవిద్దామని నగరానికి వచ్చిన తల్లి ఆ ఇంట్లో తన అస్థిత్వాన్ని కోల్పోతుంది. ఎంతో సున్నితమైన ఈ విషయాన్ని బలమైన దృశ్యాలతో ఆద్యంతం రక్తి కట్టించారు కుటుంబరావు. ఆయనతో 'ఈభూమి' జరిపిన ఇంటర్వ్యూ ఇలా సాగింది...

**నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎఫ్‌డిసి) నిర్మాతగా, మీ దర్శకత్వంలో వెలువడిన 'తోడు' చిత్రం ఇంకా విడుదల కాలేదు. కారణాలేమిటి?**

తెలుగు సినిమా దేశంలోనే అతి పెద్ద సినిమా పరిశ్రమగా పేరొందింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమాలు విడుదలవుతున్నాయి. వందల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. భారతీయ సినీ ప్రపంచం గర్వించతగ్గ అనేక మంది సినీ ప్రముఖులను మన తెలుగు పరిశ్రమ అందించింది. అయినా తెలుగువాళ్ళంటే నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చిన్నచూపే. హిందీతోపాటు అన్ని గుర్తింపు పొందిన భారతీయ భాషల్లో ఎన్‌ఎఫ్‌డిసి వందలాది సినిమాల్ని నిర్మించింది. మనం ఎంతో ఘనంగా చెప్పుకుంటున్న తెలుగుభాషలో మాత్రం ఇంతవరకు ఎన్‌ఎఫ్‌డిసి తీసిన సినిమాలు కేవలం ఐదంటే ఐదు (మృగతృష్ణ, యజ్ఞం, తిలాదానం, తోడు, ఆనంద్). ఇలా ఎందుకు జరుగుతున్నదంటే వాళ్ళకు తెలుగువాళ్ళపై ఉన్న చిన్నచూపే ప్రధాన కారణం. రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయిలో 'తోడు' చిత్రానికి అవార్డులొచ్చాయి. అయినా అది ప్రేక్షకుల దగ్గరకు చేరడం లేదు. దానిని విడుదల చేయడానికి ప్రయత్నాలు జరగకపోలేదు. పోస్టర్లు కూడా ప్రచురించారు. అయినా ఏవో కారణాలు చెప్పి దాన్ని విడుదల చేయడం లేదు. మన తెలుగువాళ్ళలో కూడా లోపాలు లేకపోలేదు. ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే భారతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఇఫీ)లో ప్రదర్శితమయ్యే ఇండియన్ పనోరమా చిత్రాలలో కేరళ, బెంగాలీ, హిందీ చిత్రాలదే హవా. మన తెలుగు చిత్రం దివిటీ పెట్టి వెతికినా కనిపించదు. అర్థవంతమైన తెలుగు సినిమాను అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శిద్దాం, ప్రమోట్ చేద్దాం, పదిమంది దృష్టికీ తెద్దాం అనే ధోరణి మన తెలుగువాళ్ళలో లేదు. ఒక తెలుగువాడు చేసే ప్రయత్నాన్ని మరో తెలుగువాడు హర్షించక పోవడంకూడా మన వెనకబాటుతనానికి ఒక కారణం.



'అమూల్యం' చిత్రంలో ఓ దృశ్యం

**తెలుగులో బాలల చిత్రాల నిర్మాణం తక్కువగా ఉండడానికి కారణాలు చెబుతారా?**

కొంతమంది స్నేహితుల్ని ఒప్పించి 'పాతనగరంలో పసివాడు' అనే బాలల చిత్రాన్ని నిర్మించాను. కైరో అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవంలో దీనికి ప్రశంసలు దక్కాయి. మన రాష్ట్రంలో జరిగిన బాలల అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రదర్శించారు. అంతర్జాతీయ వేదికలపై ఆదరణ లభించినప్పటికీ ప్రభుత్వం ఏవో కారణాలు చెప్పి సబ్సిడీ ఇవ్వలేదు. నిజానికి మనలో చిన్న పిల్లల సినిమా అంటే చిన్నచూపుంది. పెద్ద నిర్మాతలకు బాలల చిత్రాన్ని తీయాలంటే నామోషీ. ప్రముఖ నిర్మాత రామానాయుడు కేవలం ఒక్క బాలల చిత్రాన్ని నిర్మించి (హరివిల్లు, దర్శకులు: నరసింగరావు) ఇక ఇటువైపు తన దృష్టిని పెట్టలేదు. బాలల చిత్రాల విషయంలో మన రాష్ట్రంలో సమగ్రమైన మార్పులు రావాలి. తెలుగు సినిమా పరిశ్రమ ఆరోగ్యకరంగా ఉందని, అంతర్జాతీయ వేదికలపై దాని ఉనికి ఉందని నిరూపించాలంటే మన అగ్ర నిర్మాతలు ఓ నలుగురైదుగురు ప్రతి సంవత్సరం నాలుగైదు బాలల చిత్రాల్ని నిర్మించాలి. కోటి రూపాయల లోపు బడ్జెట్‌తో అత్యున్నత స్థాయి బాలల చిత్రాన్ని నిర్మించవచ్చు. చక్కగా మార్కెట్ చేసుకుంటే బాలల చిత్రాలు కూడా ఆదాయాన్నందిస్తాయి. నేను దర్శకత్వం వహించిన గులాబీలు (2005లో జరిగిన అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవంలో ప్రదర్శితమైంది) చిత్రం వలన నిర్మాతలు ఏమాత్రం నష్టపోలేదు.

**'అమూల్యం' చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్ చిన్నారులు చూడాలంటే ఏం చేయాలి?**



నిజం చెప్పాలంటే నాకు ప్రమోట్ చేసుకోవడం తెలియదు. సినిమాలు చూడడం, సినిమాలకు దర్శకత్వం వహించడం ఈ రెండు విద్యలే తెలుసు. 'అమూల్యం' చిత్ర నిర్మాతైన చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎఫ్‌ఎస్‌ఐ) నలభై సంవత్సరాల తర్వాత తెలుగులో ఈ చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్ర బడ్జెట్ కేవలం 30 లక్షల రూపాయలే. మధు అంబట్ (సినిమాటోగ్రఫీ), లెనిన్ (ఎడిటింగ్), ఓల్గా(స్క్రీన్‌ప్లే)లాంటి హేమాహేమీలు ఈ చిత్రం కోసం పని చేశారు. 18 రోజుల్లో తీద్దామనుకున్న సినిమాను కేవలం 13 రోజుల్లోనే పూర్తి చేశాను. తరాల మధ్యన అంతరాలు సాధారణమే అయినప్పటికీ పాత తరం అందించే విజ్ఞానంలోని మంచి చెడ్డలను అవగాహనలోకి తెచ్చుకుంటూ, కొత్త తరంలోని చెడును నిర్మూలించుకుంటూ, పాతతరం ఆత్మాభిమానాన్ని గౌరవించాలనే విషయాన్ని ఇందులో చూపించాం. ఇలాంటి అనేక బాలల సినిమాలు మూలనపడిపోకుండా సాధ్యమైనంత మంది చూసేలా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ఆయా చిత్రాల నిర్మాతలదే.

- చెమికల రాజశేఖరరెడ్డి

Pollution Control Board Complaint and awareness cell

Call 290567



THODU

# Need For Companionship

K R SATHYAPRAKASH

AKKINENI Kutumba Rao, who earlier made award winning film "**Bhadram Koduko**" has completed in a record time of 19 and half days a joint venture from National Film Development Corporation and Doordarshan **'Thodu'** (Companion). His first movie **Bhadram Koduko** catapulted him into limelight.

Kutumba Rao says he is interested only in making socially relevant films. He believes that filmmaker should be innovative. He doesn't follow a set pattern. "I always pack my films with ingredients of culture which are important to society," he says.

He proved his class with his earlier film. "Stories closer to life strike a chord with the masses," says the director.

This meticulous director displays the diversity of his creative thinking and also of his rigorous control over the craftsmanship that film making involves.

The film 'Thodu' discusses the companionship of a man and woman in different phases of their life.

'The strongest and most persistent myth about women today is that they are weak, dependent and incapable of living along. The loss of a husband, the condition of widowhood is feared and abhorred as condition of near or total destitution. **Thodu** discusses this from a women's perspective. Perhaps when a man can take care of his daily needs and look after himself he will need a true companion not a wife. What does companionship based on mutual respect and equality mean? These are the questions that a man and woman, both widowed, in their fifties begin to ask themselves and each other.'

This seemingly simple tale is based on a story written by Lalitha Kutumba Rao which was published in one of the leading magazines of India in Telugu 'India Today' under the pen name of the writer Volga.



In this film the centre stage figure is a man. Kutumba Rao's treatment and in actor Sharat Babu's performance, the character is given a larger than a life. Director gleaned from Sharat Babu, the most imposing character. Many like to make a fling at films, few succeed, many flop. And among the character actors, who were basking in the glory right from their initiation into films, Sharat Babu stands out prominent.



Sharat Babu ensconced firmly in a class by himself. He is destined to be an actor playing variety of roles. Sharat Babu is playing the lead role and Geeta as his companion.

The Director says the songs of the film would be instant hits with audience each was set to the different raagas emanated from the baton of the exponent of Carnatic music Dr. Mangalampalli Balamurali Krishna, it is his first film to have his delightful tunes to be heard. The music director says that this will be my first film in Telugu, for which I have done a tremendous job for the present generation to enjoy my music says Balamurali Krishna. Sharat Babu and the versatile Geetha proved their class in the film says the satisfied director.

All the songs were written by the veteran lyricist Dr. C. Narayan Reddy and the title song 'thodu thodu kavali thodu' rendered by Balasubrahmaniam and S. Janaki including Shailaja and also the film has a song from the maestro Balamurali Krishna... 'modu kalavaristunnadi poovai jeevinchalani'. That the film will also be a good visual treat from the country's top cameraman Madhu Ambat. The director Kutumba Rao explained Madhu's brilliant imagination and framing of scenes. For one particular song, any other cameraman would have suggested a location with a desert look for the picturisation, but Madhu with his rich repertoire has captured the effect on the character Sharat's face itself which is worth watching.

***The film 'Thodu' discusses the companionship of a man and woman in different phases of their life. The strongest and most persistent myth about women today is that they are weak, dependent and incapable of living along***

Parmeswaran, Regional Director of National Film Development Corporation said that all efforts are being made to release this low budget film in the theatres all over the state. Parmeswaran mentioned that the corporation is receiving lot of scripts and he felt that it's a good sign.

National Film Development Corporation plays a vital role in the promotion of good films which are usually relegated as art or parallel cinema. But nobody can dispute the claim that the films produced by the corporation are meaningful and rich in cinematic values.

Shankar Lingam of NFDC says that for the first time in the history of Telugu films, the corporation along with Doordarshan is produced a full length feature film, which is ready for release. Further he says that the corporation has no restrictions, anybody can approach us with good scripts, we are here to promote good cinema. ■

Just that
little touch of class........



Hand knotted Carpets, Hand Tufted Carpets,
Durries & Wall to Wall Carpets

Khaitan Carpets

Road No. 1, Banjara Hills, Opp. Banjara Park, Hyderabad - 34.
Phone: Shop: 3351357 Res : 290919



a complete furniture shoppe

Modern Living
(INTERIORS FURNITURES)

7-1-24/2/D, Next to Green Park Hotel,
Ameerpet, Hyd-16. ☎: 293016, 3740892

# 9TH INTERNATIONAL FILM FESTIVAL FOR CHILDREN AND YOUNG PEOPLE

12 NEWSTIME THURSDAY 23 NOVEMBER 1995

# Darkness under city lights



BY S.B. VIJAYA MARY

HOW do you like the city! It's very beautiful...but I'm scared. Don't be. The city doesn't know anything about us. It doesn't even know we are living in it..."

This is a conversation among three street children in the film Bhadram Kodako (Kutumba Rao, Telugu, 1993, colour, 140 mins). Bhadram Kodako (Careful son) is the cry of concern of parents for their children. How many times have we heard this around us while getting into a bus, crossing a road, climbing a tree? The words of caution are aimed at those hundreds of children who flee villages, hounded by poverty and lured by the incandescent glamour of big cities. However, for such children the dream of fame and fortune turns into a nightmare, a treacherous counterfeit, as they wake up to the brutal realities of life under neon lights. Their starry-eyed enthusiasm quickly smothered by the smoke and squalor of factories and slums, their quest for escape ending up in the dungeons of dehumanising factories from where there can be no escape. Their tender hands calloused, their minds battered on harsh urban streets.

"Bhadram Kodako is an attempt at examining this process", says director of the film Akkineni Kutumba Rao, a sincere effort by a group of them, five members who were led by the common desire to make society sit up and take notice of the plight of the children who are caught in the quagmire of urban labour markets. The story of Bhadram Kodako revolves around two children, Seenu and Yadagiri. They have different dreams and ambitions, different ideologies and perceptions, but are tied by the shared bond of friendship of loneliness, of poverty and the need to survive. While Seenu, a cleaner of tables in an Irani hotel, nurses the dream of becoming a policeman...a 'good police'...the 'street-smart' Yadagiri's ambitions are forever changing: he wants to be a thief one day and a rowdy, a naxalite or an engine driver the next. Seenu and Yadagiri befriend Malli, a ten-year-old girl who assumes the role as their 'friend, philosopher and guide' and introduces them into a different environ. They find themselves working in train compartments sweeping the trash and collecting money from the passengers under the care of a gonda called Rajanna. In their midst is a mentally deranged woman called Pagli who after being raped becomes pregnant and gives birth to a girl. One day Rajanna sells off Malli to the flesh traders.

Yadagiri challenges Rajanna in a fit of anger and pays the price for his protest with his life. A distressed Seenu with Pagli's infant on his lap, joined by other children like him, cries out at the world to rescue him and his friends from their misery and the dreadful life that awaits them.

This celluloid saga of child misery is not meant for children; it is about children. Agrees Kutumba Rao, "After seeing the film if people become more aware of the unfortunate children then the purpose would be served."

The film's theme, gripping and deeply disturbing, takes precedence over all else. Clearly, when the reality itself is so powerful, there is no need for technical wizardry to enhance the effect. The director succeeds in creating a feeling of *deja vu* in the audience through a series of intimate shots of children cleaning train compartments, clearing tables at cafes and of the really desperate striplings begging tenaciously. Then there are the really moving sequences of emaciated child labourers slaving at perilous workshops to eke out a living on the pavements.

The winning point of the film is the etching of easy and simple identifying factor of the Hyderabad city, its Telangana dialect and the journey of the camera through the insides of an Irani hotel, to the bustling roads and the dilapidated houses in the outskirts. Kutumba Rao relives the experiences of all his unit members and the child artists during the making of the film. "It was an awakening for all of us to the plight of the children. Some of my friends admitted that they are not able to ignore these kid any longer after seeing the film."

IMPRESSIONS

రచయితతో ముఖాముఖి సందర్భంగా తీసుకున్న ఛాయా చిత్రాలు.




The Library of Congress



AS PER THE UNIVERSITY POLICY, ANTI-PLAGIARISM SCREENING IS NOT REQUIRED FOR THE REGIONAL LANGUAGES

Librarian
Indira Gandhi Memorial Library
UNIVERSITY OF HYDERABAD
Central University P.O.
HYDERABAD-500 046.